



కవులు


ఆచార్యులు-రచనలు,జీవిత చరిత్ర

అన్నమాచార్య, ప్రముఖ వాగ్గేయకారులు








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2990100073348

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

అన్నమాచార్య, ప్రముఖ వాగ్గేయకారులు

తులనాత్మక అధ్యయనం

ప్రొఫెసర్ ఎస్. గంగప్ప

శశీ ప్రచురణలు
సి/73, శ్రీనివాసనగర్ కాలనీ
గుంటూరు - 522 006

విషయసూచిక

కృ త జ్ఞ త లు

నా పరిశోధన కొనసాగించడానికి, ఈ గ్రంథయానం ధరించడానికి సీనియర్ రీసర్చి ఫెలోషిప్పు ప్రదానం చేసి సహాయ సహాకారాలందించిన కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల (ప్రస్తుతం మానవ వనరుల) శాఖ వారికి

నా ఈ గ్రంథ ముద్రణార్థం ఆర్థిక సాహాయ్యం చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహణ మండలికి

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గ్రంథాలయం వారికి, నాగార్జున విశ్వవిద్యాలయం గ్రంథాలయాధిపతి శ్రీ సుందర కోటేశ్వరరావు గారికి, వారి సిబ్బందికి

నా పరిశోధన కవసరమైన అపూర్వ గ్రంథాలు తమ సొంత గ్రంథాలయం నుంచి అందించిన ప్రసిద్ధ సంగీత విదుషీమణి శ్రీమతి చల్లా కామేశ్వరి (విజయవాడ ఆకాశవాణి సంగీతం ఆడిషన్ కమిటీ సభ్యురాలు) గారికి

నా కృ త జ్ఞ త లు !

శ్రీమతి చల్లా కామేశ్వరిగారి గ్రంథాలు తెచ్చిఇవ్వడంలో సహాకరించిన సంగీత సాహితీ విదుషీమణి డా॥ మంగళగిరి ప్రమీలాదేవికి

ఉపయుక్త గ్రంథాల పట్టిక తయారుచేసి యిచ్చిన మా అల్లుడు చిరంజీవి డా॥ గుమ్మా సాంబశివరావుకు

ముఖపత్ర చిత్రణ గావించిన ప్రసిద్ధ రచయిత, చిత్రకారుడు శ్రీ శీలా వీర్రాజు గారికి

ఈ గ్రంథాన్ని ముచ్చటగా ముద్రించిన శ్రీ లక్ష్మీగణపతి ప్రింటర్స్ అధినేతలు శ్రీ బి వి.ఎస్ శాస్త్రి, శ్రీ వేంకటేశ్వరరావు, శ్రీ కోటేశ్వరరావులకు

నా అభినందనలు ! ఎస్ గంగప్ప.

This Book is Published with the Financial Assistance of Tirumala Tirupati Devasthanams under their Scheme "AID TO PUBLISH RELIGIOUS BOOKS"

ప్రస్తావన

తులనాత్మక అధ్యయనం ఆధునిక సాహిత్య విమర్శ పద్ధతుల్లో ప్రాముఖ్యం వహించింది. ఆ మార్గంలో ప్రముఖాంధ్ర వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్యులను సంస్కృతం, ఔత్తరాహ దాక్షిణాత్య భారతీయ సాహిత్యాలలో ముఖ్యులైన వాగ్గేయకారులతో పోల్చి పరిశీలించి, తెలుగులోని ఇతర ముఖ్య వాగ్గేయకారులతో తులనాత్మక అధ్యయనం చేయాలన్నది నా చిరకాలవాంఛ. ఆ ప్రయత్న ఫలితమే నా "అన్నమాచార్య, ప్రముఖ వాగ్గేయకారులు తులనాత్మక అధ్యయనం" (A Comparative Study of Annamacharya with Famous Saint-Singers) అనే గ్రంథం. సుమారు ఒక దశాబ్ది సాహిత్య పరిశోధనా కృషి ఫలం.

నాకోరిక గ్రంథరూపం ధరించడానికి సహకరించింది కేంద్రప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాలశాఖ (Department of Cultural Affairs, Govt of India, New Delhi) 1983-85వరకు పైసాంస్కృతిక వ్యవహారాలశాఖ నాకు సీనియర్ రిసర్చి ఫెలోషిప్ ప్రదానంచేసి నామనోరథం కార్యరూపం ధరించడానికి ప్రోత్సాహమిచ్చింది. ఆ సహాయసహకారాల మూలాన్నే నేనీగ్రంథరచన చేయగలిగాను.

నా యీగ్రంథంలో నేను గావించిన తులనాత్మక అధ్యయనంలో కొన్ని పరిమితులు లేకపోలేదు. కొంత విస్తృతిలేకపోలేదు. ఈ అధ్యయనంలో అత్యంత ప్రముఖవాగ్గేయకారుడు, పేంద్రవిందుపు తాళ్ళపాక అన్నమాచార్యులు. ఆ మహాముని - సంకీర్తనసాహిత్యాన్ని గూర్చి విపులంగా వివరించవలసి వచ్చింది. ఈ వాగ్గేయకారునితో తెలుగులో వెలసిన ప్రముఖ వాగ్గేయకారులు క్షేత్రయ్య, తాళ్ళపాక పెదతిరుమలాచార్యుడు, చినతిరుమలాచార్యుడు, రామదాసు, సారంగపాణి, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి, త్యాగరాజులతోపాటు కృష్ణమాచార్యులను, ఆయా పదకర్తల సాహిత్యాన్ని తులనాత్మకంగా అధ్యయనం చేయడం నాగ్రంథ లక్ష్యం. దీనికి నేపథ్యంగా సంస్కృతంలో, ఔత్తరాహభాషల్లో, దాక్షిణాత్యభాషల్లో ఈ పదకవిత అందే గీతికీర్తనల పరిపోషించిన జయదేవ, లీలాశుక, నారాయణ తీర్థులనే సంస్కృత వాగ్గేయకారులను, మరాఠీ, బెంగాలీ, హిందీ సాహిత్యాలలోని నామదేవ జ్ఞానదేవులను, వల్లభచైతన్యులను మీరాబాయి, సూరదాసులను, తమిళంలోని పన్నిద్దరాళ్వారులను, కన్నడంలోని పురందర కనకదాసులను - గూర్చి తులనాత్మకంగా పరిశీలించడం జరిగింది. అయితే ఈ పరిశీలన కొంత అతివ్యాప్తి, అవ్యాప్తికిలోనయింది. ఇందుకు కారణం లేకపోలేదు. మరాఠీ నామదేవ జ్ఞానదేవులను గూర్చి జీవిత విశేషాలతో సరిపుచ్చుకోవలసివచ్చింది. బెంగాలిలోని వల్లభాచార్య, చైతన్యస్వాములను గూర్చి

అంతే హిందీలోను తులసీ, కబీర్, విద్యాపతి, చండీదాసాదులను వదలి మీరా, సూరదాస్‌ల అధ్యయనంతో సంతృప్తిపడడం ఇందులో జరిగింది పన్నిద్దరాళ్వారులను గూర్చిన ద్వితీయాకరాలతోనే సరిపుచ్చుకోవలసి వచ్చింది ఇందుకు హేతువు ఆయా భాషాసాహిత్యాల్లో నాకంతగా ప్రవేశం లేకపోవడమేగాక సమయాభావమూను కన్నడంలో నాకున్న స్వల్ప ప్రవేశంమూలాన్నే పురందరదాస, కనకదాసులను గూర్చిన తులనాత్మకాధ్యయనంలో మూల ఆకరాల ఆధారంగా కొంతకుకొంత విపుల వివరణ సాధ్యమైంది

ఈ గ్రంథంలో రెండు భాగాలున్నాయి ప్రథమభాగంలోని నాలుగు ప్రకరణాల్లో భూమిక, అన్నమాచార్యుల, ఇతరవాగ్గేయకారుల జీవితరేఖలు, అన్నమాచార్యుల శృంగారం, భక్తి, మధురభక్తి, ఆధ్యాత్మికత, నీతి, వైరాగ్యాలు, సంగీతాభినయాలు వివరించబడ్డాయి ద్వితీయభాగం తులనాత్మక అధ్యయనం ఐదో ప్రకరణంలో అన్నమాచార్యులకు సంస్కృత, ఔత్తరాహ, దాక్షిణాత్య వాగ్గేయకారులతోను, ఆరో ప్రకరణంలో తెలుగులోని ప్రముఖ వాగ్గేయకారులతోను తులనాత్మక అధ్యయనం ప్రాముఖ్యం వహిస్తుంది చివర పదకవుల భావసామ్యం - అంటే భాషలు వేరైనా భావాలు ఒక్కటే అని - నిరూపితం ఈ అధ్యయనం జాతీయసమైక్యానికి దోహదం చేస్తుంది

తెలుగులోని ప్రముఖవాగ్గేయకారులతో అయినా నాచేసిన తులనాత్మక అధ్యయనం పరిపూర్ణంగాదని నేనెరుగుదును నాకున్న వనరుల్ని, పరిమితుల్ని పురస్కరించుకొని ఈరీతిగా అధ్యయనం చేసే అవకాశం నాకు లభించినందుకు నేనెంతో సంతోషాన్ని ప్రకటిస్తున్నాను కారణం ఈ తులనాత్మక అధ్యయన మార్గంలో నేను ప్రథముణ్ణి కాకపోయినా, తెలుగు ప్రముఖవాగ్గేయకారుల గూర్చి చేసిన తులనాత్మక అధ్యయనంలో ద్వితీయుణ్ణి మాత్రం కాననీ, ఇది తదితర భావి సాహిత్య పరిశోధకులకు - ముఖ్యంగా తులనాత్మక అధ్యయనకారులకు - మార్గదర్శకం కాగలదనీ గంపెడాస నాకుంది నాయీ ఆశ, ఏ లేశమైనా ఫలిస్తే నేను ధన్యుణ్ణని భావిస్తాను!

ఎంత జాగరూకత వహించినా ముద్రణ స్ఖాలిత్యాలు కొన్ని వదలలేదు పుట 20 చివరి పంక్తిలో 1408 అని ఉండవలసింది 1458 అని తప్పుగా ముద్రితమైంది పుట 41 మొదటి పంక్తి మొదటనే 'వల్లభాచార్యులు'కు బదులు 'చార్యులు' అని అచ్చయింది ఇలాంటి అల్పదోషాలు మరికొన్ని అక్కడక్కడా దొర్లాయి వాటిని సహృదయ పాఠకులు గమనించి మన్నించగలరని భావిస్తున్నాను

సుధర్మ
విజయదశమి
6-10-93

ఎస్. గంగప్ప

PREFACE

At present, Comparative study of Literatures has become popular among students of Literature It is true that the comparison of one or more literatures gives an understanding that the feelings of all poets are one and the same and there by we find that one-ness and commonness among all literatures Thus comparative study of literatures will help different people of different anguages to achieve this goal of unity and integration of our nation

In 1982, I have taken up a Research project on a topic entitled "A Comparative study of Annamacharya with Famous Saint-Singers-' with an idea of studying comparatively Annama charya with the saint-singers and poets like Jayadeva in Sanskrit in addition to Northern saint - singers like Namadeva, Jnanadeva, Vallabha, Chaitanya, Meera and Surdas, Southern saint - singers like Panniddaralwars in Tamil and Purandaradasa and Kanakadasa in Kannada to be a back drop for my study in general and Krishnamacharya, Tallapaka Peda Tirumalacharya, China Tirumalacharya, Kshetrayya Ramadas, Sarangapani, Munipalle Subrahmanyakavi and Thyagaraja in Telugu in particular Annamacharya, a great and famous Vaggeyakara in Telugu flourished in the fifteenth century and hailed from Tallapaka Village of Cuddapah District in Andhra Pradesh He, being a staunch devotee of Sri Venkateswara, lived in his life time at Tirumala, the Seven Hills, which is the abode of Lord Sri Venkateswara He composed 32,000 Sringara and Adhyatma Sankeerthanas with Sri Venkateswara Mudra He propagated Visishtadwaita Philosophy founded by Sri Ramanujacharya

At a critical time when it was felt that without any financial assistance, it might not be possible for me to continue this research project, I was awarded a senior Researh Fellowship for Literary Criticism by the Department of Cultural Affairs, Government of India, New Delhi (now merged with the Department of Human Resource Development) for two years to carry on my research project My thanks are due to the Department for the

timely help and encouragement to bring out this work in this form My thanks are also due to The Tirumala Tirupati Devasthanams Tirupati, for providing me with Financial Assistance for publication of this work

This book is devided into two parts which are sub-devided into seven chapters with an initial zero chapter of Preface which gives an idea of brief origin and development of Padakavitha (lyrical poetry) in Indian Languages in general and in Telugu in particular

The first chapter in the Part one is an important one in which short life sketches of Annamacharya and others are described Second to Fourth chapters are devoted to evaluate Sringara, Bhakti, Madhura Bhakti, Adhyatmikatha, Neethi, Vairagya and Sangitha and Abhinaya which are present in the Sringara and Adhyatma Sankeerthanas of Annamacharya as he is a towering personality among Vaggeyakaras and Saint - singers

The remaining three chapters form part two in the fifth chapter, the Sanskrit Saint-singers Jayadeva, Lilasuka and Narayana Thirtha and Northern and Southern Saint-singers are compared and contrasted where as in the sixth chapter, the important Telugu lyrical poets-Saint singers- are compared and contrasted. The seventh chapter is a concluding one in which my study has been summed up

This being the first of its kind, I hope, will help for further study in this field in particular and students of comparative literature in general Through this study, we can achieve unity and integration of our nation along with emotional integration among the people of our country

Sudharma,
Vijaya Dasami
6-10-1992

Prof S Gangappa

అంకితం

వందనమిదె - పద్మనాభ ! హరి !
అందుకొమ్మ - సుందర సురుచిర ! ॥పల్లవి॥

చెరలోన బుట్టి - చీకట్లు బాపి
అరవిరైన మనసు - లానందింపగ
చెరనుండి తొలగ - జేసితి రక్షణ
త్వర నుగ్రసేన - నరపాలకులను ॥వంద॥

గీత బోధించి, జి - గీషువైన నరుని
చేత భీష్మాదుల - సిలుగుల వడ జేసి
భీతి బాపినావు - ప్రీతినొసగినావు,
ప్రాతమార్చి, జగ - ద్రక్షకా ! మురళీ ! ॥వంద॥

వెలయించినాడ - విమర్శకశోధనము
తులనాత్మకము, న - తుల పదకర్తల పద
ము లల్లితి హార - ముగ, గైకొమ్మదే
బలరామానుజ ! - ప్రకీర్తిత యదురాయ ॥వంద॥

ఎస్. గంగప్ప.

0.0. భూమిక

తులనాత్మక అధ్యయనం ఆధునికయుగంలో ఆరంభమై, ప్రత్యేక ప్రతిపత్తిని సంతరించుకొన్నది. కొన్ని విశ్వవిద్యాలయాల్లో తులనాత్మక అధ్యయనానికి ప్రత్యేక విభాగాలు ఏర్పాటై ఆ దిశలో అధ్యయనం, పరిశోధనలు కొనసాగుతున్నాయి. తద్వారా తులనాత్మక అధ్యయనం ప్రత్యేక విశిష్టతని సాధించింది. సాహిత్యాధ్యయనం రెండు విధాలుగా - అంటే - కాలక్రమానుగుణంగా గాని, తులనాత్మకంగా గాని - చేయవచ్చు. ఇది ఒకే సాహిత్యానికైనా, అనేక సాహిత్యాలకైనా సంబంధించినదై ఉండవచ్చు. అయితే అనేక వాఙ్మయాల తులనాత్మకాధ్యయనమే అధిక లాభకారి, ఉపకారి. ఒకటికంటె ఎక్కువ సాహిత్యాలను తులనాత్మకంగా అధ్యయనంచేసే సమయంలో, వాటిని సరిపోల్చి పరిశీలించినపుడు వాటి సంబంధబాంధవ్యాలు సామ్యవైషమ్యాలు, స్పష్టమవుతాయి. ఇంకా అనేక నూతనాంశాలు వ్యక్తమవుతాయి. ప్రత్యేకించి అనేక సాహిత్యాల తులనాత్మక అధ్యయనం వల్ల వాటిలో కనిపించే సాదృశ్యాలమూలంగా వాటి సన్నిహిత సంబంధ బాంధవ్యాలు, భేదాలమూలంగా వాటికి సంబంధించిన ప్రత్యేకతలూ మనకు స్పష్టమవుతాయి. ఇంతవరకు తెలుగు కన్నడం, తెలుగు తమిళం జానపద గేయాల తులనాత్మక అధ్యయనం[1], వేమన సర్వజ్ఞుల తులనాత్మక అధ్యయనం[2] జరిగిన సంగతి మనకు తెలుసు. అయితే అన్నిటికంటే ముందు ముఖ్యంగా ద్రావిడభాషల తులనాత్మక అధ్యయనంచేసిన ఘనత కాల్డ్వెల్ పండితునికి[3] దక్కుతుంది. ఆ వెనుక తెలుగులో కోరాడ రామకృష్ణయ్యగారు,[4] ఆచార్య గంటి జోగి సోమయాజిగారు[5] భాషాసంబంధి తులనాత్మక అధ్యయనం చేసిన విషయ సర్వపండిత లోకానికీ సువిదితమే.

ఈనాడు అన్ని సాహిత్యప్రక్రియల్లోను తులనాత్మక అధ్యయనం జరుగవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇంతేగాక తెలుగు తదితర ద్రావిడభాషల తులనాత్మక అధ్యయనమేగాక, సంస్కృతం, ఔత్తరాహ భాషల తులనాత్మక అధ్యయనం సైతం ఎంతగానో ఉపకరిస్తుంది. ఇందులో ముఖ్యంగా తెలుగులోని పదకవిత్వ నిర్మాతలైన వాగ్గేయకారుల సాహిత్యసంబంధి తులనాత్మక అధ్యయనం ప్రస్తుతాంశం. ఈ సందర్భంలో అటు సంస్కృతంతోపాటు ఔత్తరాహ సాహిత్యాలలోని ఇటు దాక్షిణాత్య సాహిత్యాలలోని పదకవితల తులనాత్మక అధ్యయనం స్థూలంగానైనా చేయడం అవసరం. ఇది అన్నమాచార్యుల, ఇతర ప్రముఖ వాగ్గేయకారుల తులనాత్మక అధ్యయ

నానికి నేపథ్యంగా ఉండి, అధ్యయన అవగాహనకు సౌలభ్యం చేకూర్చగలదు ఈ అధ్యయనం మూలాన ఆయా భాషా సాహిత్యాల అన్యోన్య సంబంధ బాంధవ్యాలను మరింత చక్కగా నిరూపించ వీలవుతుంది వీటిలోని సమానతల్ని సమీక్షించ సాధ్యమవుతుంది వైషమ్యాలు వింగడించి వివరించ వీలవుతుంది అన్యోన్యంగా ఆయా సాహిత్యాలను, వాటిలోని సూక్ష్మాంశాల్ని సమగ్రంగాను చేసుకోవడానికి సాధ్యమవుతుంది ఈ దృక్పథంలో నా "తెలుగు పదకవిత"[6] గ్రంథంలో కొంత ప్రయత్నం చేయడం జరిగింది ఈ తులనాత్మక అధ్యయనం వలన పైన వివరించినట్లు ఆయా సాహిత్యాలలోని సూక్ష్మాతిసూక్ష్మాంశాల్ని తెలుసుకోవడం ఒక ఎత్తు కాగా, ప్రత్యేకించి జాతీయసమైక్యానికి ఎంతగానో తోడ్పడడం మరోఎత్తు తద్వారా భాషలు వేరైనా, వాగ్గేయకారులు వేర్వేరైనా, అన్ని భాషల, సాహిత్యాల, వ్యక్తుల భావాలు ఒక్కటే అనే ప్రధానాంశం ప్రస్ఫుటమవుతుంది

0.1. పద కవిత - ఆవిర్భావ వికాసాలు

తెలుగులోని వాగ్గేయకారులైన తాళ్ళపాక అన్నమాచార్యులు, ఇతర ప్రముఖ వాగ్గేయకారుల పదకవితల తులనాత్మక అధ్యయనమే ప్రస్తుతాంశమైనప్పటికీ, తమిళం, కన్నడం, అంతకంటే సంస్కృతం, హిందీ మొదలైన ఔత్తరాహ సాహిత్యాలలోని పదసాహిత్య పరిశీలనం గూడా అవసరమే తద్వారా అధ్యయనం సంపూర్ణమూ, సమగ్రమూ అయిన అవగాహన కలుగుతుంది తద్వారా సముచితమైన విషయవివరణ సాధ్యమవుతుంది

ప్రపంచ భాషలన్నింటిలోను పదకవిత, పద్యకవిత అని రెండు విధాలు పాడుకోడానికి ఉపయోగించేది పదం పద్యం చదివేందుకు మాత్రమే పరిమితమైంది మన దేశంలో ఆర్యభాషలు, ద్రావిడ భాషలని రెండురకాలు సంస్కృతమూ, తదపభ్రంశమైన ప్రాకృత భాషలు ఆర్య భాషలు అవి ఆయా ఔత్తరాహభాషలుగా పరిణతి చెందాయి ముఖ్యంగా దక్షిణదేశంలో తెలుగు, తమిళం, కన్నడం ప్రముఖ ద్రావిడ భాషలు వీటిలో ముఖ్యంగా తమిళం కాలాంతరంలో ప్రారంభదశలో పదకవితగానే గుర్తించబడింది. వాస్తవానికి తెలుగు కన్నడ భాషలపై సంస్కృతం తన పెత్తనం నెరపింది కానీ తమిళం తత్ప్రభావానికి లోనుకాదు, పైగా సంస్కృతాన్ని సైతం తనలోనే ఇముడ్చుకొని, తనదైన స్వతంత్ర ప్రతిపత్తిని నిలబెట్టుకొన్నది

ఇంతకూ ప్రత్యేకంగా మనం గుర్తించవలసిన ప్రధానాంశం ఒకటుంది మనదేశంలో సాహిత్యం మార్గ దేశి అని ద్వివిధం ఆయాప్రాంతాల్లో ఆయా పామర

ప్రజలచేత వాడబడి, పాడబడుయూ పరివ్యాప్తమైంది దేశి లక్షణబద్ధమై పండితైక పరమైంది మార్గ ఈ మార్గ దేశి విభాగం మొదట సంగీత పరంగాను, ఆ వెనుక నృత్యపరంగాను, ఆ తరువాత సాహిత్యపరంగాను నిరూపించబడింది. బహుశః—

"సంగీతమపి సాహిత్యం సరస్వత్యాః స్తనద్వయం

ఏకమాపాత మధురం అన్యదాలోచనామృతం" — అనే శ్లోకమే ఈ సంగీత సాహిత్యాలకున్న సంబంధాన్ని స్పష్టం చేస్తూండడం గూడా ఒక కారణమై ఉండవచ్చు అంటే సామాన్యప్రజానీకంలో ప్రచారంలో ఉన్న సంగీతం లక్షణబద్ధమైనట్లే సాహిత్యం సైతం లక్షణబద్ధమై మార్గ అయింది. ఈ మార్గ దేశి విభాగాన్ని సంగీత దర్పణమూ,[7] సంగీత రత్నాకరమూ,[8] నిరూపిస్తున్నాయి ఈ విభాగం దశరూపకంలో[9] నృత్యపరంగా చెప్పబడివుంది దీనివలన తేలిన సారాంశం "నియమబద్ధమై, శిష్ట సమ్మతమును, శాస్త్ర సమ్మతమును అయి ఉత్తమఫణితిని రచింపబడినది మార్గకవిత నియమరహితమై శాస్త్రమున లెక్కక కేవల ప్రజారంజనమునకై రచింపబడినది దేశి కవిత"[10] దీన్ని మనం పద్యకవిత్వానికీ, పదకవిత్వానికీ సమన్వయించుకోవచ్చు పై చెప్పు పూర్వోక్తమైనట్లు ఇది తమిళంకంటే తెలుగు కన్నడ పదకవితలకూ, అటు ఔత్తరాహ సాహిత్యాల్లోని పదకవితలకు సమంగా సరిపోతుంది.

సమస్త సాహిత్యాల్లోను పద్యంకంటే పదమే ముందు ఆవిర్భవించిందన్న విషయం సర్వ పండితాంగీకృతం అంతేగాక పదకవితనుంచే పద్యకవిత్వ ముద్భవించిందనీ, పదమే ప్రాచీనమని రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారి అభిప్రాయం సముచితమైంది "మనదేశంలో చాలా ప్రాతపాటలు వేదసూక్తములు. మనుష్యజాతికి అవి మొదటిరచనలు అని యూహింపవలసినవి వాటి గానమందు తాళములేదు అన్నది మనమిక్కడ గమనింపవలసిన తత్వము రాగ తాళములు రెంటిని కలిపి హృదయంగమములైన భావములను వెలువరుచు భాషను అలంకరించుటయే పదరచనకు పరిపూర్ణస్వరూపము దాని బహిర్బాహ్యానుభవమును మనకప్పుడే సతాళముగనో, వితాళముగనో కావ్యకళారసానుభవమును ప్రాచీన మనుష్యజాతి పాటరూపముననే అనుభవించి రసించినదని పండితులూహింతురు మన పద్యములన్నియు పదముల పరిణామములే అని భావించుటకు పెద్ద సూక్ష్మదృష్టి అక్కరలేదు "[11]

కాబట్టి పద పద్య కవితల్లో పదకవితయే ముందావిర్భవించింది ప్రాక్తన మానవుడు సుఖదుఃఖాది అనుభూతులను పొందినప్పుడు, తదనుగుణంగా ఆడిపాడు

కోవడంలోనే ఈ పదకవిత పుట్టింది అదే కాలాంతరంలో సంస్కరించబడి మరో విధంగా పద్యకావ్యంగా, ప్రౌఢకావ్యంగా, పండితకావ్యంగా అంగీకరించబడి, గౌరవపాత్రమైంది పదకవిత పండితామోదముద్ర నెంతమాత్రమూ పొందక పోయినా, విద్వద్గోష్ఠులలో ప్రస్తావించబడకపోయినా, రాజగౌరవం సంపాదించక పోయినా దాని దారిన అది నడుస్తూనే ఉంది అభివృద్ధి చెందుతూనే ఉంది సామాన్య ప్రజల మన్ననలకు పాత్రమవుతూనే వచ్చింది చివరికి రాజగౌరవం పొందడమేగాదు పండితాదరణకు సైతం పాత్రమైంది

ఈ పదకవితావిర్భావాన్నిగూర్చి మౌల్టన్ పండితుడు వెలిబుచ్చిన అభిప్రాయాలు సహజమూ, సర్వసమాదరణీయమూ

"The improvised lyrical song, communal or individual, popular or artistic, is probably the simplest and most spontanious form of lyrical expression The true song is primarily the instinctive outburst of emotion or emotional thought in language which by aptness of word and rythm echoes suggests the under lying emotion by melody of time and harmony of stanza is adapted to such modulations of the singing voice as naturally distinguish emotional utterance The song is, therefore, more than any other lyrical kind a musical cry"[12]

"That the popular or traditional ballad is folk poetry, ie, poetry that has originated usually oral form among a homogeneous, non literary people, and has been handed down among them by word of mouth, is generally conceded "[13]

అదేవిధంగా తెలుగులోను పదమే ప్రప్రథమంగా పుట్టింది నన్నయ్యకు ముందు ఎంతో దేశికవిత అనబడే జానపదకవిత ఉండివుంటుంది అది లిఖితంకాక కేవలం మౌఖికం (oral)గా ఉండి ఒక నోటినుంచి, మరో నోటికి, ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి పోయి ఎన్నో మార్పులకు చేర్పులకు లోనై ఎంతో కాల గర్భంలో కలిసిపోయింది. ఇది తెలుగుజాతికే దురదృష్టం తమిళంలో ప్రాచీన కవిత అంటే లిఖితమైన ఈ పదకవితలే దేశి అయిన తెలుగుకవిత నాలుగువిధాలనీ, అందులో మధురకవితారీతిలో చేరినది పదకవిత అనీ లాక్షణికోక్తి 'తెల్గుకవిత యాశు, మధుర, చిత్ర, విస్తరములని నాల్గు తెఱగుల గలదని లాక్షణికులనిరి ఆంధ్ర మధురకవిత యనగా పాటలు మొదలైనవి. లక్షణదీపికలోనీ విషయమిట్లు

చెప్పబడినది మధుర కవిత్వంబన్నది నాటకాలంకారంబులు, కళికోత్కళికలు, విభ క్త్యాది దేవతోదాహరణములు, సప్తతాళనటనలు, నల్లొట్లు, గీతప్రబంధములు, చతుర్భద్రికాష్టభద్రికలు, బిరుదావళి, నామావళి, భోగావళి, రంగఘోష, త్యాగఘోష, చతురతర సంఘటనలు, యక్షగానంబున వెలయు పదంబులు దరువులు, ఏలలు, ధవళంబులు, మంగళహారతులు, శోభనంబులు, నుయ్యాలజోలలు, జక్కులరేకు పదంబులు, చందమామ సుద్దులు, అష్టకంబులు, ఏకపద, ద్విపద, త్రిపద, చతుష్పదాష్టపదులు నివి యాదిగా గల్గునవి "[14]

0.2. పద నిర్వచనం ·

'పదం' అంటే సామాన్యార్థంలో పాట అనే వాడుక రాగ తాళ సహితమై ఉండవచ్చు. లేదా కేవలం స్వరసహితమూ కావచ్చు ఇది జానపదుల సాహిత్యంలో స్పష్టంగా తెలుస్తుంది కోలాటం, దంపుళ్ళ పాటల్లో తాళముంటుంది రాగంతోపాటు. విసర్రాయి, కపిలి పాటల్లో రాగమేగాని తాళానికి అవకాశంఉండదు అయితే రెండింట లయ ఉండి తీరుతుంది, 'పదం' పాటమన్నది జనవ్యవహారం.

భరతముని పద నిర్వచనం ఇలా ఉంది—

"గాంధర్వం యన్మయా ప్రోక్తం, స్వరతాళ పదాత్మకమ్
పదం తస్యభవేద్వస్తు స్వరతాళానుభావకమ్
యత్కించి దక్షరకృతం తత్సర్వం పదసంజ్ఞితమ్
నిబద్ధంచానిబద్ధంచ తత్పదం ద్వివిధం స్మృతమ్
అతాళంచ, సతాళంచ ద్విప్రకారంచ తద్భవేత్
సతాళంచ ధ్రువార్థేషు నిబద్ధం తచ్చవై స్మృతమ్"[15]

—స్వర తాళ పదాత్మకమైంది గాంధర్వమనీ, స్వరతాళానుభావకమైన పదమే వస్తువనీ, అర్థసహితమైన అక్షరాలతో కూడినది పదమనీ, ఈ పదం నిబద్ధం, అనిబద్ధం అని రెండువిధాలనీ, అవి అతాలము, సతాలమునని రెండు విధాలనీ భరతుని నిర్వచనం "నియతాక్షర సంబంధముకలిగి, ఛందోయతి సమన్వితమై తాలపాతము అతో కూడిన పదము నిబద్ధమనబడును యతిపాదనియమము లేనిదియును, అనియతాక్షరమును అగు పదము అనిబద్ధమనబడును"[16] "దేశీయవ్యవహారములలోని దరువునుంచి ధ్రువ పదమనే లక్షణ నామంగాని, ధ్రువ పదంనుంచి దరువు అనే వ్యవ

హారంగాని వచ్చి ఉండవచ్చునని ప్రాజ్ఞుల అభిప్రాయము"[17] సంగీత పరిభాషలో ఈ పదాలు ప్రబంధాలనబడతాయి పైని భరతముని చెప్పిన విధంగానే మతంగుడు, శార్ఙ్గదేవుడు, చివరికి వేంకటమఖి వరకు అందరూ లక్షణాల్ని వివరించారు

పదకవితా పితామహుడు, సంకీర్తనాచార్యుడు అని ప్రసిద్ధిపొందిన తాళ్లపాక అన్నమాచార్యుడు సంస్కృతంలో 'సంకీర్తన లక్షణం' రచించాడు అది ప్రస్తుతం అలభ్యం కానీ అతని మనుమడు చిన తిరుమలాచార్యుడు దానిని తెలుగులోకి పద్యాత్మకంగా అనువదించాడు [18] భరతాదులు చెప్పిన రీతిలోనే పద నిర్వచనం ఉంది

"పదమగు సుప్తిజ్ఞన్తము
పదమవయవ, మవయవియును బదమనఁబరఁగున్
దుది నీ తెఱఁగులన్నియుఁ
బదకవితా మార్గసార్వభౌముఁడు దెలిపెన్ "[19]

ఈ పదాలు శృంగారవైరాగ్య పదాలని ద్వివిధం శృంగార పదాలు గ్రామ్యోక్తులతో కూడి ఉండవచ్చు

"పదములు శృంగార వధూ
మృదుమధుర మనోజ్ఞ వాక్యమిశ్రమములైనన్
విదితార్థ గ్రామ్యోక్తులు
పదిలముగాఁ దొంకమెఱఁగి పలుకఁగఁ జెల్లున్"
"పల్లవ నారీ ప్లేచ్ఛా
ద్యుల్లాస మనోజ్ఞ బంధురోక్తులు చవిమై
చెల్లును గ్రామ్యములైనను
హల్లీసకముఖ్య నాటకాదిక ఫణితిన్"[20]

అయితే శృంగార పదాల్లాగాక, వైరాగ్య పదాలు ఉదాత్తంగా ఉండడం అవసరం.

"వైరాగ్య వృద్ధికర గం
భీర పద శ్రేణి బొసఁగఁ బెనుపుచు నగ్రా
మ్యా రమ్య విష్ణు చరితో
దారములై యున్నఁ జాలు ధరణిన్నెలయున్"[21]

—వీటినే అధ్యాత్మ పదాలంటారు ఈ పదాలు సంస్కృతంలోనేగాక ప్రాకృతాది దేశ భాషల్లో చెప్పవచ్చు వీటికి పద్యాల్లాగా యతిప్రాసలు వర్తిస్తాయని భరతాదుల మతం. ఈ పదాలు వృత్త, నిబంధ, అనిబంధాలని మూడు విధాలు ఈ నిబంధ పదంలో నాలుగు పాదాల చరణ మొకటిగానీ, అంతకు మించిగాని ఉండవచ్చు ఇలాంటి చరణాల అర్థాన్ని వదలక అన్నిటికీ ఏక వాక్యతతో గుది గ్రుచ్చినట్లు మరల మరలా భాసిల్లునట్టి పల్లవి ఉంటుంది ఇది పల్లవి, శిఖా పదమని ద్వివిధం 'పద సమాన మాన పాద యుగ్మము కలది' పల్లవి అందులో నగం ఏకపాదం గలది శిఖాపదం ఈ నిబంధపదంలో పల్లవి ఉంటే శిఖాపదముండదు శిఖాపదముంటే పల్లవి ఉండదు. ఇలాంటి పల్లవి, శిఖాపదాలతో గూడిన నిబంధ పదం చతుర్ధాతుక, త్రిధాతుక, ఏక ధాతుకాలని చతుర్విధం కాని ఏకధాతుపదం అరుదుగా ప్రయుక్తమవుతుంది వృత్తాలు నాలుగుపాదాలతోను, జాతులు రెండు పాదాలతోను ఉన్నట్లే సంకీర్తనలు కూడా చతుష్పాద, ద్విపాదాకృతితో ఉంటాయి. ఇట్టి కీర్తనలతో దరువు, వాక్యం, అర్ధచంద్రిక ఏల, గొబ్బిళ్ళు, చందమామ పదాలు అనేవి రెండుపాదాలతో ఉంటాయి ఇవిగాక అష్టపది, పదమాలిక, శరభపాదం అనే పదవిశేషాలున్నాయి, ఇంక అనిబంధపదం అంటే అనిరుక్తపదం ఇది తాళబంధచ్ఛందో విరహితమై చూర్ణాఖ్యతతో ఉంటుంది దీనిని తాళగంధి అనిగూడా అంటారు ఇది సూక్ష్మంగా అన్నమాచార్యులు సంస్కృతంలో చెప్పిన సంకీర్తనలక్షణం దీనికిలక్ష్యంగా వేలసంఖ్యలో ఆతడు సంకీర్తనలు రచించి తరించాడు [22] ఈ పదలక్షణం అన్నిభాషలకు వర్తిస్తుంది

0.3 వాగ్గేయకారుడు

పైని వివరించిన పదకవులను పదకారులనీ, పదకర్తలనీ, వాగ్గేయకారులనీ అంటారు వాగ్గేయకారలక్షణాల్ని తెలుసుకొందాము

"తాళ్ళపాకవారి కాలమున సంకీర్తమునకే పదమనియు వ్యవహారము దానికే గేయమనియు నేటివ్యవహారము కృాత సంశబ్దనే- కీర్తించునది కీర్తనము సమ్యక్ కీర్తనము (గీయత ఇతిగీతం) పాడబడునది గీతము లేదా గేయము కాగా అవాఙ్మానసగోచరమగు దివ్యశక్తిని కీర్తించి పాడునది కీర్తనము లేక సంకీర్తనమైనది ఇట్లు గీయమానమగు కీర్తనమే భక్తుని హృదయమును పరమాత్మునిపాదసన్నిధికిఁగొంపోవునది 'పదగతౌ' అని అమరము. అందువలన అట్లు తీసుకొనిపోవునదే పదమనియు రూఢికెక్కినది ఇట్లు నాడు కీర్తనము, పదము అనబరగిన రచన సంగీత సాహిత్య

ముల సమ్మేళనరూపము ప్రాచీనలాక్షణికు లందలి సాహిత్యాంశమును 'వాక్' అనియు, సంగీతాంశమును గేయమనియు వ్యవహరించిరి వీనికే క్రమముగా మాతు' ధాతు సంజ్ఞలుకూడ కలవు"[23] పదంలోని మాతు లేక వాక్కు -సాహిత్యాన్ని, ధాతు లేక గేయాన్ని - సంగీతాన్ని రచనచేయగలవాడు వాగ్గేయకారుడు శార్ఙ్గదేవుడు సంగీత రత్నాకరంలో వాగ్గేయకారుని గూర్చి నిర్వచించిన వాటిని రజనీకాంతరావుగారు విపులంగా వివరించారు [24]

"వాఙ్మాతు రుచ్యతే గేయం ధాతురిత్యభిధీయతే
వాచం గేయంచ కురుతేయః సవాగ్గేయకారః

—కాగా ఈ వాగ్గేయకారలక్షణా లీ విధంగా చెప్పబడ్డాయి

"శబ్దానుశాసన జ్ఞాన మభిదానప్రవీణత
ఛన్దః ప్రభేద వేదిత్వ మలంకారేషు కౌశలమ్"

ఈ వాగ్గేయకార లక్షణాలు ఉత్తమకవికుండవలసిన లక్షణాలలో ఏ మాత్రమూ తీసిపోవనీ, పైపెచ్చు కవికంటే ఉత్తమ వాగ్గేయకారునిలో సంగీతాదికళల్లో పరిజ్ఞానముండాలనీ స్పష్టమవుతుంది వాగ్గేయకారుని 'బయకారు' దనడం వాడుకలో ఉంది. చతురకల్లినాధునకు, రామామాత్యునకు 'రాయబయకార' (రాజ వాగ్గేయకారుడు) అనే బిరుదు ఉన్నట్లు తెలుస్తూంది [25]

మాతూంశ్చ ధాతూ నుభయాన్ కరోతి
యస్తం విదుశ్చోభయంకార సంజ్ఞం
తమేవ లోకా బయకార నామా
వదం త్యపభ్రంశ పదేన సర్వే"

—అంటే మాతువు, ధాతువు, అనే రెంటిని చేయగలవాడు ఉభయకారుడనీ, కానీ ప్రపంచంలో ఉభయకారుడనడానికి బదులు అపభ్రంశమైన బయకారశబ్దంతో పిలుస్తున్నారనీ గోవింద దీక్షితులు శబ్దవ్యుత్పత్తిని వివరించారు [26]

0.4 సంస్కృతంలో పదకవిత

తెలుగులో వెలసిన పదకవితనుగూర్చి తెలుసుకొనే ముందు సంస్కృతం, ఔత్తరాహ భాషలు, తమిళకన్నడభాషలలో అరంభమై వికాసంపొందిన పద కవిత్వాన్ని

స్థూలంగా తెలుసుకోవడం అవసరం ఇది తరువాతి ముఖ్యమైన ఫలనాత్మక అధ్యయనానికి ఎన్నోరీతుల ఉపకరిస్తుంది

భక్తిభావన భారతీయ తత్వం భక్తితోపాటు పదకవిత ప్రారంభమైంది నిజానికి వేదసూక్తాలే మొట్టమొదటి పదాలన్న రాళ్ళపల్లివారి మాటలు పూర్వోక్తం సామవేదం గాన యోగ్యమైందన్న సంగతి సర్వపండిత లోకానికీ సువిదితమే భరతముని నాట్యశాస్త్రంలోను, శార్ఙ్గదేవుడు సంగీతరత్నాకరంలోను, అభినవగుప్తాచార్యుడు అభినవభారతిలోను సంగీత విషయాలను వివరించారు క్రీ॥ శ॥ 12 శ॥ కాలంలో వెలసిన జయదేవుని గీత గోవిందం అష్టపదులలో రచితమైన సంస్కృతంలోని పద-గేయ కావ్యం ఆ వెనుక లీలాశుకుడు శ్రీకృష్ణకర్ణామృతం శ్లోకాల్లోనే రాసినా అందులోని శ్లోకాలు సంగీతసభల్లో వాడబడుతూనే ఉంటాయి

తెలుగులో ప్రథమ వాగ్గేయకారుడైన అన్నమాచార్యుడు సంస్కృతంలోను దాదాపు వంద పదాలు మనోహరంగా రచించి ఉండడం గమనించదగ్గ అంశం

శివనారాయణ తీర్థులు సంస్కృతంలోనే శ్రీకృష్ణ లీలాతరంగిణిని ఎంతో మనోజ్ఞంగా రచించారు

రామదాసు, నాదోపాసకుడు త్యాగరాజుగూడా సంస్కృతంలో పదరచనచేసి తమ పాండిత్యాన్ని ప్రకటించుకొన్నారు

ఇలాగా సంస్కృతంలో ఎందరో మహానుభావులు పదరచనచేసి భక్తిప్రపత్తుల్ని వెల్లడించి తరించారు

0 5 ఔత్తరాహ భాషల్లో పదకవిత .

సంస్కృతంలోలాగే భారతీయ భాషల్లోను భక్తిప్రపూరితమైన గీతాలు రచించబడి ప్రచారంలోకి వచ్చాయి ఇందుకు జైన, బౌద్ధసిద్ధుల చార్యాకచర్యగీతాలు తమ ప్రభావాన్ని వెరపాయని శ్రీ రాఘవన్‌గారి అభిప్రాయంలో సామంజస్యముంది 'While in the West of India the Jain mystics were producing this kind of electric literature, in the East the Buddhist Siddhas of Sahaja cult were composing in symbolic language (Sandha-

Bhasha) philosophical songs called Charya-gitas as Charya-gitas were all set to music and in a way, may be considered to have paved the way for the emergence of the Hindu Saints and their songs in the Indian Languages "[27] కృష్ణభక్తికి వంగదేశం ఆటపట్టు దీనికి మూలవిరాట్టు వల్లభాచార్యుడు వంగదేశంలో వల్లభాచార్యుని తరువాత కృష్ణభక్తి పారమ్యంపొందింది ప్రచారంచేసిన మహనీయుడు చైతన్యస్వామి ఈ భక్తుడు సంస్కృతంలో రెండు స్తోత్రాలు మాత్రమే రచించి, ఆలపించినా, ఈతని శిష్యులు వంగభాషలోను, సంస్కృతంలోను అనెక కృష్ణభక్తిప్రాధిత పదాలు రచన చేసి పరిపుష్టం చేశారు వల్లభాచార్యుల శిష్యులు "అష్టఛాప్" అనిపేరు గడించిన ఎనమండుగురు అందులో ప్రముఖ భక్తాగ్రేసరుడు సూరదాసు

సూరదాసు కృష్ణభక్తిలో మైమరచి, మైమరపించిన మహాభక్తుడు, హిందీలో సూరదాసుతోపాటు దాసత్రయంలో తక్కిన ఇద్దరు కవులు, తులసిదాసులు అలాగే విద్యాపతి మైధిలభాషలో రాధాకృష్ణ భక్తిప్రతిపాదకాలైన ఎన్నోపదాలు రచించాడు ఇతడు మనక్షేత్రయ్యతో అన్నివిధాలా సరితూగగల వాగ్గేయకారుడు విద్యాపతి పదాలను చైతన్యస్వామి ఆలపించి తన్మయత్వం చెందేవాడట ఇక్కడే పేర్కొదగ్గ మరో పదకర్త చండీదాసు విద్యాపతి చండీదాసుల గూర్చి అరవిందులు ప్రశంసించారు "The deisre of the soul for God is there thrown into symbolic figure in the lyrical love cycle of Radha Krishna This accomplished lyrical form springs at once to perfect birth from the genious of the first two poets who used Bengali tongue, Vidyapathi, a consummate artist of word and line and the inspired singer Chandidas in whose name stand some of the sweetest and most poignant and exquisite love lyrics in any tongue "[28]

మహిళాలోకంలో రాజస్థాన్‌కి చెందిన మీరాబాయి మహాకృష్ణ భక్తురాలు ఈమె రాజస్థానీ, గుజరాతీ, వ్రజ, హిందీభాషల్లో సుమారు 240 కృతులు కృష్ణభక్తి పారమ్యంగా రచించి తరించింది శ్రీ అరవిందుచే మీరాభక్తిని ప్రస్తుతించారు "Another type is created in the perfect lyrics of the Rajput

Queen, Mirabai in which images of Krishna symbol are more directly turned into a song of the love and persuit of the devine lover by the soul of the singer "[29]

ఇలాగే మహారాష్ట్రలో యాన్నై మంది మహాభక్తులుండేవారు వారిలో జ్ఞాన దేవ నామదేవులు క్రీ శ 13, 14 శ కాలంలో అభంగు లనబడే భావగీతాలు భక్తి పూరితంగా రచించి ఆలపించారు భక్త రామదాసు, భక్త తుకారామ్ పేర్కొనదగ్గ మహనీయులు వీరి అభంగులు సైతం పదాలే ఇందులోని సంగీతం, సంగీతం ద్వారా భక్తి ప్రచారంలోకి వచ్చాయి ఇలాగా ఉత్తరభారతంలో భక్తిప్రపూరితమైన పదకవిత విరాజిల్లింది

0 6 దాక్షిణాత్య భాషల్లో పదకవిత :

ఇలాగా సంస్కృతంతోపాటు ఔత్తరాహభాషల్లో పదకవిత ఆలస్యంగానే ఆరంభమైందని చెప్పవచ్చు. అంతకంటే ముందే దాక్షిణాత్యభాషల్లో అంటే ద్రావిడ భాషల్లో ముఖ్యమైన తమిళంలో చాలా ముందుగానే ఈ వైష్ణవ భక్తిపూరితమైన పదాలు రచితమైనట్లు తెలుస్తుంది తమిళం, కన్నడం, తెలుగు సాహిత్యాల్లో భక్తి, నీతి, వైరాగ్యపూరితమైన పదకవితలు కోకొల్లలుగా వెలిశాయి తెలుగులోని పద కవితల గూర్చి తెలుసుకొనేముందు తమిళం, కన్నడం సాహిత్యాల్లోని పదకవితల గూర్చి గ్రహించడం అవసరం

0 6 1 తమిళంలో పదకవిత

పూర్వోక్తమైనట్లు తమిళం ప్రాచీన కాలంనుంచి తనదైన పద్ధతిని, మౌలిక తని నిలబెట్టుకొన్న సాహిత్యం అందుకు ప్రభువులుసైతం సహకరించడం మెచ్చు కోదగ్గ అంశం "తమిళ ప్రదేశములో పండితులకు, కవులకు తగిన ప్రోత్సాహ మిచ్చుటకై, వారివారి రచనలు పరీక్షించి, ఆయా రచనల విలువలను నిర్ణయించు నిమిత్తమై, ఆ దేశప్రభువులు ఒక పండిత పరిషత్తు నేర్పఱచిరి ఆ పరిషత్తును 'సంఘమ్' అని వ్యవహరించుచుండెడివారు తమిళ వాఙ్మయ చరిత్రనుబట్టి ఈ పరి షత్తు క్రీ పూ 500 సం॥ల నుండి, క్రీ శ 2వ శ వరకును అమలులో నున్నట్లు తెలియవచ్చుచున్నది ఇందువలన, ఆ నడుమగాగల కాలమంతయు 'సంఘకాలము'

అని వ్యవహరింపబడుచుండెడిది. అటు పిమ్మట 3వ శ నుండి 5 శ వఱకు గల కాలము 'సంఘో త్తర' కాలమనియు, "జైన, బౌద్ధ కాలమనియు చెప్పబడుచున్నది 6వ శ నుండి 9వ శ వఱకుగల కాలము భక్తికాల మనబడుచున్నది "[30]

ఈ భక్తి పదకవిత మొదట దక్షిణ దేశంలోనే ఆరంభమైనా, ఉత్తరదేశానికి వెళ్ళి, మళ్ళీ అటునుంచి దక్షిణాదికి తిరిగి వచ్చింది ఈ విషయాన్నే రాఘవన్ గారిలా పేర్కొన్నారు "The cycle came (from north) full round and reached South India again Through music, dance and dance-drama the influence of Jayadeva spread South-wards and in Telugu, Kannad, Tamil and Malayalam Universal stories and plays on devotional themes were composed in Sanskrit and these languages Kirtana and Bhajana flowed from Maharashtra chiefly and from Bengal some extent, so that on a soil already the seed-bed of Bhakti the flow of these fresh waters from other areas, fed to a rich new crop of devotional music and dance-drama "[31]

తమిళదేశంలో శైవవైష్ణవ మతాలు ప్రాచీనమైనవి శైవ సమయాచార్యులకు నాయన్మారులనీ, వైష్ణవమతాచార్యులకు ఆళ్వారులనీ పేరు ఆళ్వారులు పన్నిద్దరు ఉండే వారనీ తెలుస్తుంది మతసంబంధమైన వాదోపవాదాలు జరుగుతూ ఉండేవి ఆయా మతసంబంధి ఆచార్యులు రచించిన భక్తిరసగీతాలే తరువాతి కాలంలో గ్రంథరూపంలో వెలయించబడ్డాయి శైవగీతాలకు తిరుమరై అనీ, వైష్ణవ గీతాలకు నాలాయిర ప్రబంధమనీ పేర్లు నాయన్మారులు అంతకంటే ఆళ్వారులు భక్త్యుద్రేకంతో ప్రజల భాషలో పాడిన మధురగేయాలే ప్రాచీన కాలంనుంచి ప్రసిద్ధికెక్కాయి [32] నాయన్మారులలో ప్రసిద్ధుడైన మాణిక్యవాచకరు దేశికవితాశాఖకు చెందిన ఉచ్చనగాయల పాటలు, గొబ్బిపాటలు, జోలపాటలు వంటి మధురకవితను వెలయించాడు ఆళ్వారుల గీతాలన్నీ మధురగీతాలే [33] ఈ విష్ణు భక్తిగీతాలు నాలుగువేలున్నాయి ఆళ్వారులలో నమ్మాళ్వారు శ్రేష్ఠుడు వీరిలో సుప్రసిద్ధ భక్తురాలు ఆండాళ్ (గోదాదేవి) పెరియాళ్వారు పుత్రిక, భక్తి పారవశ్యంతో ముప్పై పాశురాలు పాడింది [34] ఆండాళ్ కృష్ణభక్తిని గూర్చి శ్రీ అరవిందులు ప్రశంసించారు "This (Krishna Bhakti) is given still more direct turn by a Southern poetess (Andal) is the image of herself as the bride of Krishna"[35] తమిళంలోని శైవ వైష్ణవ కవులు అనేక భక్తిపూరితాలైన పదాలు రచించడమూ, అవి గానాను

కూలంగా ఉండడమూ విశేషం [36] తమిళంలోని దివ్యప్రబంధాలు, తేవారమ్‌పదాలుగా దేవాలయాల్లో పరమపవిత్రంగా వాద్యాల తోడ్పాటుతో కీర్తించబడేవి [37] మలయాళం చాలాకాలంవరకు తమిళంతోనే కలిసి ఉండడంవల్ల అందులో అతి ప్రాచీన పదకవిత అని పేర్కొదగ్గ కవిత లేదేమో కానీ, జానపదకవితకు కొదవలేదు. అయితే 18వ శ లో ఆటకథ అనబడు కథకళి ఆరంభమైంది, 'కృష్ణనాట్టం' అన్నది 'గీతగోవిందం' ను అనుసరించి వ్రాయబడిందని విజ్ఞుల అభిప్రాయం.[38]

ఇలాగా తమిళంలో పదకవిత సహజమై, భక్తిపూరితమై అనాదినుంచి వ్యాప్తి లోనికి వచ్చిందన్న విషయం స్పష్టం

0 6 2 కన్నడంలో పదకవిత

కన్నడ సాహిత్యం 9వ శ లో ప్రారంభమైంది కానీ అంతకుముందు, సమకాలికంగానూ జానపద కవిత వెల్లివిరిసింది తమిళంలోలాగే, కన్నడంలోను శైవవైష్ణవ మతావలంబులు ఈ పదకవితల్ని వెలయించారు వచనకారుల్లో చెప్పుకోదగ్గ ప్రముఖుడు బసవేశ్వరుడు అంతకంటే ముందు కాశిమయ్య, ఆ తరువాత అక్కమహాదేవి వచన రచనచేసి దేశిసాహిత్యాన్ని పరిపోషించారు [39] ఇవి పేరుకు వచనాలేగానీ రాగయుక్తంగా పాడుకోదగ్గ పాటలే ఆ తరువాత కృష్ణభక్తిపూరిత పదరచన అంటే దాససాహిత్యాన్ని పేర్కొనవలసి ఉంది తమిళనాడులోని నాయన్మారులా, ఆళ్వారులా భక్తి కన్నడదేశానికి ప్రాకి అక్కడకూడా ఆయా మతాలు అభివృద్ధి చెందాయి 'The impulse spread from Tamilnadu to adjacent Karnataka where comparable to the Nayanmars and Alwars two groups of saints arose the Virasaivas or Lingayats and Haridasas,"[40] మతంతోపాటు పదరచన పరాంకోటికెక్కినది దాససాహిత్యం లోనే క్రీ శ 13వ శ లో ఉడిపి దగ్గర ద్వైతమత ప్రవక్తలైన మధ్వాచార్యులు అవతరించి శైవమతానికి బసవేశ్వరునిలాగా భాగవతధర్మాన్ని వ్యాప్తిలోనికి తెచ్చారు ఇతని శిష్యుడు పద్మనాభతీర్థులు ఇతని శిష్యుడే శ్రీపాదరాయలు కన్నడంలో 'దేవరనామము' లనబడే కీర్తనలను రచించి పూజాసమయంలో పాడించే పద్ధతిని ప్రారంభించిన ఘనిత ఇతనికే దక్కింది [41] ఈ పదాల్లోని భక్తి శృంగారాదులు శ్రోతల్ని ఆకర్షిస్తూ ఉంటాయి శ్రీపాదరాయల ముఖ్యశిష్యుడు వ్యాసరాయస్వామి,

నూర్లకొలది మనోహరమైన కీర్తనల్ని రచించి వ్యాసకూటంతోపాటు, దాసకూటాన్ని ఉన్నతస్థితికి తెచ్చిన ముఖ్యుడు[42] వ్యాసరాయల ప్రియశిష్యులలో ప్రథమగణ్యుడు పురందరదాసు, వాగ్గేయకార చక్రవర్తి, కర్ణాటక సంగీతానికి తన పదరచనతో చక్కటి బాటలువేసిన కర్ణాటకసంగీతపితామహుడు తెలుగులో వేలకొలది పదాలు రచించిన అన్నమాచార్యుని సమకాలికుడు[43] "The great art of the Pada-singers of this school, Purandaradasa (1480-1564) is revered as founder of Modern Karnataka music His Padas, the model and source of inspiration for Thyagaraya, are remarkable for their devotion, moral teachings, popular sayings, wit and satire and philosophical truths "[44] అని అభివర్ణించిన డా॥ రాఘవన్‌గారి మాటలు స్మరించదగ్గవి

వ్యాసరాయ ప్రియశిష్యుల్లో మరో ఉత్తమ పదకర్త కనకదాసు గురువు వ్యాసరాయలచేతనె ప్రశంసించబడ్డవాడు ఇతడు ఇంకా గోపాలదాసు, విజయదాసు, జగన్నాధదాసు ప్రభృతులు పదరచనచేసి కన్నడసాహిత్యంలోని దాససాహిత్యానికే ఎంతో పుష్టిని తుష్టిని చేకూర్చిన పదకర్తలు వారినందరినీ స్మరించడం మన కర్తవ్యం

0.7 తెలుగు పదకవిత - వికాసం .

తెలుగుసాహిత్యం క్రీ శ 11వ శ లో వెలిసింది అయితే అతఃపూర్వమే దేశిసాహిత్య మనబడే జానపద సాహిత్యం విరివిగా ప్రచారంలో ఉండే ఉంటుంది. అది పండిత సాహిత్యమైతే ఇది పామర సాహిత్యం అందుకే తెలుగు సాహిత్యాన్ని పండిత సాహిత్యమూ, పామర సాహిత్యమూనని లేదా శిష్టసాహిత్యమూ, శిష్టేతర సాహిత్యమూనని వింగడించవచ్చు. శిష్టసాహిత్యంకంటె ముందే శిష్టేతర సాహిత్యం ఉద్భవించినా, ప్రామర్యం పొందినా అది సామాన్య ప్రజలకు మాత్రమే పరిమితమైంది రాజాదరణ లభించిన శిష్టసాహిత్యం పండితలోకంలో ప్రబలింది, లిఖితమై చాలావరకు నిలచింది పామరసాహిత్యం మౌఖికం కావడంవల్ల కాలగర్భంలో ఎంతో కలిసిపోయింది.

తెలుగుసాహిత్యంలోని శిష్టేతర కవితాస్రోతస్విని మూడుపాయిలుగా ప్రవహిస్తూ వచ్చింది మొదటిది కేవలం జానపదకవిత. దానిపుట్టుక అనాది. లిఖితం కాలేదు. కేవలం మౌఖికం మాత్రమే

రెండోది నన్నయకు పూర్వం శాసనాల్లో అక్కడక్కడా చోటుచేసుకున్నా పాల్కురికి సోమనాథునితో ప్రారంభమైనది ద్విపదకవిత దీనికి మూలం జానపదులలో వ్యాప్తిలో ఉన్న ఏలలు, జోలలు మొదలైన జానపదరూపాలే ఆధారం [45] ద్విపదను గ్రహించడమేగాదు పాల్కురికి దీనికి కావ్యభాషా ప్రతిపత్తిని కల్పించాడు. అంటే పండితులుసైతం గౌరవించేట్టు పాటుపడ్డాడు [46] ఆనాడు 'పండితలోకంలో సంస్కృతానికేగాని, దేశి అయిన తెలుగుకు ప్రాధాన్యం లేకపోవడంవల్ల దాన్ని ప్రామాణికం చేయడంకోసం—

"తెనుఁగు మాటలనంగ వలదు, వేదముల
కొలదియ కాఁజూడు డిల నెట్టులనినఁ
బాటి తూమునకును బాటి యౌనేనిఁ
బాటింపఁగా సోలయును బాటికాదె," [47] — అని పట్టుపట్టి అంగీకరింపజేసినట్లు స్పష్టంగా తెలిసే విషయం ఇక్కడ ఈ ద్విపద శైవమత ప్రచారం కోసమే ప్రారంభమైనా, ఆ వెనుక తెలుగులో దీనికి పండితాదరణ లభించింది

మూడోది వైష్ణవమత ప్రాధాన్యంతో అన్నమాచార్యుని (1408-1503) తో ప్రారంభమైన పదకవిత ఈ పదకవితకు పూర్వం కృష్ణమాచార్యుడు (1268-1323) సింహగిరి వచనాలు రచించి తరించాడు ఇవి పేరుకు మాత్రమే వచనాలు కానీ పదంలా పాడుకోడానికి భక్తిప్రపత్తిని ప్రకటించడానికి ఉపకరించేవే వీటికి అంతగా ప్రచార, ప్రాధాన్యాలు రాలేదు అయినా అలాంటివే వేంకటేశ్వర వచనాలనే పేరుతో పెద తిరుమలాచార్యుడు తదనంతరకాలంలో రచించడం జరిగింది అనాది నుంచి పామరప్రజలను అలరిస్తూ వచ్చిన జానపదగేయరీతుల్ని గ్రహించి, అనేక పదకవితల్ని శిష్టకవితల్లో ఒక భాగంగా వెలయించి - పండిత ప్రశంసకు పాత్రమైన పద్యకవితా పీఠం పక్కనే పదకవితకు సైతం - సరిపీఠం వేసిన ఘనత అన్నమాచార్యునికే దక్కింది పై పెచ్చు — పూర్వోక్తమైనట్లు - సంస్కృతంలో 'సంకీర్తన

లక్షణం' రచించి, పదకవితకు విశిష్టతనీ, గౌరవ ప్రతిపత్తిని కలిగించి, ప్రామాణికతను సంప్రాప్తింప చేశాడు. అంటే దీనికి నిబద్ధతని నిరూపించాడు[48] ఈ పదాలు శృంగార, ఆధ్యాత్మికపదాలని రెండు విధాలు యాగంటివారి పదాలు తత్వాలు, వచనాలు వెలిశాయి అన్నమాచార్యుని పద్ధతిలోనే అతని పుత్రుడు పెద తిరుమలాచార్యుడు, మనుమడు చిన తిరుమలాచార్యుడు పదాలు రచించి, పదకవితకు ప్రాముఖ్యాన్ని తెచ్చారు

సంకీర్తన, పదమూ అని పిలువబడుతూన్న ఈ పదం క్షేత్రయ్య కాలంనాటికి శృంగార పదమనే ప్రసిద్ధికెక్కింది. దీనికి అభినయం జోడింపబడింది ఆనాటి నుంచి పదాభినయం ప్రారంభమైంది[49] రామదాసు కీర్తనలు రచించి భజనపద్ధతిని ప్రవేశపెట్టాడు సారంగపాణి శృంగారపదాలు, నీతివైరాగ్య సంబంధి అయిన ఆధ్యాత్మ కీర్తనలు రచించాడు[50] నాదోపాసనలో ముక్తిపొందిన త్యాగరాజు రచనలు కృతులు సాహిత్యంకంటే సంగీతమే ఇందు ప్రాధాన్యం వహించింది పోతులూరి వీరబ్రహ్మం, సిద్దయ్య ప్రభృతులు తత్వాలనబడే పదరచన చేశారు మునిపల్లె సుబ్రహ్మణ్యకవి సైతం సంగీతంలో సాహిత్య ప్రాముఖ్యంగల పదరచన చేశాడు ఇలాగా ఎంతరో మహానుభావులు పదకవితలకీ పట్టంగట్టి పరిపోషించి వాగ్గేయకారులుగా ప్రసిద్ధికెక్కారు

ఈ స్థూలపరిశీలన తదనంతర ప్రకరణాల్లో అన్నమాచార్యులతో ప్రముఖ వాగ్గేయకారుల పదకవితల తులనాత్మక అధ్యయనానికి ఉపకరించగలదు ఆయా సందర్భాల్లో అవసరమైన మరిన్ని వివరాలతో పరిశీలించడానికి సైతం ఈ భూమిక అనుకూలిస్తుంది

సూచికలు

1 i) సుందరం, ఆర్ వి యస్ తెలుగు కన్నడ జానపద గేయాలు
ii) ,, తెలుగు సాహిత్యంలో దేశికవిత
iii) గంగప్ప, ఎస్. జాతికి ప్రతిబింబం-జానపద సాహిత్యం

2 అప్పారావు, గంధం వేమన సర్వజ్ఞులు

3 Rt Rev Robert Caldwell — A Comparative Grammar of the Dravidian or South Indian Family of Languages III Edn 1956

4 i) రామకృష్ణయ్య కోరాడ — దక్షిణదేశ భాషాసారస్వతములు.

ii) రాధాకృష్ణశర్మ, చల్లా — దక్షిణభారత సాహిత్యములు

5 జోగి సోమయాజి, గంటి — ఆంధ్రభాషావికాసము

6 i) గంగప్ప ఎన్ — తెలుగులో పదకవిత

ii) „ — 'తెలుగు, తమిళ, కన్నడ పదకవితలు' తెలుగు (సాహిత్యమాసపత్రిక) జూన్, 1987

7 "మార్గదేశివిభాగేన సంగీతం ద్వివిధం మతమ్
ద్రుహిణేన యదుద్దిష్టం, యదుక్తం భరతేనచ
తన్మార్గోహి యయోరీత్యా. యత్స్యాల్లోకానురంజనం
దేశేదేశే సంగీతం తద్దేశిత్యభిధీయతే"
(సంగీతదర్పణము)

8 "దేశేదేశేజనానామ్ యదుచాచ్యా హృదయరంజకమ్
గీతంచ వాదనం నృత్తం తద్దేశిత్యభిధీయతే"
(సంగీతరత్నాకరము)

9 "ఆద్యం భావాశ్రయం నృత్యం, నృత్తం తాళలయాశ్రితమ్
ఆద్యం పదార్థాభినయోమార్గో దేశీతథాపరమ్"
(దశరూపకము)

10 లక్ష్మీకాంతం, పింగళి — ఆంధ్రసాహిత్యచరిత్ర-పు 28-33

11 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి — సాహిత్యోపన్యాసములు - 3 క్షేత్రయ్య పదసాహిత్యము-పు 12,13

12. ప్రభాకరశాస్త్రి, వేటూరి — సింహావలోకనము-పు 42

13. Moulton, R G — Methods and Materials of literary Criticism- Pg 12,14

14	,,	The Modern study of literature- An Introduction to literary Theory and Interpretation- P 605
15	భరతముని	నాట్యశాస్త్రము-అధ్యా 32, శ్లో 25-47
16	అప్పారావు, పి ఎస్ ఆర్	నాట్యశాస్త్రము- అధ్యా 32-పు 809
17	రజనీకాంతరావు బాలాంత్రపు	ఆంధ్రవాగ్గేయకారచరిత్రము-పు 56,57
18	చినతిరుమలాచార్యుడు	సంకీర్తన లక్షణము vol I The Minor works of Thallapaka Poets- Ed. by V Vijaya Raghavacharya and G. Adinarayana Naidu-1935
19	పైదే పద్యం 24 పు 141	
20	పైదే ప 56,58 59	
21	ఆనందమూర్తి, వేటూరి	తెలుగు సంకీర్తనలక్షణము - లక్ష్య లక్షణ సమన్వయము- భారతి, ఆగస్టు 1971, పు 11-16
22	,,	తాళ్ళపాకకవుల పదకవితలు- భాషా ప్రయోగవిశేషాలు- శ్వే భా పు 2
23	పై 17వ సూచికలోని దే పు 48-55	
24	పైదే పు 33, 34, 37 53	
25.	గోవిందదీక్షితులు	సంగీతసుధ
26	Raghavan, V	The Great Integrators The Saint Singers of India- P 19
27	Sir Aurobindo	The foundations of Indian Culture- P 361
28	పైదే	
29	వరదాచార్యులు, ధనకుధరం	ఆళ్వారులు- దివ్య ప్రబంధములు- పు. 13, 14

30	పై 26వ సూచికలోనిదే పు 19	
31	రాధాకృష్ణశర్మ, చల్లా	తమిళ సాహిత్యము- దక్షిణ భారత సాహిత్యములు- పు 24, 25
32	పై 27వ సూచికలోనిదే పు 362	
33	పై 31వ సూచికలోనిదే పు 27	
34	పై 26వ సూచికలోనిదే పు 21, 22	
35	వ్రాస్టి, కె యం	(అను) రాధాకృష్ణ శర్మ, చల్లా మల యాళ సాహిత్యము- దక్షిణ భారత సాహిత్యములు- పు. 116-133
36	1) సుందరం, ఆర్కియస్	కన్నడ సాహిత్యచరిత్ర-పు 215-220
	11) మరియప్పభట్ట, ఎం	సంక్షిప్త కన్నడ సాహిత్య చరిత్రె పు 189-197
37	పై 26వ సూచికలోనిదే పు 24	
38	చిదానందమూర్తి, ఎం	ఉగాభోగగళు మత్తు వచనగళు: ప్రబుద్ధ కర్ణాటక- సం. 46 క్రోధన. సం చైత్ర-సంచికే, మైసూరు విశ్వ విద్యాలయ, మైసూరు-1964-65
39	రామకృష్ణశర్మ, గడియారం	కన్నడ సాహిత్య చరిత్ర- దక్షిణ భారత సాహిత్యచరిత్ర- పు 92-94.
40	1) పైదే పు 94	
	11) పై 17వ సూచికలోనిదే పు 151	
41	పై 26వ సూచికలోనిదే పు 25	
52	గోపాలకృష్ణమూర్తి, శ్రీపాద	దేశి సారస్వత విభూతి- కిన్నెర (డిశంబర్ 1953)—పు. 553
43	పైదే	
44	సోమనాథుడు, పాల్కురికి	బసవపురాణము- పు 8, 9
45	వివరాలకు	నా "తెలుగులో పదకవిత"-పు.51-63
46	వివరాలకు	నా "క్షేత్రయ్య పదసాహిత్యం"
47	వివరాలకు	నా "సారంగపాణి పదసాహిత్యం"

1.0 అన్నమాచార్య, ప్రముఖ వాగ్గేయకారులు: జీవితరేఖలు

తాళ్ళపాక అన్నమాచార్యులను ఇతర ప్రముఖ వాగ్గేయకారులతో సరిపోల్చి తులనాత్మకంగా అధ్యయనం చేయ బూనుకొనే ముందు అన్నమాచార్యుల జీవిత చరిత్రను పరిపూర్ణంగా అవగాహన చేసుకోవడం అవసరం ఆ వెనుక ఆయా ప్రముఖ వాగ్గేయకారుల జీవితరేఖల్ని తెలుసుకొని, తద్వారా ఆయాపదకర్తలతో అన్నమాచార్యుల్ని తులనాత్మకంగా పరిశీలనచేస్తే అన్నమాచార్యులకు తదితరులకు గల సామ్యవైషమ్యాలు, భేదసాదృశ్యాలు స్పష్టమవుతాయి అప్రయత్నాని కిది నేపథ్యంగా ఉపకరించగలదు ఇదే సందర్భంలో ఇతర ప్రముఖులైన పదకర్తల జీవితరేఖలలో సంపదించే విశేషాల్ని సైతం మనం గుర్తించ గలుగుతాము

1.1 తాళ్ళపాక అన్నమాచార్యుడు(1408-1503) .

ఈ తులనాత్మకాధ్యయన ఆలయానికి మూలవిరాట్టు తాళ్ళపాక అన్నమాచార్యుడు తదితర వాగ్గేయకారులు ఉత్సవవిగ్రహాలు ఆ మూల విరాట్టు చుట్టూ ఈ ఉత్సవ విగ్రహాలను తిప్పుతూ ఊరేగించడమనే పరిశీలనమే ఈ ప్రస్తుత తులనాత్మక అధ్యయనం ఆ దేవతల ఊరేగింపులో ప్రేక్షకులైన భక్తుల హృదయాలను ఆనందింపజేయడమే ఈ సహృదయ విమర్శన లక్ష్యం

అన్నమాచార్యుల తండ్రి, తాతముత్తాతల నివాసం కడపజిల్లా, తాళ్ళపాక గ్రామం వీరు నందవరీక బ్రాహ్మణులు. ఋగ్వేదులు, ఆశ్వలాయన సూత్రులు, భారద్వాజ గోత్రులు ఇలాంటి వంశంలోని నారాయణసూరికి, అతని ధర్మపత్ని లక్కమాంబకు శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో "విరుదు గణ్తియల ముప్పిది కరారంబగు నందకాంశమున వైశాఖ విశాఖా నక్షత్రమున, చక్కని గ్రహములుచ్చ యమున మూడలర"[1] అన్నమాచార్యుడు జన్మించాడు ఈతడు 1424లో జన్మించి, 1503లో దివ్యధామం చేరినట్లు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు నిర్ణయించారు[2] ఈ విషయాన్ని బలపరచారు డా॥ వేటూరి ఆనందమూర్తిగారు[3] కానీ అనేకాధారాలతో గౌరిపెద్ది రామసుబ్బశర్మగారు అన్నమాచార్య జననం 1458 అని నిరూపించారు,

"అన్నమయ్య క్రీ శ 1424 క్రోధి సం వైశాఖశుద్ధ పూర్ణిమనాడు విశాఖానక్షత్రమందు జన్మించినట్లు కీ శే ప్రభాకరశాస్త్రిగారు పేర్కొనియున్నారు శాస్త్రిగారే వేంకటేశ్వర వచనములకు పీఠికవ్రాయుచు (1945 పీఠిక పు 12, 13) అన్నమయ్య జన్మకాలము క్రీ శ 1408 అనివ్రాసి, అన్నమాచార్య చరిత్రపీఠిక (1949 పీఠిక పు. 2, 3)లో దానిని సవరించి క్రీ శ 1424 అని వ్రాసినారు డా॥ వేటూరి ఆనందమూర్తిగారు 'తాళ్ళపాక కవులకృతులు- వివిధ సాహితీ ప్రక్రియలు. అనే గ్రంథమున (పు 60–65) దీనినే బలపరచుచు శ్రీసాధు సుబ్రహ్మణ్యశాస్త్రిగారి నిర్ణయమును, శ్రీ వాగంటి శేషయ్యగారి నిర్ణయమును త్రోసిపుచ్చిరి

"1408 విరోధి వైశాఖశుద్ధ పూర్ణిమ విశాఖానక్షత్రమున నబలు విరక్తుడగు అన్నమయ్య ఈ విధముగ లెక్కించెననుట సమంజసము '[4]

అన్నమాచార్యుడు కొండనెక్కె సమయానికి పదహారేండ్లవాడని చెప్పిన ప్రభాకరశాస్త్రిగారి మాటలను అంగీకరించక అన్నమాచార్యుని మనుమడు చిన్నన్న అన్నమాచార్య చరిత్రలో చెప్పినట్లు కొండనెక్కెనరికి ఎనిమిదేండ్లే అని భావించి ఐదోఏటనే ఉపనయనం జరిగినట్లు విశ్వసించి, దానికి తగిన ఉపపత్తులు గౌతమ ధర్మ సూత్రాలనుంచి ఉదాహరించి ఈ విధంగా స్థాపించారు రామసుబ్బశర్మగారు. "ఇక దుర్బలాహారులగు నేటివారు గూడ కాలినడకన ఎనిమిదవయేటనే కొండనెక్కుచుండుట ప్రత్యక్షమైన విషయమే అట్లు అన్నమయ్యయు, పుట్టినదాది యెనిమిదవ యేటనే కొండనెక్కియుండుట వింతగాదు

"ఈ లీల నెనిమిది యేడుల పిన్న
బాలుఁడయ్యును నిష్ఠఁబనిఁబూని యతఁడు

•

వితతవృత్తంబుల వేంకటపతికి
శతకంబు కుతుకంబు సమకూరజేసి
పదిరెండు నామముల్ బాగుగాఁదీర్చి
సదమలాచారుఁడై సనుదెంచి యతఁడు" (అన్నమాచార్య

చరిత్రము పు 23, 24) అని చిన్నన్న, తాతగారి చరిత్రమును దగ్గర దగ్గర కాలముకో విన్నవాడు చెప్పుచుండగా శ్రీ శాస్త్రిగారు కోమలమతి... మయ్యను సుకుమారునిగా భావించి ఎనిమిదవయేట కొండనెక్కించుటకు...

హించిరి "[5] అని తెలుపడం సమంజసంగానే ఉంది కాబట్టి అన్నమాచార్యుని జననం **1408** అనడమే సముచితమని నేను సైతం భావిస్తున్నాను

ఇది ఇలా ఉండగా కామిశెట్టి శ్రీనివాసులు మరికొన్ని యుక్తులతో ఈ అభిప్రాయాన్ని బలపరచారు "పెద తిరుమలాచార్యుల సంకీర్తనల తొలిరాగి రేకుల లోని మాటలు కూడ పరిశీలింపదగినవి. 'శాలివాహన శకవరుషంబులు 1424 అగు నేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బ॥ ౧౨ మొదలుగాను, తాళ్ళపాక అన్నమాచార్యులంగారు తమ కొమరుఁడు తిరుమలాచార్యులను దినమొక సంకీర్తన శ్రీవేంకటేశ్వరునకు అంకితముచేసి చెప్పుమనఁగాను, విన్నపముచేసిన సంకీర్తనలు' అని పెద తిరుమలాచార్యుల సంకీర్తన రచనా ప్రారంభముచే తెలుపడం జరిగింది ఈ దృష్టితో చూచినపుడు- తళ్ళపాక అన్నమాచార్యులు జన్మించినది శా శ 1330 (క్రీ శ 1408), వేంకటేశ్వరుడు ప్రత్యక్షమై సంకీర్తన రచనల కాదేశించినది శా శ 1346 (క్రీ శ 1424), అన్నమాచార్యుల నిర్యాణం శా.శ 1424 (క్రీ శ 1503) అని నిశ్చయానికి నేను రావడం జరిగింది శ్రీయుతులు సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, వాగంటి శేషయ్య, గౌరిపెద్ది రామసుబ్బశర్మ, ఆచార్య బి ఎన్ రెడ్డి ఈ విషయాలను అంగీకరించారు . సదాశివరాయలు పరిపాలించే కాలంలో తాళ్ళపాక తిరువెంగళనాథుడు తిరుమల దేవాలయంలో ఒక శాసనం వేయించాడు. అది శా శ 1468 నాటిది తాళ్ళపాక అన్నమయ్యగారి జన్మనక్షత్రంనాడు వైశాఖ-విశాఖలో వేంకటేశ్వరస్వామికి రెండుపళ్లనుండలు ఉభయమిచ్చే వైనం తెలుపబడింది

"చిన్నన్న చరిత్ర, శాసనం అన్నమాచార్యుల జన్మతిథిని గురించి - మాస, నక్షత్ర నామాలచే తెలుపుతున్నవి ఉపలబ్ధాలైన ఆధారములనుబట్టి, రాగిరేకులలోని వాక్యరచనా విధానాన్నిబట్టి, పెద్దలూహించిన భావసరణిని బట్టి నా బుద్ధికందినంత వరకు 'అన్నమాచార్యులు శా శ 1330లో వైశాఖ మాసమున విశాఖ నక్షత్రయుక్త దినమున (సర్వధారినం నిజవైశాఖ (వైయాసి) మాసమున శుక్లచతుర్దశి బుధ వారమున క్రీ శ 1408 మేనెల 9వ తేదీన) జన్మించె' నను సాధు సుబ్రహ్మణ్య శాస్త్రిలగారి వాక్యాన్నే నేను ప్రమాణంగా స్వీకరిస్తున్నాను "[6]

అన్నమాచార్యుడు శ్రీ వేంకటేశ్వరునిపై దినానికి ఒక సంకీర్తన చొప్పున రచించి సమర్పిస్తూ అతని జీవితకాలంలో ముప్పైరెండువేల సంకీర్తనలు రచింపా

దన్న సంగతిని అంగీకరిస్తూ, పరిశీలిస్తే గూడా అన్నమాచార్యుని జీవితకాలం 1408—1503 అని స్పష్టమవుతుంది.[7] ఇది బలవత్తర కారణమని చెప్పక తప్పదు అంచే అన్నమయ్య జననం 1408 సం అని సిద్ధాంతం.

చిన్నవయస్సులో అన్నమాచార్యుని తలిదండ్రులు, పదిన పసులు చెబుతూండగా చేస్తూ ఉండేవాడు యధారీతిగా ఒకరోజు పసులకోసం కసువుకోసి తెమ్మనగా, వెళ్ళి చేతివేలు కోసుకొని బాధపడి విసిగిపోయాడు తెలిసీ తెలియని వయసులోనె, శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుపతికి వెళ్ళుతూన్న భక్త బృందంతో కలసి వెళ్ళిపోయాడు మోకాళ్ళ ముడుపువద్దకి చెప్పుల కాళ్ళతో నడచి వెళ్ళి అలసిపోయి భక్తులను వదలి రాతిబండమీద నిద్రపోయాడు అలివేలుమంగ వచ్చి అతని అలుపుతీర్చి వెళ్ళిపోతుంది అమ్మ ఇచ్చిన ప్రసాదం మూలంగా అతడు నరససాహిత్య పారీణుడై అలమేలుమంగాంబపై శతకం ఆశుపుగా చెప్పాడు ఆ వెనుక పదాలు పాడుకొంటూ కొండమీదికి వెళ్ళి, కోనేరు మొదలైన వాటిని దర్శించి, స్నానాదులు ముగించి, శ్రీ వేంకటేశ్వరుని దర్శించి పులకితుడవుతాడు. అర్చకులు తీర్థప్రసాదాలు, శఠగోపం ఇచ్చి పంపుతారు పాపనాశనాదుల్లో అవగాహనుడై శ్రీ వేంకటేశ్వరునిపై శతకం చెప్పాడు స్వామిదర్శనానికి పోగా తలుపులు బిగించి ఉండడం గమనించి, ఆవేశంతో అంతకుముందే చెప్పిన శతకంలోని పద్యాలు మళ్ళీ చదవగానే తలుపులు వాటికవే తెరచుకొన్నాయి అర్చకులు ఆశ్చర్యచకితులయ్యారు స్వామివారి ముత్యాలపేరు అన్నమయ్య పాదాలపై బడుతుంది అచటి వైఖానసార్చకులు అబ్బురపడి, అతడు సామాన్యుడుకాడని, స్వామి అపరావతారమనీ కీర్తిస్తారు ఆవెనుక స్వామి ఆదేశానుసారం ఘనవిష్ణుయతి అన్నమయ్యను శంఖచక్రాంకితునిజేసి, పంచసంస్కారాలు గావించి, శరణాగతి ధర్మాన్ని బోధించి వైష్ణవ మతావలంబిగాచేసి పంపుతాడు.

తల్లిదండ్రులు పుత్రుని గానక బాధపడి ఎలాగో చివరికి తిరుపతి చేరి వెతికి అన్నమయ్యను ఇంటికి తీసుకొనిపోతారు అన్నమయ్య యుక్తవయస్కుడు కాగానే తల్లిదండ్రులు తిరుమలమ్మ, అక్కలమ్మలనే ఇద్దరుకన్యలతో అన్నమయ్య వివాహం చేస్తారు శఠకోప ముని వద్ద సకల వేదవేదాంత పఠనం పూర్తి చేసుకొంటాడు శ్రీ వేంకటేశ్వరునిపై భక్తితో పదరచనచేసి ఆడిపాడుకొంటూ ప్రసిద్ధి కెక్కుతాడు

ఇతని బాల్యమిత్రుడు సాళవనరసింగరాయలు పెనుగొండలో రాజ్యం చేస్తూండి, ఇతనిని పిలిపించి శృంగార పదాలు పాడించుకొని మురిసిపోతాడు. ఆనందంతో అన్నమయ్యను ఎంతగానో సత్కరిస్తాడు చివరికి తనపై సైతం అలాంటి శృంగార పదాలు చెప్పమని వేడుకోగా అన్నమయ్య తిరస్కరిస్తాడు హరి నామస్మరణంలో నానిన నాలుక నరునినామం స్మరించ లేదని గట్టిగాచెప్పాడు. కుపితుడైన రాజు అన్నమాచార్యుని శృంఖలాబద్ధుని గావిస్తాడు

"ఆకటి వేళల అలపైన వేళల
తేకువ హరినామమే దిక్కుమఱి లేదు" (5-100)—

అనే పదం పాడగానే సంకెళ్లు ఊడిపోతాయి వెంటనే అన్నమాచార్యుని మహిమను గుర్తించి పాదాక్రాంతుడవుతాడు రాజు ఆ వెంటనే ఘన సత్కారం చేసి పంపించివేస్తాడు అన్నమాచార్యుడు క్షమించి, శ్రీవేంకటేశ్వరుని సేవకై శేషజీవితాన్ని వినియోగించుమని దీవించి వెళ్ళిపోతాడు తిరుమలకు అక్కడ దినానికొక్క పదం చొప్పున రచనచేసి, ఆడిపాడి శ్రీవేంకటేశ్వరుని అర్చనలో కాలం గడుపుతూ ఉంటాడు. పుల్ల మామిడిని తియ్య మామిడిగా మార్చడం, నిరుపేద వివాహానికి ధనం సమకూర్చడం మొదలైన మహిమలు సైతం ప్రదర్శిస్తాడు సంసారిగా ఉంటూ శ్రీవేంకటేశ్వర స్వామి భక్తుడై 32 వేల అధ్యాత్మ శృంగార సంకీర్తనల్ని రచించి తరించాడు 1503లో దివ్యధామం చేరుతాడు పదకవితా పితామహుడనీ, సంకీర్తనాచార్యుడనీ ప్రసిద్ధికెక్కాడు

ఈ మహనీయుని చరమదశలో పురందరదాసు దర్శించినట్లు అన్నమాచార్యుల మనుమడు చిన్నన్న రచించిన, 'అన్నమాచార్య జీవితచరిత్ర' అనే ద్విపద కావ్యంలో పేర్కొన్నాడు

"ఎనయ సంధ్యలకు నీళ్ళియఁ జేకొనుచుఁ
దనరు పురందర దాసాహ్వయుండు
పరమ భాగవతుఁడై పరగుచు నంద
వర కులాగ్రగణియైన వైష్ణవోత్తముఁడు
సవరించు మురవైరి సంకీర్తనములు
కువలయంబునఁ పేరుకొన్న మాత్రమున

తలఁచిన భూతభేతాళ పిశాచ
ములు పాఱిపోవ నిమ్మల పథం బెసఁగ
విని కనియును లోన వెఱఁగంది కొనుచు
చని, తాళ్ళపాక శానసుఁడన్నమయ్య
వెన్నునిఁగానె భావించి కీర్తించి
సన్నుతిసేయ నాచార్య వర్యుండు
నాతని విట్ఠలునిఁగా ననయంబు దలఁచి
ప్రతిచేని గతుల సంభావించె [8]

ఇందులో తాతగారైన అన్నమాచార్యుని(1408-1503) జీవితచరిత్రని చిన్నన్న (1500-1558) రచించడంవల్ల ఏనిని మనం చారిత్రక సత్యంగా గ్రహించడంలో అసామంజస్యంలేదు

కానీ విద్యారత్న ఆర్ ఎస్ పంచముఖిగారు మాత్రం అన్నమయ్య పురందర దాసుల పరస్పర సందర్శనాన్ని శంకించారు అందుకు వారు చూపిన కారణాలివి చిత్తసద్ధిగల మాధ్వుడైన పురందరదాసు, శ్రీవైష్ణవమతానుయాయి అయిన అన్నమా చార్యుని విష్ణువుగానే భావించి కీర్తించడం జరగడానికి వీల్లేదు విద్యానగరంలో వ్యాస రాయలవద్ద ఉపదేశం పొందిన వెనుక పురందరదాసనే పెరుతో పదరచన ప్రారం భించాడు 1500 తరువాతగాని వ్యాసరాయలు రావడం జరగలేదు గనుక, 1500 తరువాత శిష్యుడైన పురందరదాసు తిరుపతిలో అన్నమాచార్యుని దర్శించే అవకాశం లేదు [9] ఇవి సయుక్తికంగా లేవని డా॥ ఆనందమూర్తిగారు నిరూపించారు "వ్యాస రాయలవారు (క్రీ శ. 1446 - 1539) పంద్రెండేళ్ళపాటు తిరుపతిలో శ్రీనివాసుని యాలయమున నర్చకత్వము నెరవుచు క్రీ శ 1486-1498 నడుమ పలుమారులు విద్యానగరమునకు వెళ్ళివచ్చుచుండిన వారచే. 1498లో వెళ్ళి అక్కడే స్థిరపడిన వారును అందువలన ఆ పంద్రెండేండ్ల వ్యవధిలోగాని, కాదనుకొన్న పక్షమున క్రీ శ 1498లో గాని పురందరదాసు వ్యాసరాయల నుపదేశ గురువుగా భావించి గ్రహించియుండును అట్టియెడ చిన్నన్న వ్రాసినట్లు 'పరమ భాగవతు'డగు అన్నమ య్యను (అతని అవసాన కాలమగు) 1503లోఁగా నెప్పుడేని దర్శించియుండుటలో నసంభావ్య మేమియునులేదు" [10] దీనికి డా॥ ఆనంద మూర్తిగారు కన్నడంలోని

సోమనాథకవీశ్వర కృత 'వ్యాసయోగి చరిత్రము'ను, దానికి శ్రీ వి వెంకోబరావు రచించిన సమగ్ర పీఠికను ఆధారంగా గ్రహించారు కాని దీని ఆధారంగానే 1470 నుంచే వ్యాసరాయలు విద్యానగరంలో ఆధ్యాత్మికాధిపత్యం నెరపినట్లు డా॥ ఎం వి కృష్ణారావుగారు వివరించారు "He (Vyasaraja) was also the gaurdian saint of Vijayanagar Empaire and according to Somanatha's description, he spiritully dominated the empire from 1470 A D till his death in 1539 A D"[11] ఇంకా దీనికి తోడు సోమనాథుడు స్వయం వ్యాసరాయల శిష్యుడని తెలుస్తుంది 'Chronologically, after Jayateertha, the most out-standing personality among Vaishnava pontiffs was Vyasaraja whose life has been vividly described by poet Somanatha in his Vyasayogi charitam Somanatha was himself a desciple of Vyasayogi whose Matha was the Principal university in the city of vijayanagar "[12] ఇలాగా వ్యాసరాయల శిష్యుడైనటువంటి గురు జీవిత చరిత్రను "వ్యాసయోగి చరిత్ర మన్న పేరుతో రచించిన సోమనాథ కవి మాటలను మనం ప్రామాణికంగా గ్రహించడం సముచితం కాబట్టి 1470 నుంచి 1569 వరకు విజయనగరంలో ఆధ్యాత్మికాధిపత్యం నెరపిన వ్యాసరాయల శిష్యత్వం 1470-1539 మధ్యకాలంలో పొందివుంటాడు పురందరదాసు అనడం సమంజసమే అన్నమాచార్యుని మరణం 1503లో కాబట్టి చివరి దశలో సందర్శించివుండవచ్చునని చెప్ప వచ్చును కానీ ఒక చిక్కు ఉంది పురందరదాసు జీవితకాలం 1484-1564 అని పలువురు కర్ణాటక విద్వాంసుల అభిప్రాయం[13] సంపదన్ని పరిత్యజించి ఆలుబిడ్డలతో వెళ్ళి గురూపదేశం పొంది అన్నమాచార్యుని దర్శించడానికి తిరుపతికి వచ్చే సమయానికి పురందరుని వయస్సు పైని పేర్కొన్నట్లు కుదరదు అంటే 1484 న జన్మించిన పురందరుడు 1503 ప్రాంతంలో అన్నమయ్యను 20 ఏళ్ళ వయస్సులో దర్శించాడనడం సమంజసం కాదు కాబట్టి స్వగ్రామాన్ని, సంపదన్ని పరిత్యజించి పేదరికాన్ని కొని తెచ్చుకొని భగవంతునిపై భక్తి ప్రపత్తితో పదాలు పాడుకూ వెళ్ళి, గురూపదేశంపొంది, ఆ వెనుక శ్రీనివాసు, పురందరుడుగా మారి పదరచన చేస్తూ, పాడుతూ, ప్రజలకు భక్తి, జ్ఞాన, నీతి, వైరాగ్యాలను ప్రబోధిస్తూ విజయనగరంలో ఉంటూ అహోబిలం, కంచి, వెలూరు మొదలైన క్షేత్రదర్శనం చేసుకొంటూ[14] వెళ్ళి, తిరుపతిలో అప్పటికే ప్రసిద్ధుడైన అన్నమాచార్యుని సందర్శించి ఎంతో కొంతనత్య

సారంకాదు అంటే పూర్వోక్తమైనట్లు అన్నమాచార్యుని చరమదశలో పురందర దాసు సందర్శించి ఉండడనడంవల్ల పురందరదాసు వయస్సు అప్పటికి సుమారు 30 సం లు ఉండవచ్చు కాబట్టి మూడుదశకాల వయస్సు అనంతరం దర్శించా డనుకోవడంలో దోసగులేదు పైపెచ్చు సముచితం గూడా కాబట్టి సోమనాథకవి రచించిన తన గురుజీవితాన్ని 'వ్యాసముని చరితం' సత్యమని విశ్వసించినట్లే చిన్నన్న తన తాత జీవిత చరిత్ర 'అన్నమాచార్య జీవిత చరిత్రము'ను విశ్వసించి అన్నమా చార్య పురందరదాసుల సందర్శనం సంభావ్యమేనని భావించడం ఎంతైనాసమంజసం[15]

అన్నమాచార్యుడు ముప్పైరెండువేల పదాలు రచించినట్లు తెలుస్తోంది అవి శృంగార సంకీర్తనలు, అధ్యాత్మ సంకీర్తనలు అని రెండు విధాలు. సంకీర్తనాచార్యు డనీ, పదకవితా పితామహుడనీ ఈతనికి సార్థక బిరుదులున్నాయి ఇంకా శృంగార మంజరి, అలమేలుమంగాంబ పై చెప్పిన శతకమూ ప్రకటితం మరికొన్ని శతకాలు, ద్విపదలో రామాయణం, వేంకటాచల మాహాత్మ్యం(సంస్కృతం), సంకీర్తనలక్షణం (సంస్కృతం) అనేవి లభించడంలేదు సంకీర్తన లక్షణాన్ని చిన తిరుమలాచార్యుడు పద్యాత్మకంగా తెనిగించిన అంశం పూర్వోక్తం.

'ఆళ్వారులు (ద్రవిడపాశురములు) రచింపఁగా నరవమున ద్రావిడ వేదమనీ, పంచమాగమమనీ పేర్కొనఁబడు దివ్యప్రబంధము నాల్గువేల సంకీర్తనములు పాట్టులు (సినపద్యాదుల వంటివి) కలదికాగా, అన్నమాచార్యుఁ డొక్కఁడే రచించిన యంధ్ర వేదము ముప్పది రెండువేల పాటలు గలది. ఈ సంకీర్తనలు దివ్య ప్రబంధముల ననువర్తించియే పరమాత్మునకు, భక్తజీవులకు పతిపత్నీ భావము, నాయికా నాయక భావము కల్పించి యుజ్జ్వల రసానుభూతి నాదవించుచు, ననేక దేవాలయములలో యర్చామూర్తుల నభివర్ణించుచు, శరణాగతి మహత్త్వమును బ్రతిపాదించుచు నింక ననేక విధముల లోకనీతి ధర్మోద్బోధభూత దయాది విశేషాంశముల వెలయించుచు, నెంతో వింతగా వేడుకగా సంగీత సారస్యముతో సరళని భాషతో వేదవేదాంతేతి హాసాది సూక్తి తదర్థ ప్రతిపాదనములతో వెల్వరిసి, పెరియ వాచ్చాంబిళ్ళై వంటి మహా వ్యాఖ్యాత వెలసెనేని యఖండానంద తాండవముగాఁ పెదపెద్ద వ్యాఖ్యా చమ త్కారములు ప్రవహింపఁదగినట్లు విజ్ఞాన నిధులై విరాజిల్లుచున్నవి "[16]

"సంకీర్తన లక్షణంలో అన్నమయ్య, చిన తిరుమలయ్య జయదేవకవి గీత గోవిందంను కొనియాడారు అంతేకాదు అన్నమయ్య తెలుగు సంకీర్తనములే కాక

నూర్లకొలది సంస్కృత భాషలో కూడా సంకీర్తనములు వేంకటేశాంకితములుగా రచించాడు."[17]

కాగా అన్నమాచార్యుడు ఆనాడు జానపదుల వాడుకలో ఉండిన జానపదగేయ రీతుల్ని అనేకం తన పదాల్లో ఉపయోగించుకొన్నాడు అలాంటి వాటిలో జాజరలు, చందమామ పదాలు, తుమ్మెద పదాలు, సువ్వి, గొబ్బి, ఉయ్యాలల, లాలి, లాల, జోల, శోభన, మంగళపదాలు, మేల్కొలుపులు, తందనాలు, ఛాంగుభళాలు మొదలైన వెన్నో వాడుకొన్నాడు

"అన్నమాచార్యుడు అద్వితీయ ప్రతిభాశాలి, ఋషికల్పుడు. పదం యొక్క అనంతరూపాలను తన రచనలలో ప్రదర్శించాడు సంవాదగీతాలు అన్నమయ్య శృంగార వైరాగ్యాలను పరిపూర్ణంగా సమాన స్థాయిలో ఆరాధించాడు తన తర్వాతి పదకర్తలకు, కీర్తనకర్తలకు ఆయన మార్గదర్శి అయ్యాడు "[18]

అన్నమాచార్యుల భార్యలు తిమ్మక్క, అక్కలమ్మలలో తిమ్మక్క విదుషీ మణి. ఈమె మంజరీ ద్విపదల్లో 'సుభద్రాకల్యాణ' మనే గేయ కావ్యాన్ని రచించి తెలుగులో ప్రప్రథమ కవయిత్రిగా ప్రఖ్యాతి పొందింది.

అన్నమాచార్యులకు తిమ్మక్కకు పెద్ద నరసింగన్న జన్మించాడు ఇతడు వాగ్గేయ కారుడన్న ప్రసిద్ధిలేదు కవికర్ణ రసాయన ప్రబంధ కర్త ఇతడేనని విమర్శ కులంటారు అన్నమాచార్యులకు అక్కలమ్మకు కుమారుడుగా పెదతిరుమలాచార్యుడు జన్మించాడు తండ్రికి దీటైన పదకర్త పెద తిరుమలాచార్యుడు పెద తిరుమలా చార్యుని పెద్ద కుమారుడు చిన తిరుమలాచార్యుడు తాత తండ్రులలాంటి పదకర్త. శృంగార, అధ్యాత్మ సంకీర్తనలు, సంకీర్తన లక్షణము రచించాడు పెద తిరుమలా చార్యుని నాలుగో పుత్రుడు చిన్నన్నగా ప్రసిద్ధ గాంచిన చిన తిరువేంగళనాధుడు పద రచన చేయకపోయినా, ద్విపదల్లో అన్నమాచార్య జీవిత చరిత్ర, పరమయోగి విలా సము, అష్టమహిషీకల్యాణము, ఉషా పరిణయము - కావ్యాలు రచించాడు పెద తిరు లయ్య తక్కిన రెండో, మూడో, ఐదో పుత్రులైన అన్నియ్య, పెద తిరువేంగళ నాధుడు, కోనేటి తిరు వేంగనాధుడు అనే వాళ్ళకు కవులుగాగాని, పద కర్తలుగాగాని పేర్లురాలేదు. చిన తిరుమలాచార్యుని పుత్రుడు తిరువేంగళప్ప రచన అమరుకం

ప్రకటితం కానీ ఇతని ఇతర రచనలైన బాల ప్రబోధిక, సుధానిధి అనేవి ప్రకటించ బడలేదు, ఇలాగా తాళ్ళపాక కుటుంబం మూడు నాలుగుతరాలు, కవితా కుటుంబం కావడం విశేషం

అన్నమాచార్యునితో ఆరంభమైన పదకవిత తదనంతర కాలంలో మూడు పూవులు, ఆరుకాయలుగా విలసిల్లింది అలాంటి వాగ్గేయకారులతో అన్నమాచార్యులను తులనాత్మకంగా అధ్యయనంచేసి, అన్నమాచార్యులతోపాటు, ఆయా వాగ్గేయ కారుల సేవను వివరించి, అన్నమాచార్యుని విశిష్టతను స్థాపించడం ఈ నా ప్రయత్న ధ్యేయం

1 2 సంస్కృతం వాగ్గేయకారులు :

పూర్వోక్తమైనట్లు అన్నమాచార్యులతోపాటు ఇతర ప్రముఖాంధ్ర వాగ్గేయ కారుల గూర్చి తులనాత్మక అధ్యయనం చేయడానికి ముందు సంస్కృతంలో వెలసిన వాగ్గేయకారులను సైతం సంక్షిప్తంగా తెలుసుకొని అన్నమాచార్యులను వారితో పోల్చి చూడడం అవసరం అందుకై సంస్కృతంలో వెలసిన వాగ్గేయకారులు- ఎందరో కవిమాట వాస్తవమైన, ఉన్న ఒకరిద్దరిని— గూర్చి గుర్తించడం అత్యవసరం పూర్వ వాగ్గేయకారుల ప్రభావం తదనంతర వాగ్గేయకారులపై ఎలా ప్రసరించిందో స్పష్టమవుతుంది సంస్కృతంలో జయదేవ లీలాశుకులు, నారాయణతీర్థులు పేర్కొన దగ్గ వాగ్గేయకారులు

1 2.1 జయదేవుడు .

సంస్కృతంలో గీతికావ్య కవులలో జయదేవుడు ప్రథముడు మాత్రమేకాదు ప్రముఖుడుగూడా ఈ గేయ కావ్య రచనతో జయదేవుడు సాహిత్యంతోపాటు సంగీతాభినయాలకు చేసిన సేవ అనన్యసామాన్యం, అనితరసాధ్యం జయదేవ కృతమై ప్రపంచప్రఖ్యాతిగడించిన గీతగోవిందం ఒక రసవద్గేయకావ్యం సాహిత్యం పరంగా చూసినప్పుడు, సంగీతపరంగా ఆలోచిస్తే సంగీతరూపకం, అభినయపరంగా పరిశీలిస్తే ఒకమనోహర నృత్యరూపకం సంగీత, సాహిత్యాభినయ సమ్మేళనమే గీతగోవిందం పరిమాణంలో చిన్నదైనా పై విలువలన్నింటిలోను బృహత్కావ్యం వాని ప్రభావం విశిష్టమైనది అమరరాధామాధవప్రణయేతివృత్త నిరూపకమైన ఈ రచనలో శ్లోకాలు, అష్టపదులు సందర్భోచితంగా రచితమై కావ్యగౌరవమూ, అధ

రాఖీమానాలు కలగడానికి అవకాశం కల్పిస్తున్నాయి ఆయాశ్లోకాలు, లేదా అష్టపదులు వేటికవే విడివిడిగా చదువుకొన్నా వాటి ప్రాధాన్యం రసభావవ్యంజకంగా ఉండి సహృదయ హృదయాలను అలరింపజేస్తాయి కృష్ణభక్తి జయదేవునితోనే ప్రారంభమైందని చెప్పవచ్చు

'అది పంద్రెండవ శతాబ్దారంభం అప్పటికింకా భారతీయసంగీతంలో ఉత్తర హిందూస్థాన్, కర్ణాటకపద్ధతులనే విభజన రాలేదు ఇంకా శార్ఙ్గదేవుని సంగీతరత్నాకరం వెలువడటానికి కాలాబ్దం పూర్తికావలసియున్నది చరిత్రకారులు ఆకాలాన్ని రాజపుత్రయుగం అన్నారు అప్పుడు భారతదేశం అంతా ఖండఖండాలై వేర్వేరు రాజుల పాలనలో ఉంటోంది పడమట పాంచాలం మొదలు తూర్పున గౌడదేశం(బంగాళం) వరకు వేర్వేరు రాజ్యాలు, మహారాష్ట్ర కర్ణాటకాలలో పశ్చిమచాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు, ఆంధ్రదేశంలో తూర్పుచాళుక్యులు, దక్షిణాన చోళులు తమతమ రాజ్య విస్తృతికి కట్టుచేసికొని దేశభాషలలో సాహిత్యకళలను ఉద్ధరించడానికి ప్రారంభించారు అప్పటికప్పుడే రాజరాజనరేంద్రుడు నన్నయభట్టుచేత మహాభారతం తెలుగులో వ్రాయించాడు (1060)" [19]

కావ్యగీతప్రియుడు, కవిపండితగాయకపక్షపాతీ, స్వయంగా సంగీతసాహిత్య పండితుడూ, ప్రబంధరచనాదక్షుడూ అయిన లక్ష్మణసేనుడనేరాజు గౌడదేశాన్ని 1116 నుంచి 1160 వరకు పరిపాలించాడు అతని ఆస్థానంలో పంచకవిరత్నాలన బడే అయిదుగురు కవులుండేవారనీ అందులో ఒక వరకవి జయదేవుడనే ప్రసిద్ధి ఉంది ఇతని జన్మస్థానం, కాలాల గూర్చి వాదాలున్నాయి బాలాంత్రపురజనీ కాంతారావుగారు జయదేవుడు 1090న జన్మించి 1153న పరమపదించినట్లు నిర్ణయించారు [20] ఏ బి కీత్ పండితుడు లక్ష్మణసేనునికాలం 1180-1200 అనీ[21] ఈము వేంకటకృష్ణారావుగారు 1185-1206 అనీ[22], అనేక సంస్కృతకావ్యాలను, చారిత్రకాధారాలను బట్టి 'లక్ష్మణసేనుడు క్రీ శ 1185 నుండి 1206 వరకు నున్నట్లును స్పష్టమగుచున్నది "[23] అని వివరించి, "లక్ష్మణసేనుడు పంద్రెండవ శతాబ్ది వాడనియు అతని ఆస్థానమందున్న జయదేవుడును పంద్రెండవ శతాబ్ది వాడనియు క్రీ శ 1180 ప్రాంతమున లక్ష్మణసేనుని ఆస్థానమందుండుటచే అంతకుపూర్వము పదునైదు ఇరువది వత్సరములకు ముందుగనే అనగా క్రీ శ 1160 ప్రాంతమున గీతగోవింద కావ్యమును జయదేవుడు రచించియుండవచ్చుననియు చెప్పవచ్చును

తన నలుబదవయేట ఆ కావ్యము రచింపబడినదని ఊహించినను జయదేవుని జనన కాలము క్రీ శ 1120 ప్రాంతము కావచ్చునని ఊహించుట అసమంజసముకాదని చెప్పవచ్చును "[24] అని నిర్ణయించారు డా॥ వైద్యుల కృష్ణారావుగారు. జయదేవుని జన్మస్థలం బిందుబిల్వం కానీ కొన్ని శ్లోకాల్లో కేందుబిల్వమనీ, కిందుబిల్వమనీ, తిందుబిల్వమని చెప్పబడింది [25] ఇది బహుశః వ్రాయసగాండ్ర పొరపాటున ఇలా అనేకవిధాలుగా ఉందేమో తెలియదు బిందుబిల్వం ఒరిస్సాలో జగన్నాథక్షేత్రానికి సమీపాన ఉంది కానీ వంగదేశంలోని దిది అంటారు కొందరు అక్కడ ఏటేటా జయదేవుని జన్మదినోత్సవం చేస్తారట కెందూలిచుంచు జయదేవుని మఠమూ, అందు నిలవెత్తు రాధాకృష్ణులవిగ్రహాలు ఉన్నాయి [26] జయదేవుడు ఓఢ్రదేశంలో జన్మించి, వంగదెశంలో ఉత్తమ వాగ్గేయకారుడుగా ప్రసిద్ధికెక్కాడని విమర్శకుల అభిప్రాయం [27] కానీ డా॥ కృష్ణారావుగారు "ఈ విధముగా చారిత్రక ధారములను పరిశీలించినను, వాఙ్మయాధారమును చూచినను జయదేవుడు వంగదేశీయుడే లక్ష్మణ సేనుని ఆస్థానమునందలివాడే అనంతరకాలమున శ్రీజగన్నాథపురమునకు వచ్చి అందు శేషజీవితమును గడపియుండును [28] అని నిశ్చయించారు

జయదేవుని తల్లిదండ్రులు రామాదేవీభోజదేవులని గీతాగోవిందంవల్ల నే తెలుస్తూన్న విషయం

శ్రీభోజదేవ ప్రభవస్య రామాదేవీసుత శ్రీజయదేవకస్య
పరాశరాది ప్రియవర్గకండే శ్రీగీతగోవిందకవిత్వమస్తు" [29]

కొన్ని ప్రతులలో రామాదేవికి బదులు రాధాదేవి అని కనిపిస్తుంది ఏదిఎట్లున్నా జయదేవుడు గీతగోవిందకావ్యంవల్ల ప్రసిద్ధిచెందిన ఉత్తమ వాగ్గేయకారుడు గీత గోవిందం సంగీతసాహిత్యాభినయాల సమ్మేళనం జయదేవకవి ధర్మపత్ని పద్మావతి లని

"వాగ్దేవతాచరిత చిత్రితచిత్తపద్మా
పద్మావతీ చరణచారణ చక్రవర్తి"[30]— అనే శ్లోకంవల్ల స్పష్టమవుతుంది జయదేవుడు రాధాకృష్ణభక్తుడు, రాధాకృష్ణుల అమరప్రణయాన్ని ప్రబంధాలుగా భక్తి పూర్వకంగా గానం చేస్తూండగా పద్మావతి నాట్యంచేస్తూ ఆప్రబంధాల్లోని భావాల్ని అభినయిస్తూ భర్తకుప్రేరణ అయినదట ఆప్రబంధాలే క్రమగతిని గీతగోవిందమై

వెలిశాయి ఇందులో పంద్రెండుసర్గలున్నాయి 24 అష్టపదులున్నాయి కథాగతికి ఉపకరించేలా శ్లోకాలున్నాయి రాధాకృష్ణులు, సఖి ఇందలి పాత్రలు ఏకత్రకథగా భావిస్తే గీతగోవిందం రాధాకృష్ణుల ప్రణయకావ్యం విడివిడిగా ఏఅష్టపదికి ఆ అష్ట పదిగా భావిస్తే ప్రత్యేకంగా అన్నమాచార్యసంకీర్తనలలాగా భాసిస్తాయి ఇది ఇందు లోని విశేషం

"ఇతని (జయదేవుని) అష్టపదులలో కీర్తి ధవళము, మంగళాచరణము, భ్రమరపదము, గరుడపదము వంటి దేశిప్రబంధరీతులు కనిపిస్తాయి 'ప్రళయపయోధి జలే' అను దశావతారాష్టపది కీర్తిధవళము ఇది సంగీత లక్షణ కర్తలు ప్రబంధా ధ్యాయాలలో స్పష్టీకరించిన ధవళ ప్రబంధంగా మాత్రమేకాక, తెలుగు మధురకవితా రీతులలో ఒకటయిన ధవళంగా కూడా మనం గుర్తించవచ్చు అలాగే ద్వితీయాష్ట పది 'శ్రితకమలా కుచమండల' అనేది మంగళాచార ప్రబంధం భ్రమర పదాని కుదా హరణం- 'చందన చర్చితనీల కళేబర పీతవసన వనమాలీ', గరుడపదాని కుదా హరణ- 'వహతిమలయ సమీరే మదన హృదయమువనిధాయ',

రాధా గోవిందుల ప్రణయ, విరహ, విశ్లేష, కలహ, ఖండన, సానునయ, సమాగమ, సంధానముల ద్వారా జీవబ్రహ్మైక్య సంధాన వేదాంతం వ్యంజితమవు తోందని గీతగోవిందం పరమార్థం తెలిసిన పెద్దలు చెబుతారు".[31]

ఇంకా చంద్రాలోకం, రీతిమంజరి, కారకానాదం, తత్వ చింతామణి అనే గ్రం థాలకు కర్త జయదేవుడన్న ప్రతీతి ఉంది ప్రసన్న రాఘవ నాటక కర్తా, శృంగార మాధవీయ చంపూ రచయిత వేర్వేరు జయదేవ నామకులని, గీత గోవింద కర్త అయిన జయదేవుడు కాదనీ తెలుస్తూంది

1 2 2 లీలాశుకుడు

లీలాశుకుడు 'శ్రీకృష్ణకర్ణామృతము' అనే మూడాశ్వాసాల కావ్యరచనచేసి తన భక్తి తత్పరతని, అనంతంగా తానసుభవించి, ఆనందించిన ఆనందామృతాన్ని మనకు సైతం పంచి పెట్టిన మహనీయుడు జయదేవాదులైన వాగ్గేయకారుల్లాగా రాగతాళా లతో పదరచన చేయలేదు అందులో అన్ని శ్లోకాలే అయితే ఆ శ్లోకాలు చాలా వరకు లక్షణ కర్తలు చెప్పిన నిబద్ధ పదాల్లాంటివని సంగీతజ్ఞులు అంగీకరించారు

"జయదేవుని తరువాత యావద్భారత విఖ్యాతి పొందిన వాగ్గేయకారులలో లీలాశుకుడు అగ్రగణ్యుడు ఇతడు సంగీత శాస్త్రంలోగాని, గానంలోగాని ప్రత్యేకంగా కృషిచేసి ప్రసిద్ధి పొందినట్లు చెప్పడానికి తగిన ఆధారాలు లేవుగాని, ఈ మహాకవీ, పరమ భక్తాగ్రేసరుడూ రచించిన కృష్ణ కర్ణామృత శ్లోకాలు గానము చేయని సంగీత సభలుగాని, భజన గోష్ఠులుగాని ఈ నాటికి ఉత్తరభారతంలోగాని, దక్షిణభారతంలో గాని లేవని చెపితే అతిశయోక్తికాదు సభలలో రాగమాలికలుగా విద్వాంసులు గానంచేసే శ్లోకాలు మాత్రమే కాకుండా తాళలయాన్వితములై మృదంగాది వాద్యములతో సహా పాడతగినవి, నృత్యాభినయములతో సామాజికులకు పరవశము కలిగించేవి. నిబద్ధ గేయములనదగిన వృత్తచ్ఛందస్సు లీయన కృష్ణకర్ణామృతంలో నగానికి మించి ఉన్నాయి అందుచేతనె నారాయణ తీర్థుల తరంగాలనూ, క్షేత్రయ్య పదాలను (వాటితో లీలాశుకుని శ్లోకాలను) పాడి నృత్యాభినయ ప్రదర్శనల ద్వారా కూచిపూడి వారు తరతరాలుగా ఆంధ్రమహాజనులను భక్తి పరవశులను చేశారు వాగంటి శేషయ్య గారు ఆంధ్రకవి తరంగిణిలో లీలాశుకుడు 13వ శ లో ఉన్నవాడని వ్రాశారు జయదేవుని తర్వాత నూరేండ్ల వాడయిన లీలాశుకుడు ఆంధ్రదేశీయుడని చాలమంది విద్వాంసుల అభిప్రాయము"[32] అని పేర్కొని రజనీకాంతరావుగారు అనేకోపపత్తులను చూపించారు లీలాశుకుడు ఉత్కళుడని కొందరు తలంచినా, ఆంధ్రదేశీయుడనడానికి అవకాశాలున్నాయి లీలాశుకుడు తన కృష్ణ కర్ణామృత కావ్యాన్ని తెలుగు కవుల్లాగానే ఆశ్వాసాలుగా విభజించడంవల్ల, చింతామణి వేశ్య మూలంగా సన్యసించిన బిల్వమంగళుడే లీలాశుకుడన్న ప్రవాదం ఉండడం చేత, 16 వ శ లోని వెలుగుపూడి వెంగాగ్రణి కృష్ణకర్ణామృతాన్ని తెలుగులోనికి అనువదించడంవల్ల, అదే 16వ శ లోని తెనాలి రామకృష్ణుడు పాండురంగ మాహాత్మ్యములో లీలాశుకుని శ్లోకాలు ఆంధ్రీకరించి ఉండడంవల్ల లీలాశుకుడు ఆంధ్రుడని రజనీకాంతారావు గారి భావన[33]

కానీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారీ విషయాన్ని అంగీకరించలేదు "ఇట్లే శ్రీ రజనిగారి అభిప్రాయాలను కొన్నిటిని యథావస్తుగా అంగీకరించడం కొందరికి సాధ్యం కాకపోవచ్చు లీలాశుకుడు ఆంధ్రుడనుకొనడానికి వారందించిన హేతువులు చాలా దుర్బలములుగా నాకు కానవచ్చుచున్నవి"[31] అయినా రజనీకాంతరావుగారి

ఉపపత్తులు లీలాశుకుడు ఆంధ్రుడనడానికి ఉపకరిస్తున్నాయనడంలో దోషంలేదు ఒక మహనీయుని మన తెలుగువాడుగా చెప్పుకొనడం తప్పుకాదనే భావిస్తున్నాను

ఇంత ప్రసిద్ధుడైన లీలాశుకుడు 1250-1350 మధ్యకాలంలో జీవించేఉంటాడని విమర్శకుల అభిమతం [34a] జయదేవుడే వందసంవత్సరాల తరువాత లీలాశుకుడుగా జన్మించిఉంటాడని కొందరి మతం భాగవత తత్వ ప్రచారకుడైన శుకయోగీంద్రుని అవరావతారమని మరికొందరు భావిస్తున్నారు శ్రీకృష్ణుని లీలావిశేషాలను భక్తి సమ్మోహితుడై సర్వదా గానంచేస్తూ ఉండేవాడు కావడంవల్ల అతనికి 'లీలాశుకుడ'నే పేరు వచ్చిందని కొందరంటారు ఏమైనా లీలాశుకుని హృదయాన్ని బాలకిశోరుడు హరించినట్లే, సంగీత సాహిత్యాభినయజ్ఞులైన సహృదయ హృదయులను శ్రీ కృష్ణ కర్ణామృతంద్వారా ఆకర్షించిన మహాభక్తాగ్రేసరుడు లీలాశుకుడు శ్రీకృష్ణకర్ణామృతము మూడాశ్వాసాల కావ్యం ప్రథమా ద్వితీయ, తృతీయా శ్వాసాలలో నూటపదిచొప్పున శ్లోకాలున్నాయి సామాన్యంగా సంస్కృతంలో సర్గగాని, కాండగాని ఏ ఛందస్సులో ప్రారంభిస్తే, అదేఛందస్సులోనే చివరిదాకా నిర్వహించడం పరిపాటి. లేదా చంపూ, గద్యకావ్యాలున్నాయి కానీ లీలాశుకుడు అలాంటి సిద్ధాంతం అనుసరించినట్లులేదు మూడాశ్వాసాల్లో వివిధ వృత్తచ్ఛందస్సులలో రచన సాగించి ఉండడం ఒక విశేషం ప్రథమాశ్వాసంలో శ్రీకృష్ణ సాక్షాత్కారమూ, ద్వితీయాశ్వాసంలో వివిధ విధాలైన శ్రీకృష్ణలీలా విశేషాలనూ, తృతీయాశ్వాసంలో శ్రీకృష్ణ జీవితంలోని అనేక ఘట్టాలకు సంబంధించిన అంశాలను గూర్చి భక్తి పురస్సరంగా అభివర్ణించాడు ఈ మూడాశ్వాల్లోను శ్రీ కృష్ణ భక్తిని ఉత్తరోత్తరం రమణీయంగా, మధురాతి మధురంగా వర్ణించి తరించాడు అతని భక్తి అద్వితీయమూ, అనన్యసామాన్యమూను భక్తి, శృంగార, నీతి మార్గాలలో లీలాశుకుని కవిత కమనీయమై ఒప్పారుతూంటుంది

సంగీత సభలలో రాగమాలికలుగా గానం చేయడాని కుపకరించే శ్లోకాలున్నాయి. అభినయానుకూలమైన శ్లోకాలకు కొదవలేదు. గేయచ్ఛందో రీతిని రచితమైన నిబద్ధ పదాలంటే వృత్తపదాలు ఉన్నాయి

'సంస్కృత భాగవతం దశమ స్కంధంలోని వ్రేపల్లెలోని బాలకృష్ణుని లీలలు, గోపికాకృష్ణ నాయికా నాయక భావం ఆధారంగా వ్యంజితమైన జీవాత్మ పరమాత్మ సంబంధము రాసక్రీడా మొదలయిన రసవద్ఘట్టాలన్ని లీలాశుకుడు తన పుస్తా

జరిగిన సంఘటనలను స్వయంగాదర్శించి పారవశ్యం పొందినట్లుగానే కర్ణామృతంలో వర్ణించి మనకూ పారవశ్యాన్ని కలిగిస్తాడు "

"జయదేవుడు గీతగోవిందములో రాధాకృష్ణుల ప్రణయశృంగారంలో అవస్థా భేదాలను ప్రదర్శించి మానవ మనస్తత్వాను గుణమైన రూపక నిర్మాణం చేశాడు లీలాశుకుడు గోపికలతోపాటు తన్ను, మనలనుకూడా నాయికలనుచేసి, నాయకుడైన శ్రీ కృష్ణ కిశోరమూర్తి దివ్యమంగళ విగ్రహాన్ని తనివితీరా కోటిభంగులలో ప్రదర్శించడమే కాకుండా, ఆదర్శనంలో తనకూ మనకూ కూడా కలిగే సత్య సౌందర్య పరమావధియైన అధ్యాత్మికానందంద్వారా 'నిర్వాణాన్ని' ప్రసాదించిన వాడయాడు"

"ఇత్యాదిగా సంగీతానికీ, నృత్యానికీ, అభినయానికీ, చిత్రలేఖనానికీ, శిల్పానికీ ప్రదర్శన యోగ్యాలయిన గేయచ్ఛందస్సులు కృష్ణకర్ణామృతంద్వారా మనకు అందించిన లీలాశుకుడు శిశు సౌందర్యంలో పరబ్రహ్మను చూపి, భక్తి శృంగార పరమావధితో ఆధ్యాత్మిక బ్రహ్మానందము కలిగించిన ప్రముఖ వాగ్గేయకారులలో అద్వితీయుడు" 35

1 2 3 నారాయణ తీర్థులు (1580-1680) ·

నారాయణతీర్థులనే శివనారాయణతీర్థులని గూడా అంటారు. తెలుగువాడై పుట్టి అనేక సంస్కృత గ్రంథాలకుకర్త అయిన మహాపండితుడు. సంగీతాభినయవేత్త ఎన్నో రచనలున్నా నారాయణతీర్థుల 'శ్రీకృష్ణలీలా తరంగిణి' ద్వారానే ప్రసిద్ధుడు. ఇతడు తెలుగులో 'పారిజాతాపహరణ' మనే యక్షగానం సైతం రచించాడు

నారాయణతీర్థులు 1580—1680 సం ల మధ్యకాలంలో జీవించినట్లు పరిశోధకుల నిర్ణయం "నారాయణతీర్థుల కాలనిర్ణయమును గురించి డాక్టర్ వి రాఘవన్‌గారు పరిశోధించి కొన్ని అంశాలు చెప్పారు తీర్థులవారి శిష్యుడు రచించిన పంచకోశమంజరి అను గ్రంథమొకటి తంజావూరు పుస్తక భాండాగారంలో ఉంది ఆ తాళపత్రప్రతి తులజాజీ మహారాజు వ్రాయించినది ఆయన కాలం 1765—82 నారాయణతీర్థులు అప్పటికి రమారమి 100 ఏండ్లకు ముందుండవలెను తీర్థులవారి గురువైన శివరామతీర్థులు గురుచంద్రిక అనే సంస్కృతగ్రంథం వ్రాశారనీ, కంచిలో ఉండేవారనీ, వారికాలం విక్రమశకం 1718—30. అనగా క్రి శ 1675 ప్రాంతమనీ చెరువు లక్ష్మీనారాయణశాస్త్రిగారు వ్రాశారు దీనినిబట్టి తీర్థులవారు

అధమం క్రీ శ 1700 వరకు జీవించినట్లు తెలుస్తోంది మొత్తానికి ఆయన సుమారు 1580 ప్రాంతంన జన్మించి 1614 లోపుగానే దక్షిణాదికి వెళ్ళి, అక్కడ దాదాపు 1680 వరకు జీవించి ఉన్నట్లు చెప్పవచ్చు "[36]

నారాణతీర్థుల గురువు శివరామానందతీర్థులు నారాణతీర్థుల స్వస్థలాన్ని గూర్చి పలువురు పలువిధాలుగా చెప్పారు కొందరు శ్రీకాకుళమనీ, మరికొందరు శోభనాద్రి అనీ, ఇంకకొందరు కూచిపూడి అనీ,[37] ప్రొఫెసర్ సాంబమూర్తిగారు దక్షిణాదిన జన్మించినట్లు పేర్కొన్నారు [38] "తల్లావజ్ఝల శివశంకరస్వామిగారు పైపండితుల వ్రాతలనన్నిటిని పరిశీలించి, వావిళ్ల షష్టిపూర్తి సంపుటంలో వ్రాసిన వ్యాసంలో తేల్చిన విషయం తండ్రి పేరు నీలకంఠశాస్త్రిఅయి, గాంధర్వదేవుడనేది ఆయనకు సంగీతంలో ప్రజ్ఞవలన వచ్చిన బిరుదనామం అయి ఉండాలి ఈ నీల కంఠశాస్త్రి గుంటూరు మండలంలోని కాజగ్రామంలో ఉండేవారు కాజగ్రామం పరం పరాగతంగా నేటికి తల్లావజ్ఝలవారికి ఆటపట్టు తల్లావజ్ఝల వారికి నాటినుండి అనేక తరాలుగా ముక్త్యాల ప్రభువుల ఆదరగౌరవాలు లభిస్తూండడం కద్దు తల్లా వజ్ఝలవారి కుటుంబంలోనివారు నేటికీ తప్పకుండా కృష్ణలీలాతరంగిణిలో అధమం మూడు తరంగాలయినా పారంచెయ్యాలనే నియమం ఉన్నదట తీర్థులవారు తిరు నల్వేలి జిల్లాలోని శీర్ణమహాదేవి అనే గ్రామంలో నివసించి, అక్కడనుండి కాశీ వెళ్ళినట్లు కూడా ఒకప్రతీతి ఉన్నదట తీర్థులవారు కాజలో జన్మించి, పెరిగి, క్రమంగ దక్షిణ దేశంవెళ్ళి, శీర్ణమహాదేవిలో నుండి, తిరిగి ఉత్తరదేశయాత్ర చేస్తూ ఆత్మీయులపై అభిమానం కొద్దీ కాజ, కూచిపూడి మొదలైన గ్రామాలలో మళ్ళీ సంచారంచేసి ఉండవచ్చుననీ, ఆయన సిద్ధిపొందిన స్థలం దక్షిణ దేశంలోని తిరుప్పందుర్తియే అని నిశ్చయంగా చెప్పవచ్చుననీ శివశంకరస్వామి వ్రాశారు "[39]

నారాయణతీర్థులే సిద్ధేంద్రయోగి అనే వాళ్ళున్నారు కానీ సిద్ధేంద్రయోగి నారాయణతీర్థుల శిష్యుడు సిద్ధేంద్రయోగి సైతం భామాకలాపమనే పారిజాతా పహరణం రచించాడు గురుశిష్యుల రచనలు వేర్వేరు నారాయణతీర్థులు కూచి పూడిలో నివసించినప్పుడు సిద్ధప్పను శిష్యునిగా స్వీకరించి సంగీతసాహిత్యాభిన యాలలో ప్రవీణుని గావించాడు సిద్ధప్ప ఆవెనుక సిద్ధేంద్రయోగి అయి పారిజాతా పహరణమనే భామాకలాపాన్ని అభినయించే పద్ధతిని ప్రారంభించాడు ప్రచారంలోకి తెచ్చాడు నారాయణతీర్థులకున్న అంధ్ధర్మ సన్యాసాంశం సిద్ధేంద్రయోగి విషయం లోనూ చెబుతారు,

నారాయణతీర్థులు కృష్ణలీలాతరంగిణి భాగవతపురాణ దశమస్కంధంలోని ప్రధాన రసవద్ఘట్టాలను తీసుకొని కొన్నిటిని సంగ్రహించి, కొన్నిటిని విస్తరించి పన్రెండు తరంగాలు (అంకాలు)గా రచించాడు ప్రతి తరంగారంభంలోనూ అందలి కథను శ్లోకాలలో సూచించి, తరువాత పాటలలో, శ్లోకాలలో, సంధి గద్యలలో విపులీకరించాడు "ఆ తరంగాలన్నీ మహానాటకంలోని ఆయా సందర్భాల కనుగుణంగా సంభాషణలుగాను, వర్ణనలుగాను, రచింపబడినప్పటికీ, దేనికదీ స్వతంత్రముగా శ్రీకృష్ణ పరమైన సంకీర్తనముగా కృష్ణ పరతత్త్వ బోధకమైన ఆధ్యాత్మిక వివరణతోకూడి ఉండడమే దానికి కారణం. అంతేకాదు తరంగం అనే మాట ఆగ్రంథం ఆ ఒక్కొక్క కీర్తనకు ఉద్దేశించిన పేరు కానేకాదు కృష్ణలీలా చరిత్రకు సంబంధించిన పన్రెండు అంకముల మహానాటకంలోని ఒక్కొక్క అంకమునూ ఒక్కొకకు తరంగంగా పేర్కొన్నడా మహాకవి ఆంధ్రుడై వెలసిన వాగ్గేయకారులలో అన్నమాచార్యులకు తర్వాత ఇతడు అద్వితీయ ప్రతిభాశాలి నృత్య సంగీత సాహిత్య వేదాంతాది బహుశాస్త్ర పారదర్శియై, నిసర్గ సరళమయిన శిల్పంతో నవ్యమార్గాన సంస్కృతాంధ్రములలో యక్షగానరచన సాగించాడు పరమభక్తాగ్రేసరుడు, యోగిపుంగవుడు, తత్వవేత్త, సంస్కృతంలో వేదాంతశాస్త్ర గ్రంథాలను కూడా రచించిన మధురవాచిస్మైన దేశికుడు"[40]

శ్రీకృష్ణలీలా తరంగణిలో 156 కీర్తనలున్నాయి వాటికి వాడిన రాగాలు ముప్పైఆరు పన్రెండు తరంగాలలోని కథావిభజనం. 1) శ్రీకృష్ణావతారం కంస దౌష్ట్యం, 2) శ్రీకృష్ణలీలలు - పూతనవధ, యమళార్జున భంజనం, మృద్భక్షణం, విశ్వరూపదర్శనం. 3) గోవత్సపాలనం, అఘాసురవధ, బ్రహ్మయజ్ఞపత్నులు కృష్ణునిస్తుతించడం. 4) కాళీయమర్దనం, ఖరప్రలంబాసురవధ, దావాగ్ని భక్షణం. 5) గోపికా వస్త్రాపహరణం, గోవర్ధనోద్ధరణం. 6) శ్రీకృష్ణ గోపీ సమాగమం, అధ్యాత్మతత్వ వివరణలు. 7) రాసక్రీడ, శ్రీకృష్ణాద్వైతత్వోపదేశం. 8) గోపి కాగీతలు. 9) అక్రూర సందేశం. 10) రజకాది నిగ్రహం, కుబ్జా ప్రీణనం, చాణూర ముష్టికులవధ, కంససంహారం, పితృదర్శనం, 11) గోపికా విరహం, ఉద్ధవ సందేశం, కాలయవనవధ, ముచుకుంద స్తుతి ద్వారకా ప్రవేశం, 12) రుక్మిణీ కల్యాణకథ, అష్టమహిషీ కల్యాణం. ఇలా తీర్థులు విభజించుకొని రసవంతంగా రచించి తరించాడు,

"తీర్థులవారి గేయరచనలు తమకు పూర్వయుగ స్వభావమైన సంకీర్తన సౌరభాన్ని దట్టంగా పట్టుకొని, తర్వాతి యుగలక్షణమైన యక్షగాన స్వరూపం పరిపూర్ణంగా అవలంబించుకొని, జయదేవాదుల భక్తి శృంగార భావంతో కంటె భక్త్యాధ్యాత్మికతా భావంతో ఉదాత్తతరములై నారాయణతీర్థులను సంకీర్తన యక్షగాన సార్వభౌమత్వమనె అనితర సాధ్యమైన పదవికి అర్హునిగా జేశాయి "[41]

1 3 ఔత్తరాహ వాగ్గేయకారులు

ఇంతఃపూర్వం భూమికలో ఔత్తరాహభాషల్లో ఎలా భక్తి పదకవిత ఆరంభమై వికాసం పొందిందో తెలుసుకొన్నాము క్లుప్తంగా ఆ పదకవితలో కృష్ణభక్తి ప్రాధాన్యం వహిస్తుంది భారతదేశమంతటా ఈ కృష్ణభక్తి అతిప్రాముఖ్యం వహించి సామాన్యునినుంచి అసామాన్యుని వరకు తన ప్రభావాన్ని నెరపింది తద్వారా మానవకోటి మనుగడ మాన్యమైంది ప్రస్తుతం ఔత్తరాహభాషలైన మరాఠీ, బెంగాలీ, హిందీ భాషలలో ప్రముఖ కృష్ణభక్తులు తమ పదకవితల ద్వారా ఎలా ప్రాముఖ్యం వహించారో పరిశీలిద్దాము.

1 3 1 మరాఠీభాషలో కృష్ణభక్తులు ·

మహారాష్ట్రలో భక్తిమార్గం ద్వారా కులం, మతం, వర్గం, వర్ణవిభేదాలు లేకుండా మానవులందరూ ఒకటేనని చాటిచెప్పిన మహాభక్తుడు జ్ఞానదేవ్ ఇతనికి కొంచెం వయస్సులో పెద్దవాడైన నామదేవ్ తరువాత పేర్కొదగ్గ వైష్ణవభక్తుడు జ్ఞానదేవ్ 1275లో జన్మించి మిక్కిలి తక్కువ కాలంలో 1296లో ముక్తి పొందిన మహనీయుడు అయినా అతని తరువాత సుమారు ఏడువందల ఏండ్లు తన మార్గాన్ని సుగమం చేశాడు జ్ఞానదేవుని తండ్రి విట్ఠలపంత్ విట్ఠలపంత్ వివాహితుడై సంసారాన్ని వదలి సన్యాసికాగా, ఒక గురువుచేత ప్రబోధితుడై మళ్ళీ సంసారిక జీవితం స్వీకరిస్తాడు నివృత్తి, జ్ఞానదేవ్, సోపాన అనే ముగ్గురు పుత్రులను ముక్త అనే పుత్రికను పొందుతాడు కానీ సంసారి సన్యాసి అయి మళ్ళీ సంసారిగామారి సంతానం పొందడం సంప్రదాయబద్ధులైన మహాశయులకు సమ్మతంకాక వెలివేస్తాడు ఆ వెనుక బాలుడైన జ్ఞానదేవ్ మతమౌఢ్యాంధులైన వారితో వాదించి గెలుస్తారు అయినా వారిలో దోషంలేదని అంగీకరించినా, వాళ్ళ పరిశుద్ధాత్ములు కావాలనీ, అలా కావాలంటే, సర్వసంగపరిత్యాగులై, సంతానరహితులై ఉండిపోవాలని ఆజ్ఞాపించారు,

"The tradition encrusted religion and its rigid - minded, dogmatic custodiams, the high priests, were reduced by Jnanadeva to such a pulversing contempt that those who still keep on bracketing Jnanadeva with the traditional order of ritualistic religion, do not know what they are talking about "

"Defeated and ridiculed beyond measure, the high periests agreed to declare the four children of Vithalanatha free from the blemish attached to their father '[42] అయినా వాళ్ళు నలుగురు వివాహం చేసుకోకుండా సంతాన రహితులై వారితోనే ఆ దోషం పోగొట్టా అని శాసించారట మతాచార్యులు "This was the limit of the degradation of traditional Hindu Religion And the acute pain this must have caused to Jnanadeva ultimately matured into a compassion for humanity It was this passion for regeneration of suffering hnmanity that spontaneously flowered into a new creation a new vision of Dharma - the Eternal Law of life It was this New vision that inspired all the literary worke of Jnanadeva"[43] అందు వల్లనే అనేక వృత్తులవాళ్ళు శిష్యులై విష్ణుభక్తి ప్రబోధకులయ్యారు

నామదేవుడు కుట్టుపనిచేసి జీవించేవాడు సవత తోటమాలి గోరా కుంభ కారుడు, నరహరి స్వర్ణకారుడు చొక్కా మెహర్ ఇలాగా సుమారు యాభై మంది దాకా ఉన్నారు వీళ్ళు జ్ఞానదేవ్ శిష్యులు వీళ్ల అభంగులనే పాటలు పాడుతు భక్తి, నీతి, వైరాగ్యాల్ని ప్రబోధించేవారు జ్ఞానదేవ్ 'అనుభవామృత', 'జ్ఞానేశ్వరి' అనే 'భావార్థ దీపిక' రచించాడు "Jnanadeva appears to be the only one after Buddha, the Enlightened One, Who propounded a way of direct approach to Reality, to toally free from the authority of tradition or sacred books "[45]

నామ్‌దేవ్ 1270తో జన్మించి, 1350లో దివంగతుడయ్యాడు జీవితాంతం అభంగులనే పాటలు పాడుతూ భక్తి, నీతి, వైరాగ్యాలను ప్రబోధించాడు "Nama-

dev was the greatest singer of times, with veena in hand singing, dancing with an acstasy that was most touching

"His songs before the home deity Kesaraja, with most devotional dance, were a great attraction to the people around He used to go in trance for hours together, sing and dance for day and night

"Namadev has many Abhangas, remarkable with simplicity and clarity, to his credit They had such a universal appeal that many of them have transcended barriers of narrow sects, having found acceptance among varying communities of people including Sikhs" [46]

జ్ఞానదేవ్, నామదేవ్‌ల అభంగులలోని భాష సామాన్యమైన మరాఠీ భాష, అందరికీ' అర్థమయ్యే రీతిలో ఉంటుంది అందరికీ అర్థమయ్యే భాషలో భక్తి, నీతి, వైరాగ్యాల్ని బోధించారు తద్వారా ఎందరో భక్తుల్ని ఆకర్షించారు

'Namadev, under the inspiration of Jnanadev, put a new vitality in the old and decadent Bhakti Marga That is why the shrine at Pandarpur still remains a living symbol of God-Awareness throughout Maharashtra The Bhakti Marga revitalised by Jnanadeva and Namadeva, has come to be known as the 'Warkari Panth', which cuts through all barriers of birth, caste, creed, colour or religion Thousands gather at Pandarpur every year in huge congregations singing devotional lyrics written by Jnanadeva, Namadeva, Eknath and Tukaram, and other saints The panth is still in full vigour, even after the lapse of seven hundred years" [47]

1 3 2 బెంగాలీ భాషలో కృష్ణభక్తులు :

శ్రీ కృష్ణభక్తి ప్రతిపాదకమైన గీతాలు మహారాష్ట్రలో పైని వివరించినట్లు ప్రచారం పొందుతుండగా వంగభాషల్లో సైతం ప్రాధాన్యం వహించాయి. వంగ భాషలో కృష్ణభక్తిని ప్రప్రథమంగా ప్రచారంలోకి తెచ్చిన మహాభక్తుడు

వార్యుడు ఇతని కాలం 1473-1531 ఇతడు కృష్ణా, గోదావరీ మధ్య దేశంలో జన్మించిన తెలుగు వెలనాటి బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు ఇతని తల్లిదండ్రులు ఎల్లమ్మ లక్ష్మణ భట్టులు ఈశ్వరాంశలో జన్మించి పిన్నవయస్సులో సకల విద్యా పారంగతుడయ్యాడు కాశీలో విద్యాభ్యాసంచేసి, అలహాబాదు దగ్గర సాహిత్య సేవ చేసి, వ్రజ, వంగ భూముల్లో తన మతాన్ని ప్రచారం చేశాడు ఇతనిది శుద్ధాద్వైతం. దీన్నే 'పుష్టి మార్గం' అంటారు శంకర, మధ్వ, రామానుజుల జ్ఞాన, కర్మ, భక్తి సిద్ధాంతాలకు నూతన వ్యాఖ్యానాలు తెలిపి తన 'పుష్టిమార్గం'మనె సిద్ధాంతాన్ని స్థాపించాడు ఈ మతాన్ని కులం, వర్ణం, వర్గం, స్త్రీ పుంభేదాలు లేకుండా అందరూ అనుసరించ అర్హులే ఇది దీని ప్రత్యేకత గోపికలు లాగా పరిశుద్ధమూ, పరిపూర్ణమూ అయిన ప్రేమానురాగ స్నేహాలతో శ్రీ కృష్ణ పరమాత్మని పూర్ణరసానుభూతిని పొందడమే ఈ పుష్టిమార్గ విశేషం భాగవత ధర్మానుసారం సేవయే ప్రాముఖ్యం వహిస్తుం గీ పుష్టిమార్గంలో. దక్షిణదేశ యాత్ర చేసినట్లు, రాయల చేత కనకాభిషేకం పొందినట్లు తెలుస్తూంది [48]

వంగదేశంలో వల్లభాచార్యుని తరువాత కృష్ణ భక్తి పారమ్యం పొంది ప్రచారం చేసినవాడు చైతన్యస్వామి ఇతనికాలం 1486-1534 చైతన్యస్వామి సంస్కృతంలో రెండు స్తోత్రాలు మాత్రమే రచించి, పాడిన, ఆయన శిష్యులు వంగ, సంస్కృత భాషల్లో కృష్ణ భక్తి సాహిత్యాన్ని సృష్టించారు విద్యాపతి పదాలను చైతన్య స్వామి ఆలపించి తన్మయుడయ్యే వాడట వంగదేశంలో వైష్ణవ మతం, భక్తి చైతన్యస్వామితో ఆరంభమైందని వివరించారు పి శేషాద్రి అయ్యర్‌గారు

"The Bengali school of Vaishnavism as we know it to-day dates from Sri Chaitanya, one of the greatest teachers of Bhakti, India has ever known He was born in 1485 A D in Novadvipa, the lebrated seat of Naxya-Nyaya

"So he went through the formal ceremony of Sanyasa and came to be styled thence forth Sri Krishna Chaitanya the name given to him by his Guru Keshava Bharathi"[49]

ఆ వెనుక భారతదేశమంతటా ఆరు సంవత్సరాలపాటు పర్యటించి కృష్ణ భక్తిని ప్రచారం చేశాడు ఎన్నో భక్తి విషయాల్ని గ్రహించాడు అహోబిలం, తిరుపతి, కంచి, కుంభకోణం, శ్రీరంగం, మధుర, రామేశ్వరం, కన్యాకుమారి, శృంగేరి, ఉడిపి, పండరీపురం (ఇక్కడికి దగ్గరలోని గ్రామంలో బిల్వ మంగళుని కృష్ణ కర్ణామృత ప్రతిని సంపాదించాడట), నాసిక్ మొదలైన క్షేత్రాలు దర్శించాడు ఆయన వెళ్ళిన ప్రతిచోటా అనేకులు కృష్ణభక్తులుగా మారడం విశేషం శేషజీవితాన్ని పూరిలో గడిపినట్లు తెలుస్తుంది కుల, మత, వర్గ, వర్ణవిభేదాలు లేకుండా భక్తులు వచ్చి భక్తి, జ్ఞానాదుల్ని పొందారు ఆయన ఎవరినీ తిరస్కరించకపోవడం గమనించదగ్గ అంశం [49]

"Sri Chaitanya was a uminque blend of the two fundamental and complementary aspects of the supreme God-head typically manifested in Krishna and Radha In his normal state, he faithfully mirrored the multifarious moods of Radha's soul ever thirsting for the vivid vision and intense enjoyment of the Lord But suddenly would come upon him the mood of utter self-identification with the Lord a state of divine conciousness so per-fectly complete and powerful that there none could approach him without instantly feeling its irresistable force and charm "[49]

' In the period from the fourteenth to the end of the seven -teenth centuries great Bhakti (enthusiastic and devotional) movement swept accross northern and eastern India, the Vaishnava lyrics of Bengal represent one of the ways in which this enthusiasm found expression They (The Bengali lyrics) are sung by Vaishnavas in a form of worship called Kirtana, which means simply, praise "[50]

ఇలాగా బెంగాలులో శ్రీకృష్ణ భక్తి ప్రచారంలోకి వచ్చింది ఇందులో భక్తి నీతి వైరాగ్యాలు, మధురభక్తి మనోజ్ఞమై, మధురమై ఒప్పుతుంటాయి

1 3. 3 హిందీభాషలో కృష్ణభక్తులు

వల్లభాచార్యునికి 'అష్టఛాప్' అనే ఎనమండుగురు మహాభక్తులు శిష్యులుగా

ఉండేవారు ఆ ఎనమండుగురు శిష్యులలో ప్రముఖుడు సూరదాసు సూరదాసు హిందీలో శ్రీకృష్ణభక్తి ప్రతిపాదకంగా పదాలు రచించి తన్మయత్వం చెంది, ఇతరులను మైమరపించిన మహనీయుడు బాలకృష్ణుని లీలావిశేషాలను మనోజ్ఞంగా ఆలపించిన భక్తుడు సూరదాసు పుట్టుగ్రుడ్డి. 1478లో జన్మించి 1583లో దివంగతుడయ్యాడు. ఆ మరణమూ శ్రీకృష్ణుని తన పదాలతో ఆరాధించి అమరుడయ్యాడు. "Born blind at Seerhi in 1478, Surdas met the saintbly Vallabhacharya, the expounder of Suddhadwaita, of a young age The Acharya heard Surdas sing some stray compositions and was charmed He then asked surdas to retell the Bhagavata legends in Braj Bhaasha, the dialect spoken by the Cowherd clan in which Krishna had been brought up Accordingly, Surdas spent his life composing and singing songs in the temple of Srinatha at Govardhan He is said to have composed about a lakh and ten thousand hymns of which about ten thousand are now extent In his own time, the blind poet of Agra is well known and Akbar seems to have met him "[51] హిందీ సాహిత్యాన్ని వాత్సల్యరసవాహినిలో ముంచిన మహనీయుడు సూరదాసు. సగుణనిర్గుణ భక్తితత్వాల్లో సగుణభక్తినే విశ్వసించిన భక్తుడు [51]

సూరదాసుతోపాటు తులసి, కేశవ, కబీర్‌లను విద్యాపతి, చండీదాసులను పేర్కొవడం అవసరం. విద్యాపతి, చండీదాస్‌ల గూర్చి మనం ముందే తెలుసుకొన్నాం ఇంతవరకు మనం భక్తులను గూర్చి తెలుసుకొన్నాము భక్తురాండ్రలో మీరాబాయి మహాభక్తురాలు ఇంతకు ముందే మీరాబాయిని గూర్చి తెలుసుకొన్నాము. మీరాబాయి బాల్యంనుంచే కృష్ణ భక్తురాలు తలిదండ్రులను కాదనలేక కుంభరాణాతో వివాహం జరిగినా మహాభక్తురాలుగా సన్యసిస్తుంది వేలగీతాలు హిందీ, గుజరాతీ, రాజస్థాన్, వ్రజభాషల్లో మధురభక్తితోపాటు భక్తి, నీతి, వైరాగ్యాల్ని ప్రబోధిస్తూ రచించింది కృష్ణభక్తిలో మైమరచి తరించి, ఇతరులను తరింపజేసిన మహాభక్తురాలు మీరా

ఇలాగా ఉత్తరభారతంలో కృష్ణభక్తి అత్యంత ప్రచారంలోకి వచ్చింది.

1.4 దాక్షిణాత్య వాగ్గేయకారులు .

దక్షిణభారతంలో అనాదినుంచి శైవ వైష్ణవ మతాలు ఉండేవి అందులో వైష్ణవ మతం అత్యంత ప్రాచుర్యానికి వచ్చింది ఆళ్వారుల అండదండలతోనే ఈ ఆళ్వారులు పన్నిద్దరు- పండ్రెండుమంది తమిళంలో అతి ప్రాచీనకాలం నుంచి వైష్ణవం ప్రాబల్యానికి వచ్చింది అదే రీతిని కన్నడంలో బసవేశ్వరవచనాలలో మిక్కిలి ప్రచారం పొందిన శైవం తరువాత దాస సాహిత్యా విర్భావంతో వైష్ణవం అత్యంత ప్రాముఖ్యానికి వచ్చింది తమిళంలోని వైష్ణవ సాహిత్యమంతా పాడు కోడాని కుపకరించేదే దాస సాహిత్యంలోని కీర్తనలన్నీ రాగతాళయుక్తంగా అది పాడుకోడానికి ఉపకరించేవే తద్వారా సంగీతాభినయాలకు ఎనలేని ప్రచారం కలి గింది తమిళ కన్నడ భాషలలోని వాగ్గేయకారుల గూర్చి క్లుప్తంగా తెలుసుకొందాము.

1.4.1 తమిళంలోని పదకర్తలు :

తమిళంలో వైష్ణవభక్తి ప్రతిపాదకాలైన భక్తి గీతాల్ని ఆలపించిన వైష్ణవ భక్తులు పన్నిద్దరు వీరాలపించిన భక్తి గీతాలు నాల్గువేలుంటాయి వీటినే నాళాయిర ప్రబంధమంటారు వీటిని 'పాశురములు' అంటారు ఆళ్వారులు సంస్కృతవేత్తలైనా ప్రజల భాష అయిన తమిళంలోనే ఈ గీతాలను రచించి, పాడి, భక్తి పరవశు లయ్యారు. ఛందోబద్ధమైనా, ఇవి పాటలే పన్నిద్దరాళ్వారులు, పొయిగైయాళ్వార్, పూదత్తాళ్వార్, తిరుమళిశైయాళ్వార్, నమ్మాళ్వార్, మధురకవి యాళ్వార్, కుల శేఖరాళ్వార్, పెరియాళ్వార్, ఆండాళ్, తొండరడిప్పొడియాళ్వార్,తిరుప్పాణాళ్వార్, తిరుమంగైయాళ్వార్ అనే పండ్రెండుమంది [52]

ఆళ్వారుల పరంపరంలో మొదటి పొయిగైయాళ్వార్, పూదత్తాళ్వార్, తిరు మళిశైయాళ్వార్ - అనే ముగ్గురిని 'ముదలాళ్వారు' అంటారు పొయిగైయాళ్వార్ ఆదికవి ఇతడు నూరుపాశురాలు రచించాడు భక్తి పారవశ్యంతో భక్తి, తాత్వికత లతో రచింపబడిన ఈతని పాశురాలు శ్రీకృష్ణ బాల్యక్రీడల్ని మనోహరంగా వర్ణిం చాయి. ఇతడు తిరువన్దాది ఛందస్సులో రచించాడు పూదత్తాళ్వార్ సైతం ఇదే రీతిని వంద పాశురాలు తిరువన్దాది ఛందస్సులోనే రచించాడు. ఈ పాశురాల్లో భగ వద్వైభవం, భక్తితత్వం, శరణాగతి ప్రాశస్త్యం ప్రాముఖ్యం వహించాయి. పేయా

ళ్వార్ గూడా పై ఇద్దరిలాగే వంద పాశురాలు రచించాడు ఇందులో భక్తితాత్విక రహస్యాలు ప్రముఖమైన అంశాలు.

తిరుమళిశై యాళ్వార్ రచనల్లో పోయినవి పోగా మిగిలినవి రెండువందలాపదీ పాశురాలు ఇవి వివిధ రాగతాళ సహితమై వైష్ణవ ధర్మ ప్రతిపాదకాలై, భక్తి, మధురభక్తి ప్రధానాలై ఉన్నాయి నాయికా నాయక భావ పూర్ణమై ఉన్నాయి

ఆళ్వారులలో నమ్మాళ్వారుల రచనలు చాలా విశిష్టమైనవి ఈతని రచనలు మొత్తం 1296 పాశురాలు ఇందులో మొత్తం నాలుగు ప్రబంధాలు మొదటి ప్రబంధంలో మధుర భక్తి ఉంది రెండు మూడు ప్రబంధాల్లోని విషయాలు యజుర్వేద, అధర్వణ వేదాలతో సమానమై ఒప్పుతున్నాయి వాట్లో ప్రబంధం 'తిరువాయిమొళి' చాలా ప్రముఖమైంది ఇది తమిళంలోనేగాదు ప్రపంచసాహిత్యంలోనే గొప్పదని పరిగణించబడింది ఇందులో సామవేద సారమంతా ఇమిడిఉంది రాగతాళ సహితమై గానయోగ్యమైందని విజ్ఞుల ప్రశంస తమిళ వాఙ్మయంలో నమ్మాళ్వార్ కో విశిష్ట స్థానముంది అందుకే ఇతనికి 'శ్రీ వైష్ణవ కులపతి'అనే బిరుదుఉంది ఇతని శిష్యుడే మధురకవి ఆళ్వార్ నమ్మాళ్వార్ చరిత్రచే పదకొండు పాశురాల్లో ఆచార్య లక్షణాన్ని, భక్తి ప్రపత్తుల ప్రాముఖ్యాన్ని విశదీకరిస్తూ రచించాడు

కులశేఖరాళ్వార్ తమిళంలో 'పెరుమాళ్ తిరుమొళి' అనే నూటఐదు పాశురాలు తమిళంలోను, 'ముకుందమాల' సంస్కృతంలోను రచించాడు శ్రీరంగంలో శిష్య సహితంగా నృత్యం చేస్తూ పాడినట్లు తెలుస్తుంది కౌసల్యాజోల, దశరథుని కరుణమయ విలాపం, రామాయణసంగ్రహం మధురభావ సంభరితమై ఒప్పుతున్నాయి

పెరియాళ్వారనబడే విష్ణుచిత్తుని 'తిరుపల్లాండు'లో పండ్రెండు పాశురాలు, పెరియాళ్వార్ తిరుమొళిలో నాలుగు వందలా అరవై ఒక్క పాశురాలున్నాయి మొదటి దానిలో గరుడహనుమనిస్తుతి గానం చేయబడింది భగవత్సేవా ప్రాధాన్యాన్ని తెలిపే ఈ పాశురాలను వైష్ణవులు ప్రతిదినం పారాయణం చేస్తారు వీటికి ప్రత్యేకమైన స్థానముంది 'తిరుమొళి'లో బాలకృష్ణుని మధుర లీలల్ని వాత్సల్య భావస్ఫోరకంగా అత్యంత మనోహరంగా రచించి తరించాడు ఇందులో యశోదజోల, బాలకృష్ణుని ఆగడాలు, గోపికల విరహం మొదలైన సన్నివేశాలు మనోజ్ఞం 'పిళ్ళైత్తమిళ్' అనే

బాణీలనుగూర్చి పాటలో రచించిన ఖ్యాతి ఇతనిదే ఆ వెనుక ఈ పద్ధతిననుసరించి అనేకులు పాటలు రచించారు

పెరియాళ్వార్ కూతురు ఆండాళ్ అనబడే గోదాదేవి 'తిరుప్పావై' ముప్పై పాసురాలు, 'నాచ్చియార్ తిరుమొళి'లో నూటానలభైమూడు పాసురాలు రచించి విశ్వవిఖ్యాతి పొందిన కవయిత్రి తిరుప్పావై రాగతాళయుక్తంగా పాడదగిన పాటలు శ్రీకృష్ణ భక్తి ప్రతిపాదకంగా ఈ పాటలు రచించి, తాను తరించి, మానవులకు తరణోపాయం చూపింది జగన్మోహనుడైన శ్రీకృష్ణునికి తాను ప్రియురాలుగా భావించుకొని ప్రేమాతిరేకంతో మధురభక్తికి పరాకాష్ఠగా రచించిన గీతాలిపాసురాలు

తొండరడిప్పొడి యాళ్వార్‌నే విప్రనారాయణుడంటారు ఇతడు 'తిరుమాలై'లో నలభై ఐదు పాసురాలు, 'తిరుప్పళ్లియెళుచ్చి'లో పది పాసురాలు రచించాడు ఇందులోని భక్తి అనన్య సామాన్యం కవిత్వం కమనీయం సుప్రభాత గీతాలున్నాయి రెండో దానిలో

తిరుప్పాణ్ ఆళ్వార్ ఒకే ఒక 'అమలనాది పిరాన్'అనే పాసురం శ్రీరంగేశుని సౌందర్య వర్ణనలో రచించి తరించాడు వేదాంతదేశికులు మురిసిపోయి దీనిని వ్యాఖ్యానిస్తూ తమిళ సంస్కృతాలలో అనేక గ్రంథాలు రచించడంలో దీని విశిష్టత స్పష్టమవుతుంది

తిరుమంగై యాళ్వార్ పాసురాలు మొత్తం పాసురాలలో అధిక సంఖ్యలో ఉన్నాయి పెరియ తిరుమొళిలో 1084, తిరుకునాణ్డకమ్‌లో ముప్పై పాసురాలు ఉన్నాయి ఇవిగాక ఇంకా అనేక పాసురాలు రచించాడు ఇతడు అనేక దివ్యక్షేత్రాలు దర్శించి యౌవనంలో చేసిన దుష్కృత్యాలకు పశ్చాత్తాపపడుతూ అనేక పాసురాలు భక్తి ప్రపత్తితో రచించిన భక్తుడు [53]

'తమిళ ప్రదేశమున వివిధ ప్రాంతములలో - వివిధ వర్ణములయందు - వివిధ సమయములలో నవతరించిన ప్రముఖ వైష్ణవభక్తులు పన్నిద్దఱు మాత్రమే ఆళ్వారులుగా నేడు వ్యవహరించబడుచున్నారు 'ఆళ్వారు' అను శబ్దమునకు భగవద్భక్తి ఎరవపడనియు, భగవద్గుణములలో ఈదుపడిన వాడనియు రెండర్థములున్నవి" [54]

ఈ పాసురాలు ఆయాగేయకర్తలు పాడుతూండగా నానంద గేయాల్లాగా ప్రజలలో ప్రచారంపొంది, పోయినవిపోగా తక్కినవాటిని భక్తులు కూర్చగా 'నాళాయిర ప్రబంధం'గా ఈనాటికి నిలిచిపోయాయి వర్ణ,వర్గ, కుల, స్త్రీ పుం భేదంలేకుండా ఈ పన్నిద్దరాళ్వారుల్లో మహాభక్తులుగా ఉండడమే విశేషం అతి ప్రాచీనమైనవిగా ఈ పాశురాలు చెప్పబడతాయి ఈ మహాభక్తాగ్రేసరుతే రామానుజాలకు సైతం భక్తి మార్గంలో అనుసరణీయులు

1. 4 2 కన్నడంలో పదకవులు

ఇతఃపూర్వమే మనం 'భూమిక'లో తెలుసుకొన్నట్లు కన్నడంలో పదకవులు అంటే దాససాహిత్యకారులైన పదకారులు లేదా వాగ్గేయకారులు మధ్వ మతవ్యాప్తికి పాటుపడ్డ మహనీయులు వారిలో శ్రీపాదరాయలు, అతని శిష్యుడు వ్యాసకూట నిర్మాత వ్యాసరాయలు, ఆ తరువాత ప్రసిద్ధులైన అతని శిష్యులు పురందరదాసు, కనకదాసు ముఖ్యులు వ్యాసరాయలు చాలా ప్రసిద్ధుడైనట్లు మనం ముందె అన్నమాచార్యుల జీవితచరిత్రలో తెలుసుకొన్నాము పైగా విజయనగరంలో హాంపీలో నివసిస్తూ, కృష్ణదేవరాయలచే ప్రత్యేక సంరక్షకుడైనట్లు మనం తెలుసుకొన్నాము ఇతడు స్థాపించింది వ్యాసకూటం ఆ వెనుక పురందరదాసు వ్యాసరాయుని శిష్యుడైన వెనుక దాసకూట నిర్మాణం జరిగింది నరహరితీర్థుల దగ్గిరనుండి దేశి అయిన కన్నడభాషలో పదరచనచేసి దేవాలయాల్లో అర్చనసమయాల్లో పాడేవిధానం ప్రారంభమైంది. ఆవెనుక శ్రీపాదరాయలు, వ్యాసరాయలు 1447 - 1539 ఆ విధానాన్ని ద్విగుణీకృతంచేసి ప్రాముఖ్యమిచ్చారు మధ్వ మతమైన ద్వైతమతాన్ని ప్రచారం చేయడంలో వీరందరూ ఎంతో ప్రయత్నించారు ఆ పద్ధతికి లక్షల్లో పదాలు రచించి ప్రచారం తెచ్చిన మహనీయుడు పురందరదాసు

1 4 2 1 పురందరదాసు దాససాహిత్యానికీ, కర్ణాటక సంగీతానికి, చేసిన సేవ అనన్యసామాన్యం ఇతనికి కర్ణాటక సంగీతపితామహుడని బిరుదు. మహా వాగ్గేయకారుడు, "ఆయన వ్రాసినన్ని కీర్తనలు మరెవ్వరూ వ్రాయలేదు సూళాదులు 'ఉగాభోగము'లను కూడా అతడు రచించెను ఇవి ఒక విధమైన పాటలు పురందరదాసు కర్ణాటక సంగీతాభ్యాసమునకు చక్కని ప్రణాళిక నెర్పరచి దక్షిణ భారతంలో చిరస్మరణీయుడైనాడు "[55]

పురందరదాసుకు శీనప్ప, శ్రీనివాసనాయక్, తిరుమలరాయప్ప, కృష్ణనాయక్, పురందరవిఠల అనే పేర్లు ఉండేవని తెలుస్తుంది కాని వరదప్పనాయక పుత్రుడు శ్రీనివాసనాయక అన్నదే చాల ప్రసిద్ధమైన పేరు ఇతని జన్మస్థలం పురందర ఘడమని కొందరంటారు ఇది పూన సమీపంలో ఉంది ఈ నాడిది మహారాష్ట్రలో ఉన్నప్పటికీ పూర్వం కర్ణాటక రాజుల పాలనలోనే ఉండేది మరికొందరు దీన్ని పురందరాలయమనీ, పాంశాసనపురమని అంటారు ఇది కొన్ని ఆధారాలతో శివమొగ్గజిల్లాలోని తీర్థహళ్ళి తాలూకాలోని 'పురందర' అనే గ్రామంగా నిర్ణయించడం జరిగింది పురందరదాస జీవితకాలం 1484 - 1564 లేదా 1480 - 1564 అని పలువురు పండితుల అభిప్రాయం [56] కాని పురందరదాసు జననకాలం ఇంకా ముందేనని తెలుస్తుంది అన్నమాచార్యుల గూర్చి వివరించిన సందర్భంలో పురందరదాసు అన్నమాచార్యుని (1408 - 1503) సందర్శించాడనీ, సందర్శించే సమయానికి పురందరదాసు వయస్సు ముప్పైఏండ్లయినా ఉంటాయని భావించడంవల్ల పురందరదాసు జననం సుమారు 1470 ప్రాంతం కావచ్చునని చెప్పడంలో దోషంలేదు. సముచితం గూడా. దివంగతుడైన సంవత్సరం 1564 అనుకోవడంలో వివాదంలేదు [57]

వరదప్పనాయక కమలాంబలకు అపురూపంగా పుట్టినబిడ్డ శ్రీనివాసనాయక వరదప్ప రత్నవ్యాపారి కుమారునికి సంస్కృత కర్ణాటభాషల్లో విద్యాసంపన్నుని చేశాడు రత్నవ్యాపారంలోను నిపుణుడయ్యాడు అతనికి పదహారోయేటనే సరస్వతీబాయితో వివాహం జరిగింది ఇరవయ్యోయేటనే తండ్రి మరణించడం వ్యాపారం తానెనడపి కోటికి ఎడగలెత్తడం జరిగింది 'నవకోటి నారాయణ' అని బిరుదు వహించాడు అయితే పిల్లికి బిచ్చంపెట్టని లోభి. అనుకోని సంఘటన జరిగింది ఒక వృద్ధ బ్రాహ్మణుడు ఒక బాలునితోవచ్చి అతని ఉపనయనం కోసం సాయం చేయుమని అడిగాడు తిరిగిపోసాగినా, చివరికి సరస్వతీబాయి వద్ద అడిగి ముక్కెర దానం తీసుకొని వచ్చి శ్రీనివాసనాయకునికిచ్చి, దానికి వెలగట్టి డబ్బిమ్మన్నాడు అది తన భార్య ముక్కెర అని అనుమానించి, వెంటనే ఇంటికి వెళ్ళి భార్యని విషయం అడిగాడు దైవగృహంలోంచి ఆవిడ భయంతో ముక్కెర లేకుండా బయటికి రాలేకపోయింది 'నీముక్కెర' ఏదని గద్దించేసరికి విషపానం చేయాలనుకొన్న ఆమెకు విషంనింపుకొన్న గిన్నెలోకి ముక్కెర వచ్చిపడింది పట్టరాని సంతోషంతో ముక్కెర తెచ్చి భర్తకిచ్చింది. దానితో వెళ్ళి తన అంగడిలో

దాచివచ్చిన ముక్కెర కోసం వెతికాడు కనిపించలేదు అనుమానంతో తిరిగి ఇంటికి వచ్చి భార్యనడిగాడు ఆమె జరిగిన సంగతి పూసగ్రుచ్చినట్లు చెప్పింది వెంటనే అతడు తన లోభితనానికి చింతించి, ఆ వచ్చిన బ్రాహ్మణుడు సామాన్యుడు కాడనీ, భగవంతుడే తనకు కనువిప్పు కలిగించడానికి వచ్చాడని గ్రహించి ఆ బ్రాహ్మణుని కై వెతికాడు కనిపించలేదు వెంటనే ఐహిక సుఖవిముఖుడై సర్వ సంపదలు పేదలకు పంచిపెట్టి నిరుపేదతనాన్ని కోరి తెచ్చుకొన్నాడు తంబూర, తులసిమాల ధరించి దాసుగా మారిపోయాడు ఒకనాటి నవకోటి నారాయణుడు ఈనాడు నిరుపేదదాసు. భగవద్భక్తి సంపన్నుడు

హంపీ విజయనగరం చేరి, ఆనాటికే ప్రసిద్ధ రాజగురువై దాసులకందరికీ గురువైన వ్యాసరాయని, భార్యా పుత్ర సమేతంగా ఆశ్రయించాడు వ్యాసరాయలు శ్రీనివాసనాయకుని శిష్యునిగా గ్రహించి, పురందర దాసన్న నామకరణం చేశాడు ఆనాటినుంచి 'పురందర విఠ్ఠల' ముద్రతో అనేక వేల కీర్తనలు కన్నడంలో రచించి ఆడి, పాడడం ప్రారంభించాడు భిక్షాటనలో జీవితం గడప నారంభించాడు గురువు మన్ననకు పాత్రుడయ్యాడు 'దాసరందరె పురందర దాసరయ్య' అనే గురువు ప్రశంసకు పాత్రుడయ్యాడు పురందరదాసు తన పదాల్లో సామాన్య ప్రజలకోసం అనేకాంశాలు చెప్పినా గుణంలో మాత్రం ఉపనిషత్సారానికి తీసిపోలేదు అందుకే వాటికి 'పురందరోపనిషత్తు' అనే పేరు సార్థకమయింది ఎక్కువకాలం హంపిలో, పురందర పురంలో నివసించినా, కంచి, తిరుపతి, అహోబిళం, పేలూరు మొదలైన ప్రదేశాలు తిరిగాడు వీటిలో తిరుపతి ముఖ్యమైంది తిరుమల వేంకటేశ్వరుని ఉపముద్రతో నాలుగులక్షలడెబ్బైఐదువేల కీర్తనలు రచించాడు ఈ సందర్భంలోనే తిరుపతిలో పదకవితాపితామహుడు, సంకీర్తనాచార్యుడు అని బిరుదు వహించిన మహా వాగ్గేయకారుడైన అన్నమాచార్యుల్ని సందర్శించినట్లు పూర్వోక్తం ఆయన జీవితంలో ఎన్నో వింతలూ, పరీక్షలు జరిగాయి వాటన్నిటిలోను విజయం సాధించాడు శ్రీకృష్ణదేవరాయలు చేస్తానన్న సన్మానాన్ని సైతం తిరస్కరించాడు

కర్ణాటక సంగీతానికి చక్కటి ప్రణాళిక ఏర్పరచి, చక్కటి బాట వేసిన ఘనత పురందరదాసుదే ఆయనకు 'కర్ణాటక సంగీత పితామహ' అనే బిరుదు ఉంది

ఆయన పదాల్లో కేవలం కీర్తనలేగాక సూళాదులు, ఉగాభోగాలు ఉన్నాయి ఆయన సంగీతజ్ఞానం అమేయం. ఆయన సేవ అనితర సాధ్యం

ఆయా పదాల్లో భక్తి, నీతి, వైరాగ్యాలు, శృంగార, మధురభక్తులు విశిష్టంగా కనిపించే అపురూపమైన లక్షణాలు ఆయన కేవలం కర్ణాటక దేశానికి మాత్రమే పరిమితం కాలేదు. యావద్భారత దేశానికే ఒక మణిపూస ఈ మహనీయుని ఎంత కొనియాడినా తీరదు

"The Karnataka movement based on Vishnu - devotion that of the Haridasas, become widely known in non-kanarese areas also, chiefly through its association with music The great art of the pada-singers of this school,Purandaradasa(1480-1564) is revered as founder of modern Karnataka music His padas, the model and source of inspiration for Thyagaraja, are remarkable for their devotion, moral teachings, popular sayings, wit and satire and philosopical truths" [58]

1422 కనకదాసు పురందరదాసు సమకాలికుడు మహామహిమాన్వితుడు వ్యాసరాయలకు ప్రియమైన శిష్యుడు పురందరదాసు అంతటి మహనీయుడు అతని మహిమను కొనియాడినాడు అనేక కీర్తనలు, మోహన తరంగిణి, హరిభక్తి సారం, నలచరిత్ర మొదలైన రచనలు చేశాడు కనకదాసు పదాల్లో సంస్కృత ప్రభావమెక్కువ

విజయనగర సామ్రాజ్యానికి చెందిన బాడగ్రామ మండలాధికారి వీరప్పనాయకుని కుమారుడు కనకదాసు కురుబ వంశానికిచెందిన వీరప్పనాయకునకు బచ్చమ్మకు లేక లేక జన్మించినవాడు ఇతనికి తల్లి దండ్రులు పెట్టిన పేరు తిమ్మప్ప నాయక ఇతని కాలం 1507-1570 అని కొందరు, 1507-1607 అని మరి అని మరికొందరు భావిస్తున్నారు [59] తండ్రి వీరప్ప నాయకుడే కొడుకు తిమ్మప్ప నాయకునకు సకల విద్యలు బాల్యంలోనే బోధించాడు అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసి, వివాహం చేసిన తరువాత తండ్రి స్వర్గస్థుడయ్యాడు కొంత కాలంలోనే భార్య మరణించింది. ఇంతలో సంపదంతో ఆదికేశవస్వామి దేవాలయం 'కాగినల్లి'

యందు నిర్మించాడు ముందే భక్తి బీజాలున్న తిమ్మప్ప క్రమంగా భక్తుడుగా మారి పోయాడు ఆదికేశవుడు భక్తునికాదేశించాడు ఇంతలో తల్లి మరణించింది సర్వ సంగ పరిత్యాగం చేసి ఏకతారతో భక్తుడుగా మారిపోయాడు ఆ వెనుక విజయనగ రంవెళ్ళి వ్యాసరాయల శిష్యుడై, గురువు ఆశీర్వాదం పొంది, పురందరదాసు మొద లైన దాసులను మెప్పించాడు తిరుపతి, ఉడిపి, వెలూరుకు వెళ్ళి ఆయా దేవతలను దర్శించి భక్తి ప్రపత్తిని ప్రకటిస్తూ అనేక మహిమలను చూపించిన మహాభక్తుడు ఉడిపిలో బ్రాహ్మణులు కనకదాసును కృష్ణాలయంలో ప్రవేశించ నంగీకరించలేదు గుడి వెనుకకు వెళ్ళి భక్తి పారవశ్యంతో పాడగా గోడ పగిలి పశ్చిమదిశకు దేవుడు తిరిగి భక్తుడు కనకదాసుకు దర్శనమిచ్చాడు అర్చకులు ఆశ్చర్యచకితులై కనక దాసును ఎంతగానో ప్రశంసించి సత్కరించారు

అనేక సందర్భాలలో విజయనగరంలో వ్యాసరాయలు శిష్యులతో అనేక పరీ క్షలు పెట్టగా నెగ్గి తన భక్తి ప్రపత్తిని ప్రకటించిన మహనీయుడు అనేక సహ దాసులకు తనపై ఈర్ష్య. గురువుగారికి ప్రియశిష్యుడు పురందరదాసంతటి వాడు 'కనక దాసమేలె' కనకదాసు పైగల దయ నామీద సైతం ప్రసరింపుమని వ్యాస రాయల్ని కోరుకొన్నాడంటే కనకదాసు గొప్పదనం స్పష్టం [59]

కనకదాసు భక్తి, నీతి, వైరాగ్యాల్ని పదాలవల్ల, ఇతర రచనవల్ల ప్రబో ధించాడు

పురందరదాసు లాగానే అంటే దాసకూటంలోని ఇతర దాసుల్లాగానే సంగీతా నికి, కృష్ణభక్తి తత్వానికి ప్రచారం తెచ్చిన మహనీయుడు కనకదాసు. కులం ప్రధా నంకాదు, గుణం ముఖ్యం అని నిరూపించిన మహనీయుడు కనకదాసు అది కనక దాసులోని ప్రత్యేకత

1 5 తెలుగులోని ప్రముఖ వాగ్గేయకారులు .

మనమింతవరకు సంస్కృతం, మరాఠీ, బెంగాలీ, హిందీ, తమిళం, కన్నడం మొదలైన భాషలలో వెలసిన కృష్ణభక్తులు, పదకర్తలు, వాగ్గేయకారులైన మహనీయుల జీవిత విశేషాలను అన్నమాచార్యుల జీవితంతో పాటు తెలుసుకో గలి గాము ప్రస్తుతం తెలుగులో అన్నమాచార్యునితో సరితూగగల ప్రముఖ వాగ్గేయ

కారుల గురించి తెలుసుకోవడం అవసరం తద్వారా తదనంతర తులనాత్మక అధ్యయనం సుకరమవుతుంది విపులీకరణ ద్వారా విశదమవుతుంది

తెలుగులో అన్నమాచార్యులతో పోల్చదగిన వాగ్గేయకారులెందరో మహానుభావులున్నారు. అయితే నా యీ అధ్యయనంలో అన్నమాచార్యుల కుమారుడు పెద తిరుమలాచార్యుడు, ప్రపౌత్రుడు చిన తిరుమలాచార్యుడు, క్షేత్రయ్య, రామదాసు, సారంగపాణి, మునిపల్లె సుబ్రహ్మణ్య కవి, త్యాగరాజులకు పరిమితం చేసుకొంటున్నాను అందరు వాగ్గేయకారులకు ఆద్యుడు అన్నమాచార్యుడు అతనితో సమాన ప్రతిభా పాండిత్యాలే గాక సంగీతాభినయాలకు తదితర వాగ్గేయకారులు చేసిన సేవను తెలిపి, అన్నమాచార్యులతో సమానమూ, విశేషమూ అయిన అంశాల్ని వెలికి తీసి చూపించి వివరించడమే నాయీ తులనాత్మక అధ్యయన ప్రయత్న ప్రయోజనం

సంగీతాభినయాలకు ఈ వాగ్గేయకారులతో సమానమైన సేవ చేయకపోయినా దేశి అయిన అచ్చ తెలుగులో వచనాలు రచించి, కృష్ణ భక్తి మార్గోపదేశకుడైన కృష్ణమాచార్యుని గూర్చి సైతం ఇక్కడ తెలుసుకోవడం అవసరం ఆయన రచనలు పేరుకు వచనాలే అయినా పాడుకోడానికీ, భక్తి ప్రపత్తిని తెలుపడానికి ఉపకరించేవే అందువల్ల కృష్ణమాచార్యుని గూర్చి ముందు తెలుసుకోవడం అవసరం

1 5.1 కృష్ణమాచార్యులు (1268-1323) :

అన్నమాచార్యుల కంటె కృష్ణమాచార్యులు పూర్వుడు రామానుజ మతమైన విశిష్టాద్వైత మతాన్ని స్వీకరించి, ప్రచారం చేసిన మహనీయుడు పాడుకోడానికి వీలైన వచనాలు భగవద్భక్తి పరంగా రచించి ఈ పద్ధతికి మార్గదర్శకుడైన వాడు "తెలుగు మాటలనంగవలదు, వేదముల కొలదిగా చూడు"దని ద్విపదల్లో జాను దెనుగులో రచన చేసినవాడు పాల్కురి సోమనాథుడని మనం భూమికలో తెలుసుకొన్నాము అలాంటి మాటచేమీ చెప్పకుండానే అచ్చ తెలుగులో భగవన్నామ సంకీర్తన పరంగా వచనాలు రచించిన వాడు కృష్ణమాచార్యుడు ఇలాంటి వచనాలు బసవేశ్వరాదులు కన్నడంలో శైవమత పరంగా రచించారు కృష్ణమాచార్యుల తరువాత సంకీర్తనలతో పాటు వచనాలు రచించిన భక్తుడు పెదతిరుమలాచార్యుడే.

"13వ శ వాడే అయి సింహగిరి నరహరిపై వచన మాలికా గేయాలు రచించిన కృష్ణమాచార్యుడు శీలాపకునికి సమకాలికుడవుతున్నాడు, ఆ కాలంలో ఆంధ్ర

దేశాన్ని పరిపాలించిన కాకతీయ రాజులు శైవమతాభిమానులు. దేశం అంతటా శైవ మతం ప్రచారంలో ఉండేకాలంలో లీలాశుకుడు ఆరంభలో పంచాక్షరీ మంత్రోపాసకుడు కావడం సమంజసమే కృష్ణమాచారి నెలవైన సింహగిరి లాగానే కాకతీయ రాజధానికి అంత సమీపంగాలేని వైష్ణవ క్షేత్రమైన వేదాద్రికి చుట్టుపక్కల ఇతడు సగం జీవితంగడిపి ఉండవచ్చు".[60]నని రజనీకాంతరావుగారి అభిప్రాయంలో సామ్యం జన్యముందని తెలుస్తుంది

కృష్ణమాచార్యుడు కాకతీయ రాజులలో రెండో ప్రతాపరుద్రుని (క్రీ శ 1254-1323)కి సమకాలికుడు ఈతని జననం శ్రీ నిడదవోలు వేంకటరావుగారు మొదలైన పండితుల ప్రకారం 1290 కానీ కృష్ణమాచార్యుల వచనాల ఆధారంమూలంగా అనేకోపపత్తులతో అతని జననం 1268 కావచ్చునని డా॥ వేటూరి ఆనందమూర్తి గారు అభిప్రాయపడ్డారు.[61] అలాగే డా॥ ఎమ్ కులశేఖరరావుగారు అతని జననం 1265-70 ప్రాంతమని వివరించారు [62] కృష్ణమాచార్యుని స్వగ్రామం సంతూరు లేక సంతనపురం ఇది ఆంధ్రదేశంలోనిదే అనీ, ఈనాడు తెలంగాణా మహబూబ్ నగర్ జిల్లాలోని సంతపూరని డా॥ కులశేఖరరావుగారు నిరూపించారు [63] దీన్ని డా॥ ఆనందమూర్తిగారు సైతం అంగీకరించారు [64] ఇది సమంజసంగానే ఉంది

వ్యతీపాత యోగంలో జన్మించడంవల్ల తరువాత కృష్ణమాచార్యుడుగా ప్రసిద్ధికెక్కిన బాలుని తల్లిదండ్రులు పాడుబావిలో పడవేసిపోగా కూరట కువార (కుమార) నామక సన్యాసిరూపంలో నృసింహస్వామియే రక్షించి, సింహాచలానికి చేర్చాడు అక్కడ స్వామివారి అభిషేక క్షీరాన్ని ఆస్వాదించి కళ్ళకద్దుకోగా చూపు వచ్చిందట ఆ బాలుని మేనమామ శ్రీరంగాచార్యులు గుర్తించి, యుక్తవయస్కుడు కాగా అతనికి పిల్లనిచ్చి పెళ్ళి చేశాడు సాంసారిక జీవితం గడుపుతూ పుత్ర సంతానం పొంది, పుత్ర వియోగంతో బాధపడి, సంకీర్తన వాఙ్మయజలు చేస్తూనే ఆ వెనుక వేశ్యాలోలుడై ఉండగా, అతని దర్శనార్థం పౌతకమూరు అరుగురు సోదర భాగవతులు వచ్చారు వారి దర్శనంతో కృష్ణమాచార్యునికి కనువిప్పు కలిగింది ఇలాగా ఎన్నో కథలున్నాయి "ఏదియేమైనా భక్తి సంకీర్తనలను పాడుకొంటూ మహిమలెన్నో ప్రదర్శిస్తూ ఈ మహనీయుడు- పుట్టింది సంతనపురంలోనే అయినా - బహుకాలం సింహాచలంలోనూ, నడుమ కాలం వోరుగల్లులోను, చివరకు శ్రీ రంగంలోను జీవిత యాత్ర సాగించినట్లు తెలుస్తుంది ఆంధ్రదేశంలోని ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రాలన్నిటిని దర్శించినట్లు కూడా తన పదాలలో ఆయనే పేర్కొన్నాడు "[65]

కృష్ణమాచార్యుని వచనాలపై కర్ణాటక వీర శైవ వచనాల, సంస్కృతంలో రామానుజస్వామి రచించిన గద్యత్రయం ప్రభావం ఎంతగానో ఉందని విజ్ఞుల అభిప్రాయం పూర్వోక్తమైనట్లు వృత్త, నిబంధాలనీ, చూర్ణాఖ్యలనీ, పదాలు మూడు విధాలు అందులో కృష్ణమాచార్యునివి చూర్ణాఖ్య పదాలని తాళ్ళపాక చిన తిరుమలాచార్యుడు తెలిపాడు

"ధర కృష్ణాచార్యాదిక
 పరికల్పిత పదము తాళబంధచ్ఛందో
విరహితమై చూర్ణాఖ్యం
బరగు నవిర్యుక్త నామ భాసితమగుచున్"66

దీన్ని కొందరు తాళగంధి అని అంటారనీ, తాళగంధి నిర్వచన మిదని అతడే తెలిపాడు

"ఛందోగణముల నియతిం
బొందక తాళ ప్రమాణమునఁ గడుఁ జెలువై
కొందరిచేఁ దమ్మార్ణం
బందముగా తాళగంధి యనఁ బొగడొందున్"66

దీని ప్రకారం కృష్ణమాచార్యుడు అనియత అంటే అనిబద్ధ పదాలైన చూర్ణ నామక వచనాలు రచించి తరించాడు

"ఆంధ్రదేశమున వచనరచనకు, భజనసంకీర్తన పద్ధతులకు ఁరమాచార్యుడు, ప్రపితామహుఁడు నయినవాడు మనమెరిగినంతలో నీకృష్ణమాచార్యుడే 'ఓం నమో నారాయణాయ' అనియు, 'నమోనమో లక్ష్మీవల్లభా' అనియు, 'అనాథపతి సింహగిరి నరహరీ నమోనమో దయానిధి' అనియు, 'మా యతిరామానుజముని వరందాతారు కృష్ణకువ్వారస్వామి నరహరీ నమోనమో దయానిధీ!' అనియు, 'పరబ్రహ్మ సింహగిరి నరహరీ నమోనమో దయానిధీ!' అనియు మకుటములుగా స్వామివారి యనంత నామగుణ కథలకు వచనభావంబున నీతడు విన్నపము సేయు చుండెడివాడు ఈ విధమున కృష్ణమాచార్యుడు పాడుకొన్న వచన సంకీర్తనములలో విన్నపములుగాను, చూర్ణికలుగాను గుర్తింపదగినవి కొన్ని మాత్రమే మనకు లభించినవి పదునైదు, పదునాఱు శతాబ్దాలలో వెలసిన తాళ్ళపాక కవీశ్వరులు ఈ కృష్ణమాచార్యునే తమకు

మార్గదర్శకుడుగాను, తాళబంధచ్ఛందో విరహితమై చూర్ణాఖ్యంబరగునట్టి పదరచనలకు పరికల్పకుడుగను పేర్కొనినారు "[67]

లభించిన కృష్ణమాచార్యుని కృతులు వచన సంకీర్తనములు. తులసీ మాహాత్మ్యము, నరసింహనామాలు, రామనామ కీర్తనము, రామనామాలు అయినా అతడు చాతుర్లక్ష వచనాలు రచించినట్లు తెలుస్తుంది వాటిని వైష్ణవమత సిద్ధాంత ప్రతిపాదకాలు, పురాణ సంబంధమైనవి, వేదాంత పరమైనవి, నీతిబోధకమైనవి అని నాలుగు విధాలుగా విభజించవచ్చు మచ్చుకు భక్తి ప్రబోధాత్మకంగా, వర్ణవ్యవస్థారహితంగా చెప్పిన ఒక వచనం "దేవావిష్ణుభక్తిలేని విద్వాంసునికంటె హరికీర్తనము సేయునతడె కులజుండు శ్వపచుండైననేమి ? ఏ వర్ణంబైన నేమి ? ద్విజునికంటెనతడె కులజుండు సంధ్యా (వందనాది) నిత్యకర్మానుష్ఠానంబులు దప్పక నడిపిననేమి ? సకల ధర్మంబులు సేసిననేమి ? మా సింహగిరి నరహరిదాసులకు దాసులైనంగాని లేదుగతి ? స్వామీ ! సింహాగిరి నరహరీ ! నమోనమోదయానిధీ! [68]

కృష్ణమాచార్యుని వచనాల ప్రభావాన్ని గూర్చి డా॥ ఎమ్ కులశేఖరరావుగారు "తెలుగుభాషలో వచనైక రచనచేయుటలో ప్రథమునైన కృష్ణమాచార్యుల ప్రభావము అతని తరువాత ఆంధ్ర రచయితలపై స్పష్టముగా కాన్పించుచున్నది రచన పద్ధతి యందును, భావమునందును, సంప్రదాయమునందును ఈ ప్రభావ మితర రచయితలపై నున్నది స్తుతివచనములు వ్రాయుట యందీతడే యగ్రగామియగుట వలన నీ సంప్రదాయమును పాటించి రచనలు చేసిన శ్రీ వేంకటేశ్వరవచనములు, శరకోపవిన్నపములు, కాళహస్తీశ్వర వచనములు మొదలగు వాని రచయితలందరును నీతని యనుయాయులే "[69]

ఇలాగా వచనాలు రచించి సంకీర్తన పద్ధతికి, వైష్ణవ భక్తి ప్రపత్తికి చక్కగా ప్రచారం తెచ్చిన ఘనత కృష్ణమాచార్యునికి దక్కుతుంది పైపెచ్చు తదితర యుగాల వారిపైన తన ప్రభావాన్ని అనంతంగా నెరపిన మహానుభావుడీతడే.

1 5 2 పెద తిరుమలాచార్యుడు (1458-1554) .

తాళ్ళపాకంవారి వంశంలో అన్నమాచార్యుల అనంతరం పదకవితా వ్యవసాయం చేసిన మొదటి కృషీవలుడు అతని పుత్రుడు పెద తిరుమలాచార్యుడు

అన్నమాచార్యుల చిన్నభార్య అక్కలాంబ యందు పెద తిరుమలాచార్యుడు జన్మించాడు. ఇతని జననం 1458. తండ్రిలాగానే సంపూర్ణ జీవితం అనుభవించి శ్రీ వేంకటేశ్వరుని సేవక జీవితం కైంకర్యం చేసి 1554 దివంగతుడైనట్లు తెలుస్తుంది. శ్రీ కృష్ణదేవరాయ, అచ్యుతదేవరాయల పరిపాలనలను చూసినట్లు సైతం స్పష్టమవుతుంది. ఇతడు అత్యంత మహిమాన్వితుడైనట్లు విదితమవుతుంది.

"మండెము కోటలకు మండలం బెగుర
మండలాగ్రాహతి మహనీయవృష్టి
దామమై ధర్మాంగద స్థితిఁ బొలిచె
నీ మహిమ లాని యహోసగాత్రమున" — అని విన్నవిస్త చెప్పడం గమ

నించదగ్గ అంశం. ఈ విషయాన్నే పెదతిరుమలాచార్యుడు "నాటికి నాడు గొత్త నేటికి నేడు గొత్త"(6-85) అనే పదంలో చెప్పుకొన్నాడు. దీన్ని 'కరము కోరిక్షులను కలిగిన మామిడి కరముసోకిన యంతనె"[70] అనే పదంలోను ప్రశంసించడం జరిగింది.

తండ్రి అన్నమాచార్యుడు ఆరంభించిన స్వామి కైంకర్య కార్యక్రమాన్ని కుమారుడు పెదతిరుమలాచార్యుడు జీవితాంతం కొనసాగించాడు. పెద తిరుమలాచార్యుడే చెప్పుకొన్న విషయాన్ని స్వీకరిస్తే అన్నమాచార్యుడు దివంగతుడయ్యే సరికే పదకర్తగా పెద తిరుమలాచార్యుడు గణనకెక్కినాడని భావించవచ్చు. "శాలివాహన శకవరుషంబులు 1424 అగు నేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బ॥ 12 మొదలుగాను, తాళ్ళపాక అన్నమాచార్యులుంగారు తమ కొమారుడు తిరుమలాచార్యులను దినమొక సంకీర్తన శ్రీ వేంకటేశ్వరునకు అంకితముచేసి చెప్పుమనఁగాను, విన్నపము సేసిన సంకీర్తనలు "[71] అయితే అంతకు ముందే పదరచనలో ఆరితేరి ఉండి పితృాజ్ఞతో ఆనాటి నుంచి నిత్యపద కైంకర్యం చేయనారంభించాడని తలంచ వలసిఉంది. "స్వామి పుష్కరిణి జీర్ణోద్ధారము, మెట్లు, మండపాలు, నీరాడుమండపం, కొండమీద తాళ్ళపాకవారి యింటి ముందర మండపం, సంకీర్తనపు రాగిరేకులు దాచి ఉంచిన సంకీర్తన భండారము, అక్కడ దీపారాధనలు, అక్కడ సంకీర్తనలుపాడే వైష్ణవులకు జీతాలు, గుడి అగ్రహారపు గ్రామాలలో చెరువులు, కాలువలు బాగుచేయించడానికి ధనదానం, ఆళ్వారుతీర్థం దగ్గర శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ప్రతిష్ఠ, ఎగువదిగువ తిరుపతులను, ఇంకా ఇతర స్థలాల వెలసిన దేవుళ్ళకు భక్ష్య

భోజ్యాది నైవేద్యములను, నిత్య, పక్ష, మాస స్వర్ణోత్సవాదులను, వసభోజనాది వినోదాలను, తమ వంశపారంపర్యంగా తమ పేర జరిపించడానికి 12 గ్రామాలను, వేలకొలది వరహాలు, పణాలు, అర్పణాలు శ్రీ భండారమునకు అర్పించగా అందుకు స్థానపతులు సమ్మతిగా శాసనాలు చెక్కించారు"[72]

పెద తిరుమలాచార్యుడు శృంగార, అధ్యాత్మ సంకీర్తనలు రచించడమే గాక, వైరాగ్య వచనగీతాలు, శృంగార దండకం, చక్రవాళమంజరి, శృంగార వృత్త శతకం, వేంకటేశ్వరోదాహరణం, నీతిసీస శతకం, సుదర్శనరగడ, రేఫలకారాలు, భగవద్గీత తెలుగు వ్యావహారిక వచనం, ద్విపద హరివంశం, మేలుకొలుపు ద్విపద, ఆంధ్ర వేదాంతం మొదలైన ఎన్నో రచనలుచేసి తన ప్రతిభా పాండిత్య ప్రకర్షలను ప్రకటించాడు

"సింహగిరి నరహరి వచనములను పేరుతో ఉళగంధి ఎచన గీతములను రచించిన కృష్ణమాచార్యులు, అన్నమాచార్యులు, పెద తిరుమలాచార్యులు తమ సంకీర్తనలద్వారా ఆంధ్ర వేదాంతకర్తలని, పంచమాగమ సార్వభౌములని అన్పించుకొన్నారు పెద తిరుమలయ్యకు శ్రీమద్వేదిమార్గ ప్రతిష్ఠాపనాచార్య, శ్రీ రామానుజ సిద్ధాంత స్థాపనాచార్య, వేదాంతాచార్య, కవితార్కిక కేసరి, శరణాగత వజ్ర పంజర బిరుదాలు కలవు ఈతనికి వేంకటేశ్వరస్వామి మూడు పురుషాంతరముల వరకు ప్రత్యక్షమును, ఏడు పురుషాంతరముల వరకు మోక్షము ఇచ్చెదనని వరమిచ్చాట్ట. పెద తిరుమలాచార్యులకు ఉపదేశ గురువైన కందాడ అప్పలాచార్యులే తెనాలి రామ కృష్ణకవికి వాడా వైష్ణవ మిచ్చిన గురువు

"అన్నమాచార్యుని రచనలో పుణ్యయుగ సారళ్యము, సౌకుమార్యము, దేశి పలుకుబడుల తీయదనము కన్పిస్తాయి పెద తిరుమలాచార్యుడు పట్టుమని ప్రబంధ యుగంలో రాయలకు సమకాలికుడైన వాడు కనుక ఆయన కవితాకన్యక ముక్త పదగ్రస్తములు, యమకాది మొదలైన శబ్దాలంకారాల సొమ్ములను ధరించిన ప్రౌఢ తనంలో రామరాజభూషణాది ప్రౌఢ ప్రబంధకవుల కవితా సుందరిని తలపింప జేస్తుంది."[73]

అన్నమాచార్యుని తరువాత ఈ పదకవితా స్రోతస్వినిని చక్కగా పారించిన ఘనత పెద తిరుమలాచార్యునిదే ఆ వెనుక ఆ భారాన్ని స్వీకరించి, కొనసాగించిన వాడు చిన తిరుమలాచార్యుడు

1.5.3 చిన తిరుమలాచార్యుడు (1488-1562) .

చిన తిరుమలాచార్యుడు పెద తిరుమలాచార్యుని పుత్రులలో పెద్దవాడు ఇతని తమ్ముళ్ళు అన్నయ్య, తిరు వెంగళప్ప, చిన్నన్న అనబడే చిన తిరువెంగళనాధుడు, కోనేటి వెంకటనాధుడు

చిన తిరుమలాచార్యుడు సుమారు 1480-88 మధ్యకాలంలో జన్మించి ఉండ వచ్చునని విజ్ఞుల అభిప్రాయం 1562 వరకు జీవించి తాత తండ్రులు ఆరంభించిన స్వామి కైంకర్యం కొరకే జీవితం మీద గట్టిన మహనీయుడు అన్నమాచార్యులకు పెదతిరుమలాచార్యులు చనవరి అయిన సుతుడైతే తిన తిరుమలయ్య ముద్దుల మను మడు మనుమడికి తాత అన్నమాచార్యుడే బ్రహ్మోపదేశం చేసినట్లు తెలుస్తుంది తనను అన్ని విధాల దిద్ది తీర్చిన వాడు తాత

"తాళపాకన్నమాచార్య దైవమవు నీవు మాకు
వేళమె శ్రీహరిఁగనే వెర వానతిచ్చితివి ॥పల్లవి॥

గురుఁడవు నీవె సుమ్మీ కుమతినైన నాకు
సరవి బ్రహ్మోపదేశము సేసితి
పరమ బంధుఁడవైనా పరికింప నీవెసుమ్మీ
వరుసనేఁ జెడకుండ వహించు కొంటివి ॥తాళ॥

తల్లివైన నీవెసుమ్మీ తగిన విషయాలలో
పల్లదానఁ బడకుండా బ్రతికించితి
అల్లుకొని తోడునీడవైనా నీవెసుమ్మీ
చిల్లర మాయలలోనఁ జెడకుండాఁ జేసితి ॥తాళ॥

దాతవు నీవె సుమ్మీ తగు శ్రీవేంకటనాధు
నా తలఁపులో నిలిపి నమ్మఁజేసితి
యీతలఁ జూచినా నాకు నేడుగడయు నీవె
ఆ తల నీతల నన్ను నాదుకొని కాచితి ॥తాళ॥

(చిన తిరుమలాచార్యుని అధ్యా సం సం, 16, ప 39)

ఇతడు తన పదహారవయేటనే సంకీర్తన రచనకారంభించినట్లు ఆయన సంకీర్తన పల్లవే తెలుస్తుంది

'రామా రామచంద్ర రాఘవా రాజీవలోచన రాఘవ
సౌమిత్రి భరత శత్రుఘ్నులతోడ జయమందు దశరథరాఘవా ॥పల్లవి॥

శిరసు కూకటుల రాఘవా చిన్నారి పొన్నారి రాఘవా
గరిమ నావయసున తాటకి(జంపిన కౌసల్యా నందన రాఘవా
అరిది యజ్ఞముగాచి రాఘవా యెత్తె హరునివిల్లు విరిచిన రాఘవా
సిరులతో జనకుని యింట జానకి(జెలఁగి పెండ్లాడిన రాఘవా"
(చిన తిరుమలాచార్యుని అధ్యా సం సం 16. ప 1)

"నా వయసున తాటకి(జంపిన కౌసల్యానందన రాఘవా' యని యుండుటచే శ్రీ రాముడు తాటకి(జంపిన వయసున నీతఁడును కీర్తనల రచించినాఁడను కొన వచ్చును. అయిన రాముఁడు తాటకి(జంపినదెపుడు?" అని ప్రశ్నించుకొని అనేక ప్రమాణాలతో శ్రీరాముడు తాటకిని చంపినది పదహారో ఏట అని నిరూపించి "అన్నమయ్య కూడ 'ప్రవిమల ద్వి పద ప్రబంధ రూపమున నవముగా రామాయణము' రచించెను చిన తిరుమలయ్యయు పదునైదువత్సరములు గడచి పదునాఱవ సంవత్సరము వచ్చినపిదపనే కీర్తనలు రచించినాఁడని మనము విశ్వసింపవచ్చును"[74] అని నిర్ణయించారు అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులు

ఇతడు తాత తండ్రులలాగే శృంగార, అధ్యాత్మ సంకీర్తనలు రచించి ఉత్తమ పదకవిగా నిరూపించుకొన్నాడు ఇతడు సంస్కృతాంధ్రభాషల్లో మహాకవి మాత్రమే గాక అష్టభాషాదండకం రచించి అష్టభాషాచక్రవర్తి అని బిరుదుపొంది ప్రసిద్ధుడయ్యాడు అన్నమాచార్యుడు సంస్కృతంలో రచించిన సంకీర్తన లక్షణాన్ని తెలుగుచేసిన పండితుడు

చిన తిరుమలాచార్యుడు తాత అన్నమాచార్యుని అనేక సంకీర్తనల్లో ప్రస్తుతించాడు తనకు బ్రహ్మోపదేశం జరిగాక కొంతకాలం తాత జీవించినట్లు తెలుస్తుంది ఇతని సంకీర్తనల వల్ల ఇతడు అపారమైన గురుభక్తి సంపన్నుడని విశదమవుతుంది, తాత తండ్రులలాగే భగవద్భక్తి ముఖ్యమని నమ్మినవాడు, రాజా

శ్రయాన్ని కోరే దైన్యానికి ఇతడు దిగజారలేదు ఇందువల్ల ఇతని వ్యక్తిత్వం స్పష్టమవుతుంది ఎగువ, దిగువ తిరుపతుల్లో వేల్పులకు గూడా ఇతడనేక కైంకర్యాలు జరిపించాడు ఇందుకు శాసనాధారాలున్నాయి [75]

"శాసనాధారాలను బట్టియు, కీర్తనలను బట్టియు నీతడు మత ప్రచారమునకును, సంకీర్తన ప్రచారమునకును చిత్తూరు, అనంతపురము, కడప, కర్నూలు, నెల్లూరు, గుంటూరు మున్నగు మండలములందు సంచారము గావించినట్లు తెలియుచున్నది. మంగళగిరి దేవాలయమున నీతడు సంకీర్తన ఆరుళప్పాడున కేర్పాటు గావించెను ఈతడు క్రీ శ 1562 వరకును జీవించినట్లు తెలియుచున్నది "[76]

ఇలాగా పదరచనా ప్రచారాలలో, భక్తి ప్రపత్తిలో, ప్రతిభాపాండిత్యాలలో తాతతండ్రులకు తీసిపోనివాడు చిన తిరుమలాచార్యుడు

1. 5 4 క్షేత్రయ్య (1590 - 1675)

అన్నమాచార్యుల తరువాత ఒక శతాబ్ది అనంతరం అన్నమాచార్యులంతటి వాగ్గేయకారుడు, పదకవితా చక్రవర్తి క్షేత్రయ్య పదకవితా పితామహుడు అన్నమాచార్యులైతే పదకవితా చక్రవర్తి క్షేత్రయ్య సంకీర్తనల్లో సంగీతం కంటే సాహిత్యానికి అధిక ప్రాధాన్యమిచ్చినవాడు అన్నమాచార్యుడు తన పదాలలో సంగీత సాహిత్యాలకు సమప్రాధాన్యమివ్వడమేగాక అభినయం జోడించినవాడు క్షేత్రయ్య ఇతడు సారంగపాణి మొదలైన సమకాలికులకు, తదనంతర పదకర్తలకు మార్గదర్శకుడు పదాభినయం క్షేత్రయ్య పదాలతోనే ఆరంభమైంది ఇది సమకాలికుడైన సిద్ధేంద్రయోగి కూచిపూడి నృత్యంలో పరిపుష్టిచెందింది పైపెచ్చు పదాలంటే క్షేత్రయ్య నాటినుంచి కేవలం శృంగారపదాలనే భావం నిలిచిపోయింది ఈ పదకవితల ద్వారా సంగీత సాహిత్యాభినయాలకు అనన్యసామాన్యమైన సేవచేసినవాడు క్షేత్రయ్య తేటతెలుగు పదాలకు, పలుకుబళ్ళకు, జాతీయాలకు క్షేత్రయ్య పదాలు చక్కటి ఉదాహరణలు

క్షేత్రయ్య పూర్వనామం వరదయ్య అనేక పుణ్యక్షేత్రాల సందర్శనంవల్ల, క్షేత్రజ్ఞానం కలవాడు కావడంవల్ల వరదయ్యకు క్షేత్రయ్య అనేపేరు కలిగింది క్షేత్రజ్ఞుడనే పేరుకూనే ఇతడు దక్షిణదేశంలో ప్రసిద్ధుడు క్షేత్రయ్య నివాసం మొవ్వ ఇది కృష్ణామండలం దివిసీమలోని కూచిపూడి, పెదపూడి, ఘంటసాలలకు

దగ్గరలోనే ఉన్న మొవ్వ ఆ మొవ్వలో వెలసిన మువ్వగోపాలస్వామిపై భక్తితో శృంగారరస భావాలతో రచించిన పదాలే మువ్వగోపాల పదాలు 'మువ్వగోపాల' అనే ప్రసిద్ధమైనా మువ్వ, మవ్వ రూపాలుగా వాడుకలో మారిపోయినట్లు తెలుస్తుంది మువ్వగోపాల మకుటంతో రచితమైనవే క్షేత్రయ్య పదాలు

క్షేత్రయ్య కేవలం గొల్లకాపరిగా ఉంటూ అల్లరిచిల్లరిగా తిరుగుతూఉండే వాడు. కానీ ఒక యోగివల్ల గోపాలమంత్రోపదేశం పొంది జపంచేశాడట శృంగార రసాధి దేవత అయిన గోపాలుని అనుగ్రహంతో "శ్రీపతిసుతుబారికినే - నోపలేక నినువేడితే కోపాల? మువ్వగోపాలా!" అనే పల్లవితో ప్రారంభించి పదకవితలల్లినట్లు తెలుస్తూంది కానీ బాల్యంలో ఇతడు గొల్లకాపరికావచ్చు క్రమంగా చక్కటి వైదుష్యం గడించినట్లు స్పష్టం సంస్కృతాంధ్ర భాషల్లోను, సంగీతాభినయాలంకారాది శాస్త్రాల్లోను పాండిత్యం గడించాడు. శృంగార పదరచన చేయనారంభించాడు అయితే మరో కథ ఉంది ఇతడు మొదట వేశ్యాలోలుడనీ, ఒకానొక సంఘటన వల్ల ఒక దాసి మూలంగా మువ్వగోపాలభక్తుడయ్యాడనీ, ఆనాటి నుంచి 'మువ్వగోపాల' ముద్రతో పదరచనలు మధురభక్తిపురస్సరంగా చేయనారంభించాడనీ అంటారు ఏది ఏమైనా ఉత్తమ వాగ్గేయకారుడయ్యాడు

ఆనాడు ప్రసిద్ధికెక్కిన మధుర, తంజావూరు, జింజి నాయకులను ఆశ్రయించాడు "వేడుకతో నడచుకొన్న విటరాయడే" అనే పదంవల్ల మధుర తిరుమలేంద్రుణ్ణి, తంజావూరు విజయరాఘవనాయకుణ్ణి, గోలుకొండ పాదుషాలను ఆశ్రయించినట్లు తెలుస్తుంది. ఇంకా రఘునాథ నాయకుని, తుపాకుల వెంకటకృష్ణప్ప నాయకుని గూడా ఆశ్రయించినట్లు సాక్ష్యాధారాలున్నాయి అందరిలోకి క్షేత్రయ్యకు విజయరాఘవనాయకుడు అత్యంతగౌరవం ఇచ్చేవాడట కొందరు ఇతరకవులు ఈర్ష్యతో 'మహారాజా! ఇదేమి? ఏరా, పోరా, రారా అనే క్షేత్రయ్య మీద ఇంత మోహమా?' అన్నారట ఈ విషయం విజయరాఘవనాయకుడు క్షేత్రయ్యతో చెప్పాడట వెంటనే క్షేత్రయ్య "వదరకపోవే వాడేలవచ్చీని - వద్దు రావద్దనవే" అనే పదం చెప్పి, మూడో చరణంలో చివరి పాదం ఆకవీంద్రులచేత పూరింపజేయుమని రాజును కోరి తాను సేతుయాత్రకు వెళ్ళాడట యాత్రానంతరం వచ్చిన క్షేత్రయ్య, ఆ కవులకు సాధ్యంకాలేదని తెలిసి "రామ రామ ఈ మేనితో నికవానిమోము జూడ ఫలెనా మొదటి పొందేవాలు". అని పూరించాడట సిగ్గుపడ్డ ఆకవీంద్రులు

క్షేత్రయ్యను ప్రశంసించారట. విజయరాఘవుడు ఘనంగా సత్కరించాడు ఆ వెనుక గోలకొండ పాదుషాను దర్శించి, అచటి తులసీమూర్తితో పోటీపడి నలభైరోజులలో 1500 పదాలు చెప్పాడట పాదుషా సత్కారానికి పాత్రుడయ్యాడట ఆ వెనుక శృంగారి అయిన క్షేత్రయ్య మువ్వగోపాలుని ఆలయంలోని దేవదాసిని మోహించగా ఆమె తిరస్కరించి, భక్తిపూరితమైన పదరచనచేస్తే అతనికి వశమవుతానని చెప్పింది రక్తేగాని భక్తి ఎరుగని క్షేత్రయ్యకిది అగ్నిపరీక్ష గోపాలదేవుని ఉపాసించి అనుగ్రహీతుడై పూర్వోక్తమైన "శ్రీపతిసుతుబారికి నేనోపలేక నినువేడితే కోపాలా ? మువ్వగోపాలా !" అని భక్తిభరితంగా పదరచనచేసి తరించాడు ఆవెనుక పరమ భక్తాగ్రేసరుడయ్యాడు దేవదాసి చింతలేదు మధురభక్తి పరవశుడు క్షేత్రయ్య తానె నాయిక, తన ప్రాణ వల్లభుడు మువ్వగోపాలుడు తదుచితంగా మధురభక్తి పదరచన చేశాడు ఆంధ్రదేశమేగాక దక్షిణదేశమంతా తిరిగాడు సందర్శించిన ప్రతిదేవునిపైన ఆదేవుడి ఉపముద్రతో ప్రధాన మువ్వగోపాల ముద్రతోపదరచన చేశాడు ఒకసారి శ్రీ పెరుందేవీవరదరాజులకు శయ్యాసనాలు సమర్పించి తలుపులు బిగించి వెళ్ళిపోయారు అర్చకులు ఆ సమయంలో దేవాలయంలోపలె ఉండిపోయాడు క్షేత్రయ్య తెల్లవారుఝామున ఒక దివ్యస్త్రీ అంటే పెరుందేవి దర్శనమిచ్చింది క్షేత్రయ్యకు ఆ అలౌకిక శృంగారాన్ని ఊహించిన క్షేత్రయ్య నోటినుంచి "మగువ తన కేళికా - మందిరము వెడలెన్" అనే అద్భుతపదం వెలువడిందట ఇది ఆనాటి క్షేత్రయ్య మానసిక స్థితికి తగినట్లుంది కానీ కొందరు క్షేత్రయ్య విజయరాఘవ నాయకుని ఆస్థానంలో ఉండగా రాణీదర్శనాన్ని ఇలా వర్ణించాడంటారు అదంత సముచితమనిపించదు మొదట పరమ శృంగారి అయిఉండి, ఆవెనుక మధురభక్తి పరతంత్రుడైన క్షేత్రయ్య 1590 ప్రాంతంలో జన్మించి 1675 వరకు జీవించినట్లు భావించవచ్చు [77] కాని ఇతని జీవిత పరిసమాప్తి ఎక్కడ, ఎప్పుడు, ఎలాజరిగింది చెప్పడానికి తగిన ఆధారాలు లభించలేదు

తన పదాల్లో సంగీత సాహిత్యాలను సమ్మేళనంచేసి, అభినయం జోడించి, ఉత్తమ వాగ్గేయకారుడుగా, సమున్నతస్థానం ఆక్రమించుకొన్నాడు క్షేత్రయ్య మధురభక్త్యుపాసకుడుగా తరించి, భక్తులకు తరణోపాయం చూపించాడు తన పదాల ద్వారా సంగీతసాహిత్యాభినయాలలో ఎందరికో మార్గదర్శకుడయ్యాడు

చేసింది పదరచనే అయినా, పదకవితా చక్రవర్తిగా, అత్యుత్తమ మధురభక్త్యుపాసకుడుగా తన వైశిష్ట్యాన్ని నిలబెట్టుకొన్న మహామనిషి. అమరుడు క్షేత్రయ్య

"తెలుగు పదకవితా కన్యకు పితామహుడు తాళ్ళపాక అన్నమయ్య గారంటిని కాని జనకుడే క్షేత్రయ్య తాత మొదలు పెట్టిన పనిని తలపొలము దాక ఈడ్చిన తండ్రి యీతడు' [78] అని ఎంతో సముచితంగా తీర్పునిచ్చిన రాళ్ళపల్లివారి మాటలు సార్థకమైనవి

1.5 5 కంచెర్ల గోపన్న (భద్రాచల రామదాసు) (1620-1680)

క్షేత్రయ్య తరువాత తులనాత్మక అధ్యయనార్థం మనం తెలుసుకోదగ్గ వాగ్గేయకారుడు రామదాసు క్షేత్రయ్య సమకాలికుల్లో నారాయణతీర్థుల గూర్చి సంస్కృత వాగ్గేయకారులలో తెలుసుకొన్నాము ఇంకా సిద్ధేంద్రయోగి, రఘునాథనాయకుడు, విజయరాఘవనాయకుడు ప్రభృతులు ఎందరో క్షేత్రయ్య సమకాలికులు కానీ వారిలో రామదాసు పరిగణింపదగ్గ వాగ్గేయకారుడు

భద్రాచల రామదాసు అని ప్రసిద్ధికెక్కి, ఆంధ్రదేశంలోనేగాక, యావద్భారతంలోనే విశిష్టస్థానం ఆక్రమించిన భక్తాగ్రేసరుడూ, వాగ్గేయకారుడూ అయిన ఇతని అసలుపేరు కంచెర్ల గోపన్న

ఇతని తల్లిదండ్రులు కామాంబాలింగన మంత్రులు తెలంగాణాలోని నేలకొండపల్లి స్వగ్రామం ఇతనికి వైష్ణవమతం ఇచ్చిన గురువు రఘునాథ భట్టాచార్యులు ఇతడు 1620 ప్రాంతంలో జన్మించి, 1680 వరకు జీవించినట్లు తెలుస్తోంది కానీ ఇతనికాలం 1650 - 168/ మధ్య ఉన్నట్లు భావిస్తున్నారు [79] దీనికంటె పైకాలమే సమంజసం ఈ కాలంలోనే గోలకొండ రాజ్యాన్ని అబ్దుల్లా తానాషా, అబుల్‌హసన్ తానాషాలు పరిపాలిస్తూ ఉండేవారు వారికొలువులో ఉన్న అధికారులు అక్కన్న మాదన్నలు అనె అన్నదమ్ములు, గోపన్న మేనమామలు వీరి మూలంగానె 1650 ప్రాంతంలో గోపన్న భద్రాచలం తహసిల్దారయ్యాడు ఇతనికి కమలతో వివాహమైంది పుత్రుడు జన్మించగా రఘురాముడని పేరుపెట్టుకొన్నారు భద్రాచలంలో భజనలు, సాధుసంతర్పణలు కొనసాగిస్తూండేవాడు ఒకానొక సంతర్పణ సమయంలో ప్రమాదవశాత్తువల్ల పుత్రుడు గంజిగుంటలోపడి మరణించగా,

రామసంకీర్తనతో బ్రతికించుకో గలిగిన భక్తిసంపన్నుడు నాటినుంచి రామదాసన్న పేరు ప్రసిద్ధికెక్కింది

రామదాసు తహసీల్దారుగా ఉంటూ సర్కారు పైకం ఖర్చుపెట్టి భద్రాద్రి రామాలయానికి, తమ్మల దమ్మక్క అనే భక్తురాలు లాగానె మరమ్మత్తులు చేయించి, దేవుని కైంకర్యం చేయించి నందుకు గోల్కొండనవాబు ఆగ్రహానికిగురికై కారాగార శిక్షపొందడం జరిగింది పండ్రెండేండ్లు ఘోరనరకం కారాగారంలో అనుభవిస్తూ శ్రీరాముని ఆర్తితో వేడుకొంటూ అనేకకీర్తనలు రచించాడు చివరికి శ్రీరామ చంద్రుడు సలక్ష్మణుడై వచ్చి పైకం చెల్లించి రసీదునిచ్చి చెరవిడిపించినట్లు ఆంధ్రు లందరకు సువిదితమే

"రామదాసు చరిత్ర పుస్తకాలనుబట్టి, అతడు బాల్యంలోనె సంస్కృతాంధ్ర భాషలలో పాండిత్యం సంపాదించినట్లు తెలుస్తుంది గోలుకొండ తురుష్క ప్రభుత్వంలో అధికారి గనుక పారశీక, ఉర్దూభాషలలో కూడా పండితుడై ఉండాలి ఇతని కీర్తనలలోని వేరువేరు ఛందోరీతులను బట్టి మాస్తే, దేశీయగేయ రీతులను ఇతడుబాగా మనస్సుకు పట్టించుకొన్నట్లు కనబడుతుంది తెలుగులోనేకాక సంస్కృతంలో కూడా రామదాసు ముద్రతో ఉన్న కీర్తనలు ఐదారింటికిపైగా కనిపిస్తున్నాయి"

"అతని సంగీత రచనలనుబట్టి అతని ఆశయం పాండిత్య ప్రకర్షకాదనీ, సంగీతం అతని భక్తి సాధనకు ఉపకరణ మాత్రమేనని చెప్పాలి అతని కీర్తన లందుకే సహజభక్తి భావావేశంతో, తన్మయత్వంలో అప్రయత్నంగా సంకీర్తన భావానుగుణంగా వచ్చిన సరళమైన రచనలు ఉందుకె ఒకేసారి ఎన్నిగొంతుకలు చేరిపాడిన, శ్రావ్యమైన మేళంతో వినిపించే బృందగీతులవి భక్తికి భజన గోష్ఠులలో రామదాసు కీర్తనల తర్వాతనే మిగిలినవారి కీర్తనలకు పేరు"

"వీటిలో రామదాసు రచించినవి అని గుర్తు పట్టదగిన కీర్తనలు 100 మొదలు 108 వరకూ దొరకుతాయి"[80] అని రజనీకాంతరావుగారి అభిప్రాయం

శ్రీ మంగాళ జగన్నాథరావుగారు స్వరసహితంగా సేకరించిన రామదాసు కీర్తనలు ఆంధ్రప్రదేశ సంగీతనాటక అకాడమీ ప్రకటించి రామదాసు కీర్తనలను సంరక్షించడం ముదావహం

ప్రసిద్ధమైన రామదాసు కీర్తనలు కొన్ని: తారకమంత్రము కోరిన దొరకెను. తక్కువేమి మనకు. పలుకే బంగారమాయెను. ఏ తీరుగను దయజూచెదవో - మొదలైనవి సుమారు ఇరువైదాకా ఉన్నాయి పల్లెటూళ్ళలో ఈనాడు భజనగోష్ఠులలో మనం వినగలము. అన్నమాచార్యునితో ఆరంభమైన సంకీర్తన లేదా పదం రామదాసులో కీర్తనగా రూపుదిద్దుకొంది

1 5 6 సారంగపాణి (1680 - 1750)

అన్నమాచార్యునితో ఆరంభమైన సంకీర్తన కవిత శృంగార అధ్యాత్మ పదాలుగా రూపుదిద్దుకొని పెద, చిన తిరుమలాచార్యులలో కొనసాగి క్షేత్రయ్యలో సుస్థిరరూపం పొంది, సారంగపాణిలో విస్తృతిపొందింది. శృంగార పదాలకు అన్నమయ్య, క్షేత్రయ్య, సారంగపాణి ముగ్గురు వాగ్గేయకారులను చెప్పుకోవడం పరిపాటి. అలాగే అన్నమాచార్యునితో ఆరంభమైన ఆధ్యాత్మికత సైతం రామదాసులోను, ఆ వెనుక సారంగపాణిలో విశిష్టతనుపొందినట్లు స్పష్టమవుతుంది. అంటే అన్నమాచార్యుడు ఆరంభించిన పదమూ, సంకీర్తన అనే రెండు రీతులూ క్రమవికాసం పొందినట్లు తెలుస్తుంది. అన్నమాచార్యుల తరువాత పెద, చిన తిరుమలాచార్యులు, క్షేత్రయ్య, సారంగపాణి వాగ్గేయకారుల్లో పదవికాసం పొందినట్లే, సంకీర్తన రామదాసు, సారంగపాణి వాగ్గేయకారుల్లో విశిష్టతను పొందింది. పైపెచ్చు అన్నమాచార్యుని ఆధ్యాత్మికభావంలోని వైరాగ్యరీతి, రామదాసు అంతకంటే సారంగపాణిలో వైరాగ్య, నీతి ప్రబోధకాలైన కీర్తనల్లో స్పష్టతను పొందింది. అన్నమయ్య తరువాత క్షేత్రయ్య, ఆ వెనుక సారంగపాణి క్రమంగా పేర్కొదగ్గ పదకవులు, వాగ్గేయకారులు. తెలుగు పదసాహిత్యంలో సారంగపాణి పదాలకు పన్నెవాసి ఉన్న విషయం మనకు తెలిసిందే

సారంగపాణి చిత్తూరు మండలంలోని కార్వేటినగరం సంస్థానంలో ప్రసిద్ధి పొందిన పదకర్త, వాగ్గేయకారుడు. ఇతడు చెన్నపురి సమీపంలోని పొన్నేరులో పుట్టిపెరిగి, ఆ వెనుక కార్వేటి నగరంచేరి, ఆయాస్థానంలో స్థిరపడ్డాడు. వేణుగోపాల ముద్రతో అనేకపదాలు రచించాడు. మాకరాజు వేంకట పెరుమాళ్ళరాజు (1719-1732), అతని సోదరపుత్రుడు మాకరాజు కార్వేటిరాజు (1733-1752)

అనే కార్వేటి నగరరాజుల కాలంలో వారిచే సత్కృతుడై ఆస్థాన విద్వాంసుడుగా, విద్యాధికారిగా, వాగ్గేయకారుడుగా ప్రసిద్ధికెక్కాడు సారంగపాణి ఇతడు 1680 ప్రాంతంలో జన్మించి, 1750 వరకు జీవితం కొనసాగించినట్లు తెలియవస్తూంది [81]

సారంగపాణి విద్యాభ్యాసమూ, గురుపరంపర, వైదుష్యం మొదలైన అంశాల గూర్చి మనకంతగా తెలియరావడంలేదు అయినా సంస్కృతాంధ్ర భాషాకోవిదుడనీ, సంగీతాభినయాల్లో పరిపూర్ణ జ్ఞానం కలవాడని సారంగపాణి పదాల్ని పరిశీలిస్తే స్పష్టం కాక మానదు సారంగపాణి పదాలుగా ఇప్పటికి లభించిన రెండువందలా ఒకటి కానీ అందులో క్షేత్రయ్య పదాలు ఆరు చేరాయి తక్కిన నూటాతొంభై ఐదు మాత్రమే సారంగపాణి పదాలు విటిలో నాలుగురకాల పదాలున్నాయి ప్రథమ భాగం శృంగార పదాలు ద్వితీయభాగం దేశియపదాలు విటిలో వేశ్యావిలాస, దూషణలు వివరించబడ్డాయి తృతీయభాగం జాతీయపదాలు వీటిలో జానపదభాషా ధోరణి స్పష్టమవుతుంది చతుర్థభాగం కీర్తనలు ఇవి నీతి, వైరాగ్య, తత్వ ప్రబోధకాలై ఒప్పుతున్నాయి వీటిలో మూడుపదాలు మాకరాజు కార్వేటిరాజుకు అంకితమై ఉన్నాయి తక్కినవన్ని కార్వేటి నగరంలో వెలసిన వేణుగోపాలస్వామికి అంకితమైన పదాలు

సారంగపాణి కార్వేటి నగరం సంస్థానంలో పండితుడై పదరచనచేసి వాగ్గేయ కారుడుగా ప్రసిద్ధి కెక్కాడు. వైణికవిద్వాంసుడై సత్కృతుడయ్యాడు అభినయా చార్యుడై ప్రఖ్యాతి గడించాడు క్షేత్రయ్యలాగే తన పదాల్లో సారంగపాణి సంగీత సాహిత్యాలకు సమప్రాధాన్యమివ్వడమేగాక అభినయం జోడించాడు 1731లో మాకరాజు వేంకట పెరుమాళ్రాజు సారంగపాణికి దుర్గరాజపురమనే అగ్రహారం దాన మిచ్చాడు చివరిదశలో రాజాశ్రయం కోల్పోయి నిరుపేదతనంతో శ్రీ నాథునిలా సారంగపాణి అష్టకష్టాలు అనుభవించినట్లు శ్రీ రజనీకాంతరావుగారి అభిప్రాయం[82] వాస్తవమనిపిస్తుంది కానీ ఆరంభంలో శృంగార పదరచన చేసినా, క్రమంగా ఉత్తమభక్తుడై, తాత్వికుడై నీతివైరాగ్య తాత్విక బోధనా పద్ధతిలో కీర్తనలు రచించి నట్లు గూడా మనం సారంగపాణిజీవితం ద్వారా తెలుసుకోగలం

అన్నమయ్య, క్షేత్రయ్య, రామదాసు, త్యాగయ్య సంకీర్తనలు, పదాలు, కీర్తనలు కృతులు స్వరసహితంగా కొన్ని అయినా - ముద్రితమైనట్లు సారంగపాణి,

పదాలు నోచుకోలేదు ఈవిషయాన్నే రజనీకాంతరావుగారిలా పేర్కొన్నారు "కాని క్షేత్రయ్య పదాలను నేర్చుకొని, పరంపరాగతంగా పాడుకొంటూ నేటికీ కొందరు మిగిలినట్లుగా, సారంగపాణి పదాలకు అంత ప్రచారం కలిగినట్లులేదు దానికి కారణం చివరికాలంలో అతనికి రాజాస్థానాల ప్రాపు లేకపోవడమూ, శిష్యపరంపర లేకపోవడమూ కావచ్చు ఈతని పదాల స్వరఫణితులను అన్వేషించి సేకరించవలసి ఉన్నది[83] మరి రజనిగారి కోరికతీరి, స్వరసహితంగా సారంగపాణిపదాలు ఎప్పుడు వెలువడుతాయో ? అందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు వారు ప్రయత్నిస్తే బాగుంటుంది అయితే ఈ విషయంలో శ్రద్ధవహించి ప్రతి సంవత్సరమూ క్రమంతప్పక 'సారంగపాణి ఉత్సవాలు' కార్వేటి నగరం వేణుగోపాల స్వామి ఆలయంలో నడుపుతూన్న ఆచార్య పి వి అరుణాచలంగారి కృషి ప్రశంసించ దగ్గది

గోవిందస్వామయ్య, కూవనసామయ్యలనే అన్నదమ్ములు సారంగపాణి సమకాలికులై, కార్వేటి నగరం ఆస్థానంలోనె వాగ్గేయకారులుగా ప్రసిద్ధిడెందారు

సారంగపాణి శృంగార, దేశియ, జాతీయ పదాలతోపాటు కీర్తనలు వివిధ రాగతాళాలతో రచించి, ఆడిపాడి ఆనాటి కార్వేటినగర సంస్థానాన్ని, ప్రజల్ని ఆనందింపజేసి, సంగీతాభిమానులకు ఎనలేని సేవచేసిన వాగ్గేయకారుడు

1 5. 7 మునిపల్లె సుబ్రహ్మణ్యకవి (1730 - 1780) :

సారంగపాణి తరువాత పేర్కొనదగ్గ వాగ్గేయకారుడు, సుప్రసిద్ధుడు మునిపల్లె సుబ్రహ్మణ్యకవి ఇతడు అధ్యాత్మరామాయణకర్త. రామదాసు కీర్తనల తరువాత తెలుగుదేశంలో మిక్కిలి జనరంజకమైన సంగీతసాహిత్య రచన - కీర్తనాత్మకమైన అధ్యాత్మరామాయణం సంకీర్తనాత్మకంగా అన్నమాచార్యుడు ఆరంభించిన పదం అధ్యాత్మరామాయణంలో కథనాత్మకమైంది రామాయణ కథ నంతటినీ బాల, అయోధ్య, ఆరణ్య, కిష్కింధ, సుందర, యుద్ధకాండలనే ఆరుకాండలలో 104 కీర్తనల్లో సుబ్రహ్మణ్యకవి విరచించాడు.

సుబ్రహ్మణ్యకవి కాలం 1730 - 80 అని రజనీకాంతరావుగారు నిర్ణయించి "సంస్కృతాంధ్ర భాషలలోను, సంగీత నాట్యాలంకార శాస్త్రములలోను, వేదాంత శాస్త్రంలోను కూడా సుబ్రహ్మణ్యకవికి అపారమైనపాండిత్యం ఉన్నట్లు అతని రచనల వలన తెలుస్తుంది

అంతేకాకుండా ఇతడు సంస్కృతాంధ్రములలో గేయరచనాదక్షుడు క్షేత్రయ్య త్యాగరాజులకు నడుమ వెలసి, బహుజనరంజకుడైన వాగ్గేయకారుడు "[84] అని వివరించాడు ఇంతేగాక ఈ విషయాన్నే మునిపల్లె సుబ్రహ్మణ్యకవి విరచితమైన 'అధ్యాత్మరామాయణ కీర్తనలకు 'పరిచయము' రాస్తూ గూడా రజనిగారు ఉట్టంకించి ఉండడం గమనించదగ్గ అంశం [85] కానీ ఇతడు 16వ శ కి చెందినవాడని వివరించి "ప్రస్తుతము సుబ్రహ్మణ్యకవి కాలనిర్ణయము సంతృప్తికరముగా జరుగలేదని విన్నవించి, దానిని భావిపరిశోధకులకు వదలివేయుట మంచిదని తోచుచున్నది "[86] అని వదలివేశారు కుమారి మంగళగిరి ప్రమీలాదేవి అయినప్పటికీ రజనికాంతరావు గారు పైని పేర్కొన్నట్లు క్షేత్రయ్య, త్యాగయ్యల నడిమికాలం వాడనడంలో దోషం లేదు. సముచితంకూడా ఇతని రచనసైతం ఇందుకుపకరిస్తుంది ఆధ్యాత్మికత ఉన్నా శృంగార రసపోషణ చేసినతీరు ఆయన అధ్యాత్మరామాయణంలో, ఆయన పదాలలో మనం చూడగలం "అధ్యాత్మరామాయణము భక్తి, వేదాంత ప్రధానమైనా సుబ్రహ్మణ్యకవి తన కథాకథనంలో శృంగార రసాత్మకమైన మనోహర పద జాలాన్ని పల్లవులలోనె కాకుండా, కీర్తనలతో చాలా చోట్ల అవకాశం చిక్కినప్పుడల్లా అనుసంధిస్తూనే వచ్చాడు భక్తితత్వ ప్రబోధితులైన పోతనాది మహాకవులు పోయిన మార్గమే అది "[87] అని రజనిగారు స్పష్టీకరించారు

కథనాత్మకంగా పదం ప్రారంభమైంది సంస్కృతంలో జయదేవుని అష్టపదుల్లో రాధామాధవుల రమణీయగాథను రమ్యంగా అష్టపదుల్లో రచించిన ప్రథమ వాగ్గేయకారుడు జయదేవుడు అయినా దేనికదే అష్టపది స్వయం సంపూర్ణ కావ్యంలా ఉంటుందన్న అంశం పూర్వోక్తం అలాగే శ్రీకృష్ణ లీలాతరంగిణిని సంస్కృతం తోనే రచించిన వాగ్గేయకారుడు నారాయణతీర్థులు ఇక తెలుగులో కథనాత్మకంగా కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు మునిపల్లె సుబ్రహ్మణ్యకవి ఒక్కడే రామాయణాన్ని పార్వతికి ఈశ్వరుడు చెప్పినట్లు ఈ కీర్తనలు రచితం బాలకాండలో 17 కీర్తనలు, అయోధ్యాకాండలో 9 కీర్తనలు, అరణ్యకాండలో 11 కీర్తనలు, కిష్కింధాకాండలో 10 కీర్తనలు, సుందరకాండలో 10 కీర్తనలు, యుద్ధకాండలో 47 కీర్తనలు మొత్తం 104 కీర్తలున్నాయి ఈ కీర్తనలు ఒక్కొక్కటి స్వయం సంపూర్ణమై ఉండడం గమనించగలం. కథనాత్మక కీర్తనకారుడు సుబ్రహ్మణ్యకవి

సుబ్రహ్మణ్యకవి పదాలుసైతం రచించాడు వాటిలో కొన్నింటిని తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు ప్రకటించగా వివరించారు రజనిగారు ఆపదాలు దామెర్ల కుమారవేంకటేంద్రుని, అతని కుమారుడైన కృష్ణస్వామిని, కాళహస్తీశ్వరుని, అగస్త్యనాధుని నాయకులుగాచేసి చెప్పినవి [88] "సుబ్రహ్మణ్యకవి స్వతహాగా గొప్ప ఆధ్యాత్మిక తత్వవేత్త, భక్తినిష్ఠాపరుడూ అయినప్పటికీ జీవితంలోని శృంగారమునూ, సృష్టిలోని సౌందర్యమునూ అనుభవానికి తెచ్చుకొన్నవాడేనని, శృంగారరస నిష్యంది అయిన మధురభావసంపదా, లలితపదజాలమూ అతనికి కరతలామలకమువే అని . తెలుస్తుంది తనను ఆచార్యపీఠాన ఉంచి గౌరవించిన కాళహస్తి పాలకుల కోరిక పైని కొన్ని పదాలుకూడా వ్రాసిపెట్టి వాటితోపాటు ఆశీఃపూర్వకంగా తనకు తానుగా దైవాంకితంగా రచించుకొన్న రామాయణ కీర్తనలను కూడా దామెర్లవారికి ఇచ్చి ఉంటాడు' [89] ఆంధ్రులను ఆబాలగోపాలమును పాడించిన ప్రసిద్ధవాగ్గేయకారుల కోవలో ఇంచుమించు చివరివాడు సుబ్రహ్మణ్యకవి అతని కీర్తనల సంగీతాన్ని ఉద్ధరించుకొనడము వరదలో మునిగిపోవనున్న నాగార్జున శిల్పకళాఖండాలను ఉద్ధరించు కొనడము వంటిదే ఎక్కడో దక్షిణాది వారిబాణీలో, ఉత్తరాదిబాణీనో అను కరించడం తప్ప, ఆంధ్రులకు సొంత సంగీతమువేదనుకొనే వారందరికీ - అన్నమా చార్యులతో ప్రారంభించి, సుబ్రహ్మణ్యకవి వరకూ - మనము స్మరించిన వాగ్గేయ కారులందరి జీవితములూ సరియైన ప్రత్యుత్తరమియ్య గలవు "[90]

కుప్పావీరరాఘవశాస్త్రి పాడగా, త్రిపురారిభట్ల శ్రీరామమూర్తి స్వరపరచగా మంగాళ జగన్నాధరావు సంపాదకత్వం వహించగా, రాజమహేంద్రవరం ఆంధ్రగాన కళాపరిషత్తు పక్షాన విస్సా అప్పారావు కన్వీనరుగా "అధ్యాత్మరామాయణ కీర్తనలు"- మునిపల్లె సుబ్రహ్మణ్యకవి విరచితం - 1962లో ప్రకటింపబడ్డాయి ఇందులో స్వర సహితంగా 61 కీర్తనలున్నాయి [91] ఇలా మనవారు కొంత కొంతయినా స్వర సహితంగా సుబ్రహ్మణ్యకవి కీర్తనల్ని పరిరక్షించుకోగలిగారని తెలుస్తుంది.

1. 5 8 త్యాగరాజు (1767-1847) ·

వాగ్గేయకారుల తులనాత్మక అధ్యయనంలో అన్నమాచార్యులతో సరిపోల్చ దగిన ప్రముఖవాగ్గేయకారులలో చివరివాడే అయినా అతి ప్రముఖుడు త్యాగరాజు త్యాగరాజు నాదోపాసనలో ముక్తిపొంది, భక్తులందరికి దారిచూపిన మహా వాగ్గేయ

కార సత్తముడు. అన్నమాచార్యుని ఆధ్యాత్మిక సంపదనూ, పురందరదాసు సంగీత స్ఫూర్తినీ, రామదాసు భజనరీతినీ పుంజీభూతం గావించుకొని సంగీత సామ్రాజ్యానికి అధినేతృత్వం వహించిన మహావాగ్గేయకారుడు

పదం క్రమపరిణతిలో సంకీర్తన, కీర్తన అయి త్యాగయ్యలో కృతిగా రూపు దాల్చింది అన్నమాచార్యుని సంకీర్తనలో ధాతుమాతువుల్లో మాతువుకే ప్రాధాన్యం అంటే సాహిత్యానికే ప్రాముఖ్యం క్షేత్రయ్యలో ధాతుమాతువులకు అంటే సంగీత సాహిత్యాలకు సమప్రాధాన్యం. దానికి అభినయంతోడై జోడుకూడింది త్యాగయ్యలో ధాతువు అంటే సంగీతానికి ప్రాధాన్యమేకాదు ప్రాణం

త్యాగయ్య శాహాభూపాలుని ఆస్థానవాగ్గేయకారుడై ప్రసిద్ధికెక్కిన గిరిరాజ కవికి స్వయానపౌత్రుడు గిరిరాజకవి పుత్రులలో కనిష్ఠుడు రామబ్రహ్మం రామ బ్రహ్మంపుత్రుల్లో కనిష్ఠుడు త్యాగయ్య 1600 ప్రాంతంలో గిరిరాజకవి తండ్రి కాకర్ల పంచనదబ్రహ్మం తెలుగునాడులోని కర్నూలు మండలంలోని కంభం రాలూకా (ఈనాడు ప్రకాశంజిల్లాలోని) కాకర్లగ్రామం నుంచి తంజావూరు జిల్లాలోని తిరు వారూరుకి వచ్చి స్థిరపడ్డ ములికినాటి ఆంధ్ర బ్రాహ్మణుడు సీతమ్మ రామబ్రహ్మం లకు పంచాపకేశబ్రహ్మమనే జపేశయ్య, రామనాథబ్రహ్మం అనే మొదటి ఇద్దరు పుత్రులు సంప్రదాయబద్ధులుగాక తల్లిదండ్రులకు ఇబ్బంది కలిగించేవారట ఆ దంపతులకు తిరువారూరు త్యాగరాజస్వామి అనుగ్రహంతో కారణజన్ముడై వాల్మీకి, నారద, సరస్వతుల అంశాన జన్మించినవాడు త్యాగబ్రహ్మం ఇతడు 1767లో జన్మించాడు త్యాగరాజ జనన సంవత్సరంగా ఇదే ప్రసిద్ధం కానీ కల్లూరి వీరభద్ర శాస్త్రిగారు 1783లో జన్మించినట్లు పేర్కొన్నారు [92] వారీవిధంగా దేనినాధారంగా గ్రహించి పేర్కొన్నారో తెలియదు తండ్రి రామబ్రహ్మం తంజావూరు ప్రభువు శరభోజీ ఆదరంలో ఉండేవాడు తాత గిరిరాజకవి మహావాగ్గేయకారుడు మాతా మహుడు వీణ కాళహస్తయ్య ప్రసిద్ధ సంగీత విద్వాంసుడు తల్లి పురందర, రామదాసాదుల కీర్తనలను పాడుకొంటూ ఉండేది ఈ వాతావరణంలో త్యాగయ్యకు సంగీతం ఉగ్గుపాలతో అబ్బింది సంస్కృతాంధ్రాలలో పాండిత్యం గడించాడు శొంఠి వేంకటరమణయ్యవద్ద చేరి సంవత్సరంలోనే సంగీతంలో ప్రావీణ్యాన్ని సంపా దించాడు. రామకృష్ణానందస్వామి అనే సన్యాసి నారదోపాస్తి మంత్రాన్ని

త్యాగయ్య కుపదేశించాడు నారదుడు యతివేషంలోవచ్చి స్వరార్ణవమనే సంగీత గ్రంథాన్నిచ్చి సమస్త సందేహాలు తీరిపోతాయని ఆశీర్వదించి వెళ్ళిపోయాడట తన గురువైన నారదుని అనేకవిధాలా కీర్తనల్లో స్తుతించాడు రామకృష్ణానందస్వామి ఆదేశానుసారం 96 కోట్లు రామతారకమంత్ర పఠనంలో 38వ యేట శ్రీరాముడు సలక్ష్మణుడై దర్శనమిచ్చాడట ఆ సందర్భంలో చెప్పిన కీర్తనే అఠాణారాగంలోని "ఏలనిదయరాదు పరాకుజేసేవేల" అన్నది అనేక పర్యాయాలు సైతం రాముని దర్శించినట్లు అనేక కృతులు సాక్ష్యమిస్తున్నాయి అలాంటివాటిలో "అలకలల్లలా డగగని ఆ రాజ్యమని యెటుపొంగెనో" అనే కృతి చక్కటిఉదాహరణ

త్యాగయ్యకు పద్దెనిమిదోయేట పార్వతమ్మతో వివాహమైంది ఆ వెనుక తండ్రి రెండెండ్లకు మరణించాడు ఆ పిమ్మట ఐందేడ్లకు మొదటిభార్య గతించగా, ఆమె చెల్లెలు కమలాంబనిచ్చి త్యాగయ్యకు వివాహంచేశారు జీవనోపాధికై నరుల నాశ్రయించలేదు ఉంఛవృత్తితో జీవించేవాడు అన్న జపేశయ్య కిది నచ్చేదికాదు రాజాశ్రయానికి తమ్ముని మనస్సు మరల్చయత్నించి విఫలుడయ్యాడు ఇల్లు విభజించి తమ్మునికి వాటా ఇచ్చివేశాడు మారుతాడన్న ఆశతో ఇది తనకిష్టంలేదు ఉంఛవృత్తి, నిత్యరామసంకీర్తనమే తాను ఆచరించేవి ఆయనకీర్తి దేశమంతటా ఉత్తమవాగ్గేయ కారుడిగా వ్యాపించింది ఎంతో మంది ఆతనిచేత సంగీతసభ చేయించి సన్మానించ అభిలషించారు తంజావూరు ప్రభువు రెండో శరభోజీ పలుకానుకలు పంపి ఆహ్వానించాడు జపేశయ్య సంతోషించాడు కానీ త్యాగయ్య తిరస్కరించాడు. "నిధి చాల సుఖమా రామునిసన్నిధసేవ సుఖమా?" అంటూ ఆ సందర్భంలో పాడినకృతి మహాయోగి త్యాగరాజు ఇదేరీతిగా తిరువాన్కూరు ప్రభువు స్వాతితిరునాళ్ళు ఆహ్వానించగా తిరస్కరించి "పదవి నీసద్భక్తియు గల్గుటే" అనే కృతిచెప్పాడు విసిగిపోయిన జపేశయ్య త్యాగయ్య పూజించే పంచాయతన విగ్రహాల్ని కావేరిలో పారేశాడట తెల్లవారుజామున త్యాగయ్య ఆ సంగతి తెలుసుకొని "ఎందుదాగినాడో" కృతిరచించి తన ఎదసొదను తెలిపాడట తరువాత రాముడే కలలో కనిపించి చెప్పాడట త్యాగయ్య కావేరినుంచి విగ్రహాల్ని తెచ్చుకొని పూజచేయ నారంభించాడట

తిరువొత్తియూరు, కోవూరు, నాగాలాపురం, తిరుపతి, పుత్తూరు, కంచి, వాలాజపేట, శ్రీరంగం, నాగపట్టణం, ఘటికాచలం మొదలైన పుణ్యక్షేత్రాల్ని సందర్శించి ఆయాదేవతల ఉపముద్రతోటి కృతులు రచించాడు త్యాగయ్య

త్యాగయ్యలో ధాతుకల్పన విశిష్టమై ప్రాధాన్యం వహించిందన్న అంశం పూర్వోక్తం ఈ విషయాన్ని సమున్నతంగా వివరించారు రజనికాంతరావుగారు "అన్నమాచార్యుల నాడు సంకీర్తనముగాను, ఆధ్యాత్మికపదంగానూ ప్రారంభించిన కీర్తన రామదాసు, నారాయణ తీర్థులూ, సుబ్రహ్మణ్యకవీ వంటి వాగ్గేయకారులచేత భజనకీర్తనగాను, ఆధ్యాత్మ కీర్తనలుగాను పరిణమించి, మార్గదర్శి శేషయ్యంగారు, మేరట్టూరు వీరభద్రయ్య గారల రచనలలో ధాతుకల్పనకు కొత్త మార్గాలవలంబించి, ఆ నూతన రూపంలో త్యాగరాజు నాటికి కృతి అనేపేరు వహించి, పరిపక్వత పొందింది కృతులు బయలుదేరు నాటికి రాగాల స్వరూపంలో కూడా చాల మార్పులు సంభవించాయి రాగస్వరూప దర్శనానికి త్యాగరాజ కృతులు దర్పణము వంటివి

"సాహిత్యంలోని అంతరార్థమును మరింత ప్రస్ఫుటం చేయడానికి రాగసంచారంలోని ప్రత్యేక ప్రయోగాలద్వారా రాగ భావాన్ని సాహిత్య భావంతో రంగరించి విస్తరించడానికి సంగతుల ప్రయోగం విరివిగా జరిగి త్యాగరాజు కృతులకు ప్రత్యేక స్వరూపాన్నిచ్చింది ఈ సంగతుల విస్తరణనే ధాతుకల్పన దక్షతగా పేర్కొన్నాము"[93]

త్యాగరాజు కృతులవల్లనే దక్షిణభారతంలో అంతటా కర్ణాట సంగీతానికి అత్యంత ప్రాధాన్య ప్రాచుర్యాలు కలిగాయని చెప్పడంలో అత్యుక్తిలేదు కేవలం దక్షిణ భారతానికే కర్ణాటక సంగీతం పరిమితం కాలేదు యావద్భారత దేశంలోను, ప్రపంచంలోను ఎంతో ప్రసిద్ధి కెక్కింది

త్యాగరాజు కృతులకు త్యాగ బ్రహ్మోపనిషత్తు అనే ప్రసిద్ధి కలిగింది ఇతడు 2400 కృతులు రచించినట్లు తెలుస్తుంది అయినా ఈనాడు సుమారు 60 కృతులు మాత్రమే సంగీత స్వరరహితంగా ప్రచారంలో ఉన్నాయి త్యాగరాజు 72 మేళకర్త రాగాలలోను కృతులు రచించాడు అవన్నీ పూర్తిగా ఈనాడు లభించక పోవడం మన దురదృష్టం ఇతని ఘనరాగ పంచరత్న కృతులు "జగదానంద కారక జయ జానకీ ప్రాణనాయక (నాట-ఆది), దుడుకుగలనన్నే దొరకొడుకు బ్రోచురా (గౌళ-ఆది), సాధించెనె ఓ మనసా (ఆరభి-ఆది) కనకనరుచిరా కనక వసన నిన్ను (వరాళి-ఆది), ఎందరో మహానుభావులందరికి వందనములు (శ్రీ-ఆది) ఇవి ప్రసిద్ధమైన కృతులు "ఈ పంచరత్న కీర్తనలందు భాష, శైలి జటిలంగా ఉంటుంది వీటిని గానంచేసేటప్పుడు అనేకములైన సంగతులతో విస్తరించి విశాలమైన

విద్వాంసులు పాడడానికి యోగ్యములై ఉంటాయి గాయకుని ఉత్సాహభావోద్రేక ములు వెల్లివిరియించే అర్థ గాంభీర్యమూ, రసస్ఫురణా విటిలో ఉన్నవి విటిలో కొన్నింటిలో తేట నీటి గోదావరి వంటి జాను తెనుగు కవితా, యమక, అను ప్రాసాది శబ్దాలంకార మాధుర్యముతో వాడిఉంటాయి వీటిని సాభిప్రాయముగా వైణిక గాయక సంప్రదాయాలతో పాడవలెను" 94

త్యాగయ్య ఈ కృతులే గాక ప్రహ్లాద భక్తవిజయము, నౌకాచరిత్రము, సీతా రామ విజయము అనె మూడు సంగీత రూపకాలను కూడా రచించాడు వీటిని ప్రబం ధాలని వ్యవహరిస్తారు ఇవి నృత్య నాటికలు

1847లో త్యాగరాజు సిద్ధిపొందాడు స్వప్న ప్రబోధితుడై తాను దివ్యధామం చేరే దినం సైతం గుర్తించాడు త్యాగయ్య అది త్యాగయ్య యోగమహత్వానికి నిదర్శనం ఆనాటి నుంచి అతని సమాధి వద్ద ఆరాధనోత్సవాలు సంగీత వేత్తలు క్రమం తప్పక జరుపుతూ ఘనరాగ పంచరత్న కీర్తనలు ఆలపిస్తూ తమ భక్తి ప్రపత్తుల్ని ప్రకటిస్తూ ఉంటారు

శ్యామశాస్త్రిలు(1762-1827), ముత్తుస్వామి దీక్షితులు(1776-1835)త్యాగ రాజంతటి మహా వాగ్గేయకారులు త్యాగరాజు సమకాలికులు ఈ ముగ్గురికి కర్ణాటక సంగీత ప్రపంచంలో సంగీత త్రిమూర్తులనీ, సంగీత త్రయమని ప్రసిద్ధి త్యాగరాజు శిష్యులు అనేకులు వీరిని వాగ్గేయకారులు, సభాగాయకులు, ఇతరులని మూడు వర్గాలుగా విభజించవచ్చుననీ, అందులో ముఖ్యులు వాలాజపేట వేంకటరమణయ్య ప్రభృతులని రజనీకాంతరావుగారు వివరించారు.[95]

అయినా త్యాగరాజు చుక్కల్లో చంద్రునిలా మహావాగ్గేయకార చక్రవర్తిగా వెలుగొందుతున్నాడు తెలుగు ప్రముఖ వాగ్గేయకారుల్లో ప్రధాన వాగ్గేయకారుడు త్యాగరాజు

సూ చి క లు

1. చిన తిరువేంగళనాథుడు, తాళ్ళపాక (చిన్నన్న) — అన్నమాచార్యుల జీవిత చరిత్రము పు 9
2 ప్రభాకరశాస్త్రి, వేటూరి — పీఠిక - అన్నమాచార్యుల జీవిత చరిత్రము పు. 2, 3
3 ఆనందమూర్తి, వేటూరి — తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహితీ ప్రక్రియలు - పు 60 - 65
4 రామసుబ్బశర్మ, గౌరి పెద్ది(సం) — శృంగార సంకీర్తనములు సం. 12 పీఠిక పు 6-8
5 ,, ,, — తృతీయ ముద్రణ పరిష్కర్త తాళ్ళపాక అన్నమాచార్యుల జీవితచరిత్రము-వివేకదీపిక పు 18 - 20
6 శ్రీనివాసులు, కామిశెట్టి — ఉపోద్ఘాతము డా॥ ముట్నూరి సంగమేశం గారి అన్నమాచార్య సాహితీ కౌముది- పు 7,8
7 ప్రమీలాదేవి, మంగళగిరి — అన్నమాచార్య సంకీర్తనలు - జానపద గేయ సంగీతచ్ఛందో రీతులు (అముద్రితం)
8 పై 1వ సూచికలోనిదే పు 44, 45
9 ఆనందమూర్తి, వేటూరి — తాళ్ళపాక కవుల పదకవితలు- భాషాప్రయోగ విశేషాలు - అధోజ్ఞాపిక పు 44
10. పైదే పు 44, 45
11 M V Krishna Rao — Purandara and Haridasa Movement 67.
12 పైదే. పు. 66
13 శ్రీహరిహరప్రియ — కన్నడ తెలుగు సాహిత్య వినిమయ పు. 47
14 పై 11వ సూచికలోనిదే. పు 114

15 వివరాలకు నావ్యాసం — అన్నమాచార్య పురందరదాసుల సమాగమం అన్వేషణ(నాగార్జున విశ్వవిద్యాలయం, తెలుగు విభాగం పరిశోధన పత్రిక) 1984 పు. 30-40

16 పై 2వ సూచికలోనిదే పు 122

17 రజనీకాంతరావు, బాలాంత్రపు — ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము పు 112, 113

18 పైదే పు 120

19. పైదే. పు· 83

20. i) పైదే పు. 84

ii) Prof P Samba murthy — Great Composers - Book I-p. 16

21 A B Keith — Classical Sanskrit Literature p. 103

22 Y. Venkata KrishnaRao. — A Hand Book of Classical Sanskrit Literature p 132

23 డా॥ వైద్యుల కృష్ణారావు — శ్రీ జయదేవుని గీతగోవిందము ఆంధ్రీకరణములు పు 19

24. పైదే పు 21,

25 పై 20 ii), 21, 22, 23 సూచికల్లోనివే

26 పై 23వ సూచికలోనిదే పు 13, 14

27 పై 17వ సూచికలోనిదే పు. 84, 85

28 పై 23వ సూచికలోనిదే పు 14

29 జయదేవుడు, గీత గోవిందము సర్గ 12, శ్లో. 11

30 పైదే సర్గ, శ్లో 2

31 పై 17వ సూచికలోనిదే పు 87, 88

32 పైదే పు 93

33 పైదే పు 93 - 98

34. రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ పరిచయ వాక్యాలు - ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము పు 13

34 A మానవల్లి రామకృష్ణ కవి పుష్పాంజలి - శ్రీకృష్ణ లీలాశుకకవి . ఆంధ్ర పత్రిక-స్వర్ణోత్సవ సంచిక 1965 పు 130

35 పై 17వ సూచికలోనిదే పు 100, 101, 103

36. పైదే పు 163, 164

37 పైదే పు 165, 166

38 Prof P Samba Murthy Great composers-Book-1 P 36

39. పై 17వ సూచికలోనిదే పు 168, 169

40 పైదే పు 162.

41 పైదే పు 181

42 P Y Deshpande Jnanadeva - p 18.

43. పైదే పు 19

44 Kusmavathı Deshpande Marathı Sahıtya - p 15

45 పై 42వ సూచికలోనిదే పు 75

46 Saınt Namadev - Indıan Express 30-8-'87 to 3-9-'87

47 పై 42వ సూచికలోనిదే. పు 74

48 తెలుగు విజ్ఞాన సర్వస్వము - తెలుగు సంస్కృతి సం 4 పు 1066-1068

49. P Seshadrı Ayyar Srı Chaıtanya and hıs Sıkshashtaka Prof K V Rangaswamı Commemoratıon Voheme 1940 Pp 579-581

50 Edward C Dımock Jr and Demıse Levertov wıth Introductıon & Notes by Edward C Dımock Jr Gnrl Ed Nathanıel Tarn In Praıse of Krıshna Songs from the Bengalı - 1968, p 13

51 The Blind poet of Agra Indian Express 20-6-1983

52 i) పై 3వ సూచికలోనిదే - పు 213-264

ii) ఆనందమూర్తి, వేటూరి వైష్ణవాంధ్ర వాఙ్మయము- పు 34, 35

iii) శ్రీ రామానుజ దాసుడు దివ్య సూరి కథాసారము - గోదాగ్రంథమాల 1985.

53 ధనకుధరం వరదాచార్యులు ఆళ్వారుల దివ్యప్రబంధములు పు 73-97

54. పైదే పు 62, 63

55 గడియారం రామకృష్ణశర్మ కన్నడ సాహిత్య చరిత్ర - దక్షిణ భారత సాహిత్య చరిత్ర పు 94

56 i) పై 17వ సూచికలోనిదే పు 141

ii) Dr V Raghavan The Great Integrators - The Sainti Singers of India p 25

iii) వి సీతారామయ్య పురందరదాసరు పు 56

57 నా 'పురందరదాసు' - (తి తి దే ప్రచురణ) పు 2-5

58 పై 56 ii) లోనిదే పు 25.

59. i) కనకదాసర పదగళు - పదగళు, చరిత్రె కనకదాసర జీవన చరిత్రె - పు 1

ii) వ్యాసరాయ హాడుగళు కెలవు మహత్వద దాసర వివర పు 17

60 పై 17వ సూచికలోనిదే పు 99

61 ఆనందమూర్తి, వేటూరి తొలి సంకీర్తనకవులు పు 14, 15

62 కులశేఖరరావు, ఎమ్ సంపాదకుడు, పరిష్కర్త, సింహగిరి వచనములు-ఉపోద్ఘాతము పు viii

63 పైదే పు viii, xiv.

64 పై 61వ సూచికలోనిదే పు 15

65. పైదే పు 19

66. The Minor works of Tallapakam poets చిన తిరుమలాచార్యుడు సంకీర్తన లక్షణము పద్యాలు 54, 55 పు 147

67 పై 9వ సూచికలోనిదే పు 21

68 పై 62వ సూచికలోనిదే - వచనం 11 పు 9

69. పైదే పు xxvi

70 పై 2వ సూచికలోనిదే - పు 65

71 పెదతిరుమలాచార్యులు శృంగార సంకీర్తనలు సం 23. పు 1

72 పై 17వ సూచికలోనిదే పు. 125

73 i) పైదే పు 126.

ii) పై 9వ సూచికలోనిదే పు 113 - 119

74 విద్వాన్ అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులు(పరిష్కర్త) సంపుటము 16 తాళ్ళపాక చినతిరుమలాచార్య విరచితములు అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు - పీఠిక పు 11 - 13

75 పైదే పు. 25, 26

76 i) పై 3వ సూచికలోనిదే పు 121

ii) పై 74వ సూచికలోనిదే పు 25 - 30

77 వివరాలకు నా గ్రంథం "క్షేత్రయ్య పదసాహిత్యం" పు 41, 42

78 రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ పదములు-క్షేత్రయ్య ఆంధ్రపత్రిక - చిత్రభాను సంవత్సరాది సంచిక (1942 - 43) పు 12

79 పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు భక్తకవిపుంగవులు-శ్రీభక్తరామదాసు పు 165

80 పై 17వ సూచికలోనిదే పు 200-203

81 వివరాలకు నా గ్రంథం "సారంగపాణి పద సాహిత్యం" పు 6 - 8

82. పై 17వ సూచికలోనిదే పు. 318
83 పైదే పు. 301
84. పైదే పు 240
85 జగన్నాధరావు, మంచాళ, (సంపాదకుడు) అధ్యాత్మరామాయణ కీర్తనలు - మునిపల్లె సుబ్రహ్మణ్య కవి విరచితము - స్వరయుక్తములు - ఆంధ్ర పరిషత్తు, రాజమహేంద్రవరము 1962.
86 ప్రమీలాదేవి, మంగళగిరి భారతీకళాతరంగిణి - పు 36,37
87 పై 17వ సూచికలోనిదే పు 240
88 పైదే పు 247-249
89 పైదే పు 249
90 పైదే పు 252
91 పై 85వ సూచికలోనిదే
92 శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి త్యాగరాజస్వామి చరిత్ర - త్యాగరాజ కీర్తనలు - విశేష వివరణము (ప్రథమ సంపుటము)-పు XIV
93 పై 17వ సూచికలోనిదే పు 328, 329
94. పైదే. పు. 330
95 పైదే. పు 341-343.

2.0 శృంగారం, భక్తి, మధురభక్తి : అన్నమాచార్యులు

భూమికలో పదం, వాగ్గేయకార నిర్వచనాలు, వాటి విశిష్టతలు తెలుసుకొన్నాము' ప్రథమప్రకరణంలో అన్నమాచార్యుడు ఉత్తమ సంకీర్తనలు వేలలో రచించి పద కవితా పితామహుడని, సంకీర్తనాచార్యుడని ప్రసిద్ధి పొందిన విషయం పరిపూర్ణంగా గ్రహించాము అలాగే తరువాతి ప్రకరణాలలో చర్చకోసం సంస్కృతం, ఔత్తరాహ భాషలు, దాక్షిణాత్యభాషలలోని పదకారులను, తెలుగులో ప్రముఖ వాగ్గేయకారులను గూర్చి సంపూర్ణంగా విశదం చేసుకొన్నాము

ప్రస్తుతం శృంగారం, భక్తి, మధురభక్తులను గూర్చి తెలుసుకొని, అన్నమాచార్యుల సంకీర్తనల్లోని శృంగారం, భక్తి, మధుర భక్తులను గుర్తించి, సంస్కృత, ఔత్తరాహ, దాక్షిణాత్య పదకవులతో తరువాతి భాగంలో సరిపోల్చి చూడడం ప్రముఖాంశం

2 1 శృంగారం - అన్నమాచార్యులు

మొదట శృంగారరస నిర్వచన లక్షణాల్ని గ్రహించి అన్నమాచార్యులు తన పదాల్లో ఈ శృంగారాన్ని ఎలా పరిపోషించాడో పరిశీలిద్దాం ఆ వెనుక తదితర పద కర్తల్లో ఎలా పోషితమైందో పరిశీలించిచూద్దాము

కావ్య ప్రయోజనం రసానందదాయకమేననీ, అది తొమ్మిది విధాలనీ, ఆ నవరసాల్లో రసరాజం శృంగారమనీ లాక్షణికుల మతం సర్వప్రాణికోటికి అనంతానందాపాది శృంగారమన్న విషయం విదితమే

రస నిష్పత్తిని గూర్చి భరతమహర్షి, ధనంజయాదులు వర్ణించిన పైనం గమనింపదగ్గది "విభావానుభావ వ్యభిచారి సంయోగాద్రస నిష్పత్తిః[1] అని అతి ప్రాచీనలాక్షణికుడైన భరతముని రససూత్రం అంటే విభావానుభావ వ్యభిచారి భావాల సంయోగంవల్ల రసనిష్పత్తి జరుగుతుందని అర్థం

"విభావై రనుభావైశ్చ సాత్త్వికై ర్వ్యభిచారిభిః
ఆనీయమానః స్వాదుత్వం స్థాయిభావో రసస్స్మృతః'[2]

అని దశరూపక కర్త ధనంజయుని నిర్వచనం అంటే విభావానుభావ సాత్త్విక వ్యభిచారి భావాలచేత ఆస్వాద్యమానమైన స్థాయి భావమే రసమని అర్థం స్థాయి అంటే స్థిరంగా ఉండేది స్థాయి భావం అంటే రసస్ఫూర్తిపరకు సహృదయ హృదయాల్లో నిలిచిఉండేది కావ్య పఠనం వల్లనైతేనేమి, దృశ్యకావ్య దర్శనం వల్లనైతేనేమి, సహృదయ హృదయాల్లో ఉత్పన్నమయ్యే ఆనందమే రసం

పూర్వోక్తమైనట్లు నవరసాల్లో రసరాట్టు శృంగార రసం నాయికా నాయకుల హృదయాల్లో కలిగే సంభోగ సంబంధమైన కామం అంటే అభిలాషను రతి అంటారు స్త్రీ పురుషుల అన్యోన్యాలంబనంగల ప్రేమాఖ్యమైన చిత్తవృత్తి విశేషం రతి అని రస గంగాధరంలో జగన్నాథ పండితరాయల అభిప్రాయం ఈ రతి అంకుర, పల్లవ, కలికా, ప్రసూన, ఫల, భోగావస్థలలో ప్రేమ, మాన, ప్రణయ, స్నేహ, రాగ, అనురాగాలనే పేర్లతో పేర్కొనబడుతుంది ఈ ఆరవస్థలలో మొదటి అయిదు పూర్వరాగంలోను, ఆరవదైన భోగం సంభోగంలోను కలుగు రాయి ఈ శృంగార రసం - సంభోగ శృంగారం, విప్రలంభ శృంగారం అనిరెండు విధాలు సంభోగ శృంగారం కేవల సురతయాపంలోనే గాక, దర్శన, స్పర్శన, ఆలింగన, చుంబనాదులైన అనేక విధాలుగా ఉన్నా, వీటన్నిటిని కలిపి సంభోగ శృంగారంగానే పరిగణింవారు విప్రలంభమంటే వియోగం ఇది అభిలాష (అయోగ లేక పూర్వరాగ) విప్రలంభం, మాన (ఈర్ష్యా) విప్రలంభం, విరహ విప్రలంభం, ప్రవాస విప్రలంభం అని నాల్గువిధాలు మాన విప్రలంభం - ప్రణయ మానమూ, ఈర్ష్యా మానమూ అని రెండువిధాలు ఇలాగా శృంగారమిన్ని విధాలుగా పరివ్యాప్తమై ఉంది

తెలుగులో వెలసిన పదకవితల్లో శృంగారమే ప్రాముఖ్యం వహించింది పద కవితల్లోనేకాదు తెలుగు సాహిత్యంలోనే శృంగార ప్రాధాన్యముంది దీనికి కారణాలు రాళ్ళపల్లి వారిలా వివరించారు "కన్నడమున ఈ వాఙ్మయము భక్తి మత ప్రధానముగా వెలసినది తెలుగులో ఇది శృంగార మయముగా విజృంభించినది కన్న

మున శృంగార పదములును, తెలుఁగున భక్తి పదములును చాల అరుదని చెప్పనంత గౌణస్థితికి ఆ రెండు రసములు దిగినవి ఈ వింతకు నిజమైన హేతువేమో చెప్ప లేను ఒక ఊహ సాహసించి చేసెదను కన్నడ వాఙ్మయమున అంతకు చాల ఏండ్ల క్రిందనే శైవవైష్ణవ మతప్రచారకులు రాజాశ్రయము నాశించక సామాన్య జనోద్బోధకమునకై సాహిత్యమును సృజించిరి తెలుగు వాఙ్మయమన్ననో మొదటి నుండియు రాజుల పెట్టు పోఁతలచేతనే బ్రతికి పైబడినది తెలుగుదేశమున రాజుల సంఖ్యయు ఎక్కువ రాజులు సహజముగా రసికులు రమణీ కుసుమాయుధులు అందును తెలుఁగురాజులు శౌర్యమును పొగడించుకొను నప్పుడు కూడ, శత్రురాజులు స్త్రీలని, తాము పురుషులని చాటించుకొని తృప్తిపడినవారు 'రాయవేశ్యా భుజం గులు' కాని రాజులు తెలుఁగులో పలువురులేరు కాబట్టి వారి యాజ్ఞచే, ప్రోత్సాహ ముచే పుట్టిన రచనలలో శృంగారము నిండియుండుట వింతకాదు మఱియు భగవ త్ప్రేమే భక్తుని శృంగారముగామారుట అనేక మతములలోఁగల సహజ పరిణామము మఱి దానికి రాజసన్మానము గూడ లభించెనేని అడుగవలయునా? కావున తెలుగున పదములలో పేరు దైవభక్తియైనను పదార్థము మనుష్య శృంగారమేయైనది"[3] కాని రాజుల నాశ్రయించిన కవులు ఆ రాజుల అభీష్టానుసారమే శృంగార రసపోషణాత్మ కంగా తెలుగులో కవితలల్లిన మాట వాస్తవం అయితే రాజాశ్రయం కోరని కవులు భక్తి పురస్సరంగానే కావ్యరచన చేసినట్లు స్పష్టం అయితే అలాంటి కవులసంఖ్య తక్కువనే చెప్పవలసి ఉంది శైవమతాధిక్యాన్ని ప్రచారం చేయదలచిన శివకవులు, తదుచితంగా శైవభక్తి పారమ్యంగా రచన చేశారు పోతన రామభక్తుడై భాగవత భక్తిని సకల హృదయ రంజకంగా రచించి తరించాడు స్వయం రాజైన శ్రీ కృష్ణ దేవరాయలు పెరియాళ్వారు, ఆండాళ్ చరిత్రను తీసుకొని గోదా శ్రీరంగేశుల ప్రణ యాన్ని ఆముక్తమాల్యదలో మనోహరంగా వర్ణించాడు పదకర్తలలో ఒకరిద్దరు తప్ప రాజాశ్రయాన్ని ధిక్కరించిన వారే ఎక్కువ ప్రప్రథమంగా పేర్కొదగ్గ కృష్ణమాచార్యులు కేవల భక్తి పూర్వకంగానే సింహగిరి వచనాలు రచించిన భక్తా గ్రేసరుడు అన్నమాచార్యుడు రచించిన అధ్యాత్మ శృంగార సంకీర్తనలలో శృంగార సంకీర్తనవే అధికం సాళువ నరసింహరాయలను ధిక్కరించిన మహాభక్తుడు అలాగే రామదాసు, అంతకంటే త్యాగరాజు క్షేత్రయ్య,సారంగపాణి రాజాశ్రయంలో శృంగార పదరచనచేశారు కానీ ఇవి సైతం మధురభక్తి ప్రపూరిత పదాలు కాబట్టి భక్తి వీట న్నిటా ముఖ్యమైందని తెలుస్తుంది క్షేత్రయ్యనుగూర్చి తెలిపిన సందర్భంలో రాళ్ళపల్లి

వారు "అతని రచనలలోని సారమంతా శృంగారంమే మధురభక్తియని సగౌరవంగా మనం పేర్కొన్నా, అంతరార్థాలు పైకి తీసిచూపినా, దాని రూపురేఖలూ, సౌరభమూ శృంగారందే"[4] అని వివరించారు అయినా ఈ శృంగారమే మధురభక్తిమూలం తత్సంపూర్ణ స్వరూపాన్ని ఈ పదకవులందరిలోనూ చూడగలం కేవలభక్తి ప్రతిపాదక పదరచన చేసినారన్న కన్నడ పదకర్తల్లోను, తెలుగులోని రామదాసు, త్యాగరాజుల్లోను శృంగారం లేకపోలేదు పోతన భాగవత భక్తినే ప్రతిపాదించినా, అందులో శృంగారానికి చావులేకపోలేదు అయితే అది మానవ పరిధినిదాటి అలౌకికమైన భగవద్భక్తికి కారణమైన దేవతా శృంగార రూపమని స్పష్టమవుతుంది.

కేవల లౌకికశృంగారాన్నికాక భగవత్పరమైన శృంగారాన్ని తనపదాల్లో వర్ణించి తరించిన తొలితెలుగు వాగ్గేయకారుడు అన్నమాచార్యులు అన్నమాచార్యులు అధ్యాత్మ సంకీర్తనలు గూడా రచించినా, శృంగార సంకీర్తనల సంఖ్యే అధికమని పూర్వోక్తం అలమేలుమంగా శ్రీవేంకటేశ్వరుల శృంగార వర్ణనా వైదగ్ధ్యంకలవి పదాలు అవి

'శ్రుతులై శాస్త్రములై పురాణకథలై సుజ్ఞాన సారంబులై
యతిలోకాగమవీధులై వివిధ మంత్రార్థములై నీతులై
కృతులై వేంకట శైల వల్లభ రతిక్రీడా రహస్యంబులై
నుతులై తాళ(య`(ఖల) పాకయన్నయవచో నూత్నక్రియల్ చెన్నగున్"[5]

అంటే పైని పేర్కొన్నట్లు అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు "వేంకట శైల వల్లభ రతిక్రీడా రహస్యంబులు" ఈ శృంగార పదాల్లో గ్రామ్యోక్తులుంత వచ్చునని 'సంకీర్తన లక్షణము'లోనె ఉంది

"పదములు శృంగార వధూ
మృదు మధుర మనోజ్ఞ వాక్య మిశ్రములైనన్
విదితార్థ గ్రామ్యోక్తులు
పదిలముగా (చొంక మెఱిగి పలుక((గజెల్లున్"[6]

ఈ లక్షణానుగుణంగానె పదరచన చేసిన మహావాగ్గేయకారుడు అన్నమాచార్యులు అతని శృంగార పదరచన అనేక రీతుల కొనసాగింది

"అమరుకకవేః ఏకః శ్లోకః ప్రబంధ శతాయతే" అని ప్రాచీన లాక్షణిక మతం అంటే శృంగార రససిద్ధి సంపాదనంలో అమరుక కావ్యంలోని ప్రతిశ్లోకమూ వంద ప్రబంధాలతో సమానమని ప్రాచీనాలంకారికులు విశ్వసించారు అదే రీతిగా తెలుగులోని శృంగారపదాలు ప్రతి పదం ఒక స్వయం సంపూర్ణమైన కావ్యం పైని పేర్కొన్నట్లు వంద ప్రబంధాలకు సాటి రాదగినది

"అన్నమయ్య శృంగార సంకీర్తనములు 'వేంకటశైల వల్లభరతి క్రీడా రహస్యముల' వెల్లడించునవి అవి పదసంజ్ఞదాల్చినవి అధ్యాత్మ సంబంధములగు సంకీర్తనములును పదరచనములే యయినప్పటికిని, శృంగార సంకీర్తనముల యావిర్భూతితో నవి పదసంజ్ఞను కోలుపోయి కేవల సంకీర్తన సంజ్ఞను మాత్రము తాల్చినవి. నాటినుండి పదసంజ్ఞ శృంగారసంకీర్తనముల యందు రూఢమయి పోయినది. భగవద్గుణ సంకీర్తనాత్మకములయిన పదరచనములకు సంకీర్తనములని, శృంగార సంకీర్తనములకు పదములని వ్యవహారము నాటినుండి యేర్పడినది ' 7

"ఏకోరసః కరుణఏవ" అని నిర్వచించి తల్లక్ష్యంగా ఉత్తరరామచరితనాటక రచనచేసి నిరూపించాడు భవభూతి అలాగే భోజదేవుడు "శృంగార ఏవఏకోరసః" అని ప్రగాఢంగా నమ్మి నిర్వచించాడు తదిరమైనవి భోజదేవుని దృష్టిలో రసాలేకావని తలంచవలసిఉంది అలాగే "శృంగారఏవ మధురః పరప్రహ్లాదనోరసః"— అని ధ్వన్యాలోక నిర్వచనం స్వభావసిద్ధంగానే మానవహృదయం రాగమయం ఈ రాగం స్పష్టమై శృంగారంలో పర్యవసిస్తుంది ఇది భోజదేవుని అభిమతం తదితర రసాలు చరమావస్థలో మాత్రమే మనోహరమవుతుండగా శృంగారం ప్రారంభం నుంచి చివరిదాకా మధురమంజులమే లాక్షణికుల మతం ప్రకారం శృంగారరస స్థాయిభావం రతి రతికంటె ఇతర స్థాయిభావాలకు శృంగారానికున్నంత చురుకు, శుద్ధి లేవని చెప్పడం అత్యుక్తికాదు అందుకే శృంగారానికి శుచి అనీ, ఉజ్జ్వలమనీ పేర్లువచ్చాయి ఈ శృంగారం సృష్టిరహస్యాన్నే ఇముడ్చుకొంది అందువల్లనే అనాది నుంచి సర్వసాహిత్యోపాసకులూ ఈ శృంగారాన్ని ఆరాధించితరించారు. అదే రీతిగా అన్నమాచార్యులు శృంగార సంకీర్తనల్లో దివ్యశృంగారాన్ని వివిధరీతుల దర్శించి, వర్ణించి, తరించాడు క్రమంగా ఆరీతులను పరిశీలిద్దాము

అన్నమాచార్యుల పదాల్లో శ్రీవేంకటేశ్వరుడే నాయకుడు అలుమేల్మంగాదేవి నాయిక శ్రీ భూనీళాదులు అలుమేల్మంగకు సవతులు. అందుకే అలాంటి సందర్భా

లలో నాయకుడు దక్షిణ నాయకుడు అన్నమాచార్యుడే శృంగార సహకారిణి అవుతుంటాడు మరికొన్ని సందర్భాల్లో అన్నమాచార్యుడే నాయిక అదే మధురభక్తి. ఇది అనంతరం వివరించబడుతుంది శృంగారనాయిక విరహమనుభవించడమూ కలదు అలమేల్మంగా వేంకటేశ్వరుల దివ్యశృంగారంలో నాయిక అయిన అలమేల్మంగ యందు స్వామి రతిచిత్తం కలవాడు ఈ దివ్యనాయికా నాయకులు రతి స్థిరమైనది, దివ్యమైనది అది స్థాయికృతమవుతుంది భావాన్నుద్దీపింపజేసే ప్రతి పదంలోను పుష్కలంగా ఉంది నాయకునకు నాయిక, నాయికకు నాయకుడు ఆలంబనం ఆయా నాయికల హావభావాది శృంగార విలాసాదులు అనుభావాలు. నాయికస్థాయి రతిసాగరంలో అసూయాదులు, శంకాదులు, ఉత్సాహాదులులీనమై అత్యంత శోభను చేకూరుస్తున్నాయి. ప్రియసందర్శన దుర్లభమూలాన వివశ అయిన నాయిక సాత్త్వికస్థితికి లోనవుతుంది విభావాదుల సంయోగంవల్ల రతిస్థాయి శృంగార రసమయి ప్రతి పదంలోను సహృదయ హృదయరంజకమై ఒప్పుతూంది

నిర్మల ప్రణయం .

అన్నమాచార్యులు ఉదాత్తాన్విత భావస్ఫోరకమై నిర్మలప్రేమతోగూడిన శృంగారం వర్ణించాడు దీన్నే మనం అచ్చమైన అమలిన శృంగారం అనడం సముచితం నాయిక నాయకునితోనన్న మాటలు.

"వద్దు నన్నుఁ జెనకకుర వాదేఁటికి
చద్ది వేఁడికి నొలపుజంకెనలు మేలు ॥పల్లవి॥

వొలసి నొల్లముల పొందొనరించుకంటేను
అలవోకలైన పొలయలుక మేలు
కలసీకలయని మనసు కసగాటుకంటేను
తలఁపులో నడియాసతమకమే మేలు ॥వద్దు॥

వచ్చిపెచ్చులకూర్మి పచరించు కంటేను
కొచ్చి పూరకయుండు గుట్టు మేలు
వచ్చియును రాములను వడిఁబొరలు కంటేను
మచ్చరము మాని మెయి మఱచుటే మేలు ॥వద్దు॥

తనిసియును దనివోని రతులకంటేను
కనుఁగొనుచుఁ జెలఁగు సంగతులే మేలు
యెనలేని శ్రీ వేంకటేశ యిన్నిటికంటె
నినుఁగలసియున్న నానేరుపే మేలు ॥వద్దు॥

(శృ సం 30-83)

ఇంత నిర్మలప్రణయం అన్నమాచార్యుని సంకీర్తనల్లో అనంతంగా ఉంది

సంభోగ శృంగారం

అన్నమాచార్యుల దివ్య సంభోగ శృంగారాన్ని మధుర మంజులంగా, మనో రంజకంగా వర్ణించాడు

పలుకుఁదేనెల తల్లి పవళించెను ॥పల్లవి॥
కలికి తనముల విభుని గలసినదిగాన ॥అనుప॥

నిగనిగని మోముపై నెఱులు గెలఁకులఁ జెదర
పగలైనదాఁకఁ జెలి పవళించెను
తెగని పరిణతులతో తెల్లవారిన దాఁక
జగదేకపతిమనసు జట్టిగొనెఁగాన ॥పలుకు॥

కొంగుజారిన మెఱుఁగు గుబ్బ లొలయఁగఁదరుణి
బంగారు మేడపైఁ బవళించెను
చెంగలువ కనుఁగొనల సింగారములు దొలఁక
అంగజగురునితోడ నలసినదిగాన ॥పలుకు॥

మురిపెంపునటనతో ముత్యాల మలఁగుపై
పరవశంబునఁ దరుణి పవళించెను
తిరువేంకటచలాధిపుని కౌఁగిటఁగలసి
అరవిరై సునుజెమట నంటినదిగాన ॥పలుకు॥

(శృం. సం 4–74)

ఇలాగే మరో చక్కటి పదం—

"ఏమొకో చిగురుటధరమున యెడనెడ గస్తురినిండెను
భామిని విభునకు వ్రాసినపత్రిక కాదుగదా ॥ఏమొకో॥

కలికిచకోరాక్షికిఁ గడకన్నులు గెంపై తోఁచిన
చెలువంబిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలువునఁ బ్రాణేశ్వరుపై నాఁటిన యాకొనచూపులు
నిలువునఁ బెరుకఁగ నంటిన నెత్తురు గాదుగదా ॥ఏమొకో॥

పడఁతికి చనుఁగవ మెఱుఁగులు పైపైఁ బయ్యెద వెలుపల
కడుమించిన విధమేమో కనుఁగొనరే చెలులు
ఉడుగని వేడుకతోఁ బ్రియుఁడొత్తిన నఖశశిరేఖలు
వెడలఁగ వేసవికాలపు వెన్నెల గాదుగదా ॥ఏమొకో॥

ముద్దియ చెక్కులకెలఁకుల ముత్యపుజల్లులచేర్పుల
వొద్దికలాగు లివేమో వూహింపరె చెలులు
గద్దరి తిరువేంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపుఁ జెమటల అందముగాదు గదా ॥ఏమొకో॥

(శృం సం 12–82)

సాళువ నరసింగరాయల ఆస్థానంలో అతని ఆహ్వానంతో విచ్చేసిన అన్నమాచార్యుడు భగవత్పరమైన ఈ శృంగార సంకీర్తనను మధుర మంజులంగా పాడి వినిపించగా తనపై గూడా అలాంటి పద్యాలు పాడి అలరించమన్నాడు ఆభక్తుడు రాజుని ధిక్కరించి, రాజదండనకు గురియై, భక్తితోనే రాజును సైతం భక్తునిగా మార్చివేశాడు అలుమేల్మంగా వేంకటేశ్వరుల సురతక్రీడా విశేషాలిందు వర్ణితం

సంభోగ శృంగార మిలా నాయికానాయక పరస్పర దర్శన స్పర్శన, చుంబ నాలింగ వాది రూపంలో ఉంటుంది అలాంటి శృంగారమందు చిత్రితం—

"లలిత లావణ్య విలాసముతోడ
నెలఁత ధన్యతగలిగె నేఁటితోడ ॥పల్లవి॥

కుప్పలుగా మైనసలుకొన్న కస్తూరితోడ
లొప్పఁదో గేట చెమటతోడ
అప్పడటు శశిరేఖలైన చనుఁగవతోడ
దప్పిదేరేటి మోముదమ్ముతోడ ॥లలిత॥

కుబుసుఁగబరీభరము కుంతలంబులతోడ
బొలఁగఁదోయని ప్రేమతోడ
మొలకనవ్వులు దొలఁకుముద్దుఁ జూపులతోడ
పులకలు పొడవైన పొలుపుతోడ ॥లలిత॥

తిరువేంకటాచలాధిపుని మన్ననతోడ
సరిలేని దివ్యవాసనలతోడ
పరికించరాని అరవిరిభావముతోడ
సిరిబొలఁ(లం)చెడి చిన్ని సిగ్గుతోడ ॥లలిత॥

(శృం. సం 12—130)

ఈపదమెంతో ఔచితీసహమై అన్నమాచార్యుని ప్రతిభను ప్రకటిస్తూంది

విప్రలంభ శృంగారం

మొదటే పేర్కొన్నట్లు నిర్మలప్రాయమే ఉన్నతమూ, పరిశుద్ధమూను, అయినదే విప్రలంభశృంగారం దీనికొక ప్రత్యేకతా, విశిష్టతా ఉన్నాయి "న వినా విప్రలంభేన సంభోగః పుష్టిమశ్నుతే" అంటే విప్రలంభ విరహితంగా సంభోగ శృంగారంపుష్టిని పొందలేదని లాక్షణికమతం పైపెచ్చు ఈ విప్రలంభ శృంగారం సంయోగ శృంగారం కంటే ఉదాత్తమైంది. ఇందులో ఔచిత్యం అనంతం. అదే రీతిని అన్నమాచార్యుని ఉదాత్తసమన్విత విప్రలంభ శృంగారం చవిచూస్తే దాని విశిష్టత స్పష్టమవుతుంది

అభిలాష లేక పూర్వరాగ విప్రలంభం :

నాయికకు నాయకునిపైగల పూర్వరాగంఅన్నమాచార్యులు కరుణరసాత్మకంగా వర్ణించి మనల్నిగూడా అందులో భాగస్వాములుగాచేసి సార్వజనీనం చేయడం ఎంతో రమణీయం

"మదము దొలఁకెడి యట్టి మంచి వయసున మనకు
తుదలేని వేడుకలు దొరకుటెన్నడురా ॥పల్లవి॥

ఉదుటుఁ జనుదోయి నీవురముపైఁ దనివార
నదిమి మోమును మోము నలమియలమి
వదలైన నీవితో వాలుఁగన్నుల జంకె
లొదవ నీ మీద నేనొరగు టెన్నఁడురా ॥మదము॥

కలికి తనమున నాదు కప్పురపుఁ దమ్ములము
కులికి నీ వదనమునఁ గుమ్మరించి
పలచనగు గోళ్ళ నీ పగడవాతెర నొక్క-
చెలువమగు నునుగంటి సేయుటెన్నఁడురా ॥మదము॥

గరగరని కురులతో కస్తూరి వాసనలు
విరితావులతోడ వినరఁగాను
తిరువేంకటాధిపుఁడ నినుఁ గూడి నే
నరమరచి సదమదము లౌట యెన్నడురా ॥మదము॥

(శృం. సం 12-54)

ఇందులోనాయిక కున్న ప్రగాఢానురాగాన్ని ఎంతో తీవ్రంగా ఉన్నట్లు స్పష్టం చేసింది ఇది పూర్వరాగం ఇలాగే మరో ఉదాహరణ

"దగ్గరగ రాదు మరి దగ్గరకుండఁగ రాదు
యెగ్గులాయ జవ్వనము యిఁక నేఁటికే ॥పల్లవి॥

చేరి వానిరూపు చూచి జిగి సంతోసించేనంటే
సారె నాకన్నుల నీరు సం(సా)గర మాయ
ఆరయవానితో మాటలాడి చొక్కనంటేను
దూరే నా నవ్వులే నాకుఁదొడసాయనే ॥దగ్గరగ॥

మునప వానింటికేఁగి ముచ్చటఁ బాసేనంటే
నసుమైన మరపుచే అడ్డమాయెనే
తనివోక వానిరీతి తలపోసి వుండేనంటే
కొనసాగి(గే?) కోరిక పై కొనరాయనే ॥దగ్గరగ॥

గక్కన వానిమేను కౌఁగిలించి పట్టేనంటే
పక్కన నాసిగ్గులు దెవ్వరమాయెనే
ఇక్కువ శ్రీ వేంకటేశు నిట్టె నేఁగూడితిని
దక్కిన వాని మన్నన తలమూడెనే ॥దగ్గరగ॥

(శృం సం 27-512)

ఇంకా ఇలాంటి ఉదాహరణలు ఎన్నైనా ఇవ్వవచ్చు

విరహవిప్రలంభ శృంగారం .

సంభోగానంతరం నాయిక అనుభవించే విరహాగ్నికీలోనై ఎదేబాధ నాయకుని కలయికకై ఆశించే ప్రగాఢకాంక్ష కిది నిదర్శనముపుతుంది తెలుగు ప్రబంధాలన్నిటా ఇది అత్యంతంగా, విపులంగా పర్ణితమైన విషయం మనకు తెలిసిందే

చెలులు నాయికా విరహాన్ని నాయకునికి విపరించి చెబుతున్నారు. చెలిని ఆదరించుమని అర్థిస్తున్నారు.

"మాటలేల మనసుకు మనసేసాక్షి
యేఁటికిఁబరాకు సేసే వింతిఁ గానవయ్యా ॥పల్లవి॥

కామిని తాపమునకు ఁగప్పిన పయ్యెద సాక్షి
చేమిరి చింతకు చెక్కు చేయే సాక్షి
వాముల పూరుపులకు వాడిన మోవే సాక్షి
యేమరిపాటు విచ్చేసి ఇంతిఁ జూడవయ్యా ॥మాట॥

వడియుఁ గన్నీటికిని పట్టున గుబ్బలే సాక్షి
తడుపుఁ జెమటలకు తనువే సాక్షి
చిడుముడియలఁతకు చెదరుఁ గురులే సాక్షి
యెడసేయక విచ్చేసి ఇంతిఁగానవయ్యా ॥మాట॥

నీ కెదురు చూచుటకు నిట్టు చూపులే సాక్షి
పైకొన్న యవస్థలకు పానుపులే సాక్షి
చేకొని శ్రీ వేంకటేశ చేరి కూడితి వింతట
యీకడ నిట్టే కరుణనింతిఁ జూడవయ్యా ॥మాఁట॥"

(శృం. సం 30 188)

ఇలాగే చెలులు నాయికా విరహాన్ని గూర్చి భయపడి తమలో తాము సంభాషించుకొని నాయకునకు విన్నవింవాలనుకోవడం ఈ కింది పదంలో చూడవచ్చు

"ఇందుమీఁద నతిభావ మెట్లౌనో యేమౌనో
విందుగాఁ జెలువునికి విన్నవించరే ॥పల్లవి॥

కోవిలకూఁతకుఁగానే గుండె జల్లురని చెలి
పూవక పూచిన యట్టు పులకించె
మావినుండి యంతలోనే మదన భూతమునోఁకె
పోవులైన పుప్పొడినే పోయరే బడిమి ॥ఇందు॥

కోమలి చందురుఁడనే కొరవిదయ్యముఁ జూచి
దీమస మింతయు మాని దిగులందెను
తేమలైన వెన్నెలల దిమ్ముపట్టి నిలువున
మైమఱచె ఁగప్పురాన మంత్రించరే ॥ఇందు॥

ఇంతలో శ్రీవేంకటేశుఁ డిందుకు విచ్చేయఁగాను
చింతఁదీర మేనెల్లఁ జెమరించెను
వింతలైన రతులలో విరహపు సోఁకు వాసె
కంతు చిగురాకు రక్షగట్టరే యంగనకు ॥ఇందుకు॥

(శృం సం. 30-76)

ఇందులో కోవెలలు, మన్మథుడు, చంద్రుడు, వెన్నెల మొదలైనవన్నీ విరహాగ్నిని నాయికకు అధికం చేయగా, శైత్యోపచారాలు రక్షలు గట్టడం చేయుమని అంటున్నారు. ఇది ప్రబంధ రీతి

ఇలాగే పురుష విరహమూ వర్ణితం ఇదీ ప్రబంధాల వర్ణనకు ఏ విధంగానూ తీసిపోదు పైగా ఇది కొత్త అట !

"ఏమిసేతు నమ్మలాల యెందుకొను నాయకుఁడు
భూమిలోఁ జెప్పఁ గొత్త యీ పురుష విరహము ॥పల్లవి॥

తొయ్యలి రాకకుఁ బతి తొంగిచూడఁ బోతేను
దయ్యమువలెఁ జంద్రుఁడు తలచూపెను
చయ్యన నందు కతఁడు జడిసి తలవంచితే
నుయ్యివలెనే తోఁచె నూలుకొని మనసు ॥ఏమి॥

మగువ యెలుఁగు విన మతి నాలకించితేను
పగవాని వలెనే పల్కెఁ గోవిల
వెగటై యందు కతఁడు వినుబు మూసుకొంపే
మొగులు వలెనే కప్పె ముంచుక విరహము ॥ఏమి॥

నలినాక్షి రూపు మనసునఁ దలఁచఁబోతే
చిలుకుగాలమై తోఁచెను మరుఁడు
అలసె శ్రీవేంకటేశుఁడంతలోన సతిగూడె
నెలకొని కొండవలె నిలిచె సంతోసము ॥ఏమి॥

(శృం సం 24 157)

ఇందులో నాయకుని విరహం కొత్త అని చెప్పి, నాయకుడు నాయిక రాక కోసం తొంగి చూడబోతే చంద్రుడు దయ్యంలా, మనసు నూయిలాగా, కోవిల శత్రువై, మొగులులా విరహం కప్పడం మొదలైనవివర్ణితం

ప్రవాస విప్రలంభ శృంగారం

నాయకుడు ఏదేని కార్యార్థమై దూరదేశమేగినప్పుడు నాయిక నాయకునికై అనుభవించే విరహమే ప్రవాస ప్రలంభం ఈ కింది పదంలో చెలులు నాయిక నుద్బోధిస్తూ అనునయించడం గమనించగలం.

"నీ విభుఁడు వచ్చు దాఁక నిచ్చలాన నుండే (ద) వే
వేవేలకును రేయి వేగించవేమే ॥పల్లవి॥

పూయకు కస్తూరి మేనఁ బొద్దుగూఁకెఁ జీఁకటంటా
నోయమ్మ చందురుఁ డుదయించెను (౧ని)
వాయల వెన్నెలదాఁకి చల్ల జంపు మెండలంటా
ఆ యెడ నీవు వేఁగఁగ నది చూడరేమే ॥నీవి॥

గందము పుయ్యకువే కలికి నీ కుచముచే
చందనపుఁ గొండలంటాఁ జల్లిగాలి
అందులో పూవు తావిదాఁకి అమ్మ మొనలంటెనంటా
మందమై మేను మరువఁగ మందులు దేలేమే ॥నీవి॥

పద్దేలే కుంకుమలు వసంతపుఁ జిగురంటా
నద్దితేఁ గోవిల భూతమని లోఁగేవు
నిద్దపు శ్రీవేంకటాద్రి నిలయుఁ డిట్టె కూడె
యిద్దరి మీ వలపులు యింకనెంచరేమే ॥నీవి॥

(శృం సం 13 285)

ఇంకా ఇలాంటి ఉదాహరణ లివ్వపచ్చు.

ఈర్ష్యా విప్రలంభ శృంగారం

ఈ ఈర్ష్యా విప్రలంభం ప్రణయమానమనీ, ఈర్ష్యా మానమనీ రెండువిధాలు ఈ రెండు రమణీయాలని ఆలంకారికుల మతం ఇందులో ప్రణయమానం

నాయక సంబంధమైన ప్రగాఢ ప్రణయం గలిగి ఉండి ఏదో ఒక కారణం వల్ల పొలయలకతో నున్న నాయకనుద్దేశించి నాయిక ఉనునయిస్తూన్న మాటలు చిత్రితం —

"మైలవాసి మణుఁగాయ మాటలేలరా
వాలుఁజాలు బనులెల్లఁ జక్కనాయరా ॥పల్లవి॥

తొడిఁబడ నవ్వితిని తోడుత నే మొక్కితిని
చిడుముడి నిఁక నేమి చేసేవురా
ఆడరి నేఁదిట్టితిని అంతలోఁ బంతమిచ్చితి
వడిగాఁ బైపైనాతో వాదుచేలరా ॥మైల॥

కోపగించి చూచితిని గొబ్బున నే మెచ్చితిని
మాపుదాఁకా నింత జోలిమాట లేలరా
రేఁపకాడ నెడసితి మాపటంతఁ గూడితిని
యీపాటి వాసికిని యెగ్గులేలరా ॥మైల॥

మోవి గంటి సేసితి నామోవి తేనెలిచ్చితిని
దేవుఁడ శ్రీవేంకటేశ తెగువేలరా
భావమెల్లఁ గరఁగితి పక్కన మెప్పించితిని
చేవదేరెఁ బనులెల్ల జింత లేలరా ॥మైల॥

(శృం సం 28 511)

ఇలాగే ఈర్ష్యామానంగూడా చక్కగా వర్ణితం

"లంజ కాఁడవౌదువురా ॥పల్లవి॥

లంజకాఁడవౌదువు నీలాగు లెల్లఁ గానవచ్చె
ముంజేతఁ బెట్టిన సొమ్ముల కద్దమేలరా ॥అనుప॥

కొంకక యెవ్వతో కాని కోరి నీ భుజముమీఁద
కంకణాల చేయివేసి కౌఁగిలించఁబోలును
పంకలైన వత్తులెల్ల వడిఁగాన వచ్చెనింక
బొంక నేమిటికిరా నీ బూములెల్లఁ గంటిమి ॥లంజ॥

ఒద్దిక నెవ్వతో గాని వోరి నీవురము మీఁద
నిద్దరించఁ గంటమాల నీఁము లొత్తినది
తిద్దిన జాణవుగాన తిరిగి తిరిగి మాతో
బద్ద నేఁటికిరా నేఁబచ్చి సేయఁజాలను ॥లంజ॥

వేడుకనెవ్వతో తిరువేంకటేశ్వర నిన్ను
కూడిన నీమేనితావి కొల్లపట్టుకొన్నది,
తోడనె నాకౌఁగిటిలో దొరకొంటివింక నిన్ను
నాడనేమిటికిరా నాయలపెల్లఁదీరెను ॥లంజ॥"

(శృం సం 12 84)

నాయకుడు ఇతరత్రా మరో నాయికతో సాగించిన శృంగార వ్యాపారంవల్ల వ్యక్తమవు తున్న శృంగారచేష్టలనుచూసి కోపంతో నాయిక నాయకుని నిందిస్తూ హేలయలకను ప్రకటిస్తూంది ఇది ఎంతో రమణీయంగా ఉంది

అయితే ఇక్కడ 'లంజకాడ' పదప్రయోగం అంత ఔచితీసహంకాదని భావిస్తే సంకీర్తన లక్షణంలోని-

"పదములు శృంగారవధూ
మృదు మధుర మనోజ్ఞ వాక్యమిశ్రములైనన్
విదితార్థ గ్రామ్యోక్తులు
పదిలముగాఁ దొంకమెఱఁగి పలుకఁగఁజెల్లున్"[8]

అనే పద్యమే సమాధానం

శృంగార సహకారిణులు .

శృంగారంలో నాయికా నాయకులకు సహకరించేవారు సఖులు, దూతికలు

సఖిహితబోధ

నాయికకు హితబోధచేస్తూంపీ కిందిపదంలో సఖి ఎంతోచక్కగా-

"ప్రాణనాయకుఁడు వాఁడె ప్రాణేశ్వరివి నీవు
జాణవు నీవిన్నిటాను చలమేఁటికే ॥పల్లవి॥

పీడనాడవచ్చుఁగాని వెనకవేఁడుకోరాదు
కూడేరు మీకెపోదు కోపమింతేలే
నీడలు వేరైతేఁచు నిలువొక్కటేకాదా ॥ప్రాణ॥

అలుగఁగవచ్చుఁగాని అట్టె కిందుపడరాదు
కలసేరు మీకెపోదు కపటమేవే
పలుకులెన్నైనాఁ దోఁచు బాసనొక్కటెకాదా
పులకరి పేడవంటా పొర్లనేఁటికే ॥ప్రాణ॥

తప్పులెంచవమ్మ గాని తారుకాణించరాదు,
చెప్పుడు మీకెపోదు చెరివేటికే
అన్నడిదే శ్రీవెంకటాధిపుడు నిన్నుగూడె
కుప్పించి వచ్చెనంటా గోరణించనేటికే ॥ప్రాణ॥"

(శృం. సం 28-41)

దూతీహితబోధ

ఇలాగే దూతి నాయిక పంపినదని నాయకునకు హితబోధచేసి తీసుకొనిరావడానికి ప్రయత్నించడం దూతీహితబోధ

"చెలి మమ్ము చెప్పుమని సిగ్గుతోడదానున్నది
తలకొని యాకెతో మంతనమాడవయ్యా ॥పల్లవి॥

కన్నుల చూపులనే కాంత నీ కారతులెత్తీ
మన్నించి రావయ్యాలోని మల్లసాలకు
చన్నులనే నిమ్మపండ్లు సారెకుగానుకలిచ్చీ
చెన్నుగా నందుకొందుపు చేయిచాచవయ్యా ॥చెలి॥

వచ్చిచిగురాకు మోవిబళ్లెము నీకుబెట్టీ
ఇచ్చ విందారగింతువు ఇయ్యకోవయ్యా
ముచ్చటగరకములముల నిన్నుబూజించీ
కొచ్చి కాగిటిలోన చేకొనగదవయ్యా ॥చెలి॥

మొలకనవ్వులనే ముత్యాల సేసవెట్టీ
లలినాపె మోము చూచి లాలించవయ్యా
అలమేలుమంగ పతివైన శ్రీ వేంకటేశ్వర
కలసితివీకె నిట్టె కరుణించవయ్యా ॥చెలి॥"

(శృం సం 28-336)

ఇందులో కవితాత్మకంగా దూతికలు నాయకునకు నాయికని గూర్చి విన్నవించి వేడుకొన్నట్లు అన్నమాచార్యుడు రచించినట్లు స్పష్టం వాస్తవానికి ఇక్కడ ఈ దూతీ

సఖులు అన్నమాచార్యుడే అని కూడా మనం గమనించడం అవసరం లేకపోతే ఇంత హృదయంగమంగా, ఆత్మీయంగా రచన ఉండడానికి అవకాశంలేదు ఇది అన్నమాచార్య రచనాచాతుర్యంలో ఒక భాగమనీ, శృంగార రచనకు మనోజ్ఞరూప నిదర్శనమనీ గుర్తించవచ్చు

చతుర్విధ శృంగారనాయికలు .

చతుర్విధనాయికలు హస్తిని, చిత్తిని, పద్మిని, శంఖిని అని శృంగారమంజరి అనే శృంగారలక్షణ గ్రంథం పేర్కొంది ఈనాలుగు జాతుల నాయకల్ని ప్రాచీ నాలంకారికులు పేర్కొనలేదు సంస్కృత సాహిత్యంలో కనిపించని ఈ నాయికా భేదాలను తెలుగు కన్నడ సాహిత్యాల్లోనే చూడగలం [9] అన్నమాచార్యు లీ శృంగార శాస్త్రజ్ఞానం గలవాడు గనుకనే ఈ నాలుగు రీతుల నాయికలను ఒకే పదంలో వర్ణించి మనోజ్ఞం చేయడం గమనించగలం

"అన్నిజాతులఁ దానెయైవున్నది
కన్నుల కలికి మాయగరచెనోయనఁగ ॥పల్లవి॥

కన్నె శంకిణిజాతిగాఁబోలు వీఁపునను
సన్నపుమదనాంకములు జడిగొన్నవి
వన్నెలుగ వలరాజు వలపు తలకెక్కించ
పన్నినటువంటి సోపానములో యనఁగా ॥అన్ని॥

తెలవ దలపోయ చిత్తిణిజాతి గాఁబోలు
నెఱులు విచ్చుచు వీధి నిలుచున్నది
నెఱతనము మరుఁడు తనునిండనేసిన యంప
గరులిన్నియనుచు లెక్కలు వెట్టుగతిని ॥అన్ని॥

కాంత హస్తిణిజాతి గాఁబోలు కరమూలము
లంతకంతకు నలుపులైయున్నవి
పంతంపు మరుఁడు తన భండార మిండ్లకును
దొంతిగా నిడిన కస్తురి ముద్రలనఁగా ॥అన్ని॥

ఘనత పద్మిణిజాతి గాఁబోలు నీ లలన
తనువెల్ల పద్మ గంధంబైనది
మినుకుగా మరుఁడు తామెర లమ్ములనె మేను
కనలించి వడిఁ బువ్వుగట్టెనో యనఁగా ॥అన్ని॥

ఇదియు జగదేక మోహిని దానె కాఁబోలు
కదలు కనుఁగవ కెంపు గలిగున్నది
వదలకిటు వేంకటేశ్వరుని కుంకుమపూఁత
చెదరి చెలికనుఁగొనలఁ జిందెనోయనఁగా ॥అన్ని॥"

(శృం సం. 12-123

చివరి చరణంలోని 'మోహిని'ని చతుర్విధ నాయికలతో ఐదో నాయికగా గూఁ
అన్నమాచార్యులు చేర్చారేమోనన్న సందేహం ప్రకటించారు, డా॥ ఆనందమూ
గారు [10] కానీ అన్నమాచార్యులు ఉద్దేశించలేదనిపిస్తుంది, పల్లవిలో అన్ని జాతు
స్వభావం గలిగిన నాయికా చతుర్విధరీతుల్ని తెలిపి చివరికి, ఆ నాయికనే 'జగదే
మోహిని'గా బోలునని చెప్పాడు కాబట్టి నాయికా సౌందర్య వర్ణనకే ఈ పదం
ప్రయుక్తమంటే తప్పులేదని భావిస్తున్నాను.

శృంగార నాయకుడు శ్రీ వేంకటేశ్వరుడు, నాయిక అలమేల్మంగ అన్నమా
చార్యుడు వర్ణించిన ఈ దివ్య శృంగారం ఇందులో త్రివిధ నాయికలు స్వీయా,
అన్యా, పరకీయా నాయికలలో స్వీయనాయికకే ప్రాధాన్యం ఇందుకెన్ని ఉదాహరణ
లైనా ఇవ్వవచ్చు మచ్చుకు ఒక ఉదాహరణ

స్వీయా - దివ్యా - శృంగారనాయిక

"ఏమి సేతునయ్య నీవు యింతటి నాయకుండవు
మోముచూచి తొలినీకు మోహించిన దానను ॥పల్లవి॥

వలపించవలె నొండె వశముగాకుండితేను
చెలరేగి ప్రియమైనం జెప్పవలెను
పిలువనంపంగవలె బిగిసి రాకుండితేను
కొలువుకు వచ్చి కొంత కొసరగావలెను ॥ఏమి॥

మెప్పించుకోవలె నొండె మించి కరగకుండితే
వుప్పతించ నోర్పుతోడ నుండవలెను
చిప్పిలఁబెనగంగ చేతికి లోగాకుండితే
చెప్పి నట్టివాడిగాలు సేయంగవలెను ॥ఏమి॥

పంచుకొనవలె నొండె నవమానమున నుంటె
కొంచక పంతములిచ్చి కూడవలెను
యెంచంగ శ్రీ వేంకటేశ యేనలమేల్మంగను
పొంచి నన్నేలితివి పొగడంగవలెను ॥ఏమి॥"

(శృం సం. 3–188)

ఇలాగా ఎంతో దివ్యాతిదివ్యంగా వర్ణించాడు స్వీయనాయికా శృంగారాన్ని అన్నమా చార్యుడు

పరకీయా శృంగారనాయిక

అంతటా స్వీయా శృంగారమే వర్ణితమైనా, పరకీయా శృంగారం వర్ణితం- ఒక ఉదాహరణ

"కొండలోఁ గోవిల గుయ్యగుండె వగిలె నీ
యండకురాఁగాఁ బ్రాణమంతలో బ్రదికెరా ॥పల్లవి॥

వలచి నిన్ను వెదకి వడి నేరాఁగాను
పులివలె మగఁడుండెఁ బోనియ్యక
తలఁచి నాకంతలోనే తల నొవ్వఁగాను
చిలుకుఁబలుక లెత్తి సిగ్గుమాలె వలపు ॥కొండ॥

ఏమరించి యింటివారి నెడసి నే రాఁగాను
గామైన బిడ్డ యేడ్చెఁగదలనీక
తామసించి యుండలేక తల్లడించఁగాను
చీమలు మైవాఁకినట్టు చిమ్మిరేఁగె వలపు ॥కొండ॥

వుండలేక యిప్పుడు నీ వొద్దికి నే రాఁగాను
కొండవలె మరదుండెఁ గోపగించుక
బొండుమల్లెపరపుపైఁ బొరసేటి యిట్టి నన్ను
కొండలరాయఁడ నిన్నుఁ గూడించె నా వలపు ॥కొండ॥

(శృం సం 12–324)

ఇలా మగనాలుగా పరకీయగా కనిపించినా పవిత్రమైన ప్రణయమూ, నిర్మలానురాగమూనని నాయిక చెబుతూంది అంతటి పవిత్రమైన వలపే శ్రీ వేంకటేశ్వరుని కలిపినదని వివరిస్తూంది నాయిక ఇలాంటి పదాలే తరువాత పదకర్తలైన క్షేత్రయ్యాదులకు పరకీయా శృంగార పద రచనకుపకరించాయి

అయితే అన్నమాచార్యుల పదాల్లో సామాన్య నాయికా శృంగారం కనిపించదు ఇది విశేషం

ఆలంకారికులు పేర్కొన్న అష్టవిధ నాయికలు అన్నమాచార్యుల పదాల్లో దర్శనమిస్తారు

అష్టవిధ నాయికలు

వాసకసజ్జిక

"ఎప్పుడుగాని రాఁడో యెంతదడవాయ కాలి
చప్పుడాలకించి మతి జల్లు రనెనమ్మా" (శృం సం 12-46)

అభిసారిక

"కామించి నీవరుగఁగలయు నాయకుఁడు నేఁ
డేమి భాగ్యము సేసెనే తరుణి" (శృం సం 12-142)

ఖండిత

"దాని సాహసము మేలు తరువాత నీవు మేలు
పూనిన యారడికి నిన్నొడగట్టించినది" (శృం సం 16-97)

కలహాంతరిత

"ఎంతవాఁడవైన నిన్ను నింత సేసితి
ఖంతిని నాయపరాధా లెట్టోరిచేవయ్యా" (శృం సం. 17-565)

విరహోత్కంఠిత

"విన్నవించవే వోరమణి విభునికి వింతలింకనేలే
వున్నతిఁదన్ను నేనేమైన నంటినా వోరుమకొమ్మనవే"

(శృం సం 16-2)

స్వాధీనపతిక ·

"చెలులాల చూడరే యీ చెలిభాగ్యము
అలమేలుమంగ యీకె కబ్బెను యీభాగ్యము ॥పల్లవి॥

పతిదయ గలిగిన పడఁతి దీ భాగ్యము
అతఁడు మాట మీరనీదది భాగ్యము
సతతముఁ బాయక జంటైవుండేది భాగ్యము
అతివ లెందరుగల్గానది యేమిచెప్పేరే ॥చెలు॥

మగఁడు మన్నించినను మగువది భాగ్యము
నొగిసి యాతఁడు మోహించుట భాగ్యము
వెగటులేని రతుల వేనరనిది భాగ్యము
మగువల వలపులు మరియేమి చెప్పేరే ॥చెలు॥

శ్రీవేంకటేశుఁడేలె మచ్చిక నీసతిది భాగ్య
మావేళ నాతఁడు మెచ్చినది భాగ్యము
తావుకొని యెప్పుడూఁ దనవాఁడౌటే భాగ్యము
యేవనితల నేరుపు లిఁక నేమిచెప్పేరే ॥చెలు॥

(శృం సం 30-274)

విప్రలబ్ధ

"పొద్దిక నెన్నదు పొడుచునో పోయినచెలి రాదాయను
నిద్దుర కంటికిఁదోఁచదు నిమిషం బొకయేఁడు' (శృం సం 12-138

ప్రోషితభర్తృక

"ఇదివో యింతట వరంబీవయ్యా
కదిసి ప్రత్యక్షంబుగావయ్యా చెలికి" (శృం సం 13-290

ఇలాగా వివిధ విధ నాయికలు ఆలంకారిక, లాక్షణికమతానుసారం రచితమై ఉండడం గమనించగలం ఇంకా ఎన్నోరకాలైన శృంగారాన్ని అన్నమాచార్యులు తన పదాల్లో చిత్రించి ఉండడం గమనించగలం

శృంగారం - సాత్త్వికభావాలు .

"మనసిజ సముద్ర మద(థ)న మిదె
కనుగొను మింతటఁగాంతుండ నీవు ॥పల్లవి॥

సతి చింతామతి జలనిధి తరువఁగ
అతిగరళపు విరహము వొడమె
తతి నా పిమ్మటఁ దమకపుఁగోర్కుల
లతల కల్పక పులాకలు వొడమె ॥మన॥

వొలతి కూరిములఁ బొంగులు వొంగఁగ
పులకల తారలు వొడమె నవె
ఫలమై సాత్త్వికభావపుఁ జంద్రుఁడు
నిలువునఁ వొడమఁగ నేరుపులమరె ॥మన॥

సుదతి దానే నీ చొక్కపుఁ గాఁగిట
సదనున నిందిరమై పొడమె
కదిసిన శ్రీ వేంకటపతి నీదెన
యద(థ)రామృత మ య్యతివకుఁ బొడమె ॥మన॥

(శృం సం 30-52)

స్త్రీ సహజస్వభావాలు .

"పుట్టఁగాఁబుట్టినవి పొలఁతులకే గుణాలు
నెట్టన నీ వేలితేను నేస్తము లై యుందును ॥పల్లవి॥

వున్నతి సవతికాంత లొకరొకరిఁ గంటేను
సన్నల నుప్పతింతురు సాదింతురు
విన్న కన్న వారితోడ వెంగెములాడుదురు
వన్ని పతిపైఁబెట్టి పంగింతురు ॥పుట్టఁగా॥

ముందరికి వచ్చితేను మాతలు గిరపుదురు
నిందింతురు వూరకే నెపాలెంతురు
అంది సింగారించుకొంటే నటు మోమై నవ్వుదురు
యెందు మేలు గలిగినా నీ నడింతురు ॥పుట్టఁగా॥

చక్కఁదనా లిడుచూసి నణఁగులు రాలుతురు
నిక్కి చూతురు యెమ్మెలు నెరిపుదురు
పక్కన నలమేల్మంగపతి శ్రీ వేంకటేశుఁడ
ఇక్కడ నన్నేలినందు కిఁక మెచ్చుకొందురు ॥పుట్టఁగా॥

(శృం సం 29-104)

ఉత్తమనాయిక .

"ఉత్తమ నాయకురాలికోజ యిదియేకాదా
చిత్తగించి నీ సేవ సేయించుకోవయ్యా ॥పల్లవి॥

యెల్లవారిలోనా నేరాలెంచగఁజాలక నిన్ను
చల్లని చూపులనే సాదించిని
పల్లదానఁ బెనఁగుతా బలిమి చూపఁజాలక
నొల్లనే కొసరుతా నిన్నొడి పట్టీని ॥ఉత్తమ॥

మనసు నాఁటఁగ నిన్ను మాటలాడఁజాలక
ననుపు సేసుక నీతో నవ్వు నవ్వీని
చెనకుచు నిన్నుఁ గడుసిగ్గు వరచఁజాలక
మొనగోరు సోఁకకుండా మొక్కి మొక్కీని ॥ఉత్తమ॥

చలముల నీతోను సాదించఁజాలక
కలువుకోలుఁ దనానఁ గాఁగిలించీని
చెలినేలితి విన్నిటా శ్రీవేంకటేశ్వర
సొలయఁజాలక రతిఁ జొక్కించీని ॥ఉత్తమ॥

(శృం సం 28-518)

ఇలాగా అన్నమాచార్యులు పలువిధాలుగా శృంగార రహస్యాన్ని గుర్తించి, అలంకారిక, లాక్షణికుల మతాల్ని మననం చేసుకొని తదుచిత రీతిని అలమేలుమంగా శ్రీ వేంకటేశ్వరులనే నాయికా నాయకుల దివ్య శృంగార రీతులను, వివిధ విధ నాయికలను పరిపూర్ణంగా వర్ణించి తరించాడు తానే ఒక్కొక్కసారి నాయికగా, దూతిగా, సఖిగా అయి తన పదాల్లో భగవంతుని పై మరులుగొన్నట్లు చిత్రించు కొన్నాడు తద్వారా భక్తిని, అంతకంటే మధురభక్తిని ఆయా పదాల్లో ప్రకటించి ధన్యుడయ్యాడు

2 2 భక్తి, మధురభక్తి - అన్నమాచార్యులు .

అన్నమాచార్యుల ఆధ్యాత్మ సంకీర్తనల్లో భక్తి, శృంగార సంకీర్తనల్లో మధురభక్తి మధుర ఫలాలంగా మనకు దృగ్గోచరమై మనోనయనాలకు అందివచ్చి, అనంతానందాన్ని అందించగలుగుతూండడం స్పష్టమవుతుంది

2 2.1 భక్తి

'భక్తి' అన్నది 'భజ్' ధాతువు నుంచి పుట్టింది. అంటే భజించడమన్నమాట భగవద్భజనమని అర్థం శంకరాచార్యులవారు

"అంకోలం నిజ బీజ సంతతి రయస్కాంతోపలం సూచికా
సాధ్వీనైజ విభుం లతా క్షితిరుహం సింధుస్సరిద్వల్లభమ్
ప్రాప్నోతీహ యథాతథా పశుపతేః పాదారవింద ద్వయమ్
చేతోవృత్తి రుపేత్యతిష్ఠతి సదా భక్తి రుచ్యతే॥"

అనే శ్లోకంలో సహజంగా పరమేశ్వరుని పాదారవిందాల కడకు పోవడమే 'భక్తి' అంటాడు ఇది చాలా సహజంగా, సముచితంగా ఉంది నారద మహర్షి భక్తి సూత్రాలలో "సాత్వస్మిన్ పరమ ప్రేమరూపా (సూ-2)—అ భక్తి పరమేశ్వరుని పరమ ప్రేమ రూపంగా ఉందని చెప్పబడింది అంటే ఈశ్వరుని యెడలగల ఉత్తమమైన ప్రేమయే భక్తి దీని విశిష్టతను తెలుపడానికే ఆ మహర్షి "భక్తి రేవగరీయసీ భక్తిరేవ గరీయసీ" (సూ-81) అని స్పష్టీకరించాడు. "'భజనం అంతః కరణస్య భగవదాకారతా రూపం భక్తిః' అని కానీ, 'భజ్యతే సేవ్యతే భగవదాకార మంతః కరణం క్రియతే అనయా ఇతి భక్తిః' అని కానీ, 'భజ్యతే ఆస్వాద్యతే భగవాన్

నాయకత్వేన అనయా ఇతి భక్తిః' అని కానీ, భక్తికి వ్యుత్పత్తి చెప్పుకొనవచ్చును ఈ విషయమునే 'దృష్టానుశ్రావిక విషయ తృష్ణస్యవశీకార సంజ్ఞా వైరాగ్యమ్', 'తత్పరం పురుషఖ్యాతేః గుణ వైతృష్ణ్యం'[12] అనుపాతంజల యోగ సూత్రములును వివరించుచున్నవి"[13] ఇట్లే శాండిల్య భక్తి సూత్రాలలోను 'రసా పరాను రక్తి రీశ్వరే" (సూ-2) అంటే భగవంతుని యెడగల పరమప్రీతి (గాఢానురాగం) భక్తి అని చెప్పబడింది పరమ పూజ్యమైన ప్రీతియే భక్తి—భగవంతుని యెడగల ఆ పరమ పూజ్య భావమే భక్తి ఇది తొమ్మిది విధాలు

"శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనమ్
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనమ్॥"[14]

భగవంతుని పవిత్ర చరిత్ర, గుణ మహిమాదుల్ని వినడం శ్రవణం తరువాత కీర్తించడం. నామరూప స్వరూపాల్ని స్మరించడం పాదాల్ని సేవించడం అర్చించడం. నమస్కరించడం. సేవించడం. సామ్యగుణాల్ని పొంది సఖ్య మొనరించడం. చివరికి ఆత్మను భగవంతుని యందు చేర్చడం ఈ తొమ్మిది విధాలైన భక్తి ఒకదాని కంటె మరొకటి గొప్పదై చివరికి ఆత్మ నివేదనంతో పరిపూర్తి చెందుతుంది

అన్నమాచార్యులు శృంగార, అధ్యాత్మ సంకీర్తనలు రచించాడు శృంగార సంకీర్తనల్లో వివిధ శృంగార రీతులను పరిశీలించాము భక్తితత్వ నిరూపణార్థమే అధ్యాత్మ సంకీర్తనలు రచితమయ్యాయి అందులో నీతి వైరాగ్యాలు సైతం స్పష్ట మవుతాయి సంకీర్తన లక్షణంలో—

"దేహాత్మేశ వివేకో
త్సాహంబును లోకవేద ధర్మాధర్మా
ద్యూహాపోహంబులు గల
యాహరి సంకీర్తనంబు అధ్యాత్మంబుల్"[15]

—అని అధ్యాత్మ సంకీర్తనల్ని లక్షణాలు వివరించబడ్డాయి దేహం, ఆత్మ, పరమాత్మలకు గల సంబంధాన్ని, లోక, వేద, ధర్మాదుల వివేచనాదుల సంబంధాన్ని వివరించే హరి సంకీర్తనలే అధ్యాత్మ సంకీర్తనలు పైగా కలియుగంలో హరి నామ సంకీర్తనమే మోక్ష సాధనమన్న విషయం స్పష్టం.

"ధ్యాయన్ కృతే, యజన్ యజ్ఞై స్త్రేతాయామ్
ద్వాపరేఒర్చయన్ యదాప్నోతి తదాప్నోతి కలౌ సంకీర్త్యకేశవమ్" [16]

దీన్ననుసరించి చిన్నన్న అన్నమాచార్య చరిత్రలో నరసింగరాయలకు అన్నమాచార్యులు బోధించినట్లున్న తీరు గమనించదగ్గది.

"మురవైరి కృత యుగమున సర్వజనులు
నిరత నిజధ్యాన నిష్ఠచే మెచ్చు.
క్రతువులఁ ద్రేతాయుగమున, నర్చనలఁ
బ్రతిలేని యట్టి ద్వాపరమున నలరు.

నామూఁడు యుగముల ధ్యానాది విధుల
నేమేమి నరులకు నిచ్చు నన్నియును
జలజోదరుఁడు నిజ సంకీర్తనమునఁ

గలియుగంబున నిచ్చుఁ గావున, నీవు
ప్రతిలేని వేంకటపతి మీఁద భక్తి

వదలక మను" [17]

మని ఉపదేశించాడు సంకీర్తన విశిష్టతను వివరిస్తూ అందుకే అన్నమాచార్యుడు నామ సంకీర్తనాన్ని కలియుగంలో పంచమ వేదమని, పదాలలో అనేక రీతుల సంకీర్తించాడు.

"కలియుగంబునకుఁ గలదిదియే
వెలసిన పంచమ వేదమె కలిగె ॥పల్లవి॥

పరమగు వేదము బహుళము చదివియు
హరి నెరిగిన వారరుదనుచు
తిరువాయిమొడియై దివ్య మంత్రమై
వెలసిన పంచమ వేదమె కలిగె ॥కలి॥

వింకపు మనుజులు పెక్కులు చదివియు
సంకెదీర దెచ్చుట నసుచు
సంకీర్తనమే సకల లోకముల
వేంకటేశ్వరుని వేదమె కలిగె ॥కలి॥

(అధ్యా సం 11, 2-60)

"కలియుగ మెటులైనాఁ గలదుగా నీ కరుణ
జలజాక్ష హరిహరి సర్వేశ్వరా ॥పల్లవి॥

పాపమెంత గలిగినఁ బరిహరించేయందుకు
నా పాలఁగలదుగా ని నామము
కోపమెంత గలిగిన కొచ్చి శాంతమిచ్చుటకు
చేపట్టి కలవుగా నా చిత్తములో నీవు ॥కలి॥

ధరనింద్రియాదులెంత తరము కాడిననన్ను
సరిఁగావఁగద్దుగా నీ శరణాగతి
గరిమఁ గర్మబంధాలు గట్టిన తాళ్లు వూడించ
నిరతిఁ గలదుగా నీ భక్తి నాకు ॥కలి॥

హితమైన యిహపరా లిష్టమైన వెల్లానియ్య
సతమై కలదుగా ని సంకీర్తన
తతి శ్రీవేంకటేశ నా తపము ఫలియింపించ
గతి గలదుగా నీ కమలాదేవి ॥కలి॥

(అధ్యా సం 2-430)

ఇలా విశ్వసించిన అన్నమాచార్యుడు ఈ నామ సంకీర్తన తన వేలపదాలలో సంకీర్తన చేసి చేసి తరించాడు అందులోని మొదటి నవవిధభక్తితత్వాన్ని ఎలా ప్రస్ఫుటీకరించాడో పరిశీలిస్తే అన్నమాచార్యుల భక్తి తత్వం స్పష్టమవుతుంది

ఆధ్యాత్మ పదాలు 'అగ్రామ్యారమ్య విష్ణు చరితోదారములై' ఉండాలని సంకీర్తన లక్షణంలో నిర్వచనమే ఉంది,

"వైరాగ్య వృద్ధి కరగం
భీర పదశ్రేణి పొసగఁ బెనుపుచు నగ్రా
మ్యారమ్య విష్ణు చరితో
దారములై యున్నఁ జాలు ధరణిన్వేలయున్"[18]

తదుచితరీతిని అధ్యాత్మ సంకీర్తనలు అన్నమాచార్యుడు రచించాడు. భాష లక్ష్యా బద్ధమై గ్రామ్యోక్త్యుల విరహితంగా ఉంటుంది. భక్తి ప్రధానమనీ, పైని పేర్కొన్న నవ విధ భక్తుల్ని ఒకే పదంలో అన్నమాచార్యుడు పేర్కొనడం గమనించగలం.

"నిత్య సుఖానంద మిదె నీ దాస్యము
సత్యము లేని సుఖాలు చాలుఁ జాలునయ్య ॥పల్లవి॥

కన్ను చూపుల సుఖము కడు నీ చక్కని రూపె
యెన్నఁగ వీనుల సుఖమిదె నీపేరు
పన్ని నాలుక సుఖము పాదపు నీ తులసి
వున్న సుఖముల తెరువోడఁ బడమయ్యా ॥నిత్య॥

తనువు తోడి సుఖము తగు నీకైంకర్యము
మనసులో సుఖము నీ మంచి ధ్యానము
పనివి నీ యూర్పు సుఖము పాదపద్మము వాసన
యెనయని పెర సుఖమేమి సేసేనయ్యా ॥నిత్య॥

పుట్టుగులెల్ల సుఖము పొల్లులేని నీ భక్తి
తొట్టి కొళ్ళ సుఖము పాతర లాడుట
జట్టి శ్రీవేంకటేశ మాచనవోలి చెన్నుడవై
వొట్టుకొని మమ్మేలితివోహో మేలయ్యా ॥నిత్య॥

(అధ్యా. సం. 10-78)

ఇలా వివరించిన నవ విధ భక్తి రీతుల్ని అనేకపదాలలో అన్నమాచార్యులు రచించాడు వాటిని క్రమంగా పరిశీలిద్దాం

శ్రవణం :

"ఎన్నడుఁ జెడని యీవు లిచ్చిని మాధవుఁడు
పన్నిన యాసలితనిపై పై నిలుపవో ॥పల్లవి॥

కొన నాలుకా హరి గుణములే నుడుగవో
మనసా అతని దివ్య మహిమెంచవో
తనువా శ్రీపతి తీర్థ దాహమే కోరవో
యెనలేని అడియాస లేఁటికి నీకిఁకను ॥ఎన్నఁడు॥

వీనులాలా ఏ పొద్దు విష్ణుకథలే వినరో
ఆనిన చేతు లితని కంది మొక్కరో
కానుక చూపులాల కమలాక్షుఁ జూడరో
యీ నేటి పాపాలబారి నేల పడేవిఁ (రిఁ) కను ॥ఎన్నఁడు॥

నలిఁ బాదాలాల హరిసిగరికె నడవరో
కలభక్తి యాతనిపై ఘటియించవో
చలమా శ్రీవేంకటేశు సంగతినే వుండవో
యొలయింపుఁ గోరికలకేల పారేవిఁకను ॥ఎన్నఁడు॥

(అధ్యా సం 10-14)

"వినరో భాగ్యము విష్ణుకథ
వెనుబల మిదివో విష్ణుకథ" (అధ్యా సం 3-355)

కీర్తనం :

"చాలదా బ్రహ్మమిది సంకీర్తనం మీకు
జాలెల్ల నడగించు సంకీర్తనం ॥పల్లవి॥

సంతోషకరమైన సంకీర్తనం
సంతాప మణగించు సంకీర్తనం
జంతువుల రక్షించు సంకీర్తనం
సంతతముఁ దలచుఁడీ సంకీర్తనం ॥చాలదా॥

సామజముఁ గాంచినది సంకీర్తనం
సామమున కెక్కుడీ సంకీర్తనం
సామీప్య మిందరికి సంకీర్తనం
సామాన్యమా విష్ణు సంకీర్తనం ॥చాలదా॥

జముబారి విడిపించు సంకీర్తనం
సమబుద్ధి వొడమించు సంకీర్తనం
జమళి సౌఖ్యములిచ్చు సంకీర్తనం
శమదమాదులఁ జేయు సంకీర్తనం ॥వాలదా॥

(అధ్యా. సం 1–343)

పాదసేవనం ·

"శ్రీమన్నారాయణ శ్రీమన్నారాయణ
శ్రీమన్నారాయణ శ్రీ పాదమే శరణు ॥పల్లవి॥

కమలాసతీ ముఖకమల కమలహిత
కమలప్రియ కమలేక్షణా
కమలాసహిత గరుడగమన శ్రీ
కమలనాభ నీ పదకమలమే శరణు ॥శ్రీమ॥

పరమయోగి జనభాగధేయ శ్రీ
పరమపురుషా పరాత్పరా
పరమాతుమ పరమాణురూప శ్రీ
తిరుపతి వేంకటగిరి దేవ శరణు ॥శ్రీమ॥

(అధ్యా. సం. 1-155)

"విడువ విడువనింక విష్ణుఁడు నీ పాదములు
కడఁగి సంసారవార్ధి కడుముంచు కొనిన" (అధ్యా సం 10-206)

అర్చనం :

"ఎన్ని చందములనెట్లైన నుతింతు
కన్నుల నిన్నే కనుఁగొంటిఁ గాన ॥పల్లవి॥

గోవిందా యని కొలిచిన నిన్నే
శ్రీ వల్లభుఁడని చింతింతును
భూవిభుఁడవు యిది పునరుక్తనకు మీ
దైవ మొకఁడవే ధరణికిఁ గాన ॥ఎన్ని॥

పరమాత్ముఁడ వని భక్తి సేసి నిను
నరహరి వని ధ్యానము సేతు
నరవులఁ జరిత చర్వణ మనకు మీ
అరయఁగ గురి యంతరాత్మవు గాన ॥ఎన్ని॥
(అధ్యా. సం. 3–427)

వందనం .

"ఉన్న సుద్దులేల మాకు వూర విచారములెల్ల
వెన్ననికి మొక్కుటే వేవేలు మాకు" (అధ్యా సం. 10-236)

స్మరణం .

"ఎందుకుఁ బనిగొందము యేమి సేతమివియెల్లా
చెందిన మాకిఁక బుద్ధి చెప్పవే నారాయణా ॥పల్లవి॥

హరి నామమొకటనే అణఁగెఁ బాపములు
వొరసియున్ని నామము లూరకున్నవి
సిరులిచ్చెఁ గల వెల్లా శ్రీపతి నామమొక్కటే
పెదనామము లెల్లా పెట్టెలలో నున్నవి ॥ఎందుకు॥

గోవింద నామ మొకటే కూడవోసెఁ బుణ్యములు
వేవేలు నామములకు పెలలున్నవా
శ్రీవిష్ణు నామమొకటే చేతికిచ్చె వైకుంఠము
తావై యున్న నామములు తమకించి నీవికి ॥ఎందుకు॥

ఇత్తల కేశవు నామ మియ్యఁ గల వెల్లానిచ్చె
హొత్తుల నామము లెల్లాఁ బొంకు చున్నవి
చిత్తమున నిన్నుఁ జూపె శ్రీ వేంకటేశ నామమే
హత్తిన నామము లెల్లానందు కోనే వున్నవి ॥ఎందుకు॥
(అధ్యా సం. 3-297)

ధ్యానం :

"పనిగొను వారల భాగ్యమిదీ
వెనక ముందరికి వివేక మొకటే ॥పల్లవి॥

బలు పుణ్యములకుఁ బాపములకు గురి
కలియుగ మొకటే కలది
చెలఁగి చేయుటకు చేయించుటకును
తలఁపూ నొకటే తనలోఁ గలది ||పని||

మోదపు భోగము మోక్షమునకు గురి
యీ దేహ మొకటే యెత్తినది
గోదిరి కడుఁ గుంగుటకు నెక్కుటకు
యీ దేవ విజ్ఞానమే కలది ||పని||

ఆర్మిలి దుఃఖము నతి సుఖములకు గురి
కర్మం బొకటే కలది
కూర్మి శ్రీ వేంకట గురు దైవముఁగను
ధర్మమున కతని దాస్యమే కలది ||పని||

(అధ్యా సం. 10-7)

సఖ్యం :

'బలువగుఁదన చూపము చూపెన్
కలదింతయుఁ దన ఘనతెలఁగించెన్ ||పల్లవి||
పాండవ రక్షణపరుఁడై నరునకు
నండనే తెలిపె మహామహిమ
దండివిరచి తనదయతో నర్జునుఁ
దుండఁగ మగటిమి నొడఁబడఁ బలికె ||బలు||

మగుడఁగ కులధర్మములుఁ బుణ్యములు
తెగి పార్థున కుపదేశించెన్
నగుచు నతనితో నానాగతులను
నిగమము నియమము నిజ మెరిఁగించెన్ ||బలు||
వెరవుమిగుల నా విజయుని మనుమని
పరీక్షిత్తుఁ దగఁ బ్రదికించెన్
తిరువేంకటగిరి దేవుఁడు దానై
గరిమల భారతకథ గలిగించెన్ ||బలు||

(అధ్యా సం 1-295)

ఆత్మనివేదనం :

అన్నమాచార్యుల భక్తిప్రపత్తి, శరణాగతి ప్రధానాంశాలన్నది అతని అధ్యాత్మ సంకీర్తనలన్నింటా వ్యక్తమవుతుంది అతని అధ్యాత్మ కీర్తనలన్ని ఆత్మనివేదనానికి నిదర్శనాలు

"ఇంతటఁ గావఁగదే యిందిరానాయక నన్ను
ఎంతానఁ గాకాసురునిఁ బాలించినట్లు ॥పల్లవి॥

దించని పంచభూతాల దేహము మోచితిఁగాన
నించిన యజ్ఞానమున నిన్ను నెరఁగ
పంచేంద్రియములచేఁ బట్టు వడ్డవాఁడఁ గాన
యెంచరాని పాపముచే యిన్నియుఁ జేసితిని ॥ఇంత॥

మిన్నువంటి జఠరాగ్ని మింగి వున్నవాఁడఁగాన
కన్నవెల్లా వేఁడివేఁడి కిష్టపడితి
పన్నిన సంసారపుభ్రమఁ బడ్డవాఁడఁ గాన
అన్నిటా దేవతలకు నరిగాఁపవైతి ॥ఇంత॥

ఆతుమతో నీ వుండే భాగ్యము గలవాఁడఁగాన
చైతన్యమున నీకు శరణంటిని
నీతితో శ్రీవేంకటేశ నీ పాలివాఁడఁగాన
బాతితో సర్వము నీ కొప్పనము సేసితిని ॥ఇంత॥"

(అధ్యా సం 9-154)

ఇలాగా అన్నమాచార్యుల భక్తితత్వాన్ని నవవిధ రీతుల అనేకోదాహరణలతో దర్శింపవీలున్నది. మచ్చుకు మాత్రమే పైని వివరించడం జరిగింది

పన్నిద్దరు ఆళ్వారుల భక్తితత్వాన్ని పునాదిగా శ్రీ మద్రామానుజులు విశిష్టాద్వైత మతాన్ని నిరూపించడం వల్ల అందులో ప్రధానంగా శరణాగతి, ప్రపత్తి, హరిదాసు, గురువు - ఆచార్యుడు మొదలైన అంశాలు ప్రముఖంగా పరిగణించబడతాయి ఇవన్నీ అన్నమాచార్యుల అధ్యాత్మపదాల్లో మనకు విదితమవుతాయి

ఆత్మపరమాత్మలు ·

"కానరనేల నా గుణములివి
రసికత నీ విన్నిటా రక్షించకొనుమా ॥పల్లవి॥

నేరమి నాది నేరుపు నీదే
దూరు నాది బంధుడవు నీవు
కోరుదు నేను కొమ్మని యిత్తువు
కారుణ్యాత్మక గతి నీవు సుమా ॥కానర॥

నేను యాచకుడ నీవే దాతవు
దీనుడ నే బరదేవుడవు
జ్ఞానరహితుడను సర్వజ్ఞనిధివి
శ్రీనిధి యిక ననుజేరి కావుమా ॥కానర॥

అరయ నే జీవుడ నంతర్యామివి
యిరవుగ దాసుడ నేలికవు
చిరజీవివి యీ శ్రీ వేంకటపతివి
వరదుడ నను చేపదలకుమా ॥కానర॥"

(అధ్యా. సం 10-176)

శరణాగతి ·

"అరసి నన్ను గావినాతనికి శరణు
పరము నిహము నేలే పతికిని శరణు ॥పల్లవి॥

వేదములు దెచ్చినట్టి విభునికి శరణు
ఆదిమూల మంటే వచ్చినతనికి శరణు
యేదెసా దానైయున్న యీతనికి శరణు
శ్రీదేవి మగడైన శ్రీపతికి శరణు ॥అరసి॥

అందరికి బ్రాణమైన అతనికి శరణు
ముందు మూడు మూర్తుల మూర్తికి శరణు
దిందుపడి దేవతల దేవునికి శరణు
అంది మిన్ను నేల నేకమై నతనికి శరణు ॥అరసి॥

తానె చైతన్యమైన దైవానకు శరణు
నానా బ్రహ్మాండాల నాథునికి శరణు
అనుక శ్రీ వేంకటాద్రియందు నుండి వరములు
దీనుల కిందరికిచ్చే దేవునికి శరణు ॥అరసి॥

(అధ్యా సం 9-85)

ప్రపత్తి

"అన్నిటా నీ వంతర్యామివి ఆవుట ధర్మమే అయినాను
యెన్నఁగ నీ వొక్కఁడవే గతియని యెంచికొలుచుటే ప్రపన్నసంగతి ॥పల్లవి॥

యేకాంతంబున నుండినపతివి సేవసి గమింపుటే సతిధర్మంబు
లోకమురచ్చలో నుండిన పతిలోఁగొని పైకొని(వ)రానట్లు
యీ కొలఁదులనే సర్వదేవతల యిన్ని రూపులై నీ వున్నప్పుడు
కైకొని నిను బహుముఖములఁ గొలుచుటగాదు పతివ్రతధర్మంబు"

(అధ్యా॰ సం 1-386)

గురువు - ఆచార్యుడు .

"కటకట నేమూ కర్తలము గాము
ఘటన శ్రీపతినీవే కానఁ గదవయ్యా" (అధ్యా. సం. 10-136)

"కైకొన్నకొలఁది కర్మము
వాకుచ్చి తనతోనె వగవఁగ నేలా" (అధ్యా సం 10-220)

హరిదాసు

"ఉమ్మడి కర్మములాల వుండఁబోటు మాకులేదు
యిమ్ముల నెందైనాఁ బోరో యివిలేని చోటికి' (అధ్యా సం 10-132)

దాసానుదాసః :

"బంటుకు బంటవుదురా పాపముగాక నీ
భంటుకు బంట్లమై బదికేము నేము" (అధ్యా సం 10-225)

హరి ఒక్కడే దిక్కు

"భావములోనా బాహ్యమునందును
గోవింద గోవింద యని కొలువవో మనసా"
(అధ్యా సం. 9-272)

సర్వం విష్ణుమయం .

"చేరి యశోదకు శిశు వితఁడు
ధారుణి బ్రహ్మకుఁ దండ్రియు నితఁడు' (అధ్యా సం 3-485)

"సర్వం విష్ణుమయం బనుభావము సత్యం సత్యం బన్నిటను
సర్వేశ్వరుఁడే పొందెటి వస్తువు శరణాగతియే వుపాయము"
(అధ్యా. సం. 10-90)

ఇలాగా విశిష్టాద్వైతం ఎన్నో విధాలుగా సమున్నతమై శ్రీ వైష్ణవులచే సమా దరించ బడుతుంది వీటికన్నిటికీ అన్నమాచార్యుల పదాలు ఉదాహరణలన్న విషయం పై ఉదాహరణలవల్ల స్పష్టం

ఇంకా పైని పేర్కొన్నట్లు భక్తి ప్రపత్తులే వైష్ణవమతానికి పట్టుగొమ్మలు అయినా పై పంచవిధ భక్తితత్వాలు ముఖ్యమన్న విషయం మనం మరవరాదు శాంతం, దాస్యం, సఖ్యం, వాత్సల్యం, మధురం అనే పంచభావాలు అత్యంతాపశ్యాది మైనవి ఇవి అన్నమాచార్య సంకీర్తనల్లో కోకొల్లలుగా ఉన్నాయి ఇవి భావాలని కొందరు,[19] రతి అని మరికొందరు,[20] ఆసక్తి అని ఇంక కొందరు,[21] భక్తి అని తదితరులు[22] పేర్కొన్నా రసస్ఫూర్తిని పొందాయి వాటిని లాక్షణికులు రసాలుగానే నిరూపించారు. ఇతఃపూర్వమే దాస్యం, సఖ్యం, భక్తిని గూర్చి తెలుసుకొన్నాము. శాంత, వాత్సల్య, మధుర రసాలు భక్తి ఎలా అయ్యాయో ఉదాహరణ పూర్వకంగా తెలుసుకొందాము

శాంతం :

శాంతం రసమన్న విషయం విజ్ఞులకు విదితమే "పరాభక్తియొక్క ప్రప్రథమ రూపమే శాంతభక్తి అంటారు భగవంతుని ఆత్మగా గ్రహించి సర్వదా అభిన్నుడై, సమదర్శనుడైన, అనన్య భావమున ప్రేమించుచు అద్వైతానంద నిమగ్నుడైన బ్రహ్మజ్ఞానినే శాంత భక్తుడంటారు,"[23] ఇందుకు చక్కటి ఉదాహరణ .

"నిత్యాత్ముఁడై యుండి నిత్యుఁడై వెలుఁగొందు
సత్యాత్ముఁడై యుండి సత్యమై తానుండు
ప్రత్యక్షమై యుండి బ్రహ్మమై యుండు సం
స్తుత్యుఁడీ తిరువేంకటాద్రి విభుఁడు ॥పల్లవి॥

ఏ మూర్తి లోకంబులెల్ల నేలెడు నాతఁ
డే మూర్తి బ్రహ్మదులెల్ల వెదకెడు నాతఁ
డే మూర్తి నిజమోక్షమియ్యఁ జాలెడు నాతఁ
డే మూర్తి లోకైక హితుఁడు
యేమూర్తి నిజమూర్తి యేమూర్తియునుఁ గాఁడు
యేమూర్తి త్రైమూర్తు లేకమైన యాతఁ
డే మూర్తి సర్వాత్ముఁడే మూర్తి పరమాత్ముఁ
డా మూర్తి తిరువేంకటాద్రి విభుఁడు ॥నిత్యా॥

యే దేవు దేహమున నిన్నియును జన్మించె
నే దేవు దేహమున నిన్నియును నణఁగె మరి
యే దేవు విగ్రహం బీసకల మింతయును
యే దేవు నేత్రంబు లిన చంద్రులు
యే దేవుఁడీ జీవులన్నింటిలో నుండు
నే దేవు చైతన్య మిన్నిటికి నాధార
మే దేవుఁడవ్యక్తుఁ డే దేవుఁ డద్వంద్వుఁ
డా దేవుఁడీ వేంకటాద్రి విభుఁడు ॥నిత్యా॥

యే వేల్పు పాదయుగ మిలయు నాకాశంబు
యే వేల్పు పాదకేశాంతం బనంతంబు
యే వేల్పు నిశ్వాస మీ మహామారుతము
యే వేల్పు నిజదాసు లీపుణ్యులు
యే వేల్పు సర్వేశుఁ డేవేల్పు పరమేశుఁ
డే వేల్పు భువనైక హితమనో భావకుఁడు
యే వేల్పు కడు సూక్ష్మమే వేల్పు కడు ఘనము
ఆ వేల్పు తిరువేంకటాద్రి విభుఁడు ॥నిత్యా॥

(అధ్యా సం 1-75)

వాత్సల్యం :

"ముత్తకురే యమ్మలాల ముద్దులాడు వీఁడే
ముత్తెము వలె నున్నాఁడు ముద్దులాఁడు" (శృం సం. 4-142)

"కానరటె పెంచరటె కటకటా బిడ్డలను
నేను మీ వలెనే కంటి నెయ్యమైన బిడ్డని ॥పల్లవి॥

బాయటఁ బారవేసిన పాలువెన్నలును
చేయి వెట్టకుందురా చిన్ని బిడ్డలు
మీ యిండ్లు జతనాలు మీరు సేసుకొనక
పాయక దూరేరేలే ప్రతిలేని బిడ్డని ॥కాన॥

మూసినకాఁగుల నేయి ముంగిటి పెరుగులు
ఆస పడకుందురా ఆడే బిడ్డలు
వోవరించి మోనపోక వుండలేక మీరు
సేసేరింతేసి దూరు చెప్పరాని బిడ్డని ॥కాన॥

చొక్కమైచి కొప్పెరల జున్నులును
చిక్కిన విడుతురా చిన్ని బిడ్డలు
మిక్కిలి పూజలు సేసి మెచ్చించఁ దగదా
వెక్కమైన తిరువేంకటేశుఁడైన బిడ్డని ॥కాన॥[24]

2.2.2 మధుర భక్తి :

అన్నమాచార్య మధురభక్తిని గురించి తెలుసుకొనే ముందు మధుర భక్తిని గూర్చి వివరంగా తెలుసుకోవడం ఎంతైనా అవసరం. దీన్ని గూర్చి వివిధ మతుల వివిధాలంకారికులు లాక్షణికులు, విమర్శకులు విశదీకరించిన తీరు తెన్నులను స్పష్ట రీతిని గుర్తించడం ముఖ్యం

ఇతః పూర్వమే భక్తిని గూర్చి విపులంగా తెలుసుకొన్నాము. ఇందులో మధురభక్తి అత్యంత మధురమైంది భక్తిని రసమని పూర్వ లాక్షణికు లెందరో ర్ణయించారు. అది భగవత్పరమైనప్పుడు ఉత్తమ రస పర్యవసాయి అవుతుందని ర్వాణించారు.

భగవంతునిపైగల ప్రేమ - గానానురాగమే - భక్తి అని మనం గుర్తించాము "భాగవత విష్ణుపురాణములనే ఆధారముగా చేసుకొని మధుసూదన సరస్వతి తన భక్తి రసాయనమును కొనసాగించినాడు

అందుకో 'ఉపాయాః ప్రథమ స్కంధే నారదేనోపవర్ణితాః
సంక్షేపాత్తనహం వక్ష్యే భూమిభేద విభాగతః ။
ప్రథమం మహతాం సేవాతద్దయా పాత్రతాతతః
శ్రద్ధాఽథ తేషాంధర్మేషుతతో హరిగుణశ్రుతిః ။
తతోరత్యంకురోత్పత్తిః స్వరూపాధిగతిస్తతః
ప్రేమ వృద్ధిఃపరానందే తస్యాథ స్ఫురణం తతః ။
భగవద్ధర్మ నిష్ఠాతఃస్వస్మిం స్తద్గుణశాలితా
ప్రేమ్ణోఽథ పరమాకాష్ఠేత్యుదితా భక్తిభూమికా။'[25]

'మహా పురుషుల సేవ, వారిదయకు పాత్రుడగుట, వారొనరించు ధర్మములపై శ్రద్ధ, భగవద్గుణ శ్రవణము, భగవంతునియందు ప్రేమ ఉదయించుట, భగవత్స్వ రూపమును తెలిసికొనుట, భగవత్స్ఫూర్తి, భగవద్ధర్మనిష్ఠ, తన యందాగుణములు పెంపొందించుట, భగవంతునిపై గల ప్రేమ పరాకాష్ఠనందుట అనునవి క్రమ క్రమముగా, ఒక దాని తర్వాత ఒకటి అలవడవలెను వీటనన్నిటిని శాస్త్రీయోపాయనము అందురు ఇవియన్నియు భాగవతమున వ్యాసనారద సంవాదములో వివరింపబడినవి '

"ఇంకను నాలుగు విధముల భక్తిని చెప్పిదానిని గోపికల యందు సమన్వయింపజేసినాడు మధుసూదన సరస్వతి

"వ్రజదేవీషుచ స్పష్టం దృష్టం రతిచతుష్టయమ్
తచ్చిత్తాలంబనత్వేనస్వచిత్తం తాదృశంభవేత్"[26]

గోపికా స్త్రీలయందు కనబడు భక్తిని భావించినవారికి, వారిచిత్తము వలెనే తన చిత్తము గూడ మారుచున్నదని స్పష్టమగుచున్నది మరి సాధారణమై తుచ్ఛమైన లౌకిక శృంగారమే కావ్యములయందు విభావాది రూపముగా సమర్పింపబడి, రసానందమును చేకూర్చు చున్నదని ఆలంకారికులు చెప్పుచున్నారు కాని కనపడని రూపముగల స్వామి విషయమున కేవలమానసికముగ సాగించిన ఈ శృంగారము శాశ్వత రసానందము కలిగించుననుటకో సందేహమేలేదు అందులకే

'పరిపూర్ణ రసాక్షుద్ర రసేభ్యోభగవద్రతిః
ఖద్యోతేభ్య ఇవాదిత్యప్రభేవ బలవత్తరా॥'[27]

క్షుద్రములగు కావ్య శృంగారములతో తన్మయులగు వారికి భగద్విషయక శృంగార భక్తి, మిణుగురు బూచులను చూచి అబ్బురపడు వారికి ఆదిత్య ప్రభవలె కన్పట్టి గలదు "[28]

భక్తిని రసమని నిరూపించిన వారిలో రూపగోస్వామి ప్రథముడు "భరతుని రస సిద్ధాంతమును ఆధారముగజేసికొని రాధామాధవుల నాలంబనముగా జేసికొని రాధకుఁ గృష్ణునిపైఁగల శృంగార రూపభక్తి, రసస్వరూపమైనదని యారసజనక ప్రక్రియ నంతటిని సాంగోపాంగముగ నిరూపించుచు రూపగోస్వామి వ్రాసినగ్రన్థమే "ఉజ్జ్వల నీలమణి" "నవరసములకును మాత్రము భక్తిరసమేయని రూపగోస్వామి అభిప్రాయము "[29]

ఇంతకు ముందే పేర్కొన్నట్లు మధుసూదన సరస్వతి భక్తిరసానికి పట్టం గట్టాడు "అనుభవమాత్రము వలననే సాక్షిత్సుఖ విరుద్ధములయిన శోక క్రోధ భయాదులకు రసత్వమంగీకృతమై యున్నది అనుభవసిద్ధమై మిగిలిన రసముల కన్న వేయిరెట్లెక్కువగా రస్యమాన మగుచున్నభక్తి రసముగాదనుటెట్లు ? రసకోవిదులు దేవాదివిషయకరతి రసము కాదనియు భావమనియుఁజెప్పిరి ఇతర దేవతా విషయక మగు రతి భావమే, ఏలన వారు జీవులే యగుటచేఁ బరమానందము గలుగదు, పరమాత్మ స్వరూప శ్రీకృష్ణ రతి పరమానందమునకు గొంపోవును మఱియు కాంతాది విషయకములగు నేరసములందును భగవద్రతియందువలెఁ బూర్ణసుఖము లేక యానందము కలుగదు కాన వానియందుఁదగిన రసపుష్టిలేదు అవి క్షుద్రరసములు భగవద్రతిపూర్ణరసము అది మిడుగురు పుర్వులకన్న సూర్యకాంతిమెట్లు బలవత్తరమో యట్లే మిగిలిన రసములకన్న శ్రేష్ఠతరము, బలవత్తరము "[30] "ఈ భక్తి రసమునకు నాలంబన విభావము భగవంతుడు, తచ్చరిత్రలు విభావములు, భగవదాకార చిత్త వృత్తియే స్థాయిభావము, అదియే భగవద్రతి అనుభావములు తత్కాలమునఁ బుట్టిన నేత్రాది వికారములు వ్యభిచారులు నిర్వేదశంకా హర్షాదులు ఇది పరమానంద స్వరూపమగు భక్తిరసముగాఁ బరిణమించును "[31]

"ప్రేమము భక్తియొక్క ఉపరిణత స్వరూపమని భక్తియోగులు భక్తిని అయిదు తరగతులుగా విభజించియున్నారు శాంతి, దాస్య, సఖ్య, వాత్సల్య, మధుర

భావములని వానికి పేరు ఈ పంచభావములను శ్రీకృష్ణుడు గోకులమునందు ప్రయోగించెను. తన ప్రాకృత లీలా రంగస్థలమగు గోకులమునందు శాంతభావమును, సమవయస్కులకు గోపబాలురయందును, గోవత్సముల యందును దాస్య సఖ్య భావములను, తనకంటె వయోవృద్ధులగు గోపగోపికా జనమునందును మాతృగోగణము నందును దాస్యవాత్సల్యభావములను, దుర్లభమును, పరమమునునగు మధుర భావమును గోపకన్యా గణమునందును ప్రయోగించినట్లు పురాణములవల్ల నవగతమగుచున్నది ఈ మధురభావమే కాంతాసక్తియని కొందరు చెప్పుదురు పూర్వోక్తములైన చతుర్విధ భావలక్షణములును పంచమ భావమునందు పరిణమించునని వారిసిద్ధాంతము "[31]

"A life emotion absolutely guided by love for All-life it there fore the highest phase of religious life on the face of it If emotions rule life, for all other emotions, are really subsidiary to love. Love there- fore is pre eminently the spring of life and a religious life of love All-life is necessarily the most exalted of modes of religious life

Let it be drawn heart and soul to Krishna, the heart and soul of all life, and immediately it finds itself in its true element, in its eteual greatness un - alloyed joy

"It is superflous to observe after all that has been said that all the varieties of emotion flowing and ebbing in the heart of Krishna-worsh pper are no better, no worse, than defferent sides of one eternal glorious love of the One, lovely, lovable and Loved "

"The Love that the Supreme God born as Krishna evoked in the hearts of His Worshippers manifested itsel as love proper in more ways "[32]

ఇట్లే భారతీయేతరులు సైతం దేవతా విషయకమైన శృంగారం భక్తి అని చెప్పారు "సంవేదనమగు రస చర్వణ శుద్ధము, అక్లిష్టము, స్ఫుటమునగు విశ్వ ప్రేమయని, ఈ విశ్వప్రేమయే వైశద్యమునంది తీవ్రత్వముతో నభివ్యక్తమై, మానవుల విషయమున శృంగారమని, దేవతా విషయమున భక్తియని పిలువబడుచున్నదని కోహెన్ (Cohen) పల్కుచున్నాడు "[33]

'భగవద్భక్తిని శృంగారముగా మార్చుకొన్న వారికి ఉపాస్య వస్తువు పురుషుడుగాను, తాము స్త్రీలుగాను అనుభవమునకు వచ్చునందురు

" సఏవ వాసుదేవోఽసౌ సాక్షాత్పురుష ఉచ్యతే
స్త్రీ ప్రాయ మితరత్సర్వం జగద్బ్రహ్మ పురస్సరమ్"
"స్వామిత్వాత్మత్వ శేషిత్వ పుంస్త్వాద్యాః స్వామినోగుణాః
స్వేభ్యో దాసీత్వ దేహత్వ శేషత్వ స్త్రీత్వదాయినః"

అనుట వారి మతము "[34]

"కృష్ణ సంబంధమైన భక్తిమార్గములందెల్ల నగ్రగణ్యము-భాగవతభక్తి సంప్రదాయము భాగవతమునందలి మధుర రసాలంబములైన గోపికా కృష్ణలాలంబనముగా వెలసినది వల్లభాచార్యుని పుష్టి మార్గము వల్లభసంప్రదాయమందు గోపికాకృష్ణుల దృష్టిలో నిడుకొని గోపికలకు శ్రీకృష్ణునియెడగల మధుర రసోజ్జ్వల పరిపుష్టమైన భక్తియందలి పరిస్థితిలోని తుట్టతుది స్థాయియైన మహాభావము నాధారముగా చేసికొని రాధాకృష్ణ పరముగ వెలసినది చైతన్యుని మధురభక్తి సంప్రదాయము "[35]

పురుషునకు నాయికాత్వము సిద్ధింపనాయని సందేహింపరాదు వైష్ణవ సంప్రదాయము నందు 'పుమాన్ విష్ణురితిఖ్యాతః స్త్రీప్రాయ మితరంజగత్" అను వచనము సుప్రసిద్ధము ఈ వచనము ఈ పద్ధతి సనాతనమని చాటు చున్నది. .

"గోపికలు స్త్రీలుగావున వారికి శ్రీ కృష్ణునిపైగల ప్రేమ శారీరకమనరాదు గోవర్ధనోద్ధరణ, శరద్రాత్రిగాన, రాసక్రీడాదులన్నియు మగసిరి మొలవని ఎనిమిదేండ్ల వయసుననే సాగినవి శ్రీ కృష్ణునకు ఆ తరువాతనే మధురాగమన కంస వధాదులు "[36] భాగవతంలో మరింత మనోహరంగా చెప్పబడింది[37] ఇలాగా భాగవతభక్తి మధురభక్తి ఈ భక్తిరసమని మనం విశ్వసించినప్పుడు రసానందానికి

కాదవలేదు అది దైవసంబంధమైనది అందుకే "రసో వైసః" "రసగ్ హ్యేవాయం లబ్ధ్వా ఆనందీభవతి" ఇది వైదిక వాక్యము పరమాత్మాను సంధానమునే సమాధి యందు యోగి చిత్తవృత్తి యనుభవించెడిది ఆత్మానుభూతి ఆదే పరమాత్మానుభూతి. అదే మోక్షసాధనము అందు బాహ్యేంద్రియ ప్రత్యక్షానుభూతి యుండదు ఉన్నచో నది ఆత్మానుభూతికాదు బాహ్యేంద్రియ ప్రత్యక్షముల నన్నింటిని మనః ప్రలీనము చేసి తద్వారా కేవలము మానసిక ప్రత్యక్షముగ తచ్చైతన్యమును ననుభవించుటయే పరమాత్మానుభూతి "[38] దీని నధారంగా అన్నమాచార్యుని మధురభక్తి తత్త్వం విశ్లేషణ చేయవలసి ఉంది

భక్తి మూడుదశలుగా, ఎనిమిది విధాలుగా విస్తరించిందని పెద్దలు ఎనిమిదోదైన తనయందు నాయికాత్వాన్ని ఆరోపించుకొని విషయ సుఖాత్మకముగా సాగినది సమారోపభక్తి ఇదే అన్నమయ్య, క్షేత్రయ్య, రూపగోస్వామి, మీరాబాయి, ఒక దశలో రామకృష్ణ పరమహంస మొదలైన వారనుసరించినది [39] దీనినే మధుర భక్తి అని అంటారు

ఇతః పూర్వమే అన్నమాచార్య, వర్ణిత శృంగార రీతులను మనం గమనించినాము అది అనేక రీతుల కొనసాగినది అది కేవలమైహికమైన భౌతిక శృంగారం కాదు అలౌకిక శృంగారం భగవద్భక్తిపరమైన శృంగారం 'రసోవైసః' సిద్ధాంతానికి ఇది సముచితంగా కుదురుతుంది

"గురువుల యెద్ద చదివిన వేదాంతము, ఆళ్వారుల చరిత్రములు, భాగవత విష్ణు పురాణములందును, నారద శాండిల్యాది భక్తి సూత్రముల యందును వివరింపబడిన గోపికా భక్తియు, అన్నమయ్యకు ఆదర్శములుగా నిలిచి, అతనిచేత శృంగార సంకీర్తనల రాశిని నిర్మింపజేసినవి ఆళ్వారులయందు కానరాని పామర శృంగారము ఈతనియందు కానవచ్చుటకు భాగవత విష్ణుపురాణములే కారణములుగా తోచుచున్నవి

"తననొక నాయికగా భావించుకొని, స్వామిని నాయకునిగా మనసున నిల్పుకొని, పురుషుడై దొడ్డ సంసారియైన తాను తనయందు పుంస్త్వమే లేనట్లు, ఆడు దనమే నిండుకొన్నట్లు అంత తన్మయీ భావముతో ఈ కీర్తనలను రచించినాడు కొన్ని పట్టుల పరిశీలించునప్పుడు భౌతిక సుఖములను రెండు చేతుల జుర్రుకొను రసిక స్త్రీలకు సూడ మనసుకందని శృంగార మర్మములను, తెచ్చిపెట్టుకొన్న నాయి

కాత్వముగల ఈతడు వర్ణించుట చూడగా ఎంతయోగి కైనను ఈ తన్మయీ భావము కుదరదని యూహింపవలసియున్నది

"తనకు ముందే సంస్కృతమున జయదేవుడు

శ్లో॥ యది హరిస్మరణే సరసం మనః
యది విలాస కథా సుకుతూహలమ్।
మధుర కోమల కాంత పదావలీం
శృణు తదా జయదేవ సరస్వతీమ్"[40]

అని ఉపక్రమించిన గీతగోవిందములోని శృంగారముకూడ ఈతని నాకర్షించి యుండవచ్చును ఈతని శృంగార పరమార్థమును తెలుపునట్టి రెండు మూడు పాటల నుదాహరించు చున్నాను.

ముఖారి

ఇదిగాక సౌభాగ్యమిదిగాక తపము మఱి
యదిగాక వైభవం బిఁక నొకటిగలదా? ॥పల్లవి॥
అతివ జన్మము సఫలమై పరమయోగి వలె

నితర మోహాపేక్ష లిన్నియును విడిచె
నతి కోరికలు మహాశాంతమై యిదెమాడ
నతత విజ్ఞాన వాసనవోలె నుండె ॥ఇది॥

తరుణి హృదయము కృతార్థతఁ బొంది విభుమీఁది
పరవశానంద సంపదకు నిరవాయ
సరసిజానన మనో జయమంది యింతలో
సరిలేక మనసు నిశ్చల భావమాయ ॥ఇది॥

శ్రీవేంకటేశ్వరునిఁ జింతించి పరతత్త్వ
భావంబు నిజముగాఁ బట్టె చెలియాత్మ
దేవోత్తముని కృపాధీనురాలై యిపుడు
లావణ్యవతికి నుల్లంబు తిరమాయ ॥ఇది॥

(శృం సం. 12-17)

కన్నడ గౌళ

కామయాగము చేసెఁ గలికి తన
ప్రేమయే దేవతా ప్రీతిగాను ॥పల్లవి॥

పొలుపలర సురత తాంబూల రసపానంబు
నలినాక్షి సోమ పానంబుగాను
కలకలంబుల మంచి గళరవంబుల మోఁత
తలకొన్న వేదమంత్రములుగాను ॥కామ॥

పడఁతి తన విరహ తాపమునఁ బుట్టినయగ్ని
అడరి దరికొన్న హోమాగ్నిసిగాను
ఒడఁబడిక సమరతుల నుదయించిన చెమటఁ
దరియుటే యది యవభృథంబుగాను ॥కామ॥

తనర గుచముల రుమలు దంతా (త) క్షతక్రీడ
ననుపైన పశుబంధనంబుగాను
మొనసి శ్రీతిరువేంకటేశ్వరుని పొందు
ఘనమైన దివ్యభోగంబుగాను ॥కామ॥

(శృం॰ సం 12-223)

వరాళి

వెలయు నీ కల్యాణవేదిగా మతినుండి
కలికి జవ్వనపు యాగము సేసెనతఁడు ॥పల్లవి॥

మలయు నీ నాభి హోమపు గుండమునను
నెలకొన్న విరహాగ్ని నిండాఁ జోసి
పొలయు నీ నిట్టూరుపుల విసరుపును
వొలుకుఁ జెమటల నాహూతి వోసెనతఁడు ॥వెలయు॥

కదిసి నీవెన్నడిమి గగనమునందు
పొదలిన యారనే పొగ నిండఁగా
మదిరాక్షి నీ మంచి మానవుఁ బసవు
నధనెరిఁగి వేలిచె నతిఘ నీకతఁడు ॥వెలయు॥

కాటుక కన్నుల నిన్నుఁ గడునలయించి
బూటకముల చిటిపొటి సిగ్గుల
గాఁటపుఁ గరుణ వేంకటగిరి విభుఁడు
కోఁటి హోమము సేసెఁగూడి నిన్నతఁడు ॥వెలయు॥
(శృం సం 12-288)

"పై మూడు పాటలలోని శృంగార రహస్యమును రసికులూహింపఁగలరు మొదటిది వేదాంత పరమార్థముగ, రెండవది నాయికాకృతమైన వైదిక హోమ ప్రక్రియగా, మూడవది నాయకా కృతమైన వైదికహోమ ప్రక్రియగా వర్ణింపబడినవి వేదములలోగూడ ఇట్టి రతి, హోమ ప్రక్రియగా వర్ణింపబడియుండుట సుప్రసిద్ధమే

"తపము, యోగము, కర్మము అనువీనికి ఇంద్రియజయము, యమనియమాది సాధనము, కాలముదాటని దీక్షయు అవసరములైనవి వీనిలో హృదయ పరిపాకమున కంటె శ్రద్ధ, సాధనము ముఖ్యములు. భక్తియందు శ్రద్ధతోపాటు హృదయపరి పాకము, తన్మయీభావము హెచ్చు ఆ హృదయ పరిపాకము బలిసినపుడే తన్మయీ భావము సిద్ధించును హృదయము అయస్కాంతమువలె తాననుకొను వస్తువు పట్టు కొని విడువకున్నచో హృదయ పరిపాకము సిద్ధించినట్లు ఈ భక్తి ప్రక్రియలలో కొన్ని కాలికములు, కొన్ని దైశికములు, కొన్ని మానసికములు, కొన్ని పరా శ్రయములు, కొన్ని ఆత్మార్పణ రూపములోను గలవు "[42]

ఈ విధంగా అన్నమాచార్యులు నాయికగా, శ్రీ వేంకటేశ్వరుడు నాయకుడుగా మధురభక్తి పూరితమైన ఆయన శృంగార పదాలన్నీ ఉదాహరణలే ఇందులో జీవాత్మ పరమాత్మలో సమ్మిళితం కావడానికి చేసిన ప్రయత్నం స్పష్టమవుతుంది ఇది నిర్మల ప్రేమ. శారీరకంకాక కేవల చిత్త సమ్మేళనం ఇందు విదితమవుతుంది ఉదాహరణ .

"ఇదివో నీ తోడిపొందు ఇంతే కేయా
యెదుట నున్నది చెలి యెఱుఁగుకోవయ్యా ॥పల్లవి॥
కొమ్మచిత్తములోని చింత కొప్పునెరులై నిండె
ముమ్మడి తరితీపల్లా మోవిపండాయ
నెమ్మది నడియాసలు నివ్వెరగు చూపులాయ
పమ్మిపరాకులేల తప్పక చూడవయ్యా ॥ఇది॥

జలజాక్షి కోరికలు చనుఁగవరాసులాయ
వలపులు రోమరాజి వరుసలాయ
వెలలేని తమకము వేఁకమై పిఱుదాయ
తలపోఁత తాదేర్చ దయసేయవమ్మా ॥ఇది॥

(శృం సం 25–301)

ఇంతకంటె మరింత మనోజ్ఞమూ, జీవాత్మ పరమాత్మల కలయిక వర్ణితమైన పదం అత్యంత మనోహరమూనై మధురభక్తికి మకుటాయమానమై ఒప్పుతూంది.

"అదిగాక సౌభాగ్యమదిగాక వలపు
అదిగాక సుఖమింక నందరికిఁ గలదా ॥పల్లవి॥

ప్రాణవల్లభునిఁ బెడఁబాసి మరుబాణముల
ప్రాణబాధల నెగులుపడుటెటి వలపే
ప్రాణేశ్వరుఁడు దన్నుఁ బాయఁజూచిన యపుడు
ప్రాణంబు మేనిలోఁ బాయంగవలదా ॥అది॥

ఒద్దికై ప్రియునితో నొడఁగూడి యుండినపు
డిద్దరై విహరించుటది యేటివలపే
పొద్దుపోకలకుఁ దమ పొలయలుకపాటముల
బుద్ధిలోఁ బరవశము పొందంగ వలదా ॥అది॥

చిత్తంబులోపలను శ్రీవెంకటేశ్వరుని
హత్తించి నాఁడుదానయి యుండవలదా
కొత్తయిన యిటువంటి కౌదవేని సంగతుల
తత్తరము మున్నాడి తగులంగవలదా ॥అది॥

(శృం సం 12–230)

ఇలాగా ఎన్ని ఉదాహరణలనైనా ఇవ్వవచ్చును మరో ఉదాహరణ ఇందులో అన్నమాచార్యుడు నాయిక అయి చెలిని బోధిస్తున్నట్లు చిత్రితం

"తారుకాణ సేసుకొంటే తానే నేసు
యీ రీతి నవ్వుగానీ ఇంటికి రమ్మనవే ॥పల్లవి॥

చెక్కులివె చెమరించె చిత్తమెల్లాఁ జిగిరించె
చుక్కలిట్టు కోరికలు కొనసాగెను
తొక్కినాఁడు నా పాదము తొలుతే నందడిలోన
యెక్కడ పరాకు సేసి నింటికి రమ్మనవే ||తారు||

దప్పిదేరె పెదవుల తమకము దైవారె
కొప్పువీడి చన్నులపై కుప్పలాయను
ముప్పిరిగాఁ గట్టినాఁడు ముంజేతకంకణము
యిప్పుడేలనింకి సిగ్గులు యింటికి రమ్మనే ||తారు||

ఆయాలంటి నన్నుఁగూడె అంగమెల్లాఁ బులకించె
చేయిచేయి సోఁకె యూనచిమ్మిరేఁగెను
వాయలా సన్నలా సేసచల్లె శ్రీవేంకటేశుఁడు
యీ మెడ నన్ను మన్నించి యింటికి రమ్మనవే ||తారు||
(శృం సం 25-239)

ఇలాగా నాయిక తానె అయి భగవంతుడైన శ్రీ వేంకటేశ్వరస్వామిని తన ప్రియునిగా భావించి, శృంగార లీలావిలాసాలను భావించి, తన్మూలంగా మధురభక్తిని ప్రకటించాడు అన్నమాచార్యుడు

ఇందులో పైకి భౌతికమైన నాయక శృంగారంలాగానే కనిపించినా, అనంత భక్తి భావనా బలంతో మనం అవలోకించినప్పుడే అది అలౌకిక శృంగారమనీ, భగవత్పరమైన మధురభక్తి అనీ స్పష్టమవుతుంది.

"ఈతని శృంగారములో ప్రబంధములందున్నట్లు కొంత పచ్చిదనము అక్కడక్కడ కనబడుచుండుట నిజమే అది గీతగోవిందముకో లేదా? గోపికల విషయమునలేదా? కృష్ణకర్ణామృతమున లేదా? మరి వీరి శృంగారము మాత్రము మడిగట్టు కొనవలెనా? శృంగారమన్నప్పుడు కచకుచాది వర్ణనలు, రతిలంపటములు లేక దర్పలు - రుద్రాక్షమాలలు - భస్మత్రిపుండ్రములు - తులసీదామములు - ఊర్ధ్వ పుండ్రములు సాక్షాత్కరించునా? నిగనిగలాడు పట్టుచీరలంగడిలో పచ్చారి సరకులు దొరకునా? ఎటు చూచినా కొన్ని కీర్తనలందుగల పచ్చిదనము మాత్రము మన దృష్టికి హేయముగావచ్చు అది తప్పుకాదు నాయికా రూపము ధరించిన అన్నమయ్య

ప్రాణేశ్వరుఁడగు వేంకటేశ్వరునితో విచ్చలవిడి సంచరింపక, మనలను జూచి సిపడి నంగి నంగిగా నడుచుకొనవలెనా? అన్నమయ్య కున్నంత ఆత్మార్పణ భక్తి, యుకాత్మసిద్ధి మనకున్నచో మనమీ మాట అనలేము అంత ఆత్మార్పణశక్తి ఎందుట మనలోని లోపమేకాని అతని లోపముకాదు ఈతని శృంగార సంకీర్త రాశిలో వ్యంగ్య మర్యాదకు పడగలెత్తిన పాటలెన్నియో కలవు అవి మనము సకొనవచ్చును. పాడుకొనవచ్చును

" 'నాయకస్య కవేశ్శ్రోతుః సమానోఽనుభవో మనః' అన్నట్లు శృంగారసంకీ నకర్తయగు అన్నమయ్యతోపాటు మనకు సమానానుభవము కలిగినచో అప్పుడు పాటలలోని పచ్చిదనము మన కగపడదు లౌకిక స్త్రీ పురుషులకు సంబంధించిన ంగారము వారి అంతస్తుకు తగిన ఔచిత్యమును పాటించవలెను భగవద్విషయమై, వదర్పితమై ఆత్మార్పణ సిద్ధితో సాగించిన శృంగారమునందు ఈ లౌకిక మర్యాద ు పాటింపవలసిన పనిలేదు అది ఆ యంతస్తు వారికే స్పష్టముగ అర్థము గలదు" 43

ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అన్నమాచార్యుల మధురభక్తిని మనం ంతగా గమనించి ఆనందించగలం

అన్నమాచార్యుడే అలమేలుమంగగా మానసికంగా మారిపోయి పతి అయిన వేంకటేశునితో సంభాషిస్తున్నట్లున్నది

"నీ మహిమో నాలోన విండిన వలపు జాడో
యేమిసేతు నన్నెప్పుడు నెడవకుమయ్యా ||పల్లవి||

యెనసి నీ తో నేన యెంత పడి మాటాడినా
తనియదు నా మనసు తమి యెట్టిదో
వినయముతో రెప్పలు వేయక చూచినాను
నినుపులై మమతలు నిచ్చ కొత్తలు ||నీ మ||

చలపట్టి నీ తోను సారె సారెఁ బెనఁగిన
నలయదు నా మేను ఆశ యెట్టిదో
కొలువులో నీ వద్దఁ గూచుండి యెంత నవ్విన
తలఁపులో కోరికలు తరగని ధాన్యాలు ||నీ మ||

కరఁగి యుండాఁకా నిన్నుఁగాఁగిలించుచుండినాను
విడువవు చేతులు వేడుకెట్టిదో
అడరి శ్రీ వేంకటేశ యలమేల్ మంగను నేను
తొడరి యేలితివి రతులు తరితీపులు ॥సీ మ॥

(శృం సం 28-155)

ఇలాగే అన్నమాచార్యుడే నాయిక అయి చెలులతో తనకు నాయకుడైన భగవత్సన్ని ధానంవల్ల కలిగిన అతిశయితమైన ఆనంద పారవశ్యాన్ని వివరిస్తున్నాడు

"ఇన్నిటా ఘనుఁడు దాను యేమి చెప్పేరే
యెన్నుకొనీ నా గుణము లేమి చెప్పేరే ॥పల్లవి॥

చెంతఁ దన చెప్పినట్టు సేసితినంటా నిదె
యెంత నన్ను బుజ్జగించి నేమి చెప్పేరే
అంతటాఁ దన కిచ్చక మాడితినంటా నిదె
ఇంతలో నన్నుఁ బొగడినేమి చెప్పేరే ॥ఇన్ని॥

వొట్టి తనపై పాటలు వొనరఁ బాడితినంటా
యిట్టె విడెమిచ్చిని యేమి చెప్పేరే
జట్టిగాఁ జన్నులతోడ సాము సేయించితి నంటా
యెట్టనెదుటనే మెచ్చి నేమి చెప్పేరే ॥ఇన్ని॥

మనసు మర్మములంటా మంతన మాడి తనంటా
యెనసి కౌఁగిలించీ యేమి చెప్పేరే
చెనకి మొక్కితినంటా శ్రీవేంకటేశ్వరుఁడు
యినుమడిగా మన్నించె నేమి చెప్పేరే ॥ఇన్ని॥

(శృం సం 29-239)

ఇందులో అన్నమాచార్యుని జీవిత రహస్య మున్నదని గౌరిపెద్ది రామసుబ్బ శర్మగారి అభిప్రాయం [44] అయినను కావచ్చును అన్నమాచార్యుడు తన వ్యక్తిగతాభిప్రాయాల్నే అభివ్యక్తీకరించాడనడంలో దోషం లేదు

ఇదే రీతిగా తప శ్శృంగారం వర్ణితం ఇందులో ఆత్మ పరమాత్మల కలయిక ఎంతో మనోరంజకంగా వర్ణితం

"అవియే పో నేఁడు మాతోనంటి సేసే తపములు
విపరించుకొని యిట్టె విచ్చేయు మనవే ॥పల్లవి॥

కొండల కొట్టగొనల గోరమైన తపములు
పండు బలములలోని పచ్చిమేఁతలు
గుండె దాకే మంత్రాల కుత్తికలో జపములు
దండకారు(ర)ణ్యాన నాఁడు తాఁజేసెఁగా ॥అవియే॥

యేరులలో మునుకలు యెక్కువ ఆచారాలు
ఆ రీతి మోనము తోడి యానందాలు
కోరికోరి చలివేఁడి కోటికోటి నేమాలు
చేరి యీ రీతి ఁదపాలు సేసినాఁడుగా ॥అవియే॥

సమ్మతించఁ జేసిన యాసన భేదబంధాలు
పుమ్మడి యన్యోన్యపు యోగాలు
దొమ్మి శ్రీ వేంకటపతి తొల్లి సేసె నట్లనె
రమ్మని నేఁడును నారతిఁ జేసెఁగా ॥అదియే॥

(శృం. సం 30-190)

ఇంతకంటే మనోజ్ఞమైన ఆత్మపరమాత్మల కలయిక ఉంటుందా? తపశ్శృంగారాల అభేదాద్వైత సాయిగా వర్ణించి ఇది మహాయోగంగా వర్ణించడంవల్ల అన్నమాచార్యుని మధురభక్తి సుస్పష్టమవుతుంది

ఇలాగే పరమయోగంగా ఆత్మ పరమాత్మల సంయోగంగా అన్నమాచార్యుడే నాయిక అయి, భగవంతునితో తనకు ఆతనికి భేదంలేదని చెబుతున్నట్లున్న దీ పదంలో. ఇది ఉత్కృదాత్త వధురభక్తికి పకటాయమానమైనదనడంలో సందేహం లేదు. పైగా ఇతి పరమయోగమట !

"ఇదియే పరమయోగ మిద్దరికి విభుఁడా
అధన ననిచిన ద్రిష్టాంత మాయనిపుడు ॥పల్లవి॥

వెలి మన మిద్దరము వేరై వుందుము గాని
తలఁపు లోపలను యిద్దర మొకటే
వొలసి యుద్దములోన నొకరూపే రెండై
తెలిసినట్లనేవో ద్రిష్టాంతమిపుడు ॥ఇది॥

పేరులిద్దరికి నిట్టె భేదమై తోఁ చీగాని
తారుకాణ గుణము లిద్దరి కొకటే
కోరిన మాటొకటే కొండళలలో రెండవు
తేరి చూడనిది యేవో ద్రిష్టాంతమిపుడు ॥ఇది॥

శ్రీవేంకటేశ నీనా చేఁతవే వేరులుగాని
కేవలమిద్దరికి కాఁగిలి వొకటే
పూవుగుత్తి వొకటే పూఁసలు వేరైనట్లు
దేవ యిన్నిటికి నిదె ద్రిష్టాంత మిపుడు ॥ఇది॥

(శృం సం. 30-206)

ఇట్లు ఇతఃపూర్వమే అనేక రీతుల వివరించినట్లు ఆళ్వారుల, గోపికల ఆత్మార్పణ వలెనే భగవంతునికై తనను తాను అర్పించుకోవడం వల్ల కలిగిన శరీరాలు వేరైనా భక్తుడైన ఆత్మ తాను, భగవంతుడు పరమాత్మ ఒకటేనని అన్నమాచార్యుడు నాయికగా ఊహించుకొని చిత్రించడం మధురమనోజ్ఞమైన మధురభక్తికి అత్యంత మకుటాయ మానమైనదని విదిత మవుతుంది ఇవి అన్నమాచార్యుని మధురభక్తి లోని వివిధ రీతులు ఇలాగా ఎన్ని ఉదాహరణలైనా ఇవ్వవచ్చు కానీ అన్నమాచార్యుని శృంగార సంకీర్తనలన్నీ ఇందు కుదాహరణాలే అనే విషయం మరువ కూడదు.

సూచికలు

1 భరతముని నాట్యశాస్త్రం పు. 93

2 ధనంజయుడు దశరూపకం 4 1

3 రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక (1942 - 43) పు 12

4 రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ ప్రవేశిక - డా ఎస్ గంగప్ప - క్షేత్రయ్య పదసాహిత్యం - పు vii

5,6 Minor works of Tallapakam Poets తాళ్ళపాక చినతిరుమలాచార్యుడు సంకీర్తన లక్షణము పద్యాలు 12, 56. పుట 139, 147

7 తిమ్మావజ్ఝల కోదండ రామయ్య పదములు - శృంగారము భారతి, సెప్టెంబరు 1952 పు 282

8 పై 5, 6 సూచికలోనిదే పద్యం 56 పు 147

9 డా వేటూరి ఆనందమూర్తి తాళ్ళపాక కవుల పదకవితలు-భాషా ప్రయోగ విశేషాలు - ద్వి భా పు 102

10 పై 9 సూచికలోనిదే పు 104

11. శంకరాచార్యులు శివానందలహరి శ్లో 51

12 పాతంజల యోగ సూత్రములు 1-15 16

13 గౌరిపెద్ది రామసుబ్బశర్మ పీఠిక అన్నమాచార్యుడు శృంగార సంకీర్తనలు-సం 26. పు 20

14 భాగవతం - సప్తమస్కంధం

15 పై 5, 6 సూచికల్లోనిదే ప 61

16 విష్ణుపురాణము 6-2-17

17. చినతిరువేంగళనాథుడు, తాళ్ళపాక అన్నమాచార్యుల జీవిత చరిత్రము పు 41 (చిన్నాన్న)

18. పై 5, 6 సూచికల్లోనిదే ప 60

19 సముద్రాల రాఘవాచార్య — రాసలీల గోపికలు ఆంధ్రపత్రిక (విక్రమ సంవత్సరాది సంచిక - 1940-41)పు 129

20 Dr Bhagavat Kumar Goswamin, Shastri — Bhakti cult In Ancient India - p. 390

21 పై 9 సూచికలోనిదే పు 171-174

22 ఆరుద్ర — అన్నమయ్య సమగ్రాంధ్ర సాహిత్యం-సం vi పు 163-169

23. పై పు. 164

24 అన్నమాచార్య సంకీర్తనలు — ఉత్సవ గాయకోపయోగార్థ ముధృతములు- ప 112

25 మధుసూదన సరస్వతి — భక్తి రసాయనము-ప్రథమోల్లాసము 31-34

26. పైదే 2-72

27. పైదే 2-78

28 గౌరిపెద్ది రామసుబ్బశర్మ — పీఠిక-అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు సం 26 - పు 20-22

29 సాహితీ పల్లవ్యము — (ముళ్ళపూడి తిమ్మరాజుగారి అభినందన సంపుటి) పు 453, 457

30 సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి — కావ్యాలంకార సంగ్రహము - పు 306, 307-310

31 సముద్రాల రాఘవాచార్య — రాసలీల - గోపికలు ఆంధ్రపత్రిక-విక్రమ సంవత్సరాది సంచిక (1940-41) పు 129

32 Dr Bhagavat Kumar Goswami, shastri, Ch II - Emotional life in Comprehensive Devo - tion — Suddha Prema - Bhakticult in Ancient India - Pp 382-388

సూచికలు

33 భారతి - (అక్టో 1954) పు. 236

34. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ క్షేత్రయ్య పదములు ఆంధ్రపత్రిక(1942-43) పు 17

35. పై 29. సూచికలోనిదే పు 452

36,37 గౌరిపెద్ది రామసుబ్బశర్మ పీఠిక అన్నమాచార్య శృంగార పదములు-సం 12 పు 15-21

38 రాధా 'రసోపైనః' భారతి - మార్చి 1975 పు 25

39 గౌరిపెద్ది రామసుబ్బశర్మ పీఠిక - అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు - సం 26 పు 21, 22

40 గీతగోవింద కావ్యము - శ్లో 3.

41 అన్నమాచార్యుడు శృంగార సంకీర్తనలు - సం 12 ప 17, 223, 288

42 పై 39వ సూచికలోనిదే పు 23-26

43 పైదే పు 27, 28

44. అన్నమాచార్య శృంగార సంకీర్తనలు , సం 29 అభిసూచిక పు 160

3.0 ఆధ్యాత్మికత, నీతి, వైరాగ్యాలు-
అన్నమాచార్యులు :

ఇతఃపూర్వం అన్నమాచార్యుల శృంగారరీతులు, భక్తి, మధురభక్తిస్ఫూర్తి మన హృదయాలకు హత్తుకొన్నాయి. ఇంక అన్నమాచార్యుల ఆధ్యాత్మిక చింతనా వైవిధ్యమూ, నీత్యుపదేశరీతీ, వైరాగ్య నిరూపణమూ ఈ ప్రకరణంలో గుర్తించడమే ముఖ్యోద్దేశం

హైందవ మతంలో ద్వైతాద్వైత విశిష్టాద్వైతాలు ముఖ్యమైనవి వీటికా చార్యులు మధ్వ, శంకర, రామానుజులు సంక్షిప్తంగా ఈ మతాల లక్ష్యాలు జీవాత్మ పరమాత్మలు ఎల్లప్పుడూ వేర్వేరని ద్వైతమత సిద్ధాంతం జీవాత్మపర మాత్మలకు దశాభేదమేగాని వస్తుతః రెండూ ఒక్కటే అన్నది అద్వైతమత సిద్ధాంతం. జీవాత్మ పరమాత్మలు ఒక్కటే అయినప్పటికీ శరీరశరీరి భావంతో వాటి సంబంధం కూడి ఉంటుంది శరీరి ప్రధానమూ, శాశ్వతమూను, శరీరమప్రధానమూ, అశాశ్వత మూను కనుకనె శరీరం శరీరిని ఆశ్రయించి ఉంటుందని విశిష్టాద్వైత మత సిద్ధాంతం. ఇది శ్రీరామానుజ సిద్ధాంతం దీన్నే మనసా, వాచా, కర్మణా - త్రికరణశుద్ధిగా - విశ్వసించి, తదుచితరీతిని అన్నమాచార్యులు శాశ్వతుడైన భగవంతునికై తన జీవి తాన్నే కైంకర్యంచేసి తరించాడు దాన్ని భగవద్భక్తిలో, రక్తిలో ఆధ్యాత్మిక చింతనలో, నీతి వైరాగ్య ప్రబోధంలో తన సంకీర్తనలన్నిటా నిరూపించి నిత్యు డయ్యాడు అన్నమాచార్యులు

3 1 ఆధ్యాత్మికత :

గురుభక్తి పురస్సరంగా, భగవద్భక్తిని జ్ఞానమనే యజ్ఞంతో పోల్చి వైరాగ్య భావపూరితంగా అత్యంత మనోహరంగా, అలంకారిక శైలీవిన్యాసంతో ఆలపించాడు అన్నమాచార్యుడు-

"జ్ఞానయజ్ఞ మీగతి మోక్షసాధనము
నానార్థములు నిన్నేనడపె మాగురుడు ॥పల్లవి॥

అలరి దేహమనేటి యాగశాలలోన
బలువై యజ్ఞానపు పశువుబంధించి
కలసి వైరాగ్యపుకత్తులఁ గోసికోసి
వెలయ జ్ఞానాగ్నిలో వేలిచె మాగురుడు ॥జ్ఞాన॥

మొక్కుచు వైష్ణవులనే మునిసభ గూడబెట్టి
చొక్కుచు శ్రీపాదతీర్థ సోమపానము నించి
చక్కఁగా సంకీర్తన సామగానము చేసి
యిక్కువతో యజ్ఞము సేయించెఁబో మాగురుఁడు ॥జ్ఞాన॥

తదియ్య గురుప్రసాదపు పురోడాశమిచ్చి
కొదదీర ద్వయమను కుండలంబులు వెట్టి
యెదలో శ్రీవేంకటేశు నిటు ప్రత్యక్షము చేసె
యిదివో స్వరూపదీక్ష యిచ్చెను మాగురుడు ॥జ్ఞాన॥"

(అధ్యా సం 1-148)

అందుకే ఈ సిద్ధాంతాన్ని వివరించా డీ సంకీర్తనల్లో-

"దేహము దానస్థిరమట దేహి చిరంతనుఁడౌనట
దేహపు మోహపు సేఁతలు తీరుట లెన్నడొకో"

(అధ్యా స 1-136)

"ఓహో దేందేం వొగి బ్రహ్మమిదియని
సాహసమున శ్రుతివాకెడిని ॥పల్లవి॥

పరమును నపరముఁ బ్రకృతియు ననఁగా
వెరవు దెలియుటే వివేకము
పరము దేవుఁడును, అపరము జీవుఁడు,
తిరమైన ప్రకృతియె దేహము ॥ఓహో॥

జ్ఞానము జ్ఞేయము జ్ఞానగమ్యమును
పూని తెలియుటే యోగము
జ్ఞానము దేహాత్మ, జ్ఞేయము పరమాత్మ,
జ్ఞానగమ్యమే సాధించు మనసు ॥ఓహో॥

క్షరము నక్షరమును సాక్షి పురుషుఁడని
నరవిఁ దెలియుటే సాత్వికము
క్షరము ప్రపంచ, మక్షరము కూటస్థుఁడు,
సిరి పురుషోత్తముఁడే శ్రీ వేంకటేశుఁడు ॥ఓహో॥"

(అధ్యా సం 1-396)

దీన్ని మరింతగా సుస్పష్టం చేశాడు అన్నమాచార్యులు-

"దేహినిత్యుఁడు దేహము లనిత్యాలు
యీహల నా మనసా యిది మరువకుమీ ॥పల్లవి॥

గుదిఁ బాతచీరమాని కొత్త చీరఁగట్టినట్టు
ముదిమేను మాని దేహమొగిఁ గొత్తమేను మోచు
ఆదనఁ జంపఁగలేవు ఆయుధము లితని
గదిసి యగ్నియు నీరు గాలిఁ జంపఁగ లేవు ॥దేహి॥

ఈతఁడు నరకు వడఁ డీతఁడగ్నిఁ గాలఁడు
యీతఁడు నీటమునుగఁ డీతఁడు గాలిఁబోడు
చేతనుఁడై సర్వగతుండౌ చెరియించ దేమిటను
యీతల ననాది యీ తఁడిరవు గదలఁడు ॥దేహి॥"

(అధ్యా సం 7-185)

ఇది భగవద్గీతలోని శ్రీకృష్ణుని వాక్యాల్ని యథా
తథంగా నిరూపిస్తుంది "వాసాంసి జీర్ణాని
నానుశోచితు మర్హసి" (2 22-24)

అందుకే ఆ భగవంతుని భజించడం ఆ విధానాన్ని అన్నమాచార్యుడు అన్ని సంకీర్తనల్లోను ఆడిపాడి తరించాడు. ఉదాహరణకు

"పాడేము నేము పరమాత్మ నిన్నును
వేడుక ముప్పదిరెండువేళల రాగాలను ॥పల్లవి॥

తనువే వాళవు తలయే దండెకాయ
ఘనమైన వూర్పులు రెండుకట్టిన తాళ్ళు
మనసే నీ బద్దితాడు మరి గుణాలే జీవాళి
మొనసి పుట్టుగే మూలమైన కరడి ॥పాదేము॥"

(అధ్యా సం 9–178)

"నిత్యపూజ లివివో నేరిచిన నోహో
ప్రత్యక్షమైనట్టి పరమాత్మునికి ॥పల్లవి॥

తనువే గుడియట తలయే శిఖరమట
పెనుహృదయమే హరిపీఠమటా
కనుగొన చూపులె ఘనదీపములట
తనలోపలి యంతర్యామికిని ॥నిత్య॥"

(అధ్యా సం 6-82)

"గుఱ్ఱాలఁగట్టని తేరు కొంక కెంద్రైనాఁ బారీ
విట్టిపీఁగుచుఁ దీసిని వేడుకతో జీవుఁడు ॥పల్లవి॥

సరిపిఱుఁదే రెండు జంట బండికండ్లు
సరవితోఁ బాదాలు బాఁపు నొగలు
గరిమఁ జూపులు రెండు గట్టిన పగ్గములు
దొరయై దేహరథము దోలీఁబో జీవుఁడు"

(అధ్యా. సం 6-152)

శరీరాన్ని వీణగా, గుడిగా, రథంగా ఊహించి తదుచితరీతిని భగవంతుని మహి మాన్వితమూ, శాశ్వతమూ అయిన గుణాన్ని ఆడిపాడుకొన్నాడు అనేకవిధాల అన్నమా చార్యులు

అన్నమాచార్యుల ఆధ్యాత్మిక ప్రతిపత్తికి ఎన్నైనా ఉదాహరణలివ్వవచ్చు. మచ్చుకు ఒకటి రెండు సంకీర్తనల్ని సమాలోచిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది.

"పోయఁగాలం బడవికిఁగాయు వెన్నెల కరణిని
శ్రీయుతుఁ దలఁచుఁడీ నరులు మాయఁబడి చెడక ॥పల్లవి॥

చిత్తము చేకూరుచుకొని చిత్తైకాగ్రతను
చిత్తజగురుని(దలం(చుం(డీ చిత్తజు(బొరసీక ॥పోయ॥

బూరుగు మాకున(జెందిన కీరము చందమున
ఆరయ నిష్ఫలమగు మరియన్యుల(జేరినను ॥పోయ॥

కూరిమి మా తిరువేంకటగిరి గురు శ్రీపాదములు
చేరినవారికి భవములు చెందవెపుడు నటుగాన ॥పోయ॥"

(అధ్యా సం 1-194)

ఇలాగే మరో ఉదాహరణ

"పోరాకపోయి తలం(పుననున్న దైవంబు(
జేరనొల్లక పరుల(జేర(దిరిగెదము ॥పల్లవి॥

వడి(బారు పెనుమృగము వలలోపల(దగులు
వడివెడల గతిలేక పడ(కు చున్నట్లు
చెడని కర్మములలో(జిక్కి భవముల బాధ(
బడియెదము గాక యేపనికి(దిరిగెదము ॥పోరా॥

నీరులోపలి మీను నిగిడి యామిషముకై
కోరి గాలము మ్రింగి కూల(బడినట్లు
జారిపోయిననేల సంసారసౌఖ్యవి-
కారంపు మోహముల(గట్టువడియెదము ॥పోరా॥

శ్రీవేంకటేశు నాశ్రితలోకరక్షకుని
భావింప దేవతాపతియైనవాని
సేవించు భావంబు చిత్త మొద(బడక నే-
మీవలావలి పనుల నిట్ల(దిరిగెదము ॥పోరా॥

(అధ్యా సం 1-331)

ఇలాగా అన్నమాచార్యులు తన జీవితమంతా ఆధ్యాత్మికచింతనతో భగవంతుడైన శ్రీ వేంకటేశ్వరునికే మీదు కట్టిన మహాభక్తాగ్రేసరుడు,

3. 2 నీతి

అన్నమాచార్యులు తన సంకీర్తనలన్నిటా భక్తి ప్రపత్తుల్ని, ఆధ్యాత్మికతతో ప్రధానంగా ప్రతిపాదించినా, సందర్భోచితంగా నీత్యుపదేశం చేయడంలో ఎంతో ప్రాముఖ్యం వహించినట్లు విదితమవుతుంది ఆతని పదరచనలో, భాషలో, భావంలో ప్రముఖంగా ప్రజాకవి కనుకనే ప్రజాశ్రేయస్సు నుద్దేశించి నీతి ప్రతిపాదక సంకీర్తనలు ఆడిపాడినట్లు తెలుస్తుంది

మనుజుడు ద్వంద్వాతీతుడై ఉండాలన్న దీ పదంలో వ్యక్తీకరించాడు అన్నమాచార్యులు. భగవంతుడే ప్రధానుడని భావం

"ఎండగాని నీడగాని యేమైనఁగాని
కొండలరాయఁడే మాకుల దైవము" (ఆధ్యా సం 1-214)

నీత్యుపదేశానికి పరాకాష్ఠ ఈ సంకీర్తన. నరుడెంత చదివినా, ఎంతవిన్నా, పాప పంకిలంలో పడిపోక నచ్చేల సంఁన్నుడైతే ఉన్నతుడవుతాడంటాడు అన్నమాచార్యులు

"ఎంత చదివిననేమి వినిన తన
చింతయేలమాను సిరులేల కలుగు ||పల్లవి||

ఇతర దూషణములు యెడసినఁగాక
అతికాముకుఁడుగాని యప్పుడుగాక
మతిచంచలము గొంతమానినఁగాక
గతియేల కలుగు దుర్గతులేల మాను ||ఎంత||

పరధనముల యాస పాసినఁగాక
అరిది నిందలు లేనియప్పుడు గాక
విరసవర్తనము విడిచినఁగాక
పరమేల కలుగు నాపదలేల మాను ||ఎంత||

వేంకటపతి నాత్మ వెతకినఁగాక
కింక మనసునఁ దొలఁగినగాక
బొంకుమాట లెడసి పోయినఁ గాక
శంక యాల మాను జయమేల గలుగు ||ఎంత||

(ఆధ్యా సం 1-62)

కులం ప్రధానంగాదు గుణం ముఖ్యమని వేమన లాగానే మిక్కిలి చక్కగా వివరించాడు అన్నమాచార్యులు

"ఎక్కువ కులజుఁడైన హీనకులజుఁడైన
నిక్కమెరిగిన మహానిత్యుఁడే ఘనుఁడు ||పల్లవి||

వేదములు చదివియును విముఖుడై హరిభక్తి
యాదరించని సోమయాజికంటె
యేదియులేని కులహీనుఁడైనను విష్ణు–
పాదములు సేవించు భక్తుడే ఘనుఁడు ||ఎక్కువ||

పరమమగు వేదాంత పఠన దొరకియు సదా
హరిభక్తి లేని సన్యాసి కంటె
సరవిమాలిన యంత్య జాతికులజుఁడైన -
నరసి విష్ణుని వెదకు నాతఁడే ఘనుఁడు ||ఎక్కువ||

వినియుఁజదివియును శ్రీ విభుని దాసుఁడుగాక
తనువు వేఁపుచునుండు తపసికంటె
యెనలేని శ్రీవేంకటేశు ప్రసాదాన్న -
మనుభవించిన యాతఁడప్పుడే ఘనుఁడు ||ఎక్కువ||

(అధ్యా నం 1-318)

"ఏకులజుఁడేమి ఎవ్వడైననేమి
ఆకడ నాతఁడె హరినెరిగిన వాఁడు" (అధ్యా నం 1-292)

వీటన్నిటా శ్రీ కృష్ణ దేవరాయల ఆముక్త మాల్యదలోని మాలదాసరి గుర్తుకు వస్తాడు

పరులను కొలుచుట కంటే, ఇతరులను యాచించుట కంటే హైన్యమూ, దైన్యమూ లేదంటాడు అన్నమాచార్యులు

"ఛీఛీ నరులదేఁటి జీవనము
కాచుక శ్రీహరి నీవే కరుణింతుగాక ||పల్లవి||

అడవిలో మృగ జాతియైనఁ గావచ్చుఁ గాక
వడి నితరులఁ గొలువఁగ వచ్చునా
పుడివోని పక్షియై వుండనైనా వచ్చుఁగాక
విడువ కెవ్వరినైనా వేడ వచ్చునా ॥చీచీ॥
(అధ్యా సం 1-397)

పిపీలికాది బ్రహ్మాండ పర్యంతమూ సర్వమూ బ్రహ్మామయమని వివరించాడు అన్నమాచార్యులు తద్వారా సర్వసమానత్వాన్ని స్పష్టం చేస్తున్నాడు. భగవంతుని సృష్టిలో హెచ్చు తక్కువలు లేవు ఉంటే, అవి మనం కల్పించుకొన్నవి మాత్రమే

"తందనాన ఆహి తందనాన పురె
తందనాన భళా తందనాన ॥పల్లవి॥

బ్రహ్మ మొకటె పరబ్రహ్మ మొకటె పర
బ్రహ్మ మొకటే పరబ్రహ్మ మొకటె ॥తంద॥

కందువగు హీనాధికము లిందులేవు
అందరికి శ్రీహరే అంతరాత్మ
ఇందులో జంతు కులమంతా నొకటే
అందరికి శ్రీహరె అంతరాత్మ ॥తంద॥

నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే
అండనే బంటు నిద్రదియు నొకటే
మెండైన బ్రాహ్మణుఁడు మెట్టు భుమియొకటే
చండాలుఁడుండేటి సరి భూమి యొకటే ॥తంద॥
(అధ్యా సం 2-385)

కనుకనే అజ్ఞానంలో మునిగి, ఇతరుల కార్యమంతా తమదేనని భావించే వెఱ్ఱివారిని హెచ్చరిస్తున్నాడు అన్నమాచార్యులు బహుశః ఇది వ్యక్తిగతమైన అనుభవమనిపిస్తుంది సోమరిపోతులు కావద్దంటాడు ఆ మహనీయుడు

"వెఱ్ఱులాల మీకు వేడుక గలితేను
అఱ్ఱువంచి తడుకల్లంగ రాదా ॥పల్లవి॥

ముడిచి వేసిన పువ్వు ముడువ యోగ్యము గాదు
కుడిచి వేసిన పుల్లె కుడువఁగాఁ గాదు
బడినొకరు చెప్పినఁ బ్రతి చెప్పఁబోతేను
అడరి శ్రీహరి కది అరుహము గాదు ॥వెట్టి॥

ఉమిసిన తమ్మలో నొక కొంత కప్రము
సమకూర్చి చవిగొని చప్పరించనేల
అమరఁగ ఛాయాపహారము చేసుక
తమ మాట గూర్చితే దైవము నగఁడా ॥వెట్టి॥

నేతి బీరకాయ నేయి అందులేదు
రాతిసీరునికి బీరము ఇంచుకా లేదు
పూత బూరుగుపండు కడుపులోన దూది
యేతుల నుడుగులు యెక్కునా హరికి ॥వెట్టి॥

యెన్నఁగ శ్రీవేంకటేసుఁదాళ్ళ పాక
అన్నమాచార్యులు అఖిల దిక్కులు మెచ్చ -
నున్నతితోఁ బాడి రొకఁడెవ్వఁడో తాను
నన్న నొరసునట నమ్మతా హరికి ॥వెట్టి॥

(అధ్యా. సం 2-494)

ఇలాగా నీత్యుపదేశం చేయడమేగాదు ఆత్మ పరిశీలన అన్నమాచార్యులలో బహువిశిష్టంగా విదితమవుతుంది ఇది కేవలం ఆయన ఆత్మ పరిశీలనమే గాదు అందరికీ ఇది వారి వారి ఆత్మ పరిశీలనమే

"ఇట్టి నా వెట్టితనము లేమని చెప్పుకొందును
నెట్టన నిందుకు నగి నీవే దయఁజూడవే ॥పల్లవి॥

పాటించి నాలో నుండి పలకింతువు నీవు
మాటలాడ నేరుతునంటా మరి నే నహంకరింతును
నీటున లోకము లెల్లా నీవే యేలుచుండఁగాను
గాఁటాన దొరనంటా గర్వింతు నేను ||ఇట్టి||

నెమ్మదిఁ బ్రజలనెల్లా నివే పుట్టించఁగాను
కమ్మి నేనే బిడ్డలఁ గంటినంటా సంతసింతును
వమ్మతి నీవే సర్వసంపదలు నొసఁగఁ గాను
యిమ్ముల గడించుకొంటి నివి నేనంటా నెంతు ||ఇట్టి||

మన్నించి యిహపరాలు మరి నీవే యియ్యఁగాను
యెన్నుకొందు నా తపోమహిమ యిదీ యనుచును
వున్నతి శ్రీవేంకటేశ నన్ను నేమి చూచేవు
అన్నిటా నాయాచార్యుని విన్నపమే వినవే ||ఇట్టి||

(అధ్యా సం 2–304)

ఇంకా ఆత్మ పరిశీలన చేసుకోవడంలో పరాంకోటి అయిన సంకీర్తన అన్నమాచార్యుని జ్ఞానధన్యుని గావించినది

"చదివితిఁ దొల్లి కొంత చదివేనింకాఁ గొంత
యెదిరి నన్నెఱఁగను యెంతైన నయ్యో ||పల్లవి||

వొరుల దూషింతుఁగాని వొకమారైన నా
దురిత కర్మములను దూషించను
పరుల నవ్వుదుఁ గాని పలుయోనికూపముల
నరకపు నా మేను నవ్వుకోను ||చది||

లోకులఁ గోపింతుఁ గాని లోని కామాదులనెటి
కాకరి శత్రువుల మీఁదఁ గడుఁ గోపించ
ఆకడ బుద్ధులు చెప్పే అన్యుల బోధింతుఁగాని
తేకువ నాలోని హరిఁ దెలుసుకోలేను ||చది||

యితరుల దుర్గుణము లెంచి, యెంచి రోతుగాని
మతిలో నాయాసలు మానలేను
గతిగా శ్రీవేంకటేశుఁగని బ్రదికితిఁగాని
తతి నిన్నాళ్ళ దాఁకా దలపోయలేను ॥చదివి॥

(అధ్యా సం 10–74)

ఇలాగా ఆత్మ పరిశీలనతో సముచిత రీతిని నీత్యుపదేశం గావించిన ఉత్తమ దేశికుడు అన్నమాచార్యులు

3.3 వైరాగ్యం

ఆధ్యాత్మిక చింతనాపరుడై, చక్కటి నీత్యుపదేశం గావించిన అన్నమాచార్యులు అత్యంత సముచితరీతిని వైరాగ్య నిరూపణగావించడం గమనించదగ్గ అంశం

తనముట్టూఉండి, తన నంటిఉన్న సమస్తమూ తనకుపకరించేదిగాదనీ, వయసు, వయసుతోపాటు కాలమూ గతించిపోతున్నాయంటూ మిక్కిలి వగచెంది, దిగులుపడిన రీతినీ పదంలో అభివ్యక్తీకరించాడు-

"అయ్యో పోయఁ బ్రాయముఁ గాలము
ముయ్యంచు మనసుననే మోహమతినైతి ॥పల్లవి॥

చుట్టంబులా తనకు సుతులుఁ గాంతలుఁజెలులు
వట్టి యాసలఁ బెట్టు వారేకాక
నెట్టుకొని వీరు గడు నిజమనుచు హరినాత్మఁ
బెట్టనెరక వృథా పిరివీకులైతి ॥అయ్యో॥

తగుబంధులా తనకుఁదల్లులునుఁ దండ్రులును
వగలఁ బెట్టుచుఁ దిరుగువారేకాక
మిగుల వీరలపొందు మేలనుచు హరినాత్మఁ
దగిలించరేక చింతాపరుఁడనైతి ॥అయ్యో॥

అంత హితులా తనకు నన్నలును దమ్ములును
వంతువాసికి బెనుగువారేకాక
అంతరాత్ముడు శ్రీవేంకటాద్రీశుఁ గొలువ కిటు
సంతకూటముల యలజడికి లోనైతి ॥అయ్యో॥

(అధ్యా సం 1-179)

ఇందులో లోకన్యాయాన్ని, తీరుతెన్నుల్ని వ్యక్తంచేసి భగద్భక్తిపరుడై విరాగి కావడమే ముఖ్యమంటాడు ఇలాగే సమస్త ప్రజానీకానికి తానెరిగిన వైరాగ్యాన్ని నిరూపిస్తున్నాడు. వైరాగ్య మార్గాన్ని చూపిస్తున్నాడు-

"కొండో నుయ్యో కుమతులాల
తుండుముండు తట్టుముట్టు తాఁకైనఁగనుఁడీ ॥పల్లవి॥

కాకివోటు జముచేత కందుకుందు మరుచేత
మాకా పనిగాదు మనుజులాల
పోకుమని యాఁపరాదు పొమ్మని చెప్పఁగరాదు
మీకుమీకే చూచుకొండు మీరేకనుఁడు ॥కొండో॥

గాములిల్లు పుట్టమీదీ కప్పతోలు పైకప్పు
నేమా యెఱఁగము నిపుణులాల
పాము నోరికడి మీప్రాణపుటూరుపు గాలి
జాము జాము మేలుఁగీడు చక్కఁజేయఁగనుఁడు ॥కొండో॥

రచ్చమాని చింతకింద రాఁపులకూటమి పొందు
ముచ్చోచిచ్చో మూఢులాల
యెచ్చరికతోడ వేంకటేశుదాసులఁ గూడి
పచ్చిగచ్చు మేనితోడ భయమెల్లఁ బాయుఁడు ॥కొండో॥"

(అధ్యా సం. 1-160)

బ్రదుకాలన్న మమకారమెంతో బ్రదుకులోని కడగండ్లని గాంచినాక ఆబ్రదుకు పై నెంత రోత గలదో విస్పష్టం చేశాడు అన్నమాచార్యులు ,

"ఎనుపోతుతో నెద్దు నేరుగట్టిన యట్లు
మెనసి ముందర సాగదేఁటి బ్రదుకు ॥పల్లవి॥

కడలేని యాసచే కరఁగి కరఁగి చిత్త-
మెడమ వంకకు వచ్చె నేఁటి బ్రదుకు
పొడవైన సమతతోఁ బొదలఁ బొదల మాన-
మిడుమపాట్లఁ బడెనేఁటి బ్రదుకు ॥ఎను॥

తెగదెంపులేని భ్రాంతికిఁజిక్కి యాచార-
మెగసి గొందులు దూరె నేఁటి బ్రదుకు
వగఁగొన్న మోహతాపము వేరుగ విజ్ఞాన-
మిగురువెట్టక మానె నేఁటిబ్రదుకు ॥ఎను॥

భావింప రోఁత లోఁబడి పొరలెడి సౌఖ్య-
మేవగింపఁడు జీవుఁడేటి బ్రదుకు
శ్రీవేంకటేశుపై చిత్త మొక్కపెకాని
యేవంక సుఖము లే దేఁటిబ్రదుకు ॥ఎను॥"

(అధ్యా సం. 1-156)

"ఏదితుద దీనికేది మొదలు
పాడుకోను హరిమాయఁ బరగు జీవునికి ॥పల్లవి॥

(అధ్యా సం. 1-102)

"ఏమి గలదిందు నెంతగాలంబైన
పామరపుభోగ మాపద వంటిదరయ ॥పల్లవి॥"

(అధ్యా. సం 1-112)

అంతశ్శత్రువులైన అరిషడ్వర్గాలు మనపై అధికారం వహించి వశపరచు కొంటాయి వాటిని జయించడానికి మార్గం భగవన్నామస్మరణమూ, శరణమూను, తద్వారా భగవంతుడు మనల్నికాపాడి వాటిపై అధికారాన్ని కల్పిస్తాడని అలంకారిక రీతిలో మధురమంజులంగా వివరించాడు అన్నమాచార్యులు

"కాయమనే వూరికిఁ గంతలు తొమ్మిదియాయ
పాయక తిరిగాదేరు పాపపు తలారులు ॥పల్లవి॥

కాముఁడనియెడిరాజు గద్దె మీఁద నుండఁగాను
దీముగోపపు ప్రధాని దిక్కులేలీని
కోమలపు జ్ఞానమెల్లాఁ గొల్లఁబోయ నాడనాడ
గామిడులై రింద్రియపుఁగాఁపు లెల్లా నిదివో ॥కాయ॥

చిత్తమనే దళవాయి చింతలనే పౌఁజు వెట్టె
యిత్తల విషయములు యెన్నికిచ్చిరి
తుత్తుములై కోరికెల దొంగెము దేఁగఁగఁ జొచ్చె
జొత్తుల వెరగుపడి చూచీఁ బుట్టుగులు ॥కాయ॥

బలు సంసారమనేటి భండారము ఘనమాయ
కలదీగి జవ్వనపు కైజీతము
యిలలో శ్రీవేంకటేశుఁడింతలో జీవుఁడనేటి
బలుపుని రాజుఁజేసి పాలించె నన్నును ॥కాయ॥
(అధ్యా సం 1-488)

సాంసారికబంధం మిక్కిలి చెడ్డదనీ, ఆబంధవిముక్తి కలిగించుమనీ కోరు కొంటాడు అన్నమాచార్యులు ఎంతో ఇందులో వైరాగ్యముంది

"పాయపు మదముల బంధమా మము
జీయని యిఁకఁ గృపసేయఁ గదో ॥పల్లవి॥

ధనధాన్యములై తనులంపటమై
పనిగొంటివి ననుబంధమా
దినదినంబు నను తీదీపులఁ బెను
గనివైతివి యిఁకఁ గావఁగదో ॥పాయ॥
సతులై సుతులై చలమై కులమై
పతివైతివి వోబంధమా
రతిఁ బెరరేఁపుల రంతుల యేపుల

గతిమాలితి వికc గాపcగదో ||పాయ||
పంచైపాcదై బలుసంపదలై
బంటుగ సేలితి బంధమా
కంటిమిదివో వేంకటగిరిపై మా
వెంటరాక తెగి విడువcగదో ||పాయ||"

(అధ్యా సం 1-238)

భవబంధాలను తెంచుకొని ముక్తికాంతాబంధంలోకి వెళ్ళాలన్న విషయాన్ని వ్యవసాయంతో పోల్చి మనోజ్ఞంగా వైరాగ్యభావాన్ని వివరించాడు అన్నమాచార్యులు

"పంటల భాగ్యులు వీరా బహువ్యవసాయులు
అంటిముట్టి యిట్లc గాపాడుదురు ఘనులు ||పల్లవి||
పొత్తుల పాపమనేటి పోడునఱికివేసి
చిత్తమని యెడు చేను చేనుగా దున్ని
మత్తిలి శాంతమనే మంచి వానపదనున
విత్తుదురు హరిభక్తి వివేకులు ||పంటల||
కామ క్రోధాదులనే కలుపు దవ్వివేసి
వేమరు వైరాగ్యమనే వెలుcగు వెట్టి
దోమటి నాచార విధుల యెరువులు వేసి
పాముమన్నారు జ్ఞానపుc బైరుద్యోగజనులు ||పంటల||
యెందు చూచిన శ్రీ వేంకటేశుcడున్నాcడనియెడి
అందిన చేని పంట లనుభవించి
సందడించి తమవంటి శరణాగతులుc దాము
గొంది నిముడుకొందురు గురుకృప జనులు ||పంటల||

(అధ్యా సం. 9-70)

మానవ జీవితమే ఒక నాటకమని అత్యంత సహజరీతిని వివరించాడు అన్నమాచార్యులు

"ఇన్నియుc జదువనేల యింతా వెదకనేల
కన్ను దెరచుటొకటి కను మూయుటొకటి" ||పల్లవి||

(అధ్యా సం. 10-64)

"నానాటి బదుకు నాటకము
కానక కన్నది కైవల్యము ॥పల్లవి॥

పుట్టుటయు నిజము పోవుటయు నిజము
నట్ట నడిమి పని నాటకము
యెట్టనెదుటఁ గల దీ ప్రపంచమును
కట్టఁగడపటిది కైవల్యము ॥నానాటి॥

కుడిచే దన్నము కోక చుట్టెడిది
నడుమంత్రపు పని నాటకము
వొడిఁ గట్టుకొనిన వుభయ కర్మములు
గడి దాఁటినపుడె కైవల్యము ॥నానాటి॥

తెగదు పాపమును తీరదు పుణ్యము
నగి నగి కాలము నాటకము
యెగువనె శ్రీవేంకటేశ్వరుఁ డేలిక
గగనము మీదిది కైవల్యము ॥నానాటి॥

(అధ్యా సం 9–287)

అందుకే భవబంధవిముక్తికి మూలం సర్వథా, సర్వదా హరినామ స్మరణమే దిక్కని సిద్ధాంతీకరించాడు అన్నమాచార్యులు

"ఆఁకటి వేళల నలపైన వేళలను
తేఁకువ హరినామమే దిక్కు మఱిలేదు ॥పల్లవి॥

కొఱమాలి ఉన్నవేళ కులము చెడినవేళ
చెఱవడి వొరులచేఁ జిక్కినవేళ
వొఱపైన హరినామ మొక్కటే గతిగాక
మఱచి తప్పిననైన మఱిలేదు తెరఁగు ॥ఆఁకటి॥

ఆపద వచ్చిన వేళ యారడిఁ బడినవేళ
పాపపు వేళల భయపడిన వేళ
వోపినంత హరినామ మొక్కటే గతిగాక
మాపుఁ దాఁకాఁ బొరలిన మరిలేదు తెఱఁగు ॥ఆఁకటి॥

(అధ్యా సం 1-158)

ఈ విధంగా వైరాగ్య నిరూపణం తన సంకీర్తనల్లో పలురీతులుగా పదే పదే చెప్పి జీవన్ముక్తుడు కావడానికి మార్గోపదేశం చేశాడు మానవులకు అన్నమాచార్యులు

ఇంతేగాక సంసారంపై ఎంత విరక్తుడో ఈ సంకీర్తనలో వ్యక్తీకరించాడు ఆచార్యులు ,

"నడిఁ బెట్టెఁ గటకటా సంసారము చూడు
జలధి లోపలి యీఁత సంసారము ॥పల్లవి॥

జమునోరిలో బ్రదుకు సంసారము చూడ
చమురు దీసిన దివ్వె సంసారము
సమయించఁ బెనుదెవులు సంసారము చూడ
సమరంబులో మనికి సంసారము ॥నడి॥

సందిగట్టిన తాడు సంసారము చూడ
సందికంతలతోన సంసారము
చందురుని జీవనము సంసారము చూడ
చంద మేవలె నుండు సంసారము ॥నడి॥

చలువలోపలి వేఁడి సంసారము చూడ
జలపూఁతబంగారు సంసారము
యిలలోనఁ దిరువేంకటేశ నీ దాసులకు
చలువలకుఁ గడుఁ జలువ సంసారము ॥నడి॥

(అధ్యా సం. 1-199)

ఈ విధంగా అన్నమాచార్యునిలో ప్రవృత్తి భోగాలపై ఎంత ఆసక్తి ఉండేదో నివృత్తి భోగాలపై సైతం అంతకంటే అధికమని స్పష్టమవుతుంది అంటే ఎంతగా భగవత్పరమైన శృంగారాది విషయాలను వర్ణించి తరించాడో ఐహిక సుఖ విముఖత్వాన్ని సైతం అంతకంటే ఎక్కువగానే ఆధ్యాత్మిక, నీతి, వైరాగ్యనిరూపణ మూలంగా అన్నమాచార్యులు అభివ్యక్తీకరించాడు ఈ ప్రవృత్తి, నివృత్తిభోగాలను గూర్చి రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు వివరించిన తీరు గమనించదగ్గది "భోగములు ప్రవృత్తి భోగములని, నివృత్తి భోగములని రెండు విధములుగా విభజింపవచ్చును ఎందుకనఁగా ప్రవృత్తి మార్గమునందుండి ప్రాపంచికములగు గృహ

శయ్యాది భోగముల ననుభవించుట యందెంత యానందము గలదో యంతే - మరియు నంతకన్న నెక్కువయే - నివృత్తి మార్గమునకు జేరిన భక్తి, త్యాగము, వైరాగ్యము, శాంతి - మొదలగువాని ననుభవించు నప్పుడును గలదు ఆనందమను నది మనోధర్మముగాని వస్తుధర్మముగాదు ఏ కారణముచేతఁగాని దేనియందు మనస్సు దృఢముగా లగ్నమగునో దానిననుభవించునప్పుడు మనకు నిరతిశయానందము గలుగును. అట్టి యానందమును సాధింపఁ బ్రయత్నించుటయే రసికత్వమునకు లక్షణము"[2] పై వింగడింపులో గల రహస్యం అన్నమాచార్యులకు వర్తిస్తుంది ఆయన సన్యాసి గాదు. పెద్ద సంసారి సంసారి అయిఉండి సంసారంపై రోయుడమంటే అన్నమాచార్యుల శృంగార, అధ్యాత్మ సంకీర్తనలలోని విశిష్టత విదితమవుతుంది అందులో ప్రవృత్తి భోగాలపై నెంతటి ప్రత్యయమో అంతకంటే ఎక్కువగా నివృత్తి భోగాల పై ఆసక్తి గల పరమయోగీశ్వరుడు ఇందుకు తన గురించే వ్యక్తీకరించినా సంకుసాల నృసింహకవి పద్యం అన్నమాచార్యులకు సైతం సమంగా సమన్వయిస్తుంది అయితే శృంగారపరంగా గాదు కాని వైరాగ్యపరంగా సంవదిస్తుంది

"యతివిటుఁడు గాక వోపు పెట్లస్మదీయ
కావ్య శృంగార వర్ణనా కర్ణనమున
విటుఁడు యతిగాక వోరాదు వెస మదీయ
కావ్య వైరాగ్య వర్ణనాకర్ణనమున"[3]

నృసింహకవి కేవలం ఇతర సంబంధి విషయాలచే చెప్పాడని భావించినా, అన్నమాచార్యులు మాత్రం ప్రతిపదంలోను పైవిషయాలను త్రికరణశుద్ధిగా నిరూపించుకొన్నాడని విశ్వసించడమే సముచితం

సూ చి క లు

1 i) Dr. P. Nagaraja Rao — Sri Madhva's Dvaita Philosophy pp 34-38

ii) వెంపటి కుటుంబశాస్త్రి — అద్వైత సిద్ధాంతము పు 53-55

iii) డా॥ కె వి రామకృష్ణమాచార్యులు — విశిష్టాద్వైతము పు 55-59

iv) డా॥ కె కృష్ణమూర్తి — త్రిమతాచార్యులు-తత్వ-ప్రభావ-పు. 25-29

Golden Jubilee Celebrations Souvenir - Tirumala Tirupati Devasthanams - 1933 - 1983 - April 22-24, 1984

v) Dr. K C. Varadachari — Sri Ramanuja's Theory of Knowledge - A study - pp 125-130

vi) వి సీతారామయ్య — శ్రీ పురందరదాసరు . పు 44-49

vii) గౌరిపెద్ది రామసుబ్బశర్మ — పీఠిక - అధ్యాత్మసంకీర్తనలు - ౧ సంపుటము పు 21-26

2 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి — రాయలనాటి రసికత సారస్వతాలోకము పు 3

3 నృసింహకవి, సంకుసాల — కవికర్ణ రసాయనము - అవతారిక - పు 22

4.0 సంగీతాభినయాలు-అన్నమాచార్యులు

ఇతఃపూర్వం మనం అన్నమాచార్యుల పదకవితను వివిధ దృక్కోణాలనుంచి పరిశీలించాము అయితే అంతటితో పరిపూర్ణంగా అస్వాదించినట్లు కాదు అన్నమాచార్యుల సంగీతాభినయాల గూర్చి తెలుసుకొంటేనే సంపూర్ణత అన్నమాచార్యులకు "పదకవితాపితామహుడనీ, సంకీర్తనాచార్యుడనీ" బిరుదులున్న విషయం మనం గుర్తించాము ఆయన మహావాగ్గేయకారుడు. తెలుగులో ప్రప్రథమ వాగ్గేయకారుడన్న విషయమూ మనం గమనించాము ఆ మహాభక్తి రక్తి సంపూరితుడైన అన్నమాచార్యుల సంకీర్తనల్లో అభివ్యక్తీకరించిన సంగీతాభినయాల స్థూల పరిశీలన మవసరం ఎంతైనా ఉంది. అది ఈ పరిశీలనాత్మకాధ్యయనానికి అతిముఖ్యం వాగ్గేయాలకి సమానాదరణని కూర్చి అలవోకగా సంకీర్తనలల్లిన మహనీయుడు అన్నమాచార్యులు. ఆమహాత్ముని, ఆ మహావాగ్గేయకారుని సంగీతాభినయాల్ని - పెద్దలు ఉట్టంకించిన వాటిని - పరిశీలిస్తే ఇది పరిపూర్ణం కాగలదు నంగీతాభినయాల నెరిగిన వాణ్ణికాను నేను తజ్ఞులు చెప్పిన వాటిని వివరించడమే నెను చేసే యత్నం ఇది జిజ్ఞాసువుల కుపకరించగలదు

4 1 సంగీతం .

'గీతం వాద్యం తథా నృత్యం సంగీతముచ్యతే" గీతవాద్య నృత్యాలు కలిసినదే సంగీత మంటారు కొందరు కానీ మరికొందరి ప్రకారం "గీత వాద్యోభయం యత్ర సంగీత మితికేచన"—" అంటే గీతవాద్యాల సమ్మేళనమే సంగీతం ధాతు మాతువుల సమ్మేళనం సంగీతం ధాతువు సప్తస్వర సంబంధికాగా, గేయసంబంధి మాతువు వాక్+గేయాలను నిర్మించగలవాడు వాగ్గేయకారుడు. ఈ విషయం పూర్వోక్తం. ఇలాంటి మహా వాగ్గేయకారుడు అన్నమాచార్యులు. సంగీత సాహిత్యాలను సమంగా తెలిసిన మహాజ్ఞాని అన్నమాచార్యులు ఆయన సాహిత్యప్రపంచం శ్రీ వేంకట వల్లభ శృంగారాధ్యాత్మ పరమైనది సంగీత జ్ఞానం అనంతం. అసామాన్యం. అసదృశం అందువల్లనే ముప్పైరెండువేల సంకీర్తనలు రచించాడు; సంకీర్తన లక్షణం సంస్కృతంలో రచించిన సంగీతవేత్త ఇది పూర్వోక్తం ఆయన సంకీర్తనలు వివిధరీతుల ఉన్నవి ప్రసక్తాను ప్రసక్తంగా వివరించడం జరిగింది,

ఆయన సంకీర్తనలలో దేశి సంగీత సంబంధి, జానపద సంగీతధోరణులు ఉన్నాయి ఇంక ఆయన సంగీత జ్ఞానాన్ని కొంత వివరించవలసి ఉంది

4.1.2 సంకీర్తనలలోని సంగీత ప్రశంస

అన్నమాచార్యులు సంగీతాన్ని తన సంకీర్తనల్లో పొందుపరచి తన సంగీత జ్ఞానాన్ని ప్రదర్శించాడు

"బత్తిగలవాడవు పదంతి పాట వింటివి
చిత్తము రంజించి నీకు చెవిబట్టైనా" (శృం సం 25-233)

" సంకీర్తన
లెదయక భాగవతు లెదయక పాడగా" (శృం. సం 24–281)

సంగీతం కిన్నెర వాయిద్యం-వాద్య సహితంగా-గూడ ఉంది

"గిరులెక్కి లకిమమ్మ కిన్నెర వాయించుకొంటా
పరగనీమోము తప్పక చూడగా

యెదురు మేడపై నెక్కి యెలుగెత్తి పాడిపాడి
వుదుటున దామర పూవుల వేయగా' (శృం. సం 25–161)

కిన్నెర, పిల్లనగోవి సహాయంతో పాడిన సంగీతం—

"ఎంత నేర్చెనే యీ మగువా
పంతమె నెరపీ బాయము మీదా ॥పల్లవి॥

చుక్కల పొడవగు సుదతి చన్నుగవ
ఆక్కవ లెగరుచు జరయగను
గక్కన కిన్నెర కాయ గూండ్ల
దొక్కిపట్టి తంత్రులు మీటీని ॥ఎంత॥

గుట్టున నుండక కొప్పు తుమ్మెదల
తెట్టెలు చెదరగ దెరవ యిదె
కట్టెడి గోళ్ళ కత్తుల బోనున
బెట్టుచు ప్రతులే బిగి ఇంచీని ॥ఎంత॥

యిత్తరి శ్రీవేంకటేశ్వరుఁ గూడఁగఁ
గుత్తిక లోపలి కోవిల లా
విత్తరి యధరపుఁ బిల్లఁ గోవిలో
నొత్తి నిలిపి తని వొందించీని ॥ఎంత॥

(శృం. సం 30-63)

పదంలో పాట, రాగమూ రెండింటిని అన్నమాచార్యులు కూర్చిన తీరు అనన్య సామాన్యం. ఆయన సంగీత జ్ఞానానికి తుదిమెట్టు

"రతి నీ పలుకులకు రామనడపులకు
గతిగూడఁ గడమ రాగము సేయు మీ ॥పల్లవి॥

పిల్లఁ గోవిరపములు బెరయించఁగా నదే
గొల్లె తలమట్టెలకుఁ గూడ సుతి
పల్లవపుఁ బదముల పాటలు వాడుచుఁ
గల్లగాదు కడమ రాగము సేయుమీ ॥రతి॥

ముందు నీ సంకిపు రివరపమునకు గోపికలెల్ల
కుందణపు టందెలకుఁ గూడె సుతి
చిందుల రాగములు చిలికించి చిలికించి
కందువులఁ గడమ రాగము సేయుమీ ॥రతి॥

పెనఁగే నీ వూరుపులు పెరుగమ్మె కొంతల
కొన గోరితాఁకులకుఁ గూడె సుతి
చెనకితి విందరిని శ్రీవేంకటేశ్వర
కనుచొక్కి కడమ రాగము సేయమీ ॥రతి॥

(శృం సం 30-114)

ఇలాగా తాను సంగీతాన్ని రాగప్రసక్తిని తన పదాల్లో ప్రదర్శించాడు అన్నమాచార్యులు

4 1 3 అన్నమాచార్యుల రాగాలు .

అన్నమాచార్యులు ముప్పైరెండువేల పదాలు రచించినా మన కీనాడు లభించిన పదాలు పదిహేను వేల వరకు ఉన్నాయి ఈ పదాలకు రాగాలను సూచించిన మొదటి

వాగ్గేయకారుడు అన్నమాచార్యులు అంతకుముందే 'సింహగిరి వచనాలు' పేరుకి వచనాలైనా దైవస్తుతి పూర్వకమై పాడుకోడానికి ఉపకరించే వాటిని రచించిన కృష్ణమాచార్యులు రాగాల ప్రసక్తి చేయలేదు అందుకే అన్నమాచార్యులు అనేకం రచించి పదకవితా పితామహుడు, సంకీర్తనాచార్యుడుగా ప్రసిద్ధికెక్కాడు ఆయన ప్రయోగించిన రాగాలు అమరసింధు, ఆందోళి, ఆబాలి, ఆరభి, ఆహిరి, ఆహిరినాట, కన్నడగౌళ, కన్నడ బంగాళం, కాంబోది, కుంతలవరాళి, కురంజి, కేదారగౌళ, కొండమలహరి, కోకిలపంచమం, కౌశి, గంభీరనాట, గుండక్రియ, గుజ్జరి, గుమ్మకాంబోది, గౌళ, ఘంటారావం, జాలి, చాయ, చెంచులహరి, ఛాయానాట, తెలుగుకాంబోది, తోడి, దన్నాసి, దేవక్రియ, దేవగాంధారి, దెశాక్షి, దేశి, దేసాళం, ద్రావిడభైరవి, ధన్యాసి, నట్టనారాయణి, నాగగాంధారి, నాగవరాళి, నాట, నాదరామక్రియ, నారణి, నారాయణి, నీలాంబరి, పడపంజరం, పాడి, ప్రతాపనాట, పిసాళం, ఫలమంజరి, పూరభి, పూర్వగౌళ, బాలహంస, బౌళి, బౌళిరామక్రియ, భంగాళం, భల్లాటి, భూపాళి, భూపాలం, భైరవి, మంగళకౌశిక, మధ్యమావతి, మనోహరి, మలహరి, మాళవి, మాళవిగౌళ, మాళవశ్రీ, ముఖారి, మురారిపంగ, మేఘరంజని, మేచబౌళి, రామక్రియ, రామగౌళ, రీతిగౌళ, రేవగుప్తి, లలిత, వరాటి, వరాళి, వసంతం, వసంతవరాళి, వేళావళి, శంకరాభరణం, శుద్ధదేశి, శుద్ధవరాళి, శుద్ధవసంతం, శోకవరాళి, శ్రీ, సామంతం, సామరాగం, సామవరాళి, సాళంగం, సాళంగనాట, సావేరి, సింధురామక్రియ, సోమరాగం, సౌరాష్ట్రం, సౌరాష్ట్ర గుజ్జరి, హిందోళం, హిందోళ వసంతం, హిజ్జిజి - ఇంకా కొన్ని పదాలు రాగ నిర్దేశ రహితంగా ఉన్నాయి

ఇందులో కొన్ని రాగాలు అన్నమాచార్యులకు ఆదరపాత్రమైనవని తెలుస్తుంది ఆనాడు ప్రసిద్ధి పొందినా, ఈనాడు వాటికి ప్రచారం లేకుండా పోయింది. కొన్ని ఈనాడూ బతికి బట్టగట్టాయి

4.1.4 తాళప్రసక్తి

అన్నమాచార్యులు తన పదాలకు వాడిన రాగాల పేర్లు మాత్రమే పేర్కొన్నాడుగాని తాళగతిని చెప్పలేదు అతఃపూర్వమే పన్నెండో శతాబ్దిలో వెలసిన జయదేవుడు తన గీతగోవింద సంస్కృత అష్టపదులకు రాగతాళాల్ని పేర్కొన్నాడు మరి అన్నమాచార్యులకి జయదేవుడు తెలియదనడానికి వీల్లేదు జయదేవునితో సమా

నంగా సంస్కృత సంకీర్తన చేసిన వాగ్గేయకారుడు అన్నమాచార్యులు మరి రాగాల్ని పేర్కొన్న అన్నమాచార్యులు తాళగతి నిర్దేశం ఎందుకు చేయలేదన్న విషయానికి పలువురు పలు విధాలుగా సమాధానాలు చెబుతున్నారు

"పద పదానికీ పైని పేర్కొన్న రాగనామం అన్నమాచార్య పదాలకు రాగ ప్రాధాన్యాన్ని సూచిస్తుంది అంతేగాక

> యతులుం బ్రాసములుం బదంబులును మాత్రానీకముల్ సం
> గతులుం గర్గి నిబంధనామ పదమాఖ్యాతార్థ సంయుక్త స
> త్కృతిమై రాళ్ళ(ళుల?) పాకయప్పయగురూక్తిన్ లోక విఖ్యాతమై
> జిత మార్ద్వీక సితా సుధారస రుచస్ఫీతంబునై చెన్నగున్"[1]

అని చెలగే ఈ నిబంధ పదాలలోని నడక, తాళ నిర్ణయమూ బహుశః రసజ్ఞ లోక సుపరిచితాలు కాబట్టి కేవల రాగనామాన్ని అన్నమయ్య పేర్కొని ఉండ వచ్చు రాళ్ళపల్లి వారు ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ 'నిబంధించు రాగతాళములలో ఎందును ఒకటి రెండు చోట్ల తప్ప-తాళము పేర్కొని యుండలేదు ఒట్టి రాగము పేరు మాత్రము సూచింపబడి యున్నది. రాగ తాళములలో రాగము కంటే తాళమే ప్రబల తరమైనది రాగము మార్చినంత సులభముగా, ధారాళముగా పాట తాళ మును మార్చలేము పాటయందలి అక్షరములు ప్రాయిశః తాళగతిని బట్టియే కూర్చబడియుండును'[2] అని పేర్కొన్నాడు దీనిని బట్టి చూసినా అన్నమయ్య ధాతు భాగమునకు ప్రాముఖ్యం ఇవ్వలేదనడం సమంజస మనిపించదు వారే, అయితే అదే పీఠికలో మరోచోట 'మొత్తముమీద తాళ్ళపాక వారి రచనలు అర్థభావ ప్రధాన ములైనవి త్యాగరాజు, దీక్షితుల వారివలె నాదరచనా ప్రధానములుకావు కనుక గాయకులు ఆ దృష్టితో సాధించి పాడిరేని తప్పక నాకర్షింపగలరని చెప్పారు ఈ వాదన కొంతవరకు సమంజసమేగాని, తరచిచూస్తే ధాతుమాతు సమన్వితంగా సాగిన అన్నమయ్య రచనలలో నాద రచనా ప్రాధాన్యానికి ఏ మాత్రం లోపమూలేదని చెప్ప వచ్చు వింత వింతనడకలతో సాగే రచనలలో అక్కడక్కడా మాత్ర లోపాల్నూ, అధిక మాత్ర నియతులతో ఆ వృత్తానికి ఎక్కువ తక్కువలుగా అక్షరాల్ని పేర్చి గాయకునకు 'గానపృపథి' కల్పిస్తూ, పాటలో సంగీతాన్ని ప్రతిష్ఠించిన స్రష్ట అన్నమయ్య ... కనుక నిబంధ పదాలలో గానరచనకు ప్రాధాన్యం ఉండదనే వాదన

పూర్తిగా వాస్తవమైంది కాదని నా అభిప్రాయం' అని వివరించి డా॥ మంగళగిరి ప్రమీలాదేవి పేర్కొని కొన్ని పదాల్లో రాగాల్నిబట్టి తాళాలను ఎలా నిర్ణయించుకో వచ్చునో ప్రదర్శించారు [3] ఇలాగే కొన్ని పదాలకు గతి చూపించారు డా॥ వేటూరి ఆనంద సూరిగారు [4]

అన్నమాచార్యులు తన పదాలకు రాగ నిర్దేశంచేసిన, తాళగతిని నిర్దేశించక పోవడానికి గల కారణాలు తెలుపుతూ ఇలాంటి అభిప్రాయమే ప్రకటించారు మంచాళ జగన్నాథరావుగారు. తాళములందు ఇప్పుడు వాడుకలోగల చతురశ్రత్రిపుట (ఆది), చతురశ్ర రూపకం, ఖండజంపె (కురుజంపె), త్రిశ్రత్రిపుట (చాపు) తాళములు మాత్రమేగాక, ఇంతను మాత్రాచ్ఛందస్సులను ఆధారముగా చేసికొని ప్రస్తరింపబడిన తాళములేవో కొన్ని అనాడు వాడుక యందుండి యుండవలెను వానిని ఓపికతో పరిశీలించి కనుగొన వలసియుండును"

"కందరికంటె ప్రాచీనులైన జయదేవులు తన గీత గోవిందకావ్యమున మాత్రాచ్ఛందస్సులను ఎట్లు వాడిరనగా సంగీత పరిచయముగల వారికి అష్టపది చదువ గనే ఇది ఈ తాళమునకు ఒదుగుచున్నదను విషయము స్పష్టముగా తెలిసిపోవును అట్లే తాళ్లపాక వారి రచనల యందును కొన్ని తాళములకు ఒదుగు రచనలు సుస్పష్ట ముగాన యున్నవి 'ఈతడే-హరుడు-ఈలడే యజుడు । ఈతనికి యీ వేతలెంత ఘనమటుగాన ।' ఇది త్రిశ్ర రూపకము లేక కురుజంపె "[5] ఇది మంచాళ వారి అభిప్రాయం. దివంగతులైన మంచాళవారు సంగీత విద్వాంసుల్లో శ్రేష్ఠులనడంలో సందేహంలేదు. కానీ వీరందరి అభిప్రాయాలు తమకు తెలిసినంతమట్టుకు మాత్రమే చెప్పగలిగారు కానీ అన్నిటికీ తాళ నిర్ణయం చేయడం కష్టమనే తలంచడం అసంబద్ధంగాదు

అన్నమాచార్యుల సంకీర్తనల్లో సంగీతం కంటే సాహిత్యానికే అధిక ప్రాధాన్యమని ప్రాజ్ఞ విద్వాంసులు వివరించిన అంశం దీన్ని సంగీత సాహిత్యాల రెంటను అత్యంత ప్రముఖ విద్వాంసులైన రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ గారు అంగీకరించారు అంతేగాక అన్నమాచార్యులు రాగాలపేర్లు పేర్కొని, తాళాలను నిర్దేశించకపోవడానికి కారణం తెలియదనీ, అయినా కొన్నింటిని గ్రహించవచ్చునయినా అన్నమాచార్యులుద్దేశించిన తాళాలేమిటో తెలుసుకోవడం కష్టమని పైని పేర్కొన్న విషయంలో సత్యముంది అలాగే రాళ్లపల్లి వారితో ఏకీభవించిన బాలాంత్రపు

రజనీకాంతరావుగారు సైతం రాళ్ళపల్లివారిని సమర్థిస్తూ పేర్కొన్న అంశాన్ని మనం గమనించవలసిఉంది

"తాళాలపేర్లు రాగిరేకులలో లేనేలేవు పాటల అక్షరప్రమాణమును, యతి ప్రాసలను పరిశీలించి ఆది, రూపకము, జంపె, అట్ట, మిశ్రచాపు, త్రిపుట మొదలగు సుప్రసిద్ధ తాళాలన్నీ ప్రయుక్తములైనాయని శ్రీ శర్మగారు వ్రాశారు అంతేగాక 'భావము భాషా రూపముగా మనస్సులో స్ఫురించిన వెంటనే తత్కాలమునకు స్ఫురణకు వచ్చిన ఏ సిద్ధమైన వర్ణమెట్టునో గ్రహించి రచన సాగించినట్లే కానవచ్చునే తప్ప, నూతననాద శరీర కల్పనకై (అనగా కొత్త సంగీతపు వరుసల కల్పనకై) ప్రత్యేకముగా వారు పరిశ్రమించినట్లు తోపదు' అనికూడా వ్రాశారు అంటే ఆనాటికి పండిత జనాదరణం, సమాజగౌరవం లేని జక్కులవారి యక్షగాన ప్రదర్శనాలలోనో, ఇతర జానపదగీత నృత్య ప్రదర్శనాలలోనో కర్ణాకర్ణిగా వినిపించే దరువులను, పదాలను వరవడులుగా పెట్టుకొని, వాటికి వాడుకలో ఉన్న, ఆ రాగ తాళాలలోనే తాళ్ళపాక కవులు తమకు తోచిన సంకీర్తనములన్నీ పాడి ఉంటారని మనం శ్రీ శర్మగారి ఊహకు వ్యాఖ్యానము చేసుకోవచ్చును."[6] అని రాళ్ళపల్లి వారిని సమర్థించి ఉండడం గమనించదగ్గ అంశం ఏమైనా తాళనిర్దేశం అన్నమాచార్యులు చేయకపోవడానికి గల కారణాలూహ్యములే ఇంకా సంగీత ప్రాజ్ఞుల పరిశోధనకు అవకాశమిచ్చే అంశమే

మంచాళ జగన్నాథరావుగారు క్షేత్రయ్య, రామదాసులాంటి వాగ్గేయకారుల పదాలకు, కీర్తనలకు సంగీతం కూర్చిన విషయం మనకు తెలిసిందే అలాగే అన్నమాచార్యుల సంకీర్తనలకు సైతం సంగీతం సమకూర్చారు జగన్నాధరావుగారు వాటిని మూడు సంపుటాలుగా తిరుమల తిరుపతి దేవస్థానంవారు ప్రకటించారు

"మరో విషయం గూడా ఇక్కడ పేర్కొనడం అవసరం" 'తెలుగు గేయ కర్తలలో అగ్ర్యుడుగా అన్నమాచార్యులను గుర్తిస్తున్నాము ఆకారణంగా ఆయన గేయాలు గేయపరిణామంలో ప్రామాణిక దశకు చెందుతాయి. అందుచేత వాటిని పాడేటప్పుడు 'అతీతం, అనాగతం' అనే తాళప్రక్రియలను ప్రయోగించడం 'అనాక్రానిజం' అంటే చారిత్రక (సాంకేతిక) పౌర్వాపర్యాల విపర్యయదోషంగా పరిగ

జించాలి' అని 1952 మద్రాసులో జరిగిన ఒక సాహిత్యసభలో డా॥ శ్రీపాద గోపాల కృష్ణమూర్తిగారివంటి హేతువాదియైన సాహిత్య విమర్శకుడు ఉద్ఘాటించారు అన్నమయ్యకు 15 శతాబ్దుల పూర్వమే భరతముని నాట్యశాస్త్రంలోనే గేయగానంలోని అతీత, అనాగత సమగ్రయోగాల లక్షణం ఉన్నదన్న సంగతి ఆసభలోనే ఆ విమర్శకుని దృష్టికి తేవడం జరిగింది "[7] అని బాలాంత్రపు రజనీకాంతరావుగారి - అన్నమాచార్యుల రాగాల గూర్చిన - నిర్ణయం

4. 2 అభినయం

కేవలం పాడుకోడానికి మాత్రమే అన్నమాచార్యుల సంకీర్తనలు రచితం కాలేదు ఆడుతూ - అంటే అభినయిస్తూ - పాడుకోడానికి ఉద్దిష్టమైనవనే విషయం గమనించదగ్గ అంశం అందుకే ఈ సంకీర్తనలు ఆ పద్ధతిలోనే అన్నమాచార్యులు రచించారు ఆడిపాడి అంటే అభినయిస్తూ పాడి తన సంకీర్తన పుష్పాలతో శ్రీవేంకటేశ్వరుని సేవకై తనజీవితమే మీదుకట్టిన మహావాగ్గేయకార భక్తుడు అన్నమాచార్యులు

4. 2. 1 అన్నమాచార్యుల సంకీర్తనల్లో అభినయప్రసక్తి

తెలుగులో పదాభినయం క్షేత్రయ్యతోనే ప్రారంభమైందనీ, అది అనాడు సిద్ధేంద్రయోగి భామాకలాపంలోనూ, ఉండేదనీ తెలుస్తుంది. నారాయణతీర్థుల శ్రీకృష్ణలీలా తరంగిణిలోని తరంగాల అభినయమూ ఉండేదనీ విజ్ఞుల అభిప్రాయం. కాని సంకీర్తన లేక పదమనే నామకరణం అన్నమాచార్యుడే చేసి ఉండడం ఇక్కడ గమనించదగ్గ అంశం. పైగా అన్నమాచార్యులు ఆడుతూ - అభినయిస్తూ - పాడేవారన్న విషయం మనమిక్కడ గుర్తుంచుకోవాలి ఆయన సంకీర్తనల్లోనే ఈ అభినయాన్ని గూర్చిన ప్రసక్తిని గుర్తిస్తే ఈ అంశం మరింత స్పష్టమవుతుంది

ఒక చెలియాట వర్ణితం

"శ్రీ వేంకటేశుఁడవు చెలియాట చూచితివి
భావించి నీకుఁ గన్నుల పండుగాయనా" (శృం. సం. 25-233)

నానావాద్యాలు, తాళాలతో ఆట, పాటలు వర్ణించడం గమనించగలం

"నానా వాద్యాలతో నట్టువలు గడించఁగా
పానిపట్టి మంచి మంచి పాత్రలాడఁగా
అనుక కోలాటములు అంత నింతఁ జూచుకొంటా
కోనేటి రాయఁడు మెచ్చిఁ గోడ తిరుణాళ్లు ॥అప్ప॥

పరుసతో విణ్ణాపఁబివారు తాళము లొత్తుచు
పొరిపొరి ద్రావిడానఁ బొగడఁగాను
... " (శృం. సం 24-281)

తెరమరుగు బహురూపాల్ని గూర్చిన అంశాల్ని ప్రస్తావించాడు అన్నమాచార్యులు తెరమరుగాటల్ని, బహురూపాల్ని పాల్కురికి సోమనాథుడు పేర్కొని ఉండడం పూర్వోక్తం.

"పన్నిన తెరమఱఁగు బహురూపము లెల్లాను
కన్నదాఁకానే కాని కడఁ జవుకే" (శృం. సం 27-481)

అన్నమాచార్యుల కాలంనుంచీ పదాభినయముందేదని చెప్పిన బాలాంత్రపు రజనీ కాంతరావుగారు "అలరులుగురియగు" అనే పదానికి చేసిన వివరణ ఇక్కడ ప్రస్తావించడం అత్యంతావశ్యకం ఆ పదం పూర్తి పాఠమిది , ఇది ప్రసిద్ధమైన పదమే.

"అలరులు గురియగ నాడెనదే
అలకలఁగులుకుల నలమేలు మంగ ॥పల్లవి॥

అరవిరి సొబగుల నతివలు మెచ్చఁగ
అర తెర మరుగున నాడెనదే
వరుసగ పూర్వ దువాళపు తిరుపుల
హరిఁగరఁగింపుచు నలమేలు మంగ ॥అలరు॥

మట్టపు మలపుల మట్టెల కెలపుల
తట్టెడి నడపుల దాటెనదే
పెట్టిన వజ్రపు పెండెపు దళుకులు
అట్టిటు చిమ్ముచు నలమేలుమంగ ॥అలరు॥

చిందుల పాటల శిరివొల యూటల
అందెల మ్రోతల నాడెనదే
కందువ తిరువేంకటపతి మెచ్చఁగ
అందపు తిరుపుల నలమేలుమంగ ॥అలరు॥

(శృం. సం 12-24)

ఇందులో అన్నమాచార్యులు అలమేలుమంగాదేవి దివ్యనృత్యాన్ని అతి మనోజ్ఞంగా శ్రీవేంకటనాథుని మైమరపించేలా అభినయించిన శృంగారలీలా విలాసాలను అభివర్ణించి తరించాడు దీనికి రజనిగారి వ్యాఖ్యానం అన్నమాచార్యుల కాలంలోనే ఈ పదాభినయముండేదని నిరూపిస్తుంది

"అన్నమయ్య పదాలను వెలుగులోకి తెచ్చిన నాటి నుండి శంకరాభరణ రాగంలో అనంత కృష్ణులు (రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు) సుపరిచితం చేసిన 'అలరులు గురియఁగనాడెనదే' అనే ప్రసిద్ధ పదం రెండక్షరాల జాగాలోనే పాడాలికదా? ఈ పల్లవిలోని భావం సిద్ధేంద్ర యోగి భామాకలాపంలోని సత్యభామ రంగ ప్రవేశానికి ముందు జరిగే 'జడపట్టు' అనే ఘట్టాన్ని స్ఫురింపజేస్తుంది ఆ తర్వాత చరణంలోని 'అరతెర మరుగున ఆడెనదే'—భామా నాట్యంలో తెరను అడుగుభాగం సగం పైకెత్తి చేసే పాద విన్యాసాన్ని సూచిస్తుంది ఆ వెనుకవచ్చే 'అపూర్వ దువాళపు తిరుపులు, మట్టపుమలపులు, మట్టెలకెలపులు' వాగ్గేయకారుని నాట్యప్రయోగ దక్షతను వెల్లడిచేస్తాయి అన్నమయ్య పదాలలో మూడింటి రెండు వంతులు శృంగార పదాలే వాటిలో క్షేత్రయ్యవంటి పదకవితా ప్రవర్తకులకు కూడా మార్గదర్శకములైన ఒరవడులు కోకొల్లలుగా లభిస్తాయి వాటిని అన్నమాచార్యుల కాలము నాడే రాజనర్తకులు, దేవదాసీలు, రాజుల కొలువుల్లోను నాట్య ప్రయోగం ద్వారా ప్రదర్శించేవారు."[3]

కాబట్టి పదాభినయం ఆనాడే ఉండేదని స్పష్టమవుతుంది. ఇంకా ఇలాంటిదే మరో ఉదాహరణ మరో సంకీర్తనలో మనం చూడగలం

"ఉపచరింపఁగ రాదా వువిద గడునలసె
నేపముగ పురుచెల్ల నెరపీ నీమీఁదను ॥పల్లవి॥

నలినాక్షి గరడిలో నంటునఁ గేళీసేసె
మలసి చెక్కులను చెమట గారఁగా
వలపందులోనె చల్లి వాసన గుబ్బలు మోఁపి
నలువంక నీకు నభినయము చూపీని ||ఉప||

తెర మఱుఁగున వచ్చి దేశి శుద్ధాంగములను
సరవి నాడి చూపులు సళుపుచును
తిరుపుగొని కమ్మటి తీగె చేతులటుచాఁచి
సరస నంగరంగ వైభవము మెరసీని ||ఉప||

పదములఁ జిందు జక్కిణి బహుతాళమానముల
నిదె నాట్యమున నిన్ను నింతి మెప్పించె
అదన శ్రీవేంకటేశ అలమేలుమంగా నీవు
గదిసి చూడఁగా మతి గరగించీని ||ఉప||"

(శృం సం 30-555)

పై పదంలో 'నలినాక్షి' నాయిక 'గరడినంటునఁ గేళీసేసి' నాయకునకు 'నలు వంక' 'అభినయము' చూపిందట. 'తెర మరగున వచ్చి దేశిశుద్ధాంగములను సరవి నాడి, చూపులు సళుపుచును' 'సరసనంగరంగ వైభవము మెరసిం'దట

ఇక్కడ మొదటి చరణంలో అభినయం చూపిన రీతిని వివరించాడు రెండో చరణంలో ఆంగిక, సాత్వికాభినయ వైశద్యాన్ని నాయిక ఆడిచూపింది. పైగా తెర మరుగున వచ్చిందట నాయిక వచ్చి 'దేశి శుద్ధాంగములను' అంటే దేశి పద్ధతిలో నృత్తంచేసి అభినయించి అంగరంగ వైభవం'తో మెరసిపోయిందట ఇంతకంటే అభినయ విశేషమేముంది ? ఎక్కడుంది ?

నాల్గో చరణంలో 'పదములఁజిందు జక్కిణి బహుతాళమానములనిదె నాట్యమున నిన్నునింతి మెప్పించె"— పదాభినయంతో, చిందు, జక్కిణి (ఇదొక యక్షిణి రూపమే అయినా దేశిపద్ధతిలోని అభినయమేమో అనిపిస్తుంది), బహుతాళగతులతో నాట్యమాడి నాయిక అలమేలుమంగ శ్రీ వేంకటేశ్వర నాయకుని మెప్పించిందని అన్నమాచార్యులు అత్యంత మనోహరంగా అభివర్ణించి ఆనాటి పదాభినయ రీతిని వివరించాడు.

ఇది అన్నమాచార్యుల సంగీతాభినయాల వివరణ ఇంకా తజ్ఞులు పరిశీలించి వివరించవలసిన అవసరం ఎంతేని ఉంది.

1	చినతిరుమలాచార్యులు, తాళ్ళపాక	సంకీర్తన లక్షణము The minor works of Tallapakam poets Ed V Vijayaraghavacharya and G. Adinarayana Naidn పు. 143 ప 34
2	అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి	అన్నమయ్య పాటలు-X పీఠిక.
3	ప్రమీలాదేవి, మంగళగిరి	అన్నమాచార్య సంకీర్తనలలోని జానపద సంగీతచ్ఛందో రీతులు - పు 580-585. (పి హెచ్ డి థీసిస్ - అముద్రితం)
4	డా॥ ఆనందమూర్తి, వేటూరి	తాళ్ళపాక కవుల పదకవితలు - భాషా ప్రయోగ విశేషములు - పు 315-320
5	జగన్నాథరావు, మంచాళ	శుభాశంసనము డా॥ వేటూరి ఆనంద మూర్తి తాళ్ళపాకకవుల పదకవితలు-భాషాప్రయోగ విశేషములు . పు. 19.
6	రజనీకాంతరావు, బాలాంత్రపు	ఆంధ్ర వాగ్గేయకారచరిత్రము పు. 139
7	రజనీకాంతరావు, బాలాంత్రపు	: అన్నమాచార్యుల పదకవిత - నాట్యానుకూలత A Brochure - All India Radio, Vijayawada - Special Programmes on Annamacharya held at Tirupati on 19th, 20th Sept 1981
8	పైదే	

అన్నమాచార్య, ప్రముఖ వాగ్గేయకారులు
తులనాత్మక అధ్యయనం

ద్వి తీ య భా గ ం

తులనాత్మక అధ్యయనం

5.0 తులనాత్మక అధ్యయనం .

ప్రథమభాగంలో అన్నమాచార్యుల జీవిత చరిత్రతోపాటు సంకీర్తనల గూర్చి వివిధ కోణాల నుంచి విపులంగాను, తక్కిన వాగ్గేయకారుల జీవిత విశేషాలను గూర్చి క్లుప్తంగాను తెలుసుకొన్నాము. ఈ ద్వితీయ భాగంలో అన్నమాచార్యులు, తదితర వాగ్గేయకారులను గూర్చి ముఖ్యంగా తెలుగు వాగ్గేయకారులగూర్చి విపులంగా తులనాత్మకంగా పరిశీలించి ఆయా వాగ్గేయకారుల ప్రాధాన్య విశిష్టతల్ని తెలుసుకోవడమే ప్రధానాశయం తద్వారా ఆయా వాగ్గేయకారుల రచనలవల్ల వారి హృదయావిష్కరణ జరిగిన తీరుతెన్నులు అవగతమవుతాయి ఏరిందరిలోను అన్నమాచార్యుని పదాల్లోని ఉన్నతోన్నత రసభావ బంధురత, పదరచనలో అతని గొప్పదనమూ, మానవాళికి చేసిన సేవ, వాగ్గేయకారుల్లో అతని స్థానమూ స్పష్టమవుతాయి

ఇందులో ప్రప్రథమంగా సంస్కృత వాగ్గేయకారులను గూర్చి, ఆ వెనుక క్లుప్తంగా ఔత్తరాహ, దాక్షిణాత్య వాగ్గేయకారులను గూర్చి తెలుసు కొంటాము ఈ అధ్యయనంలో ఇది ప్రవేశిక వంటిదనవచ్చు ఆ వెనుక తెలుగులో వెలసిన ప్రముఖ వాగ్గేయకారులను గూర్చి కొంచెం విపులంగానె తెలుసుకొంటే అన్నమాచార్యులు వాగ్గేయకారుడుగా విశిష్టుడనడం అభివ్యక్తం కాకమానదు. ఈ అధ్యయనమే ఈ ద్వితీయ భాగంలో ప్రముఖ స్థానం వహిస్తుంది.

5 1 సంస్కృత వాగ్గేయకారులు .

సంస్కృతంలో వెలసిన వాగ్గేయకారులలో ప్రపథమస్మరణీయుడు జయదేవుడు ఆ వెనుక లీలాశుకుడు తరువాత నారాయణ తీర్థులు వీరి జీవిత చరిత్రలను ఇతఃపూర్వమే సంక్షిప్తంగా వివరించడం జరిగింది ప్రస్తుతం ఈ వాగ్గేయకారులకు, అన్నమాచార్యులకు గల భేదసాదృశ్యాలను గూర్చి అధ్యయనం చేద్దాము

5.1.1 జయదేవుడు .

వాగ్గేయకారులందరికీ ఆద్యుడూ, ఆదర్శప్రాయుడూ అయినవాడు జయదేవుడు ఇతని ప్రభావం తదనంతర వాగ్గేయకారులందరిమీద ఉంటుందనడం స్వభావోక్తి

అన్నమాచార్యులకు, జాజా జయదేవుడే ఆదర్శం ఇతని ఇష్టదైవం తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరుడు అన్ని పదాలలోను నాయకుడు శ్రీవేంకటేశ్వరుడే. అయితే కృష్ణుని, నరసింహస్వామిని, హనుమంతుని, ఇంకా ఇతర దేవతలను స్మరించడం గమనించగలం అన్నమాచార్యులు తన శృంగార, ఆధ్యాత్మ సంకీర్తనలలో శృంగార రస పరిపుష్టిని, భక్తితత్వాన్ని ప్రతిబింబింపచేశాడు ఇతని సంకీర్తనలు వేటికవే రసప్రతిపాదకాలైన రసవత్కావ్యాలు. ముద్రితాలు ముప్పై రెండువేల సంకీర్తనలు రచించినా, లభించిన పన్నెండువేల పదాలు ఇతని భక్తి వైవిధ్యాన్ని, వైశిష్ట్యాన్ని వివరిస్తున్నాయి

జయదేవుని గీతగోవిందం గీతి కావ్యం ఇందులో ఇరవై నాలుగు అష్టపదులు, ముందు వెనుక కొన్ని సందర్భోచితంగా శ్లోకాలు రచించాడు అందుకే ఇది ఒక కావ్యమైంది కాని అష్టపదులను దేనికదే పరిస్తే రసభావ వ్యంజకమై ఆనంద ప్రదాలుగా ఉంటాయి రాధామాధవ శృంగార లీలలను వివిధ రీతుల చలచ్చిత్రాలుగా చిత్రించాడు జయదేవుడు

జయదేవుడు సంస్కృతంలోని ప్రప్రథమ వాగ్గేయకారుడు తదనంతర వాగ్గేయకారులకు ఆదర్శ పురుషుడు తెలుగులో మొదటి వాగ్గేయకారుడు అన్నమాచార్యులు ఇద్దరు వాగ్గేయకారులు తమకాలంలో జీవించిన రాగతాళాలను ప్రయోగించి సంగీత ప్రతిపత్తిని ప్రసిద్ధికి తెచ్చారు

అన్నమాచార్యుడు పదరచనచేసి, ఆడి, పాడి తరించాడు జయదేవుడు పాడుతుంటే అతని భార్య పద్మావతి అభినయిస్తూండేదన్న అంశం పూర్వోక్తం తద్వారా గీత, సంగీతాలతో పాటు అభినయానికి ఎంతో ప్రాధాన్య ప్రాచుర్యాలు తెచ్చిన వాగ్గేయకారులు జయదేవ అన్నమాచార్యులు

జయదేవునితో ఆరంభమైన కృష్ణభక్తి, అన్నమాచార్యులలో ఫలవంతమైందని చెప్పవచ్చు ఆ వెనుక ఎంతో ప్రచారం పొందింది

జయదేవుడు అన్నమాచార్యులు తమ రచనల్లో భక్తి శృంగారాల్లో మధుర భక్తిలో జీవాత్మ పరమాత్మలో సమైక్యం పొందడానికి పడిన తపనను అభివ్యక్తీకరించారు

జయదేవుడు గీతగోవిందంలో రాధాకృష్ణుల ఆధారంగా గోపికాకృష్ణుల భాగవతభక్తిని వర్ణించాడు రాధాకృష్ణుల శృంగారం, భక్తి, మధురభక్తి గీత గోవిందంలో మనం చూడగలము.

శృంగారం .

రాధామాధవుల అలౌకిక శృంగారం అనన్యసామాన్యంగా వర్ణించాడు జయదేవుడు గీతగోవిందంలో విరహవిప్రలంభ శృంగారమేగాక, దర్శన స్పర్శనాలింగనాది వివిధ రీతుల శృంగారమూ, చివరికి సురతం సైతం వర్ణితం

విరహం .

రాధావిరహం వర్ణితం

'నిందతి చందన మిందుకిరణ మను నిందతి ఖేదమధీరమ్
వ్యాళనిలయ మిళనేన గరళమివ కలయతి మలయసమీరం
మాధవ మనసిజ విశిఖభయా దివ భావనయా త్వయి లీనా
సా విరహే తవదీనా ' [చతుర్థసర్గ - అష్ట - 8]

(మన్మథబాణాలు తన మీద పడతాయేమోనన్న భయంవల్ల నీయందు దాగినదై అత్యంత విరహంతో దీనమై చందనాన్ని, చంద్ర కిరణాలను రాధ నిందిస్తోంది పాములకాటపడ్డైన చందనవృక్షాలనుంచి వచ్చే మలయమారుతాన్ని విషంగా భావిస్తోంది)

ఇందులో రాధ విరహోత్కంఠిత

సంభోగ శృంగారం

రాధామాధవుల సురతమిందు వర్ణితం ఇది అలౌకికమూ, దేవతా పరమూను

'శ్రమజలకణ భర సుభగ శరీరా
పరిపతితోరసి రతిరణధీరా' (సప్తమసర్గ - అష్ట-14)

(ఆ రాధ సంభోగంలో నేర్పరిగా మెలగి ఆయాసంవల్ల కలిగిన చెమటబిందువులు శరీరానికెంతో శోభావహంగా ఉండగా అలసిసొలసి శ్రీకృష్ణుని ఉరంమీద ఒరిగొన్నది)

విరహమూ సంభోగ శృంగారమూ మొదలైన అన్నిరీతుల శృంగారమూ అన్నమాచార్యుల పదాలలో మనం గుర్తింపాము ముందే

సంభోగశృంగారం - హాస్యం

సంభోగశృంగారం వర్ణించి హాస్యోత్పత్తి గావించడం జయదేవ, అన్నమాచార్యులలో మాడగలం రాధామాధవుల శృంగారక్రీడలో పరస్పరం గుడ్డలు మారడం వల్ల హాస్య ముద్భవించింది

'ప్రాతర్నీల నిచోల మచ్యుత ముర స్సంవీత పీతాంబరం
రాధాయా శ్చకితం విలోక్య హసతిస్వైరం సఖీమండలే
వ్రీడాచంచల మంచలం నయనయో రాధాయ రాధాననే
స్వాదుస్మేర ముఖోఽయమస్తు జగదానందాయ నందాత్మజః'

(సప్తమసర్గ - శ్లో 10)

(రాధామాధవులు రాత్రి యథేచ్ఛగా క్రీడించినపుడు ఇద్దరివస్త్రాలు మారడం వల్ల కృష్ణుని పీతాంబరం రాధ, రాధ దుప్పటి కృష్ణుడు కప్పుకొని ఉదయం శయ్యాగారం నుంచి రాగా సఖులు నవ్వారట దానితో సిగ్గుపడి రాధాముఖావలోకనం చేసే కృష్ణుడు లోకానందదాయి ఔనుగాక !)

'మగరూపు నాఁడురూపు మారుచు కొనిరిద్దరు
సొగిసెద్దము చూపరే చూచుకొనేరిద్దరు ॥పల్లవి॥

కలికి కస్తూరి బొట్టు కాంతుని నొసలనంటె
నిలువు నామముపైపై నెలత కంటె
అలివేణి కొప్పుజారి అతని కొప్పుపైవాలె
అలరెసీతని(న్వి)సిక అతని పాపటపైని ॥మగ॥

కుంకుమ గుబ్బల పూతగురుతు విభునికంటె
అంకెఁబతి రొమ్ముబొప్పు ఆకెకంటెను
కంకణాల గాజుల చేయి ఘనునిసందిటజిక్కె
అంకపుసాములచేయి ఆకెసందిట జిక్కెను ॥మగ॥

మట్టెల వాదములవె మగడె నాతని మీద
నిట్ట పెట్ట పాదాలు నిలిచెనందు
యిట్టె శ్రీవేంకటేశు డింతి గూడి పానుపుపై
పట్టపగలిందరిని భ్రమయించి రిది ~ ॥మగ॥
(26 - 309)

ఇది అన్నమాచార్యుల పదం ఇందులో నాయికా నాయకుల సురతంవల్ల గుర్తులు పరస్పరం మారడంతో హాస్యముత్పన్నమవుతున్నది జయదేవుడు వస్త్రాల మార్పిడివేయగా ఇక్కడ తదితర చిహ్నాలు అన్నమాచార్యులు మార్చి హాస్యం కలిగించాడు

భక్తి.

జయదేవుడు భక్తి ప్రవృత్తిని స్తుత్యాత్మకంగా నిరూపించుకొన్నాడు ఆరంభంలోనే ఈస్తుతి ఉంది

'మేఘైర్మేదురమమ్బరం వనభువః శ్యామాస్తమాలద్రుమైః
నక్తం భీరురయం త్వమేవ తదిమం రాధే! గృహం ప్రాపయ,
ఇత్థం నందనిదేశతశ్చలితయోః ప్రత్యధ్వకుంజద్రుమం
రాధామాధవయోర్జయన్తి యమునాకూలే రహఃకేలయః' (ప్రథమసర్గ-శ్లో-1)

(ఓ రాధా! ఆకాశం దట్టమైన మేఘావృతమైంది తమాలచెట్లవల్ల వనభూములన్నీ చీకటిమయమయ్యాయి పిరికి కృష్ణుడు రాత్రులందు భయపడుతుంటాడు కనుక వెంటనే నీవు కృష్ణుని ఇంటికి చేర్చవలసింది అని నందుడు రాధ కప్పగించగా, వెళ్ళి యమునానదీకూలాలలో మనోహరమైన పొదరిండ్ల యందు రాధాకృష్ణుల రహస్యక్రీడలు సర్వోత్కృష్టమై ఒప్పుచున్నాయి)

ఇలాగే ఇష్టదేవతా ప్రార్థన

'వాగ్దేవతా చరిత చిత్రితచిత్త సద్మా
పద్మావతీ చరణ చారణ చక్రవర్తీ,
శ్రీ వాసుదేవ రతికేళి కథాసమేత
మేతం కరోతి జయదేవ కవిః ప్రబంధమ్' (ప్రథమ సర్గ - శ్లో - 2)

(మనోహరమైన వాగ్విలాసాలతో చిత్రితమైన చిత్తమనే గృహం గలవాడూ, పద్మాపతి పాదవిన్యాసంతో నాట్యం చేయించగల నేర్పరి అయిన జయదేవకవి అయిన తాను శ్రీకృష్ణుని, శ్రీకృష్ణ శృంగార క్రీడల్ని వివరించే గీతగోవింద ప్రబంధం రచిస్తున్నాడు)

'యది హరిస్మరణే సరస మ్మనో
యదీ విలాసకలాసు కుతూహలమ్,
మధురకోమల కాన్త పదావళీం
శృణు తదా జయదేవ సరస్వతీమ్' (ప్రథమ సర్గ - శ్లో - 3)

(హరిస్మరణ యందు భక్తిరసంతో గూడి మీ మనస్సు ఉంటే శృంగార కళలయందు కుతూహలముంటే మధురమూ, కోమలమూ, మనోహరమూ అయిన పదావళిగల జయదేవ వాణిని వినండి)

ఇలాగా ఎంతో మనోహరంగా స్తుతి పూర్వక కావ్యారంభల గావించాడు జయదేవుడు

ఇలాంటి ఎన్నో విధాల తన పదాలలో చేశాడు అన్నమాచార్యుడు నవవిధ భక్తులను సవివరణగా, ఉదాహరణ పూర్వకంగా అన్నమాచార్యుల 'భక్తి' అనే అంశంలో వివరించడం జరిగింది

దశావతార స్తుతి .

జయదేవుడు మనోజ్ఞంగా దశావతారస్తుతి కావ్యారంభంలో చేశాడు

'ప్రళయ పయోధిజలే ధృతవానసి వేదం
విహిత వహిత్ర చరిత్ర మఖేదమ్
కేశవ! ధృతమీన శరీర! జయజగదీశ! హరే! ధ్రువమ్ 1

క్షితిరితి విపులతరే తవ తిష్ఠతిపృష్ఠే
ధరణి ధరణ కిణ చక్రగరిష్ఠే
కేశవ! ధృతకచ్ఛపరూప! జయజగదీశ హరే! ధ్రు. 2

వసతి దశన శిఖరే ధరణీ తవ లగ్నా
శశిని కళఙ్కకలేవ నిమగ్నా
కేశవ! ధృతసూకరరూపా! జయజగదీశ! హరే! ధ్రు 3

తవ కరకమలే నఖ మద్భుత శృఙ్గం
దళిత హిరణ్య కశిపు పరభృఙ్గమ్
కేశవ! ధృతనరహరిరూప! జయజగదీశ? హరే! ధ్రు 4

ఛలయసి విక్రమణే బలిమద్భుత వామన!
పదనఖనీరజనిత జనపావన!
కేశవ! ధృత వామనరూప! జయజగదీశ! హరే! ధ్రు 5

క్షత్రియ రుధిరమయే జగదపగత పాపం
స్నపయసి పయసి శమిత భవతాపమ్
కేశవ! ధృతభృగుపతిరూప! జయజగదీశ! హరే! ధ్రు 6

వితరసి దిక్షురణే దిక్పతి కమనీయం
దశముఖమౌళి బలిం రమణీయమ్
కేశవ! ధృతరామశరీర! జయజగదీశ! హరే! ధ్రు 7

వహసి వపుషి విశదె వసనం జలదాభం
హలహతి భీతిమిళితయమునాభమ్
కేశవ! ధృతహలధర రూప! జయజగదీశ! హరే! ధ్రు 8

నిన్దసి యజ్ఞ విధే రహహ శ్రుతిజాతం
సదయ హృదయ దర్శిత పశుఘాతమ్
కేశవ! ధృతబుద్ధ శరీర! జయజగదీశ! హరే! ధ్రు 9

మ్లేచ్ఛ నివహనిధనే కలయసి కరవాలం
ధూమకేతు మివ కిమపి కరాలమ్
కేశవ! ధృతకల్కి శరీర? జయజగదీశ! హరే! ధ్రు ! 10

శ్రీజయదేవ కవేరిదముదిత ముదారం
శృణుసుఖదం సుఖదం భవసారమ్
కేశవ! ధృతదశవిధరూప! జయజగదీశ! హరే! ధ్రు ' 11

[ప్రథమ సర్గ - అష్టపది - 1]

ఈ అష్టపదిలో విపులంగా వర్ణించిన దశావతారాలను సంక్షిప్తంగా ఒకశ్లోకంలో పర్షించాడు.

"వేదానుద్ధరతే జగన్నివహతే భూగోళ ముద్బిభ్రతే
దైత్యాన్దారయతే బలింఛలయతే క్షత్రక్షయం కుర్వతే
పౌలస్త్యంజయతే హలం కలయతే కారుణ్య మాతన్వతే
మ్లేచ్ఛాన్ మూర్ఛయతే దశాకృతి కృతే కృష్ణాయతుభ్యన్నమః'
[ప్రథమ సర్గ - శ్లో 5]

ఇలాగే అన్నమాచార్యులు అనేక పదాల్లో దశావతార వర్ణనచేశాడు. అంతటితో సంతృప్తి చెందక, సంస్కృతంలోను చేయడం గమనించ దగ్గ అంశం.

"దశ విధావరణం త స్నిభపతి
దశ విధావస్థార్థం తే అత్ర ॥పల్లవి॥
స్థాపయిష్యామి వేదానితి వ్యాజేన
కీపితోయం మత్స్యదేహః పురా
వ్యాపారోయి మేవం నచి తరువ్యా
యాప జలధా కేళిరుచయే తత్ర ॥దశ॥

మారయిష్యామి కలిమితమితి వ్యాజేన
ప్రహార కల్క్యవతార కోపః పురా
ధీర వేంకట నగాధీశ ఏవం నఖలు
ధీరమూర్వీం సంప్రీణయితుమత్ర ॥దశ॥'
[శృం సం. 12-374]

మధురభక్తి

జయదేవుడు గీత గోవింద కావ్యాన్ని శృంగార రసప్రధానంగా రచించినా ఇందులో ముఖ్యంగా మధురభక్తిని ప్రతిపాదించాడు. రాధాకృష్ణుల ప్రణయంలో జీవాత్మ పరమాత్మల కలయికకై యత్నం జరిగినట్లు స్పష్టమవుతుంది. భాగవతభక్తి నంతటిని ఇందులో కవి స్పష్టం చేశాడు. ఇలాంటి మధురభక్తి అన్నమాచార్యుల పదాల్లో మనం చవిచూశాము. చూసినప్పుడు, అన్నమాచార్యులు నాయిక రాధ లాగా పతియైన కృష్ణుని, వేంకటేశ్వరుని కలియుటకై తమ పదాల్లో అభివ్యక్తీకరించారు

రాధా మాధవుల్నేకాక దూతికల్ని గూడా గీతగోవిందంలో ప్రవేశపెట్టాడు. దూతిక నాయికకు ఆచార్యుని వంటిది నాయికా నాయకుల కలయికకు దోహదం చేసే వ్యక్తిదూతిక ఇలాంటి దూతికలు అన్నమాచార్యుల పదాల్లో మనం చూడ గలము.

ఇలాగా జయదేవుడు వాగ్గేయకారులకందరికీ సంస్కృతంలో మూలపురుషుడు అన్నమాచార్యులు జయదేవుని బాగా జీర్ణించుకొన్న తెలుగు ప్రథమ వాగ్గేయకారుడు ఇతని కత్యంతాదర్శ పురుషుడు జయదేవుడు

5.1.2 లీలాశుకుడు

లీలాశుకుడు శ్రీకృష్ణ కర్ణామృతంలో కేవలం శ్లోకాలను అంటే నిబద్ధపదాలను గేయచ్ఛందోరీతిలో రచించి శ్రీ కృష్ణభక్తిని, గేయ మాధుర్యాన్ని మనకందించాడు నిబద్ధ పదాలైన శ్లోకాలకు రాగతాళాలను కూర్చి సంగీత సభల్లో పాడి విని పించడమూ, అభినయించిరసజ్ఞ హృదయాలకు విందొనర్చడమూ జరిగుతూంది అన్నమాచార్యుడు పదరచనచేసి తొలి తెలుగు వాగ్గేయకారుడై పదకవితా పితా మహుడుగా, సంకీర్తనాచార్యుడుగా ప్రసిద్ధికెక్కాడు

అన్నమాచార్యుడు తన శృంగార, ఆధ్యాత్మ సంకీర్తనలలో శృంగారాన్ని, ఈశ్వరభక్తినీ, భక్తి ని ప్రతిపాదించాడు అలాగే లీలాశుకుడు తన శ్లోకాల్లో భక్తి ప్రధానంగా గోపీ మాధవుల శృంగారం, మధుర భక్తులను అభివ్యక్తీకరించాడు

అన్నమాచార్యుల సంకీర్తనల్లోని భాష సరళమూ, మధురమూ అయినట్లే, లీలాశుకుని సంస్కృతశ్లోకాలు లలితంగా, మనోజ్ఞంగా, మధురంగా ఉండి సహృదయ హృదయాలను ఆకర్షిస్తాయి

అన్నమాచార్యుల సంకీర్తనలు పాడి వినిపించడానికేగాక, అభినయానికి సైతం రచితమైనట్లు స్పష్టం కాబట్టే వారు తరతరాలుగా పదాభినయంతో పాటు లీలాశుకుని శ్రీకృష్ణకర్ణామృత శ్లోకాలను పాడి, అభినయించడం తప్పనిసరి అయిన అంశంగా పరిణమించింది

ఇలాగా అన్నమాచార్యులకంటే ముందే సాహిత్య సంగీతాభినయాలకు లీలా శుకుడు అపారమైన సేవ చేసినట్లు విదితమవుతుంది

లీలాశుకుడు శ్రీకృష్ణ బాల్యక్రీడల్ని అభివర్ణించి అత్యంత మనోహరమైన భక్తి, మధురభక్తిని ప్రతిపాదించాడు పైకి శృంగారంలా కనిపించినా భక్తి, మధుర భక్తి ప్రధానాంశాలు శృంగారం, మధురభక్తుల్లో బాలకృష్ణుని క్రీడల్ని అభివర్ణించి తానే గోపికగా, రాధగా లీలాశుకుడు భావించి భావించి తన్మయుడై, పాఠకుల్ని సైతం మైమరపింపజేస్తాడు

శృంగారం

గోపీకృష్ణుల రాసక్రీడను అత్యంతమనోజ్ఞంగా రాసక్రీడాష్టకంలో అభివర్ణించి కవి తరించాడు ఇందులో బాలకృష్ణుని శృంగార క్రీడలు స్పష్టం

'అఙ్గనా మఙ్గనా మన్తరే మాధవో
మాధవం మాధవం చాన్తరేణాఙ్గనా,
ఇత్థమాకల్పితే మణ్డలే మధ్యగః
సఞ్జగౌ వేణునా దేవకీనన్దనః' [శ్రీకృష్ణకర్ణామృతము-2-35]

(ఇరుదెసఁదాను నిల్చి తనకింతులు పార్శ్వములన్ వసింపఁగా,
గరములు గంఠసీమఁ జెలఁగన్ బలభిన్మణి విద్రుమంబులన్
నరమొనరించినట్లు సరసస్థితి మండల మధ్యవర్తియై
మురళి రవంబునం జెలఁగు మోహనమూర్తి మురారిఁ గొల్చెదన్)

దీనితో ఆరంభించి సముచిత రీతిని కవి వర్ణించాడు

ఇలాంటిదే అన్నమాచార్యుల సంకీర్తనను మనం గమనించగలము

"ఒక్కొక్క సతి నడుమ నొక్కొక్క రూపు గైకొని
యొక్కవైతి కృష్ణా! నిన్నెట్లు నమ్మేది రా ॥పల్లవి॥

మాటలాడే వొకతెతో మక్కి చూచేవొకతెను
వోటలేక నవ్వునవ్వే వొకతెతోను
కూటువై గొల్లెతలము గుంపు గూడున్నార మిదే
యేటిది నీ మోహమిక నెందని నమ్మేదిరా ॥ఒక్క॥

కన్నుగీటే వొకతెకు గాఁగిలించె వొకతెను
వెన్న దిన్న మోవిచ్చేవు వెరొకతెకు
పున్నతి రాసక్రీడలున్నార మిందరము
ఇన్నిటిలో నీ వలపు ఎందని నమ్మేదిరా ॥ఒక్కొక్క॥
(శృం సం 28-146)

'కేకి కాద్భుతానేక పక్షిరుహా, లీన హంసావళీ హృద్యతాహృద్యతా,
కంసవంశాటవీ దాహదావానలః, సజ్జగౌ వేణునా దేవకీనన్దనః'
(శ్రీ కృ 2-36)

(తను కాంతుల్ జలజలదంబటంపు శిఖి సంతానంబుఁ గేకాస్వనం
బును మీఁబన్ విని యంచపిండు లలితాంభోజాళిలో నుండి వ
య్యన దేపన్ భ్రమ మాన్చి సంతసము సేయంజాలు వంశీమృదు
స్వనముగాంచిన కంసవంశ దహన జ్వాలిన్ హరిం గొల్చెదన్)
'క్వాపి వీణాభిరా రావిణా కమ్పితః క్వాపి వీణాభిరాకిఙ్కిణి నర్తితః
క్వాపి వీణాభి రామా న్తరం గాపితః సజ్జగౌ వేణునా దేవకీ నన్దనః'
(శ్రీ కృ. 2-37)

[ఒకచో గానాలు మోటు ఏదియలకున్ యుక్తంబుగా నాదు వే
రొకచో వీణకు వియ్యమై యొనరఁ గేయుంగింకిణీ నాద మొం
డొకచో వీడియరోడఁ బాడు జతగా నుత్సాహియై యట్టినం
దకుమారాగ్రణి వేణు నాద మొనరన్వర్తిల్లె నుల్లాసియై]'

'చారుచన్ద్రావళీలోచనై ష్చుమ్బితో గోపగోబృన్ద గోపాలికా వల్లభః,
వల్లవీ బృన్దారకః కామకః సజ్జగౌ వేణునా దేవకీనన్దనః'
[శ్రీ కృ. 2-38]

(క్రేపులు గోపదంపతులుఁ గేవలభక్తి భజింపనప్పరో
రూపముఁగల్గు వ్రేతలుమరు వ్రొక్కని క్రీడ యొనర్ప సంభృతా
ష్టాపదభూషరా చెలులు సౌధముఖం దిలకించి మాడఁగా
గోపకుమారుఁ డొప్పె రసగుంభిత వేణునినాదలోలుడై.)

'చాంపేయమాలామిళన్మత్తభృఙ్గీలతాన్తధిత ప్రియామాధి భ్రమాలిఙ్గితః
ప్రస్తగోపీకుచాభోగసమ్మోహితం సజ్జగౌ వేణునా దేవకీనన్దనః'
(శ్రీ కృ. 2 - 39)

(మాలతటిన్ ఘటించిన సుమమ్ముల వెంబడివచ్చు భృంగరా
జిలలితధ్వనిం గలఁగి చేలము లాడఁగఁ గౌఁగిలించి గో
పాలక న్యకకోటి కుచభార మురమ్మునఁ దాను రాసలీ
లాలసమాన మానస విలాసుని వేణువినోదుఁ గాంచెదన్)

'చారు చామీకరాభాస భామా విభ
ర్వైజయన్తీలతా వాసితోర స్స్థల,
స్నిగ్ధ బృన్దావనే వాసితా మధ్యగం
సజ్జగౌ వేణునా దేవకీనన్దనః' (శ్రీకృ 2 - 40)

(జతలై బంగరుతీగె గుంపు నదలించం జాలు బృందావనాం
చిత విశ్వోతకవతుల్ విలాసగతులన్ సేవించ రాసక్రియా
వసరత్వంబున వైజయంతి నటియించన్ వేణుగాన స్వనా
మృత ధారాపటిమం దెలంగు హరి నెమ్మిం బ్రోచుమమ్మెప్పుడున్.)

'బాలికా తాళికాతాళలీలా లయాసఙ్గసన్దర్శిత భ్రూలతావిభ్రమః,
గోపికాగీత దత్తావధానస్స్వయం సజ్జగౌ వేణునా దేవకీనన్దనః'
(శ్రీకృ 2 - 41)

(రాగములుగ్గడింప వనితాకరతాళలయానుభావిత
భ్రూలతసొంపు వల్లవ సరోజముఖీ మృదుగాన వైఖరిం
దాలిమి నెచ్చరింప నవధానము మీఱఁగవేణు పాడియై
లాలితగాన వైభవ కళానిపుణుండగు శౌరిఁగొల్చెదన్)

'పారిజాతం సముద్ధృత్య రాధావరో
రోపయామాస భామాగృహస్యాఙ్గణే,
శీతశీతేవటే యామునీయే తటే
సజ్జగౌ వేణునా దేవకీనన్దనః' (శ్రీకృ. 2 - 42)

(రమతోడన్ సమమైన కాంతగుణముల్ రాధావయోరూప వి
భ్రమముల్ గల్గిన భామ ముంగిటను గల్పక్ష్మాజమున్ నిల్పి య
య్యమునా సైకత మధ్య శీతల తలన్యగ్రోధవీధిన్ ముదం
బమరన్ వేణువినోదనాదరతుఁ జౌనబ్జాస నీక్షించెదన్)

ఇలాగా గోపికలతో రాసక్రీడలో మైమరచి, మురిపించిన ఆ బాలకృష్ణుని ముగ్ధ మనోహరంగా వర్ణించి సహృదయ హృదయ రంజకం చేసిన మహాకవియిడు లీలాశుకుడు

బాలకృష్ణ లీలావిలాసాల్నే గాని ఎక్కడో ఒకటి రెండుచోట్ల మాత్రం లీలాశుకుడు సంభోగ శృంగారం వర్ణించలేదు

సంభోగ శృంగారం

'కలక్వణితకంకణం కరనిరుద్ధ పీతామ్బరం
క్రమ ప్రసృతకుంతలం కలిత బర్హ భూషం విభోః,
పునః ప్రసృతి చాపలం ప్రణయినీ భుజాయన్త్రితం
మమస్ఫురతు మానసే మదనకేళి శయ్యోత్థితమ్'

(శ్రీ కృ 1-20)

(అరవిరి జాజుకుంతలము లట్టిటు వీడిన పిరిదండమును
గరవలయంబు ఘల్లురనఁ గైకొనునట్టి సువర్ణ చేలమును
బరగఁగ సెజ్జ డిగ్గుతఱిఁ బద్మవిలోచన కౌఁగిలింపవోఁ
దిరుగ రమింపఁగాఁ దిప్పుడు దేవుని నామది చాత్రయించెదన్,

ఇలాగే మరో ఉదాహరణ

'కుసుమశరశరసమర కుపిత మదగోపి
కుచ కలశ ఘుసృణ రసదురస దేవె,
మదలులిత మృదుహాసిత ముషిత శశిశోభా
ముహురధిక ముఖకమల మధురమణిలీయే' (శ్రీకృ 1-53)

(పువ్వుల రువ్వగా నలుకఁ బూనిన పల్లవపల్లవాధరల్
గ్రొవ్వున అవ్వ మీఱఁ జను గుత్తుల నొత్తిన కుంకుమంబెదన్
నివ్వటిలన్ శశాంకు జిగినీటుల తేటలఁ గొల్లలాడు చే
నవ్వుల గోము మోమునఁ గనందగు నందకుమారుఁ బొందెదన్)

ఇలాంటి శృంగారమనేక రీతుల అన్నమాచార్యులు వర్ణించిన విధానాన్ని వివరించడం జరిగింది.

భక్తి •

లీలాశుకుడు అనేక రీతుల బాలకృష్ణుని ఎన్నో వర్ణించి వర్ణించి తనివి తీరా తాను ఆనందించి, మనలనందర్నీ ఆనందాబ్ధిలో ఓలలాడించిన మహాభక్తాగ్రేసరుడు.

యశోదా స్తన్యం గ్రోలి పాలబొక్కులతోడ తెల్లని దంతద్యుతిగల బాలకృష్ణుని మధుర మనోజ్ఞంగా అనన్య సామాన్యంగా కవి వర్ణించి తరింపాడు. మనకు తరణో పాయం చూపించాడు

'కించిత్కుంచిత లోచనస్య పిబతః పర్యాయ పీత స్తనం
సద్యః ప్రస్నుత దుగ్ధ బిందుమపరం హస్తేన సమ్మార్జితః,
మాత్రైకాంగుళిలాలితస్య చుబుకే స్మేరాననస్యాధరే
శౌరేః క్షీరకణాన్వితా నిపతితా దంత ద్యుతిః పాతునః'

(ఒక కుచమాని పాల్గురియు నొక్కకుచం బొకచేలంగాని యా
ముకుళిత నేత్రుడై జనని ముద్దునకుం బుడుకంబు ప్రేలంబ
ట్టకిముగ నంటి మోవిం బ్రబలంబగు లేనగ వొప్పు పాలి దు
గ్ధకణ సమేత దంతరుచి తత్పంతన్ మనుఁ బ్రోచు గావుతన్)

ఇంత మనోజ్ఞంగా స్వభావోక్తితో బాలకృష్ణుని పాలు త్రాపు చిత్రాన్ని వర్ణించ గల కవి లేడంటే ఆశ్చర్యం లేదు. దీనికంతటికీ లీలాశుక కవికి గల శ్రీకృష్ణుని యందలి భక్తి పారవశ్యమే

బాలకృష్ణుని పలువిధాలుగా వర్ణించి ఆనందాబ్ధిలో ఓల లాడాడీ మహాకవి

'హస్తాంఘ్రి నిక్వణిత కంకణ కింకిణీకం
మధ్యే నితంబ మవలంబిత హేమ సూత్రమ్,
ముక్త కలాప ముకుళీకృత కాకపక్షం
వన్దామహే వ్రజ చరం వసుదేవ భాగ్యమ్' (శ్రీ కృ 2-20)

(సరసనితంబ మధ్యమున జాబెడు పెన్నొల నూలు చిన్నపుం
గురులు దళంబుగాఁ గమిచి కూర్చిన ముత్తెపు రావి రేకయుం
గర చరణాగ్ర నిక్వణితకంకణ కింకిణు లొప్ప నందమం
దిరమున సంచరింప వసుదేవ తపః ఫలమున్ భజించెదన్).

ఆ మహాకవి తనివితీరా బాలకృష్ణుని వర్ణించిన ఎలాంటి పద్యాన్నైనా ఉదాహరించవచ్చు

కవి ప్రతిభాపాటవమూ, భావుకతా అభివ్యక్తీకరించే మరో మంచి ఉదాహరణ పిల్లల్ని నిద్రపుచ్చడానికి జోలపాడడం కథలు చెప్పడం మనకిందరికీ తెలిసిన అంశమే అట్లే యశోద బాలకృష్ణుని నిద్రపుచ్చటానికి రామాయణకథ చెబుతూండగా ఆ కథలో రావణుడు సీతను అపహరించుకపోయాడనగానే నిజంగానే రాముడైన బాలకృష్ణుడు లక్ష్మణా! విల్లు విల్లు విల్లు అని తొందరతో కూడినమాటలాడేట్లు వర్ణించాడీ మహాకవి ఎంత మనోహరమో సహృదయుల హృదయాలే సాక్షి!

'రామో నామ బభూవ హుం తదబలా సీతేతి హుం తౌ పితు
ర్వాచా పంచవటీ తటే విహరతస్తామాహరద్రావణః,
నిద్రార్థం జననీకథామితి హరేర్హుంకారతః శృణ్వతః
సౌమిత్రే క్వ ధనుర్ధనుర్ధనురితి వ్యగ్రాగిరః పాన్తునః (శ్రీకృ 2-72)

(ఇలతో రాఘవుఁ డొక్కఁడు వానిసతి యయ్యెన్ సీత వారిన్ వనం
బులకుం బంచె గురుం డటంచు నిదురం బొందించు నయ్యంబ ప
ల్కులు దా నాలని రావణుండు మహిజం గొంపోయె నా నుల్కి విల్
విలుదే లక్ష్మణ! యను బాలహరి యుద్వేలోక్తి నన్ బ్రోచుతన్)

ఇంక లీలాశుకకవి వర్ణిత నవవిధ భక్తులలో కొన్నింటిని పరిశీలిద్దాము

కీర్తనం.

'అఙ్గుల్యగ్రరుణ కిరణైర్ముక్త సంరుద్ధ రంధ్రం
వారం వారం వదనమరుతా వేణుమాపూరయన్తం
వ్యత్యస్తాంఘ్రిం వికచకమలచ్ఛాయ విస్తారినేత్రం
వన్దే బృన్దావన సుచరితం నన్దగోపాలసూనుమ్' (శ్రీకృ 2-5)

(అరుణశ్రీ దళుకొత్తు నంగుళుల నయ్యం గప్పుచున్ విప్పుచున్
మురళీ రంధ్ర మూలాస్య మారుతమునం బూరించు వాయ్యారమై
చరణ ద్వంద్వము మార్చు డక్ నిడుమి కంజాయతాలోకమౌ
నుత బృందావన సుందరాంతర చరిష్ణున్ గృష్ణు గీర్తించెదన్)

భజనం

'మన్దారమూలే మదనాభిరామం బిమ్బాధరాపూరిత వేణునాదమ్,
గోగోపగోపీ జనమధ్య సంస్థం గోపం భజే గోకులపూర్ణచంద్రమ్'
(శ్రీకృ 1-100)

(గోపికగోపికల్ సుడిసి కొల్వఁగ గోవులు గోవులాడఁగా
గ్రేపులు మేపులాని ఎరికింపఁగ గెంటిగురాకు మోవిపై
మోపిన వేణుపగ్గలము మ్రోయఁగ కల్పవనిన్ వసించునా
గోపకుమార మన్మథుని గోకులవార్ధి శశిన్ భజించెదన్.)

శ్రవణం

'ఆలోలలోచన విలోకిత కేళిధారా
నీరాజితాగ్రసరణైః కరుణామ్బురాశేః,
ఆర్ద్రాణి వేణునినదైః ప్రతినాదపూరై
రాకర్ణయామి మణి నూపుర శిఞ్జితాని ? (శ్రీకృ 1-39)

(నను రక్షింప కృపాపయోధియగు కృష్ణస్వామి లోలావలో
కన ధారారుచి త్రోవకాంతు లొసంగం జూచుచున్ వీకమైఁ
జనుదేరన్ ప్రతినాదపూర మురళీ సంగీత తానానురం
జన మంజీర రవామృతం బు చెవినిండన్ విందు నింపొందఁగన్)

పాదసేవనం

'అయి పరిచిను చేతః ప్రాతరమ్భోజ నేత్రం
కబర కలితచఞ్చత్ పిఞ్ఛ దామాభిరామమ్,
బలరిపుమణి నీలం వల్లవీభాగధేయం
నిఖిల నిగమవల్లీ మూలకన్దం ముకున్దమ్ ' (శ్రీకృ 2-10)

(లలితాంభోరుహనేత్రు గోపరమణీలావణ్య పాత్రున్ సము
జ్జ్వల పౌరందర నీలగాత్రుఁ గబరాంచత్పింఛు నీలున్ విని
శ్చల వేదాంత లతాలవాలు మురళీ సంగీత లోలున్ దయా
నిలయున్ సమ్మతిగోరి మనమా ! నిత్యంబు సేవింపుమా !)

వందనం

'వన్దే మురారేశ్చరణార విన్దద్వన్ద్వం దయాదర్శిత శైశవస్య,
వన్దారుబృన్దారక బృన్దమౌళి మన్దారమాలా వినిమర్దనీయ' (శ్రీకృ 3-15)

(దితిజానీకము ద్రుంప మౌనితతి ప్రార్థింపన్ యశోదాదియో
దిత కైశోరకళా విలాసుఁడగు నాదేవాదిదేవోత్తమున్
నత బృందారక బృందమౌళి విలసన్మందారమాలా తరం
గిత ధారాళమరంద బిందుమృదు లాంఘ్రిద్వంద్వు సేవించెదన్)

స్మరణం.

'బృన్దావన ద్రుమతలేషు గవాంగణేషు
వేదావసాన సమయేషు చ దృశ్యతే యత్,
తద్వేణు వాదనపరం శిఖిపిఞ్ఛ చూడం
బ్రహ్మస్మరామి కమలేక్షణ మభ్రనీలమ్' (శ్రీకృ 2-21)

(బృందారణ్య తరుప్రదేశముల గోబృందాగణ శ్రేణులన్
ఛందోవీథులఁ గానిపించు పరమ స్వచ్ఛంద సౌతేజ మా
నందబ్రహ్మము వందనీయ మురళీనాదానుమోదంబు నా
యందున్ నిల్పెదఁ బింఛచూడను పయోజాక్షుంబు మేఘాభమున్)

ఆత్మనివేదనం (శరణం)

'శృఙ్గార రససర్వస్వం శిఖిపిఞ్ఛ విభూషణమ్,
అఙ్గీకృత నరాకారమాశ్రయే భువనాశ్రయమ్' (శ్రీకృ 1-92)

(చక్కనివాని పుట్టు వెడఁజల్లెడు వాని దయారసంబుచే
నెక్కొనువాని మౌళి తటి నించిన పింఛమువాని లోకముల్
మ్రొక్కఁగ నేలువాని నీతి మోహనమానుష వేషధారియై
యక్కఱలేనివాని జగదాశ్రయు నెప్పుడు నాశ్రయించెదన్)

ఇలాగే తక్కిన దాస్యసఖ్య భక్తులు కూడా మనం గమనించగలము

యశోదాదేవికి కృష్ణునిపైగల వాత్సల్యాదులు స్పష్టమవుతాయి

మధురభక్తి.

ఆత్మ పరమాత్మలో సమైక్యం కావడానికి యత్నించడమే మధురభక్తి ఈతత్వానికి లీలాశుకకవి గోపికా, రాధారూపంలో ఆత్మనివేదనైక భక్తి ద్వారా వివిధ విధాలా అభివ్యక్తీకరించి ఉండడం గమనించగలము

ఇన్ని ఉపరిభక్తి, మధురభక్తి, శృంగారం మొదలైనవన్నిటిని జయదేవుని అనువాదం చేశాడు కవి తదనంతర వాగ్గేయకారులు కొందరు చూపారు అన్నమాచార్యులు మహాకవుల భక్తి, మధురభక్తి, శృంగార విశేషాలన్నింటిని చేర్చుకొని తన పద సాహిత్యంలో అత్యంత మనోజ్ఞమంగా ప్రయోగించి తన విశిష్టతను అభివ్యక్తీకరించిన తీరు మనం ఇతఃపూర్వమే సోదాహరణంగా పరిశీలించి ఉన్నాము.

5 1 3 నారాయణ తీర్థులు

మహాకవి జయదేవుడే లీలాశుకుడుగా, నారాయణతీర్థులుగా జన్మించినట్లు లోకంలో జనశ్రుతి ఉంది నారాయణ తీర్థులు మొదట సంసారి ఆ వెనుక ఆపద్ధర్మ సన్యాసం స్వీకరించి భక్తి, మధురభక్తి, శృంగారం, వేదాంతం, నీతి వైరాగ్యాలన్ని తన సంస్కృత శ్రీకృష్ణ లీలాతరంగిణిలో స్పష్టీకరించిన మహాభక్తాగ్రేసరుడైన కవిసత్తముడు అనేక వేదాంతగ్రంథకర్త అని ప్రసిద్ధి తెలుగులో 'పారిజాతాపహరణము' యక్షగానం రచించినట్లు తెలుస్తుంది ఇందులో కొన్ని భాగాలు మాత్రమే లభిస్తున్నాయి అన్నమాచార్యులు బాల్యంనుంచి భక్తిపరుడై శ్రీవేంకటేశ్వర దర్శనంతో, అలమేలుమంగా దర్శనంతో, శతకరచన, పదరచన ప్రారంభించి ఆధ్యాత్మ శృంగార సంకీర్తనలనే - ముప్పై రెండు వేల పదాలు-రచించి తరించాడు, ప్రప్రథమాంధ్ర వాగ్గేయకారుడయ్యాడు ఈతడు పెద్ద సంసారి

అన్నమాచార్యుల్ని జయదేవుని అవతారమని కొందరంటారు మరికొందరు -పూర్వోక్తమైనట్లు-జయదేవుని అపరావతారం లీలాశుకుడు, ఆ వెనుక నారాయణ తీర్థులు అని భావిస్తారు నిజమే దీనికంతటికీ కారణం శ్రీకృష్ణ భక్తి ప్రేరితంగా సంకీర్తన, కీర్తన, పదం అనబడే రచనలో పరంపరగా చేయడం ఒక ముఖ్య సమానాంశమే జయదేవుడు అష్టపదులు, నారాయణతీర్థులు తరంగాలు రచించారు అన్నమాచార్యులు పదరచన చేశాడు లీలాశుకుడు నిబద్ధ పద్యాలైన గేయచ్ఛందస్సులైన వివిధ వృత్తాల్లో రచన చేసినా వాటిని సంగీత సభల్లో గాయకులు పాడి, ఆడి, అభినయిస్తూ ఉండడం మనకు తెలుసు ఈ విధంగా ఈ వాగ్గేయకారుల్లో సమానాంశాలున్నాయి

అన్నమాచార్యుల పదాలు వేనికవే స్వయం సంపూర్ణమైన ఏకభావ నిర్భరమైన కావ్యాలు నాయికా నాయక శృంగారం, భక్తి, పరమాత్మ సమైక్యానికై చేసేవి

పడే తపన, మధురభక్తి మొదలైన అంశాలను వ్యక్తపరిచే శృంగార పదాలున్నాయి నారాయణ తీర్థులు శ్రీకృష్ణ లీలాతరంగిణిలో శ్రీకృష్ణ బాల్యక్రీడలు మొదలుకొని రుక్మిణీకల్యాణం వరకు గల భాగవత కథను సంగీతాభినయాత్మకంగా రచించాడు ఇందులో ఆధ్యాత్మికమైన భక్తి శృంగారాల సమ్మేళనముంది బాల్యం మొదలుగా ఆ మరణమూ జీవితాన్ని శ్రీవేంకటేశ్వర స్వామి సేవకై మీదుగట్టిన వాడు అన్నమాచార్యులు జీవితంలో ఆపద్ధర్మంగా స్వీకరించిన సన్యాసమే జీవితాంతం కొనసాగించిన శ్రీకృష్ణ భక్తుడు నారాయణ తీర్థులు శ్రీకృష్ణలీలాతరంగిణి గీతి కావ్యమైనా అందలి పన్నెండు తరంగాలలోని తరంగాలు చాటికపే భక్తి పరిప్లావాలు

అన్నమాచార్యులు కేవలం తెలుగు పదరచన చేసినా సంస్కృతంలోను సమాన పాండిత్యంతో కొన్ని సంకీర్తనలు రచించి తన పాండిత్య ప్రకర్షను ప్రకటించాడు శ్రీకృష్ణ లీలాతరంగిణిని తీర్థులు సంస్కృతంలోనె రచించినా, తెలుగులో పారిజాతాపహరణ మనే యక్షగానం రచించి తన ఉభయ భాషా పాండిత్యాన్ని వెల్లడించాడు.

ఇద్దరి రచనలు సాహిత్య సంగీతాభినయాల్లో సుసంపన్నమై, తదనంతర వాగ్గేయకారులకు మార్గదర్శక మయ్యాయి ఇద్దరూ పరిపూర్ణ జీవితాన్ని అనుభవించిన వారే అన్నమాచార్యులు దివ్య ధామం చేరాక అతని పుత్రపౌత్రులు అతని మార్గంలో పదరచనలు చేసి వైష్ణవ భక్తి తత్వాన్ని ప్రచారం చేశారు అలాగే తీర్థులు జీవసమాధి అయ్యాక అతని శిష్యుడు సిద్ధేంద్రయోగి కూచిపూడి పద్ధతిలో పారిజాతాపహరణమనే భామాకలాప విధానాన్ని ప్రచారంలోకి తెచ్చాడు

అన్నమాచార్యుల సంకీర్తనల్లో పల్లవేగాని, ఎక్కడో తప్ప అనుపల్లవి కనిపించదు తీర్థుల తరంగాలలో పల్లవి, అనుపల్లవి సక్రమంగా తరువాతి పద కర్తల్లో లాగానే ఉండడం విశేషం దీనివల్ల పదరచనా క్రమ వికాసం తెలుస్తుంది.

"అన్నమాచార్యులు ఆరంభించిన ఆధ్యాత్మిక సంకీర్తనములలోని భక్తి వైరాగ్యములను అవలంబించి, యక్షగాన పద్ధతి మేళవించి నారాయణతీర్థులునూ, శృంగార సంకీర్తనములలోని భక్తి శృంగారములను అవలంబించి యక్షగాన పద్ధతితోనే మేళవించి సిద్ధేంద్రాదులును యక్షగానాలను రచించారు మొదటిది నారాయణ

తీర్థులతో ఆగక, దేవాలయాలలో భజన పద్ధతిగాను, ఆ తరువాత వాగ్గేయకార కృతులుగాను మారిపోగా, రెండింటి శృంగారంలోవి రక్తిపల్లా, జనరంజకత వల్లా రాజాస్థానాలలో కూడా అభివృద్ధి, ఆదరములనుపొంది తంజావూరులో యక్షగాన స్వర్ణ యుగానికి కారణమైంది' 2

నారాయణ తీర్థులు భాగవత దశమస్కంధ కథను గ్రహించి శ్రీకృష్ణ బాల్య క్రీడలను అత్యంత మనోజ్ఞంగా శ్రీకృష్ణలీలా తరంగిణిలో అభివర్ణించి తరించాడు ఇందులో గోపికా, రాధాకృష్ణుల శృంగారాన్ని చిత్రించాడు భాగవత భక్తిని అంటే మధురభక్తిని గోపికల ద్వారా వర్ణించాడు భక్తి వేదాంత తత్వాన్ని ఉపదేశించాడు సర్వం విష్ణుమయమని నిరూపించాడు.

శృంగారం

పైకి శృంగారంలా కనిపించినా శ్రీకృష్ణునిపై గోపికలకు గల ప్రేమ అలౌకిక మైనది

గోపికా కృష్ణుల, రాధాకృష్ణుల ప్రణయం ఎంతో విపులంగా వర్ణితమైనా, అదంతా అలౌకిక శృంగారమే రాసక్రీడలలో ఇది స్పష్టమవుతుంది

మధురభక్తి ·

పైని పేర్కొన్న శృంగారమే మధురభక్తి తీర్థులే ఈ విషయాన్ని వివరించాడు ఆత్మపరమాత్మల సమైక్యమే దాని ఫలితమని చెప్పాడు

'ఆత్మారామాః పరానంద నిత్య తృప్తాః పునః పునః,
ఆత్మానుభూతిం గాయంత్యః కృష్ణైకరసరంగతాః'

(వారు (గోపికలు) కృష్ణునితో నభేదముఁజెంది యాత్మారాములై (పరమాత్మ స్వరూపమే విహారస్థానముగాఁ గలవారై), పరమానంద రసముచే శాశ్వతమగు తృప్తి గలిగి యానుభవము గానము చేయుచుండిరి)

(శ్రీకృష్ణ లీలాతరంగిణి సప్తమ తరంగము - 9) ఇది భాగవతభక్తి మధురభక్తి.

ఇలాగే షష్ఠ తరంగంలోను గోపికలు శ్రీకృష్ణుని ఆశ్రయిస్తారు అతడు బోధిస్తాడు ఆ పలుకులు అమృతపానమవుతాయి వారికి శ్రీకృష్ణ లీలాతరంగిణి అంతటా ఈ మధురభక్తిని నారాయణ తీర్థులు ప్రదర్శించారు

భక్తి :

పై శృంగార, మధురభక్తులకు ఆలంబనం నవ భక్తియే

భక్తి ప్రధానమని ప్రథమ తరంగం 12వ శ్లోకంలోను, సర్వం విష్ణుమయమని ప్రథమ తరంగం 15వ శ్లోకంలోను నిరూపించాడీ భక్తకవి

దశావతార వర్ణనచేసి, సర్వం విష్ణుమయమన్న సూక్తిని స్పష్టంచేసి, భక్తి తత్వాన్ని విశదీకరించాడుకవి

"1 మత్స్య కూర్మ వరాహ నరమృగ - వామన మర భార్గవ
కుత్సితారి విరామ దశరథ - రామ బలరామాభవ - కృష్ణకృష్ణ

2 కృష్ణకృష్ణ కృపాసముద్ర వి - వృష్ణి బుద్ధగుణాకర
కృష్ణకల్కి శరీరిభంజన - వృందవనవిహార సుఖకర - కృష్ణకృష్ణ

3 నిత్యశుద్ధ సుభాసు ధారి - నిరంజన నిరంజన
ప్రత్యగేకరసైక విగ్రహ - నిరంతరపావన - కృష్ణకృష్ణ

4 గోపగోపీ గోపనావన - గూఢతరామృత
తాపహర నారాయణ తీర్థను - వరద నిజవరగోపాలక - కృష్ణకృష్ణ"
(శ్రీకృష్ణ లీలాతరంగిణి - తరంగము - 5)

బాలకృష్ణుడు పెట్టే బాధలు భరించలేక యశోదతో గోపికలు అతని దుండగాల్ని నివేదించడం మనోజ్ఞంగా వర్ణించాడు అన్నమాచార్యుడు గుర్తుకువస్తాడు

ప కలయ యశోదే తవ బాలం ఖలబాలక ఖేలన లోలం

1 అపహృత బహుతర నవనీతం అనుపమ లీలా నటనకృతం
కపట మానుషబాలక చరితం కనకకందుక ఖేలన నిరతం

2 పథిపథి లుంఠిత దధిభాండం ప్రాపగినిరి శప మార్తాండం
అతిబలోద్ధృత జగదండం ఆనందబోధ ఘనసుఖఖండం

3 మల్లబాలక హేలనచతురం మనసిజ కోటి లావణ్యధరం
కల్యాణగుణ నవమణినికరం కమనీయ కౌస్తుభమణి శేఖరం

4 నవనీత చోర బాలకచరితం నందాది ప్రజపుణ్య తరుఫలితం
ప్రపంచద లమేత చరిలలితం శివనారాయణ తీర్థయతి భణితం"

(శ్రీకృష్ణ లీలాతరంగిణి - తరంగము - 12)

తరంగాలనబడే పదాల రచన, సంగీతాభినయ సహితంగా రచించిన మహా వాగ్గేయకారుడు నారాయణతీర్థులు అన్నమాచార్యుల అనంతర వాగ్గేయకారుడైనా, సంస్కృతంలో రచించినా, ఇద్దరికీ ఎన్నో సాదృశ్యాలున్నాయి

5. 2 ఔత్తరాహ వాగ్గేయకారులు :

అన్నమాచార్యులు పదరచనచేసి, ఆడిపాడి భక్తితత్వాన్ని ప్రబోధించినట్లుగానే మరాఠీ భాషలో జ్ఞానదేవ, నామదేవాదులు అభంగులనబడే పదాలు రచించి, ఆడిపాడి భక్తి, నీతి వైరాగ్యాల్ని ప్రబోధించారు అనాడు కూడా సంస్కృతమే పెద్దరికం వహించినా, ప్రజల భాషలో ఈభక్తులు పాటలు రచించడమేగాక, వాటిద్వారా ప్రజలకు భక్తిమార్గాన్ని చూపించారు

రామానుజ మతానుయాయి అయిన అన్నమాచార్యులలాగే, జ్ఞానదేవ నామదేవులు ప్రతిపాదించి ప్రచారం చేసినది వర్గ, వర్ణ, కులాతీతమైన భక్తి మార్గమని గ్రహించవలసి ఉంది

అన్నమాచార్యులు సంగీతాభినయాలకు ఒక విశిష్ట పద్ధతిని తన పదాల ద్వారా ప్రవేశపెట్టాడు అనేక రాగతాళాలు ప్రయోగించి కానీ అభంగులకు సంబంధించిన సంగీత ప్రతిపత్తి ఎలాంటిదో తెలియరాలేదు

పుష్టిమార్గ స్థాపనాచార్యుడు వల్లభాచార్యుడు అతని తరువాత, అతని శిష్యులే ఎక్కువగా ఈ వైష్ణవ భక్తిని ప్రచారంచేశారు అందులో చైతన్యస్వామి కృష్ణ భక్తి, సూరదాసు బాలకృష్ణ భక్తి అపూర్వ మధురమైనవి సూరదాసు పదాలు అన్నమాచార్య పదాల్లాగే అఖండ భక్తి పూరితాలై అత్యంత ప్రచారం పొందాయి,

అన్నమాచార్యులు 32 వేల పదాలు రచిస్తే, 12 వేల పదాలు మాత్రమే ప్రస్తుతం లభ్యమవుతున్నాయి సూరదాసు లక్షాదివేల పదాలలో ఈనాడు పదివేల పదాలు మాత్రం లభిస్తున్నాయి

మీరా భక్తిగీతాలు 2400 సంగీత సాహిత్యాలకు ఆటపట్టులు భక్తి నీతి వైరాగ్యాలకు పట్టుగొమ్మలు శ్రీకృష్ణ భక్తి ప్రతిపాదకాలు మీరా మహిళగా మధుర భక్తిని ప్రతిపాదించగా, అన్నమాచార్యులు పురుషుడై మధురభక్తిని తనపదాల్లో నిరూపించుకొన్నాడు

ఈ భక్తులందరి పదాల్లోను సందర్భోచితంగా శృంగారం చోటు చేసుకొని ఉంటుంది అది వాత్సల్య, సఖ్య, ప్రేమాది మధురభక్తి రీతులలో ఉంటుంది

ఇక్కడే మనం గుర్తించవలసిన అంశముంది అన్నమాచార్య సూరదాసుల జీవితాలలోని సమానాంశమదే ఇద్దరూ భోగభాగ్యాలను తిరస్కరించి, రాజును ధిక్కరించిన మహామహితాత్ములు, అభిమానధనులు

అన్నమాచార్యుల లాగానే సూరదాసు రాజగౌరవాన్ని తిరస్కరించాడు

సాళ్వనరసింగరాయలు తనపై పదాలు రచించి పాడమన్నాడు అన్నమాచార్యుల్ని అందుకితడు గుణగానం చేయ

" హరిహరీ యనుచు
పరమ పతివ్రతా భావంబుఁబూని
హరిముకుందునిఁ గొనియాడు నా జిహ్వ
నినుఁగొనియాడంగ నేరదెంతైన
నను నెట్లు పలికితి నైచ్యంపుఁ బలుకు
నాయచ్యుతునిఁ దక్క నన్యుల వినుతి
సేయుట నాకన్న చెలియలి వావి "[3]

—అని తిరస్కరించాడు

ఇలాగే అక్బరు సూరదాసుని ఆహ్వానించి పదాల్లో తన
మన్నాడట సూరదాసు నందనందనుడే తన మనస్సులో నిండియున్నాడని మానవ స్మరణం తనకు సమ్మతంగాదని తిరస్కరించాడు

" హిం సటి ... సెపాక్
సంపసావస ... లసెసె వ పార్
పెలె, పలబ దిం జాగప, స సెసోపప్ చాతి।
వ్యాపమేసేం హె సామ వచితి, ఘన్ సఖత ఖతజాల॥

... లాఖది హాయి
... మి రిన్ పటనసిరిఘపమాయ
స్యామగాతె, సరోజ ఆసం, లలితమృదుహాస
... రిన్ మురిల లోచనప్యాస॥

'సంపసందినుడుండు చాదు మానవవిధి
పరిశోకానికి బోయి వెదకి మాచనవేదు
జాగ్రత్స్వప్నసుషుప్తుల స్వప్నమందైనను,
పగటి జాములనైన, రగరాత్రములనైన
నిమిషమేనియు నత 'రిదు వెన్నుడు
ఉత్తిశిథలుమాకు ఎట్టవా చెప్పుదు
లోకి బాధములాపి లోభవడవెదవు!
శ్యామగాత్రుని సరోజాననుఁ, కృష్ణుని
లలితహాసుని మృదులావణ్య సుమధుర
యాపరసము ద్రావి తృప్తిగొనిన కిండ్లు
తృషఁ దపించెడు శ్రీకృష్ణమూర్తిని జూడ' 4

ఇలాగా అన్నమాచార్య సూరదాసులు సమానమైన భక్తి ప్రవృత్తిని గలిగిన మహనీయులు

పైని పేర్కొన్నట్టు ఉత్తరాపథకారులు, భక్తులు, వాగ్గేయకారులు వివిధ భాషలలో రచించినా వారి భావాలు ఒక్కటే వారి భావాల్లోని భక్తి ఒక్కటే ఇది గమనించదగ్గ అంశం

'సూరసాగరమున సాహిత్యమాత్వముగల యమూల్య రత్నములు కొల్లలుగా మున్నవి. పుష్టి మార్గానుసారముగ సూరదాసు వాత్సల్య, సఖ్య, మాధుర్య భావము లతో ... రసము ... గావించెను . . . ప్రాచ్యులు పశ్చిమ...

యందు, సూరదాసు నెరపిన ప్రజ్ఞాప్రాభవమును, విశ్వసాహిత్యమునందే మఱియొక కవి చూపలేడు- లేడు- అనిన సత్యమునెంతమాత్రము మఱవరాదు. శ్రీకృష్ణుని వివిధావస్థల వర్ణనమునందేమి యశోదానందుల వాత్సల్య ప్రేమమును చిత్రించుట యందేమి సూరదాసునికి సాటి సూరదాసే."[5]

ఇలాంటివి అన్నమాచార్యులలోను మనం చూడగలం.

ఇంకా సూరదాసు నవవిధ భక్తులను, వాత్సల్యం, సఖ్యం మొదలైన వివిధ విధ భక్తిని, మధురభక్తిని అనేక రీతుల తన పదాల్లో వర్ణించితరించాడు.

సూరదాసు శ్రీకృష్ణ బాల్యక్రీడల్ని వర్ణించడంలో అద్వితీయుడు. ఒక ఉదాహరణ:

శోభిత్ కర్ నవనీత్ లియే ।
ఘుటురన్ చలత్ రేను తనమండిత్ ముఖ దధిలేప్ కియే॥
చారుకపోల లోలలోచన్ గోరోచన్ తిలక్ దియే।
లట్ లటకని మను మత్తమధుప గన మాదక్ మధుహి పియే॥
కఠులా కంఠ్, వజ్రకే హరినఖ రాజత్ రుచిర్ హియే।
ధన్యసూర్ ఏకౌపల్ హరిసుఖ కాసత్ కలప్ జియే॥'

(సూరసాగర్-10/717)

కృష్ణుని చేత వెన్న ముద్ద ఉంది. మోకాళ్ళ బలంతో నడుస్తున్నాడు. అందువల్ల శరీరమంతా ధూళిధూసరితమై ఉంది. ముఖమంతా పెరుగు పులుముకున్నాడు. చెక్కిళ్ళ అందం, నేత్రముల చందం, నొసట తిలకం చూడముచ్చటగా ముద్దుగొల్పుతున్నాడు. ఉంగరాల జుత్తు ముఖముపై కప్పుతోంది. మత్తెక్కిన మధుపగణము మధురస గానం చేస్తున్నట్టుగా ఉంది. కంఠమున కంటె ఉంది. అందు వజ్రము సింహనఖము చెక్కబడి వక్షస్థలమున శోభిల్లుతోంది. ఈ సౌందర్యమును దర్శించిన ఒక్క క్షణం చాలు అంటాడు సూరదాసు. మాయకల్పముల జీవిత మెందుకు, వ్యర్థమంటాడు.'[6]

ఇలాగే అన్నమాచార్య, లీలాశుకాదులు బాలకృష్ణుని లీలల్ని అత్యంత మనోజ్ఞంగా వర్ణించి మనల్ని ముగ్ధుల్ని చేసిన తీరు ప్రాహోక్తం. ఎందరెన్ని విధాల

వర్ణించిన శ్రీకృష్ణుని లీలలు అందరికీ ఆస్వాదయోగ్యాలే అన్ని కాలాలకు ఉపక రించేవే.

మహాభక్తురాలు మీరా గీతాలలో మధుర భక్తి పండి భావమై ఉంటుంది. సకల మానవజాతిని నీతితో పునీతం చేస్తుంది బాలకృష్ణుని వర్ణన పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది

'బసో మేరేనైననమేఁ నందలాల్
మోహనీ మూరత, సాంవరీ సూరతి నైనా బనేబిసాల్।
అధర సుధారస మురలి రాజత ఉరపై బైజంతీమాల్
క్షుద్రఘంటికా కటితట సోభిత నూపుర సబ్దరసాల్ ।
మీరా ప్రభుసంతన సుఖ దాఈ భగత బఛల గోపాల్॥'

'కనులలో కొలువుండురా, గోపాల
కనులలో కొలువుండు, నందనందన నాదు॥

శ్రావణ మేఘము గేరుసుభగ
మోహనమౌ మేని తీరు
చేరెడేసికనుల చిలిపి చూపులరల
సుధ జిందు మోవిపై, సొబగొందు మురళితో,
మొలనూలి మువ్వలు మొరయ, మంజునూపుర రవళితో నొరయ
మీరా ప్రభు సజ్జన సుఖదాయీ
ఏల బాలము భక్తవత్సల గోపాల॥'[7]

ఇలాగా తులనాత్మకంగా పరిశీలించడం వల్ల అత్యంత సూక్ష్మ భక్తితత్వం స్పష్టమవుతుంది జ్ఞానదేవ్, నామదేవ్‌ల భక్తితత్వమూ, వల్లభాచార్యుల పుష్టిమార్గమూ మీరా అచంచల కృష్ణభక్తి అన్నివిధాలా అన్నమాచార్యులతో పోల్చదగిన సూరదాసు మహిమాన్విత భక్తి విశిష్టత విదితమవుతున్నాయి ఈ కృష్ణభక్తి తత్వం దక్షిణభారతంనుంచి ఉత్తర భారతానికి తరలి వెళ్ళింది అంతకు పూర్వమే దక్షిణ భారతంలో ఈ కృష్ణభక్తి ఉన్నట్లు విదితమవుతుంది

5. 3 దాక్షిణాత్య వాగ్గేయకారులు

తమిళంలో పన్నిద్దరాళ్వారులు మహాభక్తులు వారి పాశురాల ద్వారా కృష్ణ భక్తి ప్రతిపత్తిని ప్రకటించినవారు ఆలాగే కన్నడంలో హరిదాసులు మహాభక్తులు పురందర కనకదాసాదులు అనన్యసామాన్యమైన భక్తిని ప్రకటించి ఒక విశిష్టతను సాధించారు

5 3 1 పన్నిద్దరాళ్వారులు

పన్నిద్ద రాళ్వారులు పాశురాలనబడే పాటలు భక్తి పూర్వకంగా పాడారు. తమిళంలో ఈ పాశురాలు అతిప్రాచీనమైనవి అన్నమాచార్యులు సంస్కృతంలోను కొన్ని పదాలు రచించినా తెలుగులోనె ఎక్కువ పదాలు రచించి తన భక్తితత్పరతని ప్రకటించాడు.

వాస్తవానికి ఆళ్వారుల నాలాయిర ప్రబంధం జానపద గేయగుచ్ఛం అనడమే సముచితం ఆలాగే అన్నమాచార్యుడు తనకు ముందు, సమకాలంలోను ఉన్న అనేక జానపదగేయ రీతుల్ని గ్రహించి నిబద్ధంచేసి పదరచన చేశాడు

ఆళ్వారులు, అన్నమాచార్యుడు శ్రీకృష్ణ భక్తిని వివిధ రీతుల వర్ణించి వైష్ణవ భక్తినీ, మధుర శృంగార రీతుల్ని వివరించారు.

"ఆంధ్ర సంకీర్తనములు - ద్రవిడ పాశురములు ఆళ్వారులు రచింపఁగా నరవమున ద్రావిడ వేదమని, పంచమాగమమని పేర్కొనఁబడు దివ్యప్రబంధము నాల్గువేల సంకీర్తనములు పాట్టులు (సీసపద్యాల వంటివి) కలదికాగా, అన్నమాచార్యుఁడొక్కఁడే రచించిన యాంధ్రవేదము ముప్పది రెండువేల పాటలుగలది ఈ సంకీర్తనలు దివ్యప్రబంధముల ననువర్తించియే పరమాత్మునకు భక్తజీవులకు పతి పత్నీ భావము, నాయికా నాయక భావము కల్పించి, యుజ్జ్వల రసానుభూతి నొదవించుచు, శరణాగతి మహత్త్వమును బ్రతిపాదించుచు నింకననేక విధముల లోకనీతి ధర్మోద్బోధ భూతదయాది విశేషాంశముల వెలయించుచు, నెంతో వింతగా వేడుకగా సంగీత సారస్యముతో సరసని భాషతో వెదవేదాంతేతిహాసాది సూక్తి, తదర్థ ప్రతిపాదకములతో పెల్వరిసి, పెరియ వాచ్చాంబిళ్ళై వంటి వ్యాఖ్యాత వెలసెనేని యఖండానంద తాండవముగా వెదపెద్ద వ్యాఖ్యాచమత్కారములు ప్రవర్తి తీయదగినట్లు విజ్ఞాన నిధులై విరాజిల్లుచున్నవి"[8]

"అన్నమాచార్యులు ఆంధ్రవేదముగా సంకీర్తనములు రచించినా, తాళ్ళపాక వారికి ద్రావిడవేదమంటె ఎంత గౌరవమో సూచించడానికో అన్నట్లు అన్నమాచార్య చరితను ద్విపదలో వ్రాసిన చిన్నన్న 'పరమయోగి విలాసము' అనుపేర ఆళ్వారుల చరిత్రను సూక్తులను ద్విపదలో ఉద్గ్రంథంగా రచించాడు"[9]

ఇలాగా ఆళ్వారులు అత్యంత ప్రాచీనకాలంలోనే విష్ణుభక్తి ప్రతిపాదకంగా ద్రావిడ వేదమనబడే పాశురాలు 'నాలాయిర ప్రబంధం' రచించి భక్తులకు మార్గోపదేశ కులయ్యారు. అదేరీతిగా అన్నమాచార్యులు ముప్పైరెండు వేలపదాలు రచించి భక్తి, నీతి, వైరాగ్యాది విశేషాలను పొందుపరచి సంగీత సాహిత్యాభినయ రంగాలలో ఎంతో సేవచేశాడు.

ఆళ్వారుల పాశురాలు తమిళంలో అతిప్రాచీనమైనవి. ఇందులో జానపదగేయ రీతులున్నాయి. ప్రాచీన సంగీతముంది. ఈ పాశురాలు భక్తిప్రచారకాలు. అన్నమాచార్య పదాల్లో సంగీతసాహిత్యాలు పోటీపడుతున్నాయి. కృష్ణభక్తి నిర్భరంగా ఉన్నాయీ పదాలు. జానపదగేయ ఫణితులున్నాయి. అందులో అన్నమాచార్యుల జోలపాట చాలా ప్రసిద్ధమైంది.

"జో అచ్యుతానంద - జోజోముకుంద
రావె పరమానంద - రామగోవింద ॥జో॥"[10]

తెలుగు జానపద సాహిత్యంలోను ఉంది. ఈ జోలపాట ప్రతినోట తెలుగునాట వినిపిస్తూనే ఉంటుంది. తమిళంలోను ఇలాంటి జోలపాట ఉండడం గమనించదగ్గ అంశం. "ఈజోలపాట వలెనే పెరియాళ్వారులు తమిళమున కొన్ని జోలపాటలను రచించియున్నారు. తెలుగు జోలపాటలలో 'జోజో' అను శబ్దము పునరావృత్త మగుచుండునట్లే తమిళమునగూడ - 'తాలేలో' అను శబ్దము వీరిజోల పాటలలో పునరావృతమగుచుండును. పెరియాళ్వారులు రచించిన ఇట్టి జోలపాటలలో - అన్నిటికంటెను ముఖ్యముగా - కృష్ణుని ఉయ్యాలలో పరుండబెట్టి, యశోదపాడిన జోలపాట ఒకటి అధిక ప్రచారముతో నున్నది. పరిశీలింపుడు—

"మాణిక్కం కట్టి వయిరమిడై కట్టి
ఆణిప్పొన్నాల్ శెయ్ద వణ్ణచ్చిఱుతొట్టిల్
పేణి యునక్కు ప్పిరమన్ విడుతన్దాన్
మాణిక్కుఱళనే తాలేలో - వైయమళన్దానే తాలేలో,

శజ్జిన్ వలమ్బురియన్ సేపచిక్కిణ్గిణియుం
అఙ్గచ్చరివశైయమ్ నాణమ్మైశై క్రొదరుమ్
అజ్గణ్ విసుమ్బిల్ అమరర్ కళ్ పోత్తన్దార్
సెజ్గట్కరు ముగిలే తాలేలో తేవకి శిఙ్గమే తాలేలో.

తానార్ నరుస్తుణాయ్ తైయెయ్ ఎ కణ్ణియుమ్
వానార్ సెలుఙ్గోలై కట్పక త్తిన్ వాశికైయుమ్
తేనార్ మలర్మేల్ తిరుమఙ్గయి పోత్తన్దాళ్
కోనే యశే లాల్ తాలేలో-కుడన్దై కిడన్దానే తాలేలో॥[11]

ఇలాగా ఎంతో మధుర మంజులంగా ఈ పాశురాలు అన్నమాచార్యుల పదాలు సన్నిహితంగా ఉన్నట్లు స్పష్టమవుతుంది

ఆళ్వారులు బాలకృష్ణుని లీలల్ని అతి మధురంగా వర్ణించి అత్యంతానందాన్ని పొందారు బాలకృష్ణుడు ప్రతి మానవునికి ఆనందకందం బాలకృష్ణుని చేష్టలు సర్వ మానవకోటికి ఆనందాపాది అయి సర్వేంద్రియ సంతుష్టి కారణం కావడంలో సందేహ మేముంది? ఇలాగే అన్నమాచార్యుల సంకీర్తనల్లోను బాలకృష్ణుని చేష్టలు వివిధ రీతుల వర్ణితమై సమస్త భక్తకోటికి సంతోషానికి ఆలవాలం కావడం మనం గమ నించగలం

ఇలాగా ఆళ్వారులలో సమానంగా అన్నమాచార్యులు భక్తి ప్రపత్తుల్ని అభి వ్యక్తీకరించి తరించిన మహాభక్తాగ్రేసరుడనడం సముచితం.

5.3 2 కన్నడ హరిదాసులు :

అన్నమాచార్యుడు సంగీత జ్ఞాన సంపన్నుడైనా దేశిసాహిత్యంలో తెలుగులో పదరచనచేసి సామాన్య జననానికి జ్ఞానోపదేశం చేసిన మహనీయుడు

అలాగే పురందరదాస కనకదాసులు దాసకూటమిలోని మహనీయులలాగే సంస్కృత జ్ఞానవంతులైనా, కన్నడంలో పదరచన చేసి, అర్చన సమయంలో పాడ డం మొదలు పెట్టిన మహనీయులు, తద్వారా సామాన్య ప్రజానీకానికి సేవచేసిన పరోపకార బుద్ధులు.

అన్నమాచార్యులలాగే పురందర కనకదాసులు శృంగారం సకృత్తుగా, భక్తి, మధురభక్తి, నిర్వైరాగ్యాన్ని మిక్కిలిగా ప్రబోధించారు

వీరందరికీ కులం, మతం, వర్ణం, వర్గం, జాతి మొదలైనవాటితో ప్రమేయం లేని భక్తి ముఖ్యం సర్వప్రాణి సమానత్వం వీరి లక్ష్యం

అన్నమాచార్యులు శ్రీరామానుజ మతమైన విశిష్టాద్వైత మతానుయాయి వ్యాసరాయ, పురందర, కనకదాసులు మధ్వాచార్యుల ద్వైతమతానుయాయులు. అయినా లక్ష్యమొక్కటే, మోక్షం

తెలుగులో పదకవితాపితామహుడనీ, సంకీర్తనాచార్యుడనీ ప్రసిద్ధికెక్కిన మహనీయుడు అన్నమాచార్యులు తన పదాలకు రాగతాళాలుపయోగించి, ఆడిపాడి, అభినయంగూడా కూర్చిన ఘనుడు తనకంటె ముందు మహనీయులున్నప్పటికీ, పురందరదాసు కర్ణాటక సంగీతానికి చక్కని ప్రణాళిక నేర్పరిచి, కర్ణాటక సంగీత పితామహుడన్న బిరుదం పొందినవాడు. సంకీర్తన లక్షణం సంస్కృతంలో రచించి, పాటకు నిబద్ధత కూర్చిన పండితుడు అన్నమాచార్యుడు పదసాహిత్యానికి పట్టం గట్టిన ఘనుడు అలాగే కన్నడంలో పదాలకు ప్రాముఖ్యం తెచ్చినవాడు పురందర దాసు

అన్నమాచార్యుడు ఆ మరణమూ జీవిత సర్వస్వమూ శ్రీవేంకటేశ్వర కైంకర్యానికి అంకితం చేసిన మహాభక్తుడు, వాగ్గేయకారుడు రాజసత్కారాలను తిరస్కరించిన ఘనుడు పురందరదాసు 'నవకోటి నారాయణ' బిరుదాంకితుడై, సర్వ సంపదన్ని పరిత్యజించి మహాభక్తుడై హరిదాసుగా భిక్షాటనతో జీవితం సాగించిన మహాత్ముడు మండలాధిపతిగా ఉండి, తల్లిదండ్రులు, భార్య మరణించిన వెనుక సమస్తైశ్వర్యాలు త్యజించి భక్తుడై మహా హరిదాసుగా మారిపోయి, హరిదాస సాహిత్యానికి ఎంతో ఘనత తెచ్చిన మాననీయుడు కనకదాసు అన్నమాచార్యుడు సంసారి అయి గూడా దైవసేవా నిమగ్నుడై గృహస్థాశ్రమాన్ని కొనసాగించిన వాడు పురందరదాసు స్వసంపదన్ని త్యజించి భిక్షాటనతో ఆలుబిడ్డల్ని పోషించిన హరిదాసు మండలాధిపతి అయి ఉండి గూడా, అన్నిటినీ వదలి సన్యసించిన హరిదాసు కనకదాసు.

5.3.2 1. పురందరదాసు

అన్నమాచార్య పురందరదాసు లిద్దరూ నరస్తుతి నంగీకరించనివారే అన్నమా

చార్యులు శ్రీవేంకటేశ్వరునిపై శృంగార పదరచన చేసి పాడుతూ ఉండగా, సంత సించిన అతని బాల్యమిత్రుడు, పెనుగొండ విజయనగరాధిపతి అయిన సాళువ నర సింగరాయలు తనపై శృంగార పదాలు రచించుమని కోరాడు. అన్నమాచార్యులు తిర స్కరించాడు. రాజు అన్నమాచార్యునికి సంకెళ్లు వేయించి, కారాగార బద్ధుని చేశా డట. అప్పుడు అన్నమాచార్యులు

"ఆకటి వేళల నలపైన వేళలను
తేకువ హరినామమే దిక్కు మరి లేదు" (అధ్యా సం 5-100)

అని భగవంతునిపై పదాలు పాడగానే సంకెళ్లు ఊడిపోగా, అతని మహిమకు అబ్బుర పడిన రాజు క్షమించుమని శరణువేడుకొని అన్నమాచార్యుని ఘనంగా సత్క రించి పంపాడట. ఇలాగే పురందరదాసు నరస్తుతిని వ్యతిరేకించాడు. ఎవరి దయాదాక్షిణ్యాలను ఆశించలేదు. ఉన్న సంపదల్ని వదలి భిక్షాటన చేసి సంసారం సాగించిన భగవద్భక్తి సంపన్నుడు. నరస్తుతిపై వైముఖ్యాన్ని ఈ పదంలో వివరించాడు.

"హిందెల్లా స్వామి ముందిల్లా ।గో।
వింద నినిల్లదె ఇహపర విల్ల ॥ప॥

పరర బేడిప్పంతె గతియాయితిల్ల
నరర స్తుతిసి నాలిగె బరడాయితల్ల
పరవిన ఇహవిల్ల నరజన్మ స్థిరవల్ల
నరగె పామరగె పాలవ ఎంజరగె ॥హింద॥
(పురందర దాసర పదగళు - 1-102)

"వేంకట రమణ వేదాంత ఎన్నయ పాద
పంకజకండమేలె మంకు మానవన నుడిసువుదుచితవే
శంఖ చక్రాంకితనే ॥ప॥" (1-104)

(ముందూ వెనుకా ఏమీ లేదు గోవిందుడు లేకపోతే ఇహపరాలు లేవు. ఇతరు లను స్తుతించడం నాకు చేతకాదు. నరులను స్తుతించే నాలుక నిస్సారమైంది) (వేంకట రమణా! నిన్ను స్తుతించిన వెనుక మంకు మానవులను స్తుతించడం ఉచితమా) అని ఇలాగా పరిపరి విధాలా నరస్తుతి ఉచితం కాదని వక్రోక్తిగా చెప్పుకొన్నాడు పురం దరదాసు. నరస్తుతి పట్ల వ్యతిరేకభావం ఉండేదని స్పష్టమవుతుంది.

అన్నమాచార్యుల ఆరాధ్య దైవం శ్రీ వేంకటేశ్వరుడు అతని పదాలన్నిటా శ్రీవేంకటేశ్వర ముద్ర ఉంటూ తీరుతుంది పురందరదాసు ఆరాధ్య దైవం పురందర విఠలుడు ఇతని పదాల్లో ఈ ముద్ర ఉంటుంది ఈ వాగ్గేయకారులిద్దరూ దశావతారాలు, శ్రీరామ, అహోబల నారసింహ, హనుమంతులను స్మరించి, ఎక్కువగా శ్రీకృష్ణలీలా విశేషాలను అభివర్ణించి తరించారు అంతేగాక పురందర విట్ఠలుని అన్నమాచార్యులు, శ్రీవేంకటేశ్వరుని పురందరదాసు తమ పదాల్లో ఆరాధించి ఉండడం ముఖ్యంగా గమనించ దగ్గ అంశం ఉదాహరణకు ఒక్కొక్క పదం పరిశీలిద్దాము

"మొక్కలీఁడవయ్యా నీవు ముద్దు విఠ్ఠలా మా
ఎక్కువాఁడవెప్పుడును పండరంగి విట్ఠలా ॥ప॥

చక్కని చల్ల లమ్మఁగాఁ జేరి విట్ఠలా మా
జక్కవ చన్నులంటేవు సారె విట్ఠలా
తొక్కేవు మా పాదాలు దొమ్మి విట్ఠలా
ఎక్కసె మైచెమరించేఁ బండరంగి విట్ఠలా ॥మొక్క॥

వేగాన వచ్చేవు మా వెంట విట్ఠలా కడు
మేలము లాడఁ జేరేవు మేటి విట్ఠలా
కోలు ముందై చెనకేవు గొంటు విట్ఠలా
వాలుగాంచి (చే?) వేళనే పండరంగి విట్ఠలా ॥మొక్క॥

సొరిది గచ్చకాయలు చూపి విట్ఠలా
సరిచేసులాడేవు జాణవిట్ఠలా
గారవై శ్రీవేంకటాద్రిఁ గూడి విట్ఠలా
ఎరగ మావద్ద నుంటి పండరంగి విట్ఠలా ॥మొక్క॥

(శృం సం 24-369)

అని మనసారా అన్నమాచార్యులు విట్ఠలుని స్తుతించాడు ఇలాగే పురందర దాసు శ్రీవేంకటేశ్వరుని స్తుతించిన పదం .

"వేంకటాచల నిలయం వైకుంఠపురవాసం
పంకజ నేత్రం పరమపవిత్రం
శంఖ చక్రధరం చిన్మయ రూపం ॥ప॥

అంబుజోద్భవ వినుతం అగణిత గుణ నామం
తుంబురు నారద గాన విలోలం
అంబుధి శయనం ఆత్మాభిరామం ॥వెంక॥

పాహి పాండవపక్షం కౌరవ మదహరణం
బాహు పరాక్రమ పూర్ణం
అహల్యా శాపభయ నివారణం ॥వేంక॥

సకల వేద విచారం సర్వజీవనికరం
మకర కుండల ధర మదన గోపాలం
భకుత పోషక శ్రీపురందర విఠలం ॥వెంక॥ (1-71)

ఇలాంటిదే మరో పదం

"తిరుపతి వెంకటరమణ నిన-గేతకె బారదు కరుణ' (1-134)

ఇలాగా ఇద్దరి భావన ఒకేలా ఉండడం గమనించ వలసిన అంశం.

ఇద్దరి పదాల్లో సామ్యం గోచరిస్తుంది.

"శరణు శరణు సురేంద్ర సన్నుత శరణు శ్రీపతి వల్లభా
శరణు రాక్షస గర్వ సంహార శరణు వేంకట నాయకా॥"[12]

ఇలాగే రచించబడ్డ పురందరదాసు పదం

"శరణు శరణు సురేంద్ర వందిత శరణు శ్రీపతి సేవిత
శరణు పార్వతి తనయ మూరుతి శరణు సిద్ధి వినాయకా॥"[13]

ఇలాంటిదే పురందర దాసు మరో పదం

"శరణు శరణు సురేంద్ర వందిత శంఖ చక్రగదా ధర ॥ప॥
శరణు సర్వేశ్వరనె అహోబల గిరియ నరసింహామూర్తిగె
॥అ ప॥ (1-331)

భజనపద్ధతిలో బాగా ప్రచారంలో ఉన్న అన్నమాచార్య ప్రసిద్ధ పదం

"నారాయణతే నమో నమో
నారద సన్నుత నమో నమో ॥నారా॥

మురహర శివహర ముకుంద మాధవ
గరుడగమన పంకజనాభ
పరమ పురుష భవబంధ విమోచన
నరమృగశరీర నమో నమో ॥నారా॥" [11]

ఇదే అనిపించే పురందరదాసు పదం

'నారాయణతే నమో నమో భవ
నారద సన్నుత నమో నమో ॥న॥

మురహర నగధర ముకుంద మాధవ
గరుడగమన పంకజనాభ
పరమపురుష భవభంజన కేశవ
నరమృగశరీర నమో నమో ॥నారా॥ (1-72)

మరింత చక్కటి సాదృశ్యం గల మరో పదం పరిశీలనార్హం. అన్నమాచార్యులు కలలో శ్రీవేంకటేశ్వరుని గాంచి వర్ణించిన పదం

"ఇప్పు డిటుకల గంటి నెల్ల లోకములకు
నప్పఁడగు తిరువేంకటాద్రీశుఁ గంటి ॥పల్లవి॥

అతిశయంబైన శేషాద్రి శిఖరము గంటి
ప్రతిలేని గోపుర ప్రభలు గంటి
శతకోటి సూర్యతేజములు వెలుగ గంటి
చతురాస్యుఁ బొడగంటిఁ జయ్యన మేలుకొంటి ॥ఇప్పు॥
(అధ్యా సం 5-38)

అన్ని విధాలా చక్కటి సాదృశ్యంగల పురందరదాసు శ్రీవేంకటేశ్వరుని గాంచి వర్ణించిన పదం

"కండె కండె స్వామియ నెడికొండె ॥ప॥

కండె తిరుపతి వేంకటేశన కారుణ్యాత్మక సార్వభౌమన
కొలుతార్థిగళిగె దేవనె కరుణానిధి ఎందెనిసి మెరెదవన ॥అ॥

కోటి సూర్య ప్రకాశవెనిప కిరీటవన్ను మస్తకది కండెను
నోట కాశ్చర్య వాద వగెముఖ నొసలిసలి తిరుమణియ కండెను
సాటి యిల్లద శంఖచక్రవ చతురహస్తదిం కండెను
బూటకద మాతల్ల కేళిరో ఘారిదేవర గండనంప్రియ ॥కండె॥"
(1-193)

ఇలాంటిదే పురందరదాసు మరో పదం

"కండెనా కనసినలి గోవిందన ॥ప॥
కండెనా కనసినలి కనక రత్నద మణిమయ
నందన కందె ముకుందన చరణ ॥అ॥ (1-35)

కాగా కొన్ని ఇతర పదరీతుల్లో సామ్యం గోచరిస్తుంది

అన్నమాచార్యుల జోలపాట

"జోవచ్చు తానంద జోజో ముకుంద
రావె పరమానంద రామ గోవింద॥" 15

పురందరదాసు జోలపాట

"జోజో శ్రీకృష్ణ పరమానంద
నంద గోపియ కంద ముకుంద" (1-58)

అన్నమాచార్యుల శోభనం పదం

"శోభనమే శోభనమే
వైభవముల పావనమూర్తికి" (శృ సం. 2-18)

పురందరదాసు శోభనం పదం

"శోభాన శోభానవే
మహాదేవి యరస వేంకట రాయగె శోభాన శోభానవే॥ (1-352)

అన్నమాచార్యుల మంగళం

"మాధవునకు మంగళము
సాధుప్రియునకు జయమంగళము" (శృం సం 3-227)

పురందరదాసు మంగళం

"జయమంగళం నిత్య శుభమంగళం
ఇందిరారమణగె ఇభరాజవరదగె' (1-312)

అన్నమాచార్య పురందరదాసుల భావసామ్యమెంతగానో స్పష్టమవుతుంది జీవాత్మ పరమాత్మల అల్పత్వానల్పత్వాన్ని గూర్చి అన్నమాచార్యులు అనవద్యంగా హృద్యంగా వర్ణించిన పదం

"కొసరవేల నా గుణములివి
రసికత నీవిన్నిటా రక్షించుకొనుమా ॥ప॥
నేరమి నాది నేరుపు నీది
మారునాది బంధుఁడవు నీవు
కోరుదు నేను కొమ్మని యిత్తువు
కారుణ్యాత్మక గతినీవు సుమా ॥కొస॥
నేను యాచకుఁడ నీవే దాతవు
హీనుఁడ నేఁ బర దేవుఁడవు
జ్ఞాన రహితుడను సర్వజ్ఞ నిధివి
శ్రీనిధి యిఁక నను చేరి కావు మీ ॥కొస॥
అరయ నే జీవుఁడ నంతర్యామివి
యిరవుగ దాసుఁడ నేలికవు
చిరజీవిని నె శ్రీవెంకటపతివి
పరదుఁడ నను నే వదలకుమీ ॥కొస॥" (అధ్యా సం. 10-176)

ఇలాంటిదే చాలా చక్కటి సాదృశ్యంగల పురందరదాసు పదం

"మందమతియో నాను మదన జనకను నీను
కుందుగళ నెనసదె దయమాడి సలహో ॥ప॥

పాపకర్తను నాను పాప నాశను నీను
కోప మదమత్సరది సుళిచెనాను
తాపపను తరిదు నిర్భయప మాడువెనీను
రూపభాయకె మరుళ గొండెనో నాను ॥మంద॥

శరణ రక్షక నీను పరమ పాతకి నాను
దురిత పర్వతద పరిహారివె నీను
మరుళు గొండెను నాను అరితు రక్షిపె నిను
గురువాహంకారి నాను అగమ్యనీను ॥మంద॥

మంద భాగ్యను నాను ఇందిరాపతి నిను
హిందు ముందిన సుద్ది అరియ వదన నాను
తందె శ్రీ పురందర విఠలన రాయనె
ఎందెందు భక్తరను సలుహువెయోనీను ॥మంద॥ (1-160)

ఇంకా ఇలాగే అనేక భావాల సామ్యం ఇద్దరు వాగ్గేయకారుల్లోను సమానమే ఇందుకెన్ని ఉదాహరణలనైనా ఇవ్వవచ్చును

ఇంతేగాక ఈ మహానుభావులు ఇద్దరి భావనల్లోను, శృంగారం, భక్తి, మధుర భక్తి, జ్ఞానం, నీతి, వైరాగ్యం మొదలైనవాటి వివరణల్లో అత్యంత సాదృశ్యం గోచరిస్తుంది ఇంతఃపూర్వమే అన్నమాచార్యుల సంకీర్తనల్లో స్పష్టమయ్యే అంశాలన్నీ వివరించడం జరిగింది అవన్నీ పురందరదాసు పదాల్లో విదితమయ్యే తీరు మనం గమనించగలం

పురందరదాసు పదాల్లో నవవిధభక్తి రీతులున్నాయి అన్నిటికంటే ప్రధానం దృఢభక్తి అంటాడు పురందరదాసు తక్కినవన్నీ లేకున్నా ప్రమాదంలేదు

"తనువ నీరొళగద్ది ఫలవేను
మనదల్లి దృఢభక్తి యిల్లద మనుజను॥' (2-80)

కీర్తనం

పురందరదాసు పదాలన్నీ కీర్తన కుదాహరణలే అవుతాయి

శ్రవణం

"హరికథా శ్రవణమాడో పాడో
హరికథా శ్రవణమాడో" (1-255)

పాదసేవనం.

"ఎనగిదిరి నీనేమతి ఏనేస్వామి
నీనల్ల దన్యత్ర దైవగళ నానరియే ॥ప॥
నిన్న పాదారవింద సేవెయె మాడి
నిన్న ధ్యానదలిరువ హాగెమాడు॥ (1-205)

వందనం.

'వందిసిదవరె ధన్యరు ॥ప॥
నమ్మ ఇందిరాపతిగడ్డ భీమతలోమ్మె॥ (1-330)

స్మరణం

"నారినారాయణ హరినారాయణ హరినారాయణ ఎనుమనవె" (1-121)

దాస్యం.

"నిన్నదయదృష్టిగె చిత్తవిల్లదిరె" (1-154)

ఇలాగే తక్కినపన్నీ పురందరదాసు పదాల్లో ఉన్నాయి

శరణాగతి :

"కాయవేకెన్న గోపాల
ఒందుపాయ వనరియె నెందు భకుతరపాల" (1-319)

నీతి

"మానవజన్మ దొడ్డదు ఇద
హానిమాడలు బేడి హుచ్చప్పగళిరా ॥ప॥"
కణ్ణు కై కాలిక్కివి నాలిగె ఇరలికెక్క
మణ్ణు ముక్కి హుమ్బరాగువరె
హెణ్ణు మణ్ణిగాగి హరినామామృత
ఉణ్ణదె ఉపవాస ఇరువరె ఖోడి॥' (2-33)

వైరాగ్యం :

"విషయవికార విధి విహితకర్మవ మాడు
వైరాగ్యభాగ్యవెదు ॥ప॥" (2-10)

ఇలాగా పురందరదాసులో అన్ని భావాల్ని మనం చూడగలము. అన్నమాచార్య పురందరదాసులు మహాభక్తులు. అసామాన్య వాగ్గేయకారులు వారి భాషవేరైనా భావం ఒక్కటే ఆభావంలోని భక్తి ఒక్కటే

5 3 2 2 కనకదాసు

ఇదేవిధంగా అన్నమాచార్య కనకదాసులలో కూడా అన్నిఅంశాల్లోను సాదృశ్యంగమనించగలం కనకదాసు తండ్రి బీరప్ప మొదట శైవుడు ఆ వెనుక వైష్ణవుడయ్యాడు శ్రీవెంకటేశ్వరుని భక్తుడై 'తిమ్మప్ప' అని తన కుమారునకు పేరుంచుకొన్నాడు తిమ్మప్ప తరువాత కాలంలో కనకదాసయ్యాడన్న సంగతిమనకు తెలిసిందే మండలాధిపతిగా ఉండిన కనకదాసు సర్వంత్యజించి భక్తుడయ్యాడు తన పదాల్లో కాగినెల్లిలోని ఆదికేశవుని ముద్రతో పదరచనచేసి తరించాడు

భక్తుడైన కనకదాసు అనేక మహిమలు చూపించినట్లు విశదమవుతుంది వ్యాసరాయ నిర్మాణమైన వ్యాససముద్రంలో బండను యమధర్మరాజు వాహనమైన దున్నపోతుతో పగులగొట్టించడం, కుక్క రూపంలో భగవంతుని దర్శింపజేయడం, తిరుపతి, ఉడిపి క్షేత్రాలలో తన భక్తిమహిమను స్పష్టపరచడం, ముక్తికర్త దెవ్వరన్న ప్రశ్నకు చక్కటి సమాధానం చెప్పి పండితులచేత ప్రశంసించబడడం మొదలైన అంశాలన్నీ ఇందుకుదాహరణలు

పురందర కనకదాసుల కీర్తనలు హరిభక్తి ప్రూరితాలు అన్నమాచార్యుల సంకీర్తనతో సమానం అన్నమాచార్యుల సంక్షిప్తత పురందరదాసు కీర్తనల్లో కనిపిస్తూ ఉండగా, కనకదాసు క్లుప్తంగా చెప్పడంలో సంతృప్తి చెందక విస్తారంగా వివరించి చెబుతాడు ఏ విషయాన్నైనా ఈ ముగ్గురు భక్తులపదాల్లోను అష్టాదశ పురాణాల్లోని వివిధాంశాలుండడం గమనించగలం అన్నమాచార్యులు పురందర దాసులు వేదాంతోపనిషత్సారాన్ని సామాన్య ప్రజలకోసం తమ పదాల్లో వివరించి

ఒంటిగా కనకదాసు అత్యంతం గొప్ప గ్రంథపరనంపల్ల పండితులైనా అతి సామాన్య పద్ధతిలో భాగవతభక్తిని తన పదాల్లో నిరూపించాడు

పురందరదాసు పదరచన సరళంగా ఉండగా కనకదాసు రచన నిగూఢమై ఆధ్యాత్మికతను ప్రకటిస్తూ ఉంటుంది కనకదాసు పదాలు వ్యంగోక్తి ప్రాధాన్యకంగా అంటే వ్యాజ స్తుతిపరంగా ఉంటాయి తిరుపతి వెంకటేశ్వరుని పేర జరుగుతున్న ధనార్జనను గూర్చి వ్యంగ్యంగా ఇలా పాడుకొన్నాడు

'బందెపయ్యా గోవిందశెట్టి ॥ప॥
ఇందు నిమ్మ వారివాణ ప్రసాద పుంటినలాగి ॥అ॥

శేషగిరియ మేలె ఇప్ప తిమ్మశెట్టి
దేశకె ప్రసాదప నడసువ శెట్టి
అనెయింద హణకాసుగళిసువ - ఆది
కేశవనారాయణశెంబ శెట్టి" (కనకదాసర హాడుగళు 151)
(గోవిందశెట్టీ ! వచ్చావా ? తిరుమలగిరిపై వెలసిన తిమ్మ
శెట్టి ! దేశానికంతటికిని ప్రసాదం పంచిపెట్టెశెట్టీ !
ఆశతో డబ్బుతీసుకొనె
శెట్టి ! ఆదికేశవనారాయణ శెట్టి !)

ఇలాగే బంకాపురం వెళ్ళిన కనకదాసు అక్కడి లక్ష్మీనరసింహస్వామిని చూసి "మానమర్యాద ఉండక్కరలేదా ? అందరి సమక్షంలో సభామధ్యంలో ఒడిపై భార్య నుంచుకొని సరసమాడుతావా" అని వ్యంగ్యంగా స్తుతించాడు

"ఆవుదొళ్లెయదో నిన్నంగ చెలువ
దేవ బంకాపురద లకుమినరసింహా ॥ప॥

పొడవిపతి కేళు శ్రీఆదికేశవనె హెం
గడెయల్లి మనెయ కట్టిసబారదె ?
బిడెయవిల్లదె సభామధ్యదలి హెండతియ
తొడెయ మేల్కుళ్ళిరిసికొండిర్ప హిరియతనకె" (క హా - 68)

కలియుగంలో ముక్తికిమార్గం భక్తి అని కనకదాసు దృఢాభిప్రాయం అంతే గాక ఆతని పదాల్లో ఆతని హృదయంలోని భక్తి జ్ఞాన నీతి వైరాగ్యాల్ని సందర్భాను సారంగా వివరించాడు. దాసుని ఆత్మ పరిపక్వఫల నిదర్శనమే ఆతని పదాలంటే తప్పులేదు.

శ్రీహరి సర్వోత్తముడని విశ్వసించి, దాసదాసాను దాసుడై ఉండడం దాసుని ఉత్తమ లక్షణమని అనేక రీతుల తెలిపాడు కనకదాసు.

"దాస దాసర మనెయ దాసాను దాస నాను
శ్రీశ శ్రీరంగ నిమ్మ మనెయ దాస ॥ప॥

లంకిజనాథన మనెయ మంకుదాసనయ్య
కొంకుదాసను నాను కురుడు దాస
సంకీర్తనెయ మాడి నెనెప భక్తరమనెయ
బింకిద బాగిల కాయ్వ బడదాస నాను ॥దాస॥
(క-హా 68)

అగ్రకుల లవల్లి అవమానితుడైన కనకదాసు కులాన్ని పరి పరి విధాలా ఖండించాడు. నీతిని బోధించాడు. ఈ దేహమస్థిరమని, హరి సర్వోత్తముడనీ, తద్భక్తియే ముక్తికి మార్గమని నిరూపించాడు.

"కుల కుల కుల వెన్నుతిహరో
కులవావుదు సత్యసుజనరిగె ॥ప॥

కెసరొళు తావరె పుట్టిలు అద తందు
కుసుమ నాభనిగె అర్పి సరేనయ్య ?
ఉసువిన మాంస హొసుత్పత్తి క్షీరవ
వసుధెయొళగె భూసుర రుణ్ణరేనయ్య ॥కుల॥

ఆ శాండిల్య ఎరాశర ఎసిఎసు
వేశెయ పుత్ర వసిష్ఠ ముని
దాసియ నందన నారద ఎనిపసు
కాశ్యప పౌత్రన కులహేళిరయ్యా ॥కుల॥

ఆత్మ నాపకుల జీవనాం కుల
తత్వేంద్రియ గం కుల పేళిరయ్యా
ఆత్మను కాగినెలి యాదికేశవ నొంద
భక్తిరిగె కులవావుదు హేళిరయ్యా ॥కుల॥ (క వా 120)

'కుల కుల కులవెందు హోరాడిదిరి నిమ్మ
కులద నెలెయి నేనాదయా బల్లిరా ॥ప॥

హుట్టిదా యోనిగళిల్ల మెట్టిదా భూమిగళిల్ల
అట్టు ఉణ్ణద వస్తు గళిల్లవా
గుట్టు కాణిసి బంతు హరిదేను కిరిదేను
నెట్టనె సర్వజ్ఞన నెనెకాణో మనుజ ॥కుల॥

జలపె సకల కులకె తాయి యల్లపె ఆ
జలద కులవసెనాదయా బల్లిరా ?
జలద వొబ్బళియంతె స్థిరవల్ల ఈ దేహ
నెలెయ నరితు నీ హరియ నెనె మనుజ ॥కుల॥

హరియే సర్వోత్తమ హరియే సర్వేశ్వర
హరిమయవెల్లవెనుత తిళిదు
సిరికాగెనెపలి యాదికేశవ రాయన
చరణ కమల వను కీర్తిసుపనె కులజ ॥కుల॥ (క వా 121)

సంపదలు నశ్వరమని భగవద్భక్తి ముఖ్యమని తెలిపాడు కనకదాసు

"నంబెడి సిరియు తన్నదె ॥ప॥

నంబిబేడి సిరియు తన్నదెంబ నిమిష దొళగేనహుదో
డంబతన బిడదె హరి పదాంబుజవను భజిసి నరరు   ॥అ॥"

(క హా 115)

ఎన్నో లౌకిక సత్యాల్ని వివరించాడు కనకదాసు ఎవరు ఏమిచేసినా పొట్ట కోసం, ఇంత బట్ట కోసమేనంటూ వివరించాడు

"ఎల్లరూ మాడువుదు హొట్టెగాగి గేణు బట్టెగాగి   ॥ప॥

సెల్లుగళ కుట్టకొండు బిదురు గళ హొత్తుకొండు
హాలిగళ మాడువుదు హొట్టెగాగి గేణుబట్టెగాగి   ॥ఎల్ల॥

నాలుకు వేద పురాణ శాస్త్ర పంచాంగ హేళికొండు
కాలకళెయువుదెల్ల హొట్టెగాగి గేణ బట్టెగాగి   ॥ఎల్ల॥
"

(క హా 134)

ఇలాగా ఎన్నో నిత్య సత్యాలు చెప్పి, నీతిబోధ చేసిన మహనీయుడు కనకదాసు

మూఢ విశ్వాసాలమీద, ఆచారాల పేర జరుగుతూండే అనాచారాలమీద కనకదాసు ధ్వజమెత్తి ఖండించాడు దేవదాసీ పద్ధతిని వదలి, కోడి, గొర్రె, మేక, దున్నపోతు మొదలైన ప్రాణుల్ని క్షుద్ర దేవతలకు బలియిచ్చే దుష్కార్యాన్ని త్యజించమని చక్కగా ఉద్బోధించి అందుకై పాటుపడ్డ ఆనాటి సంస్కర్తగా కనకదాసని చెప్పడంలో దోషం లేదు అందుకోసమే ఈ కీర్తన

"కణియ హేళబందె నారాయణన పల్లదిల్ల వెందు
బినుగు దైవద గొడవె బిడి నరక తప్పదో   ॥ప॥

హళ్ళి యచరు హళ్ళియవరు సూళేరెల్లా కూడికొండు
బెళ్ళన్న బెళహ తనక నీరదడదల్లి
గుళ్ళు గుసుగు కూడిసికొంతు కళ్ళుకొడన బరిదమాడిద
కళ్ళ దైవద గొడవ బిడి నరక తప్పదో   ॥కణి॥

నాగెడవర మాతకేకె నాశెల్లె పాడికొండు
హొసమూడి కై యొళిద్ద హొన్నహాణగళ
బాళ తిప్ప కురి కోణంగళ నెనెవిళెనె కొందుకడవా
నిశెగెడి నరకక్కెందు హేళ బందెనో ||కణి||

గుత్తి యవర మాతకేకె గాత్రి ఎల్లమ్మని గొళిదు
బిత్తరే బాగిలాస నింత పరియ నోడిదరో
మత్తె చెవి సుడిగె గళను అత్తియింద ఉట్టుకొండు
ముక్తి ఎరెపెపెంబ దొందు శక్తి కాణిరో ||కణి||

మిక్క నాతియర కాటి ఛొగియరు కన్యయను
బిత్తరే బాగిలాప నింత వైర దేవరు
మత్తె మారి మసణి దుర్గి మైలారి మొదలాదరు ఈ
రక్క దైవద గొడవె బిడి నరక తప్పదో ||కణి||

పృథవి గధిక భాగా నగర దొడెయ పట్టి వెంకట భీమన
కడు చల్వినాతప నమ్మ కనక నొడయన
ఒడయ నాదికేశవన దృఢ భకుతి యిందలి భజిసి
నొడరు దైవద గొడవె బిడి నరక తప్పదో ||కణి||

(భక్త కనక దాసర పదగళు - 138)

ఇలాగా తన బంధువుల్ని కనకదాసును జాతరకు తీసుకొనిపోగా అక్కడికి వెళ్ళి ఈ రీతిగా పాడి, ఆనాటి సమాజాన్ని మార్చివేశాడు

భక్తి, జ్ఞానం, నీతి, వైరాగ్యాలతోపాటు సంఘంలో దురాచారాల్ని దుయ్యబట్టడం కనకదాసు పదాల్లో మనం చూడగలం

కనకదాసు తనపదాల్లో సుమారు ముప్పైఆరు ప్రసిద్ధ రాగాలను ప్రయోగించడం గమనించగలము పల్లవితోపాటు అనుపల్లవిని కైతం ఇతడు కొన్నిపదాల్లో వాడి పదానికి పుష్టిని కూర్చాడు అన్నమాచార్యునిలో తక్కువగా పురందరదాసులో మరికొంత ఎక్కువగా ఈ అనుపల్లవి గోచరిస్తుంది

ఈ రీతిగా తెలుగు కన్నడ సాహిత్యాలలో ఈ పద సాహిత్యాన్ని కత్యంత ప్రాధాన్యం సంపాదించి పెట్టిన మహా వాగ్గేయకారులు భాషవేరైనా భావాలు, భావాలతోపాటు భక్తి ఒక్కటేనని నిరూపించిన మహనీయులు, సర్వకాలాలలో మాననీయులు,

సూచికలు

1 ఇందులోని కుండలీకరణాలలో ఉదాహరించిన పద్యాలు శ్రీకృష్ణకర్ణామృతాన్ని తెలుగు పద్యాలుగా అనువదించిన వెలగపూడి వెంగళార్యునివి

2 రజనీకాంతరావు, బాలాంత్రపు ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము పు 181

3 వేటూరి ప్రభాకర శాస్త్రి (సం) ప్రథమముద్రణ
గౌరిపెద్ది రామసుబ్బశర్మ(సం) తృతీయ ముద్రణ
తాళ్ళపాక చిన తిరువేంగళనాథుడు - రచయిత } అన్నమాచార్య జీవిత చరిత్ర పు 36, 37

4 ఆయాచితుల హనుమచ్ఛాస్త్రి హిందీ సాహిత్యము vol I పు 236, 237
—1956

5 పైదే పు 242, 243

6 సాహిత్యోపన్యాసములు-16 డా॥ సి. హెచ్. రాములు - పురందరదాసు కవితా సౌందర్యం - పు 25

7 పై 4వ సూచికలోనిదే పు 278

8 ప్రభాకరశాస్త్రి, వేటూరి టీక - అన్నమాచార్యుల జీవితచరిత్రము పు-122

9 పై 2వ సూచికలోనిదే పు 112, 113

10 పై 8వ సూచికలోనిది పు 61, 62

11. వరదాచార్యులు, ధనకుధరం ఆళ్వారులు-దివ్యప్రబంధములు పు 212, 213

12 అన్నమాచార్యుల సంకీర్తనలు (సర్వు) కామిశెట్టి శ్రీనివాసులు-పదం 29

13 పై 8వ సూచికలోనిదే పు 68

14 పై 12వ సూచికలోనిదే పదం 27

15 పైదే పదం - 52

6.0 తెలుగు ప్రముఖ వాగ్గేయకారులు :

ఇంతవరకు అన్నమాచార్యులతోపాటు సంస్కృతంలోను, ఔత్తరాహ, దాక్షిణాత్య భాషల్లోను వెలసిన కృష్ణభక్తిప్రేరిత పదకర్తలూ, వాగ్గేయకారులూ అయిన వారి జీవితరేఖలను, తులనాత్మక పరిశీలనతో ఆయా వ్యక్తుల జీవితతత్వాలను, వారి రచనాతత్వాన్ని తెలుసుకోవడం జరిగింది

అంతేగాక అన్నమాచార్యుల పూర్వుడూ, వచనకారుడూ అయిన కృష్ణమాచార్యుల గూర్చి, తరువాతి వారైన అన్నమాచార్యుల పుత్రపౌత్రులు పెద, చిన తిరుమలాచార్యులను, క్షేత్రయ్య, రామదాసు, సారంగపాణి, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి, త్యాగరాజు అనే మహాపదకర్తల వాగ్గేయకారుల జీవిత చరిత్రలను తెలుసుకొన్నాము పేరుకు వచనాలే అయినా పాడుకోవానికి అనుకూలమైన తాళగంధి వచన రచయిత కృష్ణమాచార్యుల దగ్గరనుంచి, నిబద్ధమైన పదకవితా స్వరూపనిరూపణకు చక్కటి నిదర్శనాలుగా నిలిచే వేలసంకీర్తనలు రచించిన అన్నమాచార్యుల పదం తరువాతి కాలంలో క్రమ వికాసంతో భక్తి, శృంగార, మధురభక్తి, నీతి, వైరాగ్యాది ప్రబోధకమై కృతిగా త్యాగరాజులో ఎలా పరిణమించిందో గూడా - స్థూలంగానేకావచ్చు - గ్రహించగలిగాము

అన్నమాచార్యులతో తెలుగులో ప్రసిద్ధికెక్కిన తదితర వాగ్గేయకారుల పదాల తులనాత్మక పరిశీలన ప్రస్తుతాంశం ఈ అధ్యయనం ఆయా వాగ్గేయకారుల తత్వనిరూపణకు అత్యంతముపకరిస్తుంది

6.1. కృష్ణమాచార్యులు :

అన్నమాచార్యులు బాల్యంలోనే ఈ ప్రపంచాన్ని రోసి భగవంతుణ్ణి అన్వేషిస్తూ వెళ్ళి తిరుమలలో అలమేలుమంగా వేంకటేశ్వరుల అనుగ్రహానికి పాత్రుడైన మహానుభావుడు ఆ వెనుక సంకీర్తనలు వేలలో రాసి అమరమైన దేవతా శృంగారాన్ని ఆత్మ పరమాత్మల పరంగా ఉపనిషత్ తత్వోపదేశపరంగా, అధ్యాత్మికత విస్పష్టమయ్యేరీతిలో నిరూపించిన మహాభక్తుడు అతడు రాసిన పదాలన్నీ నిబద్ధ పదాలు రాగతాళాలలో ఆలపించుకోవానికి తగిన సంకీర్తనలు కృష్ణమాచార్యుడు

పుట్టుగ్రుడ్డిగా జన్మించి దైవవశాత్తు మహాభక్తుడై సింహగిరి వచనాలపేరిట తాళగంధి అనబడే అనిబద్ధ పదాలను రచించిన భక్తాగ్రేసరుడు. వచనాలైనా ఇవి పాడుకోడానికి అనువైనవి. కన్నడంలోని బసవేశ్వరుని వచనాల లాంటివి. సంస్కృతమే సామ్రాజ్యం చేస్తున్న రోజులలో తెలుగులో వచనాలు రచించిన ప్రథముడు కృష్ణమాచార్యుడు. అనేరీతిగా పదాలకు నిబద్ధతని చేకూర్చి రాగతాళాలతో పేంపదాలు రచించి ఉత్తమ వాగ్గేయకారుడేగాక ప్రథమవాగ్గేయకారుడుగా ప్రసిద్ధికెక్కినవాడు అన్నమాచార్యుడు. అన్నమాచార్యునిలో శృంగారముఖంగా భక్తి మూలకమైన విశిష్టత ఉన్నా, ఈ ఆచార్య ద్వయంలో భక్తి, నీతి, వైరాగ్యాలు విస్పష్టంగా సమానంగా కనిపించే లక్షణాలు.

అన్నమాచార్యుల పదాలను ఇతఃపూర్వమే పరిశీలించాము. కృష్ణమాచార్యుని వచనాలలోని భక్తి, నీతి వైరాగ్యాలను చూస్తే పై అభిప్రాయం విదితమవుతుంది.

జాను తెనుగులో రచన చేస్తానని ప్రతిన చేసినా, పాల్కురికి సోమనాథుడు మాట నిలబెట్టుకోలేకపోయాడు. అవేమీ చెప్పకుండా వాచ్యతెనుగులో వచనాలు రచించిన ఘనుడు కృష్ణమాచార్యుడు. అతని వచనాల్లో ఇందు కుదాహరణలే. సరళమైన భాషతోపాటు సందర్భానుసారంగా ఆలంకారిక రచన కూడా ఉంది. శ్రుతి స్మృతుల నుంచి ఎన్నో ఉదాహరణలతో కూడిన రచన ఉంది. సంస్కృతపండితులకు మాత్రమే పరిమితమైన జ్ఞానాన్ని సామాన్య జనానికి తెలుగులో అందించిన మహనీయుడు. ఇది తదనంతర పదకర్తలను ప్రభావితం చేసిందంటే తప్పులేదు. అన్నమాచార్యుల పదాలలోని భాషసరళమూ, సులభగ్రాహ్యమూను.

కృష్ణమాచార్యుల స్తుతి :

> "దేవా! శ్రీమన్నారాయణా, పరబ్రహ్మస్వరూపా, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకా, వేదవేదాంత వేద్యా, పురాణ పురుషోత్తమా, పురందర వంద్యా, కపట నాటకసూత్రధారీ జయజయ శ్రీరాఘవేశ్వరా, మారుతి రామానుజా, సింహగిరి నరహరీ నమోనమో దయానిధీ!" (సింహగిరి వచనములు—7)

విష్ణునామాలు, విభవాలు, శ్రీకృష్ణ లీలావిలాసాలు అన్నిటిని ఏకరువు పెట్టడం చూడవచ్చు (సిం వ 22, 23,8) కృష్ణస్తుతిని ప్రారంభించాడు

'సింహాగిరి నరహరి'ని స్మరించడంతోపాటు రామానుజాచార్యులను గౌరవ భక్తి పురస్సరంగా వచనాలలో పేర్కొనడం కృష్ణమాచార్యులకు అనివార్యమైన సంగతి అని స్పష్టమవుతుంది విశిష్టాద్వైతమతం ప్రధానమైంది తదనుసారమైన రచన కొనసాగించి తాళ్లపాక కవులుగా నిరూపించి తెలుగులో తదనంతర వాగ్గేయకారు లకు ఆదర్శమయ్యాడనడంలో సందేహంలేదు అన్నమాచార్యులు ఈ మతమే స్వీక రించి తదనుగుణ పదరచన చేయడం మనకు విదితమే ఈ అంశం పదకర్త లందరి లోను సమానాంశంగానే విదితమవుతుంది

6 2. పెదతిరుమలాచార్యుడు, చిన తిరుమలాచార్యుడు .

అన్నమాచార్యులు చూపిన మార్గంలోనే నడచివెళ్ళి అతని పుత్రుడు పెద తిరు మలాచార్యుడు, పౌత్రుడు చిన తిరుమలాచార్యుడు శృంగార, అధ్యాత్మ పదాలు రచించి, రాగి తామ్రాలతో వాగ్గేయకారులుగా నిరూపించుకొని, రామానుజ మతమైన విశిష్టాద్వైత మతాన్ని భక్తి పురస్సరంగా వ్యాపింపచేసిన అన్నమాచార్యులతో సరి తూగగల వారు వీరిలోను భక్తి, మధురభక్తి, శృంగారం, నీతి, వైరాగ్యాలు, నిరాడం బరత మొదలైనవి కనిపించే ముఖ్యాంశాలు తాళ్ళపాక వాగ్గేయకారులు రాజాదరణ విముఖులు భగవంతుని చరణాలే శరణ్యమని నమ్మిన భక్తవరేణ్యులు

6 2 1 పెద తిరుమలాచార్యుడు

పెదతిరుమలాచార్యుడు అన్నమాచార్యునికి తగిన కుమారుడు తండ్రి అంతటి వాడు కేవలం పదాలేగాక ఇతర దేశిరచనలు చేశాడు అవి వైరాగ్య వచనమాలిక, దండకం, రగడ, శతకాలు, వచన భగవద్గీత మొదలైనవి

తండ్రికి తీసిపోని రీతిని పదరచన చేశాడు వాటిని పరిశీలిస్తే ఈ అంశం స్పష్టమవుతుంది

మనోజ్ఞమైన పదరచన

"ఇద్దరి చుట్టరికాలు మించిమించ బోలుచరే
సుద్దులనె మోహాకము సూటిపడుఁగాని ॥పల్లవి॥

సతిఁదనము పూర్ణచంద్రునిఁ బోలుపవే
అతని కన్నులఁ గలువలలరుఁ గాని
ఈ తిరేని మరుమ తుమ్మెదలఁ గొలుచరే
తరితరితి మోవిఁ చెవ్వైలు వారుఁగాని ||ఇట్టి||

మంచిఁ జన్నులిరెవి తామెరలఁ బోలుచరే
మించి విభునాఁ చేంట్లు మూఁగుఁగాని
పెంచి ఇ యందిబ్బగాఁ విఱుదు నొలుపరే
అంచిలసితిని మకోహాంస వాలుగాని ||ఇట్టి||

తిక్కిడి యూచి పాదాలు తామెర్లఁ బోలుచరే
సక్కితని చెమపేరు నిండుఁగాని
అక్కున నలమేల్మంగ యప్పే శ్రీవెంకటేశుఁడు
పిక్కిడనాలు వాల్పతే సముపువెఁగాని ||ఇట్టి||

(శృం సం 23 - 240)

పెద తిరుమలాచార్యుల కీర్తనలలో ఆపద్ధం అన్నమాచార్యుల ప్రార్థోక్తి ఛాసి ప్రసిద్ధి శృంగారపదం

"ఏమొకో చిగురుటధరమున నెడనెడఁ గస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా ||పల్లవి||

కలికి చకోరాక్షికిఁ గడకన్నులు కెంపై తోఁచిన
చెలువం బిప్పు దేమో చింతింపరె చెలులు
నలువునఁ బ్రాణేశ్వరుపై నాటిన యాకొనచూపులు
నిలువునఁ బెరుకఁగ నంటిన నెత్తురు కాదుగదా ||ఏమొ||"

(శృం సం. 12-82)

ఇందులో తండ్రి కుమారుల భావుకత, కల్పన, చమత్కారమూ గోచరిస్తాయి
పద్యానా పైదగ్ధ్యంలో పెద తిరుమలాచార్యుడు తండ్రిని మించినట్లుగా విదిత
నృత్యతుపద్మనా నైపుణ్యంలో ఇది స్పష్టమవుతుంది పరిశీలన పల్లి

పెద తిరుమలాచార్యుని షడృతు వర్ణన

"అంగన విసుగుదేదది యేకాలమోకాక
అంగజునికిది గాలమాయనో కాక ||పల్లవి||

చెలియకెంపల నుండి సేవంతికేకు రేరాచె
అలరు వసంతకాలమోకాక
కలికి కన్నులనుండి కన్నీటివొల్లు రాచె
మెలమి వానకాలమిదియో కాక ||అంగన||

కాంత విరహపుమేనగాకల మెండలుగాసె
యింతలో వేసవికాల మిదియోకాక
వింతపులక మొగము వెన్నెలతేటలుగాసె
యింతట శరత్కాలమిదియోకాక ||అంగన||

శ్రీవేంకటేశు జూచి సిగ్గు లికాలుని చిందె
యీవేళ హిమంతకాలమిదియో కాక
భావించి యితని గూడి పయ్యద మేనగప్పె
ఆవటింగు చలికాల మదియో కాక ||అంగన||"

(శృం సం 23 - 525)

కన్యావివాహంగా గుర్తు ప్లన చేయబడింది నికి ఆధారం అన్నమాచార్యుని పదమే

"కాలము లారును గలిగె నీకు
బాలకి యుండే పైపై నీకు ||పల్లవి||

సతికొప్పు విరులు జలజలరాలిన
లతల వసంతకాలము నీకు
కతగాదన పైకాకలు మాపిన
అతివేసవి కాలమప్పుడే నీకు ||కాలము||

కాగిట చెమటల కనులినుదడిపిన
కాగల తొలకరి కాలమది
వీగని చూపుల వెన్నెలచల్లిన
భోగిప పులికి శరత్కాలము ||కాలము||

లంచిపుఁబులకల లలిని నీరతుల
కంచపు హేమంత కాలమది
పెంచఁగ శ్రీవేంకటేశ వలపు సతి
పంచ శిశిరకాల వైభవమాయ ||కాలము||"

(శృం సం 26 - 88)

పెద తిరుమలాచార్యులలో అన్నమాచార్యులలాగే భావ, పదచిత్రాలు ఎన్నో ఉన్నాయి మచ్చుకు పదమంతటా విదితమవుతాయి చరణంలోని రెండు రెండు పంక్తులు ఒక భావ చిత్రంగా గోచరిస్తుంది

"తలపులో విరహమో తరుణిపై మోహమో
చెలియ సింగారమో చెప్పరమ్మా చెలులు ||పల్లవి||

చిత్తరుపటముమీఁదఁ చెలియ నెమ్మోముఁవ్రాసి
గుత్తపుఁ జందురుఁడని గుండె పగిలె
కొత్తగాఁ గ్రమ్మరనాకె కుచమండలముఁవ్రాసి
బిత్తరి జక్కవలని ప్రియుఁడప్డే భ్రమసె ||తలపు||

ప్రేమపురమణి మేటి పిఱుదు దాచేవ్రాసి
కాముని తేరనుచుఁ గలఁగఁబారే
కాముకుఁడై పతి ఇంతి కరంఘ్రములుఁవ్రాసి
ఆమని జలజ బాణాలని చూచివెఱచె ||తలపు||

అనుఁగుఁదురుము వ్రాసి అరలంటా పెలఁగంచె
ఘనుఁడయిన శ్రీవేంకట విభుఁడు
వనిత నింతాఁవ్రాసి వనిత కౌఁగిటిలోన
తనరూపు వ్రాసుకొని తాపమెల్లా నడఁచె ||తలపు||

(శృం సం 23 - 511)

ఇలాగా పద, భావ చిత్రాలను అభివ్యక్తీకరిస్తూనె రెండు చరణాల్లోను అంత్యప్రాస అనుసరించబడింది.

అన్నమాచార్యుల లాగానే పెదతిరుమలాచార్యులుగూడా జానపదగేయరీతులను తన పదాల్లో వాడుకొన్నాడు అనేక పద్ధతుల్లో రచించాడు ఒక చక్కటి చందమామ పదం

"సారెకు మగనాలి సంగాతమిది అట్టు చందమామా, నీవు
చేరి దగ్గరితే నీ(కటి తప్పవును చందమామా ॥పల్లవి॥

సంచెకాడ నీ వాయలు మానేవు చందమామా, బూమి
నిందలు గట్టేరు నిన్ను(జూచితేను చందమామా
విందుల నీరాక వెల్లివిరాయను చందమామా, నీవు
ముందు నానాటికి మోసపోకువయ్య చందమామా ॥సారె॥"

(శృం సం 23-516)

తన పదాలలో అలంకార ప్రయోగం మనోజ్ఞంగా చేశాడు పెదతిరుమలాచార్యుడు

ఉపమ :

"మగవా(డెంత చక్కని మగువ గలిగినాను
మిగుల వేరొకతెతో మేలమాడును
తొగరు(దామెరలలో తుమ్మిద వంటివా(డు
పెగటున నీవేల వెంగెములాడేవే
చెలువు(డెంతటి సతి చేతులం(దనిపినాను
చెలుల చన్నుల మీ(ద చేయి వాచును
చెల(గి వనములలో చిలుకవంటి వా(డు
కొల(ది మీర నేల కోపగించేవు" (శృం సం 23-156)

జాపకం

"నీ మేని చెమట నిండిన నా విరహాగ్ని
ఆముకొని యారవద్దా ఆరదుగాక
మోము చంద్రకళలకు మించి నామతి నీ(కటి
యేమైనా(బాయ(గద్దా చెక్కుడయ్యీ(గాక"

(శృం సం 23-351)

నిందాస్తుతి .

"గొల్ల నందగోపుఁగారి కొడుకు నేఁడు మనసుమాడ
వొల్లి మోరగడ్డ నెక్కి పోవు వాఁడదే
గుల్ల సేతఁ బట్టినుట్టి కుదురువంటి తత్రి పట్టి
తెల్లసెల్ల సూపువాఁడు దేవరటవే వీఁడు
పచ్చఁ బూస అరతఁ గట్టి పసుపువన్నె చెరగట్టి
పచ్చనలము నెత్తిఁ బెట్టి పచ్చు వాఁడదే
పచ్చిపాలు దాగ మరిగి పసులగాసె నిన్నాళ్ళ
దిచ్చరీఁడు వీఁడు మంచి దేవరటసే వీఁడూ" (శృం సం 23-438)

ఉత్ప్రేక్ష .

"మేటి పాలజలధిలో మీఁగడ లంటెనో కాని
వీటనె దొంగిలినట్టి వెన్నలంటెనో
మాటుక యాకాశ గంగ నురుగంటెనో యనఁగ
అంటలఁ గర్పూర కాపు అమరె దేవునికి
శిసువులఁ దెమ్పునాఁడు ఁకటి యంటెనోకాని
మసలక కరిఁగాచే మదమంటెనో
నుసరాని నిలికాసె సొగ టంటెనో యనఁగ
అసుద్దై పుణుఁగు కాపు అమరె దేవునికి" (శృం సం. 23-526)

ఇలాగా ఆలంకారిక రచన మనోజ్ఞమై ఒప్పతూంది శబ్దాలంకారాలు సైతం పెద తిరుమలాచార్యుడు తన పదాలలో ప్రయోగించాడు వాటన్నిటికీ ఉదాహరణలు మనం చూడగలం

భాషా ప్రయోగంలో, రాయలసీమ మాండలిక ప్రయోగంలో కుమారుడు తండ్రిని అనుసరించినట్లు గమనించగలము. ఇంకా అన్నమాచార్యులలో లాగానె పెద తిరుమలాచార్యులలో సున్నితమైన భావ ప్రయోగాలున్నాయి ఇంకా కన్నుల దిట్టుతా (304), కంచుపు మోవిపొత్తు (332), కన్నుల నవ్వేవు (340), పొగరు వెన్నెల (485) లాంటి ఉపరూప ప్రయోగాలు ఉన్నాయి.

శృంగార పదాలన్నిటా తండ్రికంటే కొంచెం అధికంగా లౌకిక శృంగారం పెద తిరుమలయ్య అభివర్ణించడం విదితమవుతుంది దైవ పరమైన శృంగారమే అయినా అన్నమాచార్యులలో లాగాకాక సామాన్య శృంగారం వర్ణితం అయితే అలౌకికమైన శృంగారం అక్కడక్కడా లేకపోలేదు

కేవలం భావించిన ఈ పదంలో వర్ణించి దిగంబరికంగా ఉసామాన్య శృంగార వాసనా విలసితం చేశాడు పెదతిరుమలాచార్యుడు

"ఏమైనా దిక్కుప గాక పొయ్యేన భావింతి
కౌగిలించి మేను మేను గలయుము గాని ॥పల్లవి॥

తలపు లోపల నుండు దగ్గరి నీమోము మగవాడు
పిలిపితే బయటిని పెరితే కాని
కలసినట్లు నుండు కిలలోన రతి
తెలిసినప్పుడు గుండె దిగులాయము గాని (శృం సం 23-361)

నాయికా విరహం

చెలి నాయకునితో చెప్పి వివరిస్తుంది

'ఈ రీతి రతిగోనను యింతకీ నీపై వలపు
యే రీతి(బొట్టుగడవు నింటికి రావయ్య ॥పల్లవి॥

చిత్తరువు వ్రాయ(బోతే చెలిమసకు నంతలోనే
వాత్త నీ మాపె బొరలీ వాత్తమునకు
మత్తిని మెవ్వరితోడ మాటాడ(బూనిరాను
బత్తితో నీ పేరే పప్పు వరగ నోరికిని ॥ఈ రీతి॥

ఆలకించి వింటేను అన్నియు నీ పలుకులై
వెల సంఖ్యలై తోచీ వీనులకు
తాలిమి సొట్టారుపు మొత్తములు(దొలగితేను
మేలిమి నీ వాసనే మెరసి ముక్కునను ॥ఈ రీతి॥
[శృం సం 23-190]

నాయకుని విరహం .

చెలులు తమలో తామనుకొంటున్న మాటలు

'తలఁపులో విరహమో తరుణిపై మోహమో
చెలియ సింగారమో చెప్పరమ్మా చెలులు ॥పల్లవి॥

చిత్తరు పటము మీదఁ జెలియనెమ్మోము వ్రాసి
గుత్తపుఁ జందురుఁడని గుంటె వగిలె
కొత్తగాఁ గప్పురనాకె కుచమండలము వ్రాసి
విత్తరి జక్కవలని ప్రియుఁడట్టే భ్రమసె ॥తలఁపు॥

ప్రేమపు రమణి మేటి పిఱుదు దానే వ్రాసి
కాముని తేరనుచుఁ గలఁగఁ బారే
కాముకుడై పతి యింతి కర పద్మములు వ్రాసి
ఆమని జలజబాణాలని చూచి వెఱచె ॥తలఁపు॥

[శృం సం 23-511]

ఇలాగా నాయికా నాయకుల విరహం చిత్రపట రచన మూలంగా కలిగినదాని వర్ణించడంలో పెద తిరుమలాచార్యుని రచనా నైపుణ్యం, ఊహ, కల్పన, భావుకత మొదలైన గుణాలు అభివ్యక్తమవుతాయి

నాయికలలో ముగ్ధా నాయిక వర్ణన

"మచ్చి కెఱుగుదు గాని మనసెఱుగ, నిన్ను
మెచ్చి చెఱుగుదు గాని మీదేమీ నెఱుగా ॥పల్లవి॥

కామించి పతిచూపే కను చెఱుగుదు గాని
ఆ మీదటి పనులవి యెఱుగా
నా మో మతఁడు చూచి నవ్వ నెఱుగుదుగాని
యేమని పలికెనో యేమియు నెఱుగ ॥మచ్చి॥ [శృం సం. 23-54]

సంతృప్తా నాయికా వర్ణన :

"సారె వేసరించ నేల చప్పని వలపులేల
మేరతో నీవు చేసిన మేలు నాకు చాలదా ॥పల్లవి॥

దిక్కులెల్లా దిరిగాడ దీనింటికి రావని
అక్కరతో వస్తువుగా అదె వాలుసు
గక్కన నన్ను మఱచి కన్నపుడే నా వెడట
యిక్కడ మొకమోడుమ విది వాలదా ॥సారె॥
(శృం సం 23-400)

ఇలాగా శృంగారం వర్ణించి విపరీతంగా చేసి అంద్రదేవతా ప్రియుయా తీసిపోని తన యెడని నిరూపించుకొన్నవాడు పెద తిరుమలాచార్యుడు. ఇలాగే ఇతని పదాల్లో తండ్రి పదాల్లోలాగా ఆచార్యస్థితిగతులు ప్రతిబింబించి ఉండటం గమనించగలము.

రతిరిరాల ఆటలు బాలకృష్ణుని శృంగార చేష్టలన్నింగా పెద తిరుమలాచార్యుడు వర్ణించాడు. గోపిక బాలకృష్ణుని చేష్టలిలాంటివన్నీ ఏమరుపుపెట్టి విదు చిన్నవాడా, చిరుతవాడా? అని ప్రశ్నిస్తూంది.

'ఇంతేసి జాణతనాలేమి నేసెవె
కాంతలఁడియరేఁచిని ఎయిసాదాపేఁడు ॥ఎన్నవి॥

కొచ్చినట్టు దప్పిని గుంపబోఁకి లాడేనంటా
ఎప్పావి పేడుకొనని బాలుఁడావేఁడు
రచ్చ నా చన్నుఁగ బొమ్మరాలు రానాదేసంటా
పెచ్చురేఁగి పొంగు పట్టి పిన్నవాఁడా వేఁడు ॥ఇంతేసి॥

అరసి నా పయిడపి ఆడేవక్రింపు విల్లంటా
సరుసఁబట్టి నిమ్మగి ఉన్నవాడా వేఁడు
గిరిమఁవాడలు ముట్టి రింబాలాటలాడేనంటా
ఎరగి నొరఁబం పడువా వేఁడు ॥ఇంతేసి॥

అలరి నా కౌఁగిట నవ్వలప్పలాడేనంటా
వివిచి కూడీని పిన్న బిడ్డవా వేఁడు
అలమి శ్రీ వేంకటేశుఁడారి మగనాటలం
చెలరేఁగి మోపెడిగీ చిఱతావేఁడు ॥ఇంతేసి॥
(శృం సం. 23-173)

చదరంగం పేర్కొనబడింది

"చదరంగమాడఁగాను జంటగా జగురంటించి
కదిమి తెరలోనికిఁ బదమనీని" (శృం సం 23-198)

సంగీతం, చందె, కిన్నెర ప్రస్తావన ఉంది

"అతని మాటకు మీరు సందాలు చెప్పేరుగాక
దాతుమాతెఱఁగి యింకా తగ వేటితగవే" (శృ సం 23-399)

'చందెమీటి పాటవాడి తరుణినిన్ను చేపి
నిందు గూరిముల నాపె నిన్నుగూడెను" (శృం సం 23-387)

"కిన్నెర మీటిన నులికి కిమ్ముల నూరడపలికి
వన్నెల నాతనితో కళవళమాదిగాఁబొలు" (శృం సం 23-390)

అన్నమాచార్యుల కంటే పెద తిరుమలాచార్యుడు ఎక్కువగా రచనలుచేసి, తన పాండిత్యాన్ని ప్రదర్శించాడు అయితే రచనలో, శైలిలో తండ్రితో ఒక రాసి తక్కువనే చెప్పవలసి ఉంది అక్కడక్కడ శైథిల్యం కనిపిస్తుంది రచనలో అయితే ప్రతిభకు కొరతలేదు శృంగార వర్ణనలో కొంత లౌకికత గోచరిస్తుంది తనయునిలో తండ్రిదంతా అలౌకికమే తండ్రివేసిన బాటలో పయనిస్తూ సుసంపన్నం చేసినవాడు తనయుడు దాన్ని కొనసాగించినవాడు మనుమడు చిన తిరుమలాచార్యుడు

6.2.2 చిన తిరుమలాచార్యుడు

తాత తండ్రులలాగానె చిన తిరుమలాచార్యుడు శ్రీవేంకటేశ్వర కైంకర్య కార్యక్రమాన్ని కొనసాగించడమేగాక భక్తిశ్రద్ధల్ని ప్రకటిస్తూ, శృంగార, అధ్యాత్మ సంకీర్తనలు రచించి తరించాడు

శృంగారం చక్కగా వర్ణితం

నాయికా విరహం

"పడతి నీ యానవె బతికున్నది
యెడయక ని వింకనెట్టయినా చేయుమీ ॥పల్లవి॥

గుబ్బల మీఁదఁజెలి కొంగుపేయదు
నిబ్బరపు మోహమున నిన్నుఁదలఁచి
గబ్బిమైన మరునిచే రాఁకలుబెట్టు
అబ్బురపు విరహమూ నాఁపలేక వున్నది ॥పదతి॥

పొలఁతి మేనఁగస్తూరిపూయ నొల్లదు
నెలకొన్న వలపుల నిన్నుఁ దలఁచి
కలువ బాణాల చేతిగాసియూవెట్టు
బలిమైన వాఁముల బారిఁబడియున్నది ॥పదతి॥

(శృ సం. 16-16)

నాయిక నాయకుని దూరడం

శృంగార చిహ్నాలను చూచిన నాయిక నాయకుని నిందిస్తూంది

"మానరా నాతో నింక మరఁగులు
పోనీనెంతైనా నిన్ను పొంకకు నాతోను ॥పల్లవి॥

గుఱుతైన యూరెమేని కుంకుమ పరిమళము
మెఱయ నేఁటికిరా నీ మేనియందును
మెఱుఁగు నీ పేనిమీఁద మించిన కెంపేలవచ్చె
పొలు పొచ్చముల నీవు బొంకకు నాతోను ॥మాన॥

లలన పాదాన నున్న లత్తుక నీ నొసలను
కలుగ నేటికి వేగన చెప్పరా
కలికి పుక్కిట నున్న కప్పురపుఁ దమ్ములము
పొలుపై నికేల వచ్చె బొంకకు నాతోను ॥మాన॥

పడతి నీమేన నిట్టె బాగుగా నించిన యట్టి
జవిగొన్న కొనగోళ్ళ జాడలేదవి
కడఁగి నన్ను శ్రీవేంకటనాథ కూడితివి
బొడపైన చెలి సుద్ది బొంకకు నాతోను ॥మాన॥

(శృం సం 16-4)

నాయకుడు నాయికపై తనకున్న వలపు తలపును వివరిస్తున్నాడు

'తగు నీకు నాకును దయ్యమే కూరిచినాఁడు
నగవుల సరసాలె నయమాయ మనకు ॥పల్లవి॥

చూపుఁ జూపులనె నన్నుఁ జూచేటి నీ జవరాలి
పాటి నా మనసు నీపైఁ గోటుగ్గొనె
నాయెడొన్న చమకము నాకు నేఁ డొక్కటాయె
యేఁపుల సరాగాల నెరి పేఁటికింద మనకు ॥తగు॥

ఆస మాటలనె నన్ను సద్దలించే కొలఁతి
వాసి నా మోహము నీతో వావిగలసె
యీసుల మదని కాక యిద్దరికి నొక్కసరె
వేసాల జగడముల వేఁగవేల మనకు ॥తగు॥

వలపులు చల్లి నన్నె వలవఁ జేసెనె కాంత
చెలిమి నే నీతోడఁ జేసితి నిట్టె
నిలువైన శ్రీ వేంకటనాయఁడ నిన్నుఁ గూడి
పలుకు చేకి వుండఁగా నౌనఁగూడె మనకు ॥తగు॥

(శృం సం 16-17)

ఇలా తాత తండ్రులలాగానే భక్తి ప్రేరితమైన భగవత్పరకమైన శృంగారవర్ణన చిన తిరుమలాచార్యుడూ చేశాడు. అయితే తాత కంటె తండ్రి, తండ్రి కంటే తన యిద్దు క్రమంలో పూర్వ ప్రాబల్యాల ప్రతిభావంతుడని తెలుస్తుంది. తాతవేసిన బాట తనయునికి, మనుమనికి పదరచనా ప్రయాణానికి ఎంతగానో ఉపకరించిందనడంలో సందేహం లేదు.

చిన తిరుమలాచార్యుడు భక్తి, నీతి, వైరాగ్యాన్ని ఎంతగానో చిత్రించాడు. పైగా రామానుజమతమైన విశిష్టాద్వైత మత ప్రచారం చేయడంలో ఇతడ గ్రేసరుడు. తాత తండ్రుల కాలం నుంచి ప్రారంభించబడి, ప్రచారం పొందిన ఈ భక్తితత్వాన్ని పల్లెపల్లెకు వెళ్ళి ప్రజల్లో ఈ మత ప్రచారం చేశాడు

సగుణుడు భగవంతుడు నిర్గుణుడు కాడు 'అహం బ్రహ్మాస్మి' శంకర ప్రతిపాదిత 'అద్వైత' మతం కంటె రామానుజ మతమైన విశిష్టాద్వైతమే ముఖ్యమని ఘంటా పథంగా వక్కాణించాడు చిన తిరుమలాచార్యుడు ద్వైతమతావలంబులైన మాధ్వుల్లాగా స్వర్గం వేదసారాన్ని ఖండించాడు

"సకల పురాణములు చాటినినుఁ బొగడఁగా
తకమకలుగా నల్పార్థము చెప్పఁ దగునా ॥పల్లవి॥

నిను నిర్గుణుఁ డనెటి నీచజాతుల యందు
ఘనియు దుర్గుణము దానెంతో
కనకంబు నిను మనుమ చారునాయం బలను
మెనలేని దుర్వాదుల నమనఁగ గలము ॥సకల॥

నీవె తామసు కొనేటి నిందితాత్ములు దాము
కావించు ద్రోహం బెకడమా
దాపతులఁ దన్నుఁ గన్న తల్లి గొడ్డని పల్కు
దేవతానిందకులఁ దెలుపంగ వశమా ॥సకల॥

అమరు సర్గము మిథ్యయును శూన్యభాషలకు
తమితోడ భ్రమయేల వరగు
తమ గురువు శాస్త్రంబు రామె కల్లనఁ గాను
క్రమ మెఱిఁగి శ్రీ వేంకటనాథు యిత్తువా ॥సకల॥

(అధ్యా సం 16-58)

శ్రీ హరినామ సంకీర్తనమే సర్వశాంతి

'సంతె లేక తలఁచిన జ్ఞానులకు
సంకీర్తనమెపో సర్వశాంతి ॥పల్లవి॥

భవహారమగు శ్రీపతి నామమె
జపకట్టి తలఁచితే జన్మశాంతి
తవిలి హరి పూజ తాఁజేయుటె
కులమునకున నిదిగో గృహశాంతి ॥సంతె॥

అంది ద్రుపద వరదుఁడ యనినచె
కందువైన సర్వగ్రహ శాంతి
యిందు రవి నయనుని నెరుఁగుటె
చందమైన దిదివో నక్షత్ర శాంతి ॥సంతె॥

భావించి యనంతునిఁ బలుకుటె
కావించిన దిదివో కాల శాంతి
శ్రీవేంకట నాథునిఁ జెరుటె
దేవ మానవులకు ఎ దేహశాంతి ॥సంతె॥ [అధ్యా సం. 16-20]

ఇందులో నవవిధ భక్తితత్వం ప్రతిపాదితమైంది

భక్తి ముఖ్యం తద్వినా ముక్తిలేదు

గోవింద గోవింద యని కొలువరె
గోవిందా యని కొలువరె ॥పల్లవి॥

హరి యచ్యుతా యనియాడరె
పురుషోత్తమాయని పొగడరె
పరమ పురుషాయని పలుకరె
సిరివర యనుచును చెలగరె జనులు ॥గోవింద॥

పాండవ వరద యని పాడరె
అండజవాహను గొని యాడరె
కొండల రాయనినె కోరరె
దండితో మాధవునినె తలఁచరె జనులు ॥గోవింద॥

దేవుఁడు శ్రీ విభుఁడని తెలియరె
సేవల ననంతుని జూడరె
శ్రీ వేంకట నాథుని జేరరె
పావనమై యెప్పుడును బ్రదుకరె జనులు ॥గోవింద॥
[అధ్యా సం 16-2]

ఇలాగా హరిభక్తి తత్వాన్ని, మహత్వాన్ని తత్ప్రయోజనాన్ని పలువిధాలా ప్రకటించాడు

తత్వజ్ఞానికి అంతా సమానమేనని నీతిని ప్రబోధించాడు

"ఇనుమేమి పసిఁడేమి యెంచి చూచితె
మనసు దెలిసిన నిర్మలునికి
ఘనమేమి కిరుదేమి కలపెల్లా నీ
తనువుగఁ దెలిసిన తత్వజ్ఞానికి (అధ్యా సం. 16-48)

కులం, గుణాల కన్న భక్తి ముఖ్యమంటాడు

'కులమేమి సేసెని గుణమేమి సేసీని
నలువైన శ్రీ వెంకటనాథు డుండఁగా
అలరి వాల్మికికి అలనాఁడహల్యకు
కులమేమి సేసెనయ్య గుణమేమి సేసెను" (అధ్యా సం 16-43)

ఇల్లు వాకిలి, సతులు సుతులు, ధనధాన్యాలు వదలి భగవంతుని విశ్వసించడమే ముఖ్యమంటాడు

"సతుల సుతుల జూచి జగములో వారెల్లా
మతిలోన భ్రమయక మానరు
రతికెక్కగా హేయరాగ రహితుఁడవై
సతతము గలిగిన స్వామివి నీవు దక్క

ధన ధాన్యములు చూచి తగిని జీవులు వాని
వెనువెంటఁ దిరుగక విడువరు
పని లేని యాశాపాశ దూరుఁడవై
ఘనత గలుగు శ్రీకాంతుఁడ నీవు దక్క

యిల్లు ముంగిలి చూచి యీ దేహాలు వాని
నొల్లమనుచు రోసి వుడుగరు
వెల్లవిరిగ శ్రీవేంకట నాథుడవై
తెల్లమైన యట్టి దేవుఁడవు దక్క" (అధ్యా సం. 16-44)

ఇలాగా నీతిని పలురీతుల ప్రబోధించాడు.

అరిషడ్వర్గాన్ని జయించవలసి ఉంది ఈ ప్రపంచమంతా నాటకమూ, బూటకమూనని, కనుక వైరాగ్యమే ముఖ్యమని వివరిస్తున్నాడు

మచ్చరములుఁ గపటంబులు మానినంత మరికదా
విచ్చలవిడి నాయాసల వీఁగ వోలనోపుటా ॥పల్లవి॥

చంచలమగు నా మనసిది మంచిదైన మరికదా
పంచేంద్రియముల పోరునఁ బడక మానుటా
కొంచె పరచు నా కోపముఁ గోసివేసి మరికదా
కించపుఁ బాపంబులలోఁ గడతేరుటా ॥మచ్చ॥

పుటిగాని పినసమున కోరిచ(వ)సె మరికదా
జడవట్టిన నాజిహ్వాచాపల్యము మానుటా
చిడుముడి నా భోగంబులఁ జిక్కువడక మరికదా
విడువని సంసార మనేటి వెల్లి దాఁట నోపుటా ॥మచ్చ॥”

(ఆధ్యా సం 16-4)

ఇలాగా భక్తి, నీతి, వైరాగ్యాల్ని తన పదాల్లో విదితం చేశాడు చిన తిరుమలాచార్యుడు

సంగీతసాహిత్యాల రెంటను తన సామర్థ్యాన్ని ప్రకటించిన వాడు చిన తిరుమలాచార్యుడు తన పదాలకు ఇరవైఎనిమిది ప్రసిద్ధ రాగాలను వాడుకొన్నాడు

చిన తిరుమాలాచార్యుడు దైవం, ఆచార్యుడు అని, మహావేత్త, రామానుజ మతానుయాయి అని అన్నమాచార్యుల్ని ఎంతగానో స్తుతించాడీ పదంలో

“అప్పని వరప్రసాది అన్నమయ్యా
అప్పసము మాకె కలఁడన్నమయ్యా ॥పల్లవి॥

అంతటికి నేలికైన ఆదినారాయణుఁ దన
యంతరంగాన నిలిపి నన్నమయ్యా
సంతసానఁ జెలువొందె సనకసనంద నాదు
లంతటివాఁడు తాళ్ళపాకన్నమయ్యా ॥అప్ప॥

విరుదు టెక్కెములుగా(జెప్పు సంకీర్తనములు
వారిమీద విన్నవించె నన్నమయ్య
విరివి గలిగినట్టి వేదముల యర్థమెల్లా
అరసి తెలిపినా(డు అన్నమయ్య ॥అప్ప॥

అందమైన రామానుజాచార్య మతమున
అందుకొని నిలిచినా(డన్నమయ్య
విందువలె మాకును శ్రీవేంకటనాథుని నిచ్చె
అందరిలో(దాళ్ళపాక అన్నమయ్య ॥అప్ప॥

(అధ్యా సం 16-23)

ఇలాగా శ్రీవెంకటేశ్వర భక్తి ప్రపత్తితో, విశిష్టాద్వైత మతావలంబనమేగాక, తత్ప్రచారంలో తాత తండ్రులల్లె చినతిరుమలాచార్యుడు నడచుకొన్నట్లు తెలుస్తుంది ఈ ముగ్గురు వాగ్గేయకారుల్లోను ఎన్నో సాదృశ్యాలు విదితమవుతాయి సంగీత సాహిత్యాలకు, భక్తి, నీతి వైరాగ్యాలకు, ఎంతో సేవచేసిన మహానీయులు వీరని తెలుస్తుంది

పెదతిరుమలాచార్యుడు, చినతిరుమలాచార్యుడు అన్నమాచార్యుల తదనంతరం వాగ్గేయకారులుగా, విశిష్టాద్వైత మతప్రచారకులుగా, మహాభక్తులుగా, సాహితీవేత్తలుగా నిరూపించుకొన్నారు

6.3 క్షేత్రయ్య

పదం అంటే క్షేత్రయ్య పదమనీ, పదమంటే శృంగారపదమనీ పదానికి విశిష్టతను సంపాదించిపెట్టిన ఘనుడు క్షేత్రయ్య అన్నమాచార్యుడు రాజధిక్కారం చేసిన భగవద్భక్తుడు క్షేత్రయ్య ఆరంభంలో రాజాశ్రయాన్ని పొందినా, సన్మానాలు అందుకొన్నా ఆ వెనుక భగవంతుణ్ణి శరణువొచ్చి పద రచనచేసిన మహాభక్తి పరాయణుడైనవాడు, అన్నమాచార్యులు ఆధ్యాత్మ శృంగార సంకీర్తనలు రచించగా క్షేత్రయ్య కేవలం శృంగార పదాలు మాత్రమే రచించినవాడు అన్నమాచార్యులతో ప్రారంభమైన పదరచన క్షేత్రయ్యలో పరిపూర్ణత్వం పొందింది అన్నమాచార్యుడు భక్తి పురస్సరంగా పదరచనచేసి ఆడిపాడుకొనేవాడు క్షేత్రయ్య పీఠికి అభినయం

జోడించిన అభినయజ్ఞుడు అన్నమాచార్యుని రచనలను ఉపాసనం చేసిన ... దానికి ఒక అస్తిత్వాన్ని ప్రసాదించి ప్రచారంలోకి తెచ్చిన ఘనుడు క్షేత్రయ్యది. పదకవితా పితామహుడు అన్నమాచార్యుడైతే పదకవితా జనకుడే క్షేత్రయ్య అని చెప్పిన రాళ్ళపల్లి వారి సముచితాభిప్రాయం వారోక్తం. అన్నమాచార్యునికి శ్రీవేంకటేశ్వరుడు ఆరాధ్య దేవుడు. క్షేత్రయ్యకు మువ్వగోపాలుడు అధిదైవతం. అన్నమాచార్యుడు పెద్ద సంసారి. అతని కుటుంబం, పుత్రపౌత్రులు మూడు తరాలుగా కవి కుటుంబం కావడం విశేషం. క్షేత్రయ్య సాంసారిక జీవితం విస్పష్టరేఖలతో తెలియరాదు. అందుకు తగిన ఆధారాలు లభించవు. ఈ మహావాగ్గేయకారుల కీర్తనలలో అనేక సామ్యాలు, సాధర్మ్యాలు మనం చూడగలం.

అన్నమాచార్యులకు చక్కటి అనుయాయి క్షేత్రయ్య. భావంలో, భాషలో, పదరచనాశిల్పంలో, వర్ణనలో, అలంకార రచనలో భక్తి, మధురభక్తి, రక్తి అనే అంశాల్లో అత్యంత సన్నిహితంగా ఉంటూనే ముందుకు వెళ్ళినవాడు క్షేత్రయ్య.

నాయికా నాయక వర్ణనలో క్షేత్రయ్య మాత్మాతిసూక్ష్మంగా తన ప్రతిభను ప్రకటించినట్లు స్పష్టమవుతుంది.

నాయికావర్ణన అనూహ్యంగాచేసి అపూర్వమైన తన వర్ణనా వైదగ్ధ్యాన్ని తెలుపుకొన్నాడు. చక్కటి ఉదాహరణ

'ఏల వలచితి నోయమ్మా! ఎట్లా వగింతునె నోయమ్మా! ॥పల్లవి॥
ఈలాగౌట ఎరుగనైతి - మెదుగిరి చెలువరాయునిపై ॥ఏల॥

ఉన్నచోట నుండనీదు ఒరగుపై నన్నొరగనీదు
అన్నాహారము లేదు ఆసలాలు తేనె పేడు ॥ఏల॥

వలువలైతే సైచవాయ జాజులెంతో మొనలాయ
నిలువరాని మోహమాయ నిట్టూర్పులగ్గలమాయె ॥ఏల॥

తలపు వానిమీదనాయ తలవాకిలె ఇల్లాయ
పలుమారు గదిసిన మువ్వగోపాలుడౌ చెలువరాయునిపై ॥ఏల॥

(సే గీ వేం స 33)

ఇది విరహోత్కంఠిత అయిన నాయికా వర్ణన. ఇలాగే నాయక వర్ణన గూడా ఉంది

"ఎంత చక్కనివాడే ఎవెంత చక్కనివాడే ||పల్లవి||

ఇంతి మువ్వగోపాలుడు సంతతము నామదికి
సంతోషము చేసునే ||అ.ప||

మొలకనవ్వుల వాడె ముద్దు మాటలవాడే
తళుకారు చెక్కుటద్దములవాడే
తలిరాకు నిగనిగడదగు మోముగలవాడే
తెలితమ్మి రేకు కన్నుల సమరువాడే ||ఎంత||

విరుతత్ప్రాయమువాడె చెలువొందు నిడుపయ చం
దురుగేరు నాసలచే మెరయువాడే
చెరకువిలుని గన్న దొరవలెనున్నాడే
మెరుగు శామన కాయ మేనమరువాడే ||ఎంత||

బొదలు కెందామరల పెంబొదవు సదములవాడే
పొదనుసింగపు నడుము కొమరమరు వాడే
మదకరికరము లమరు తొడలవాడే
సుదతి మువ్వగోపాలు డెంత సొగసులవాడే ||ఎంత||

(సె గ వేం స్వే 161)

ఇందు మువ్వగోపాలుని రూపురేఖలు వర్ణించి దృశ్యసాక్షాత్కారం చేశాడు క్షేత్రయ్య

క్షేత్రయ్య పదకవితలో శ్లేష, దాని మొదలైన గుణాలు సైతం మనం గమనించగలము

"మోసపోదునా వానికి నేడు మోసపోదునా ||పల్లవి||

మోసపోదునా నేటి మువ్వగోపాలుడు
ఆసలాడి సన్నలయిన జూచెనే ||అ.ప||

కోరికగోరి వానిపేడుక కొంకక
గోరుపంక తెమ్మని నేగి
జారిదిగి నా చెలి గోరుపంక తెచ్చి
సోకెను చెక్కిలి చూపెను వాడు నే బాలగాన ॥మోస॥

కలిగాడు నా చేతియుంగరాని కొక్క
పలుకెంపు పేడినచే పోయి
అలదాని బలుకెంపు అతివ తెచ్చినను
విరిసి అస మోవిజూపెను వాడు విన్నదానగాన ॥మోస॥
విరిబోడి అనరో సరిపెనలు
పెరచి ఇపుడే తెచ్చేదనని
నలిసి నె మువ్వగోపాలుడు నమరతి యేరి యిదె
సరిగె సలని నమెంను నే కొదమగాన ॥మోస॥"
(క్షే గ పేం స్వీ - 140)

ఇందులో గోరుపంక, పలుకెంపు, సరిపెనలు - అనే శబ్దాలకున్న అర్థద్వయంతో చక్కని శ్లేష వైభవాన్ని సాధించాడు క్షేత్రయ్య ఇది సహృదయ హృదయైక వేద్యం.

ఇట్టి శృంగారమూ, అతిమోహమూ, నిర్మలానురాగమూ గల నాయికల మనః ప్రవృత్తులను అత్యంత మనోజ్ఞంగా వర్ణించి తరించాడు క్షేత్రయ్య విరహవ్యథా భరిత మనస్కలైన నాయికలను వర్ణించాడు దుర్భర విరహవ్యథాభరిత అయిన

నాయికా వర్ణన :

"ఇంత విరహము పలుక వెరపగు యింతి తానెటు సైచునో ॥పల్లవి॥
కంతుడద్బుతుడనగ నిన్నున కారణమేమి శ్రీ వీరరామవ ॥అ ప॥
గంధ మెందిన గంధవతి కుచ కలశముల గన్నీటి వెల్లువ
చింది కళపెళ యుడికి చెలిపై చింది మీనై మిట్టి పడినది
రండె హారము నీలసరమై కర్పురము నీరాజనంబై
గంధమును నాగిలిచ కలువడి మందిరము దెసమరచి చూడదు ॥ఇంత॥

చంచరేక్షణ పెంచి నంసయు కాంచనమ్మున చెలువు తామర
కొంచురాగ సూర్పు పెగలను మించ సొరగను గాంచు మీ
మంచునీరు కషాయముగ నటుదించి మించునతి వేలుంచ దయ్యనే
మించునని చెంగలువ చెలికోపించి వైచిన ముగ్ధగనుమా ॥ఇంత॥

ధ్యానమున నినుజేరి అమృతపానమున కళలూరి కలయుచు
మేనుమరచినదేమొ తెలియదు పాన పరవశగలిని ఉన్నది
నెను కావలసినదెకాక మన్నించి కరుణించి అని
మానమున మా చెలికి ప్రాణదానమొసగు శ్రీమువ్వగోపాల ॥ఇంత॥

(సీ గి వేం సా 11)

క్షేత్రయ్య నాయిక అయి మువ్వగోపాలుని నాయకునిగా భావించి ప్రకటించిన మధురభక్తి అనన్యసామాన్యమూ, అనితరసాధ్యమూ ఒక చక్కటి ఉదాహరణ

"ఇంత తెలిసియుండి ఈ గుణమేలరా ॥పల్లవి॥
పంతమా మువ్వగోపాల నా సామిగ ॥అ ప॥

అలుకచేసి యింటికి రావైతివి నెవరైన
చెలికత్తెలున్నారా ? పిలుపించేరా ?
చెలికత్తెవైన నీవే చెలుడవైన నీవే
తలచిచూడ నాపాలి దైవము నీవే ॥ఇంత॥

వింతదానివలె నన్ను వెరుచేసి రావైతివి
అంతరంగులున్నారా ? నన్నాదరించేరా
అంతరంగమైన నీవే నన్నాదరించిన నీవే
వింతించి చూడ నా జీవస్వామివి నీవే ॥ఇంత॥

శ్రీనిధి మువ్వగోపాల చేపట్టి నన్నేలితివి
నానేర్పు లెవరైనా నానందించేరా ?
నా నేర్పులైనా నీవే నమ్మికలిచ్చినా నివే
అనగా బల్కుదు నాయానందమైన నీవే ॥ఇంత॥

(సి గి వేం స్వ. 47)

ఇందులో నాయిక నాయకుని - భగవంతుని - తన చెలికత్తెగాను, చెలువుడుగాను, దైవంగాను భావించి, ఆత్మపరమాత్మల సమైక్యాన్ని స్పష్టం చేయడం గమనిస్తాము

ఇలాగా పదకవితా చక్రవర్తిగా, మధురభక్తిపరుడుగా క్షేత్రయ్య సాక్షాత్కరిస్తాడు

క్షేత్రయ్య పదకవితలో ఇతరాంధ్రకవులతో పోలికలున్నమాట వాస్తవమే. అంతకంటే పదకవితాపితామహుడైన అన్నమాచార్యులతో అనేకవిధాల క్షేత్రయ్య పోలినవ్యక్తి వీరిద్దరిలో పోలికలుండవచ్చు కానీ క్షేత్రయ్య అన్నమయ్యను అనుకరించినాడనడం క్షేత్రయ్య ప్రతిభను కించపరచడమే. ఆ మహాపదకవులిద్దరిలోను అన్నివిధాలైన సామ్యాల్ని గుర్తించగలము అందే వీరిద్దరూ ఎంత గొప్ప పదకవులో, వారిద్దరి ప్రతిభా పాండిత్యా లెంతటివో విదితమవుతుంది పూర్వోక్తమైనట్లు వీరిద్దరి భావుకతలో, భాషలో, ప్రయోగంలో, భావనలో, భావంలో సామ్యం గోచరిస్తుంది కొన్ని ఉదాహరణలు

క్షేత్రయ్య మనోజ్ఞ పదరచనలో మహాశిల్పి. అక్షరశిల్పి చిత్రకారుడికీ, శిల్పికి సాధ్యంగాని రీతిలో అక్షరశిల్పి అయిన క్షేత్రయ్య రచించి అమరుడయ్యాడు నాయకుని రత్యనంతర వేషాన్ని తిలకించిన నాయిక, ఆయిన అన్యకాంతాభోగ చిహ్నాలను గాంచి తన సరసకు చేరకుమని తోసిపుచ్చుతూంది ఈ కిందిపదంలో

"వాలు వాలు ఈ చిన్నెలతో నాదుసరసకు చేరకుర ॥పల్లవి॥

వాలు ఈ చిన్నెలు సొగవు నావద్ద మువ్వగో
పాల ! భామపద్దికే పోర ॥అ ప॥

కన్నుల పీడెముతో కాటుకమోవితో
వెన్నున కీల్జడ గీటుతోను
కన్నియసంపుల గాజులనొక్కులతోను
పన్నెకాడ నుదుటను నున్న లత్తుకతోను ॥వాలు॥

నిద్దురమబ్బుతోను నిందు బడలికతోను
ముద్దియ కలిసిన ముదముతోను

నిద్దంపుచెక్కుల్ళ్ళ చెలువుంచినతోను
వద్దురాపద్దులు పగరాదె నాతోను ||వా||

అలదానికుచముల నలదిన జవ్వాజి
కిల యురస్థలమునగింటె పిన్నంచినాకు
బామిచేసేదేల బాలముప్వగోపాల
అలనాడెగూడిన చెలిమి పదివేలు ||వా||

(సం గీ పం సా. 49)

ఈ క్షేత్రయ్య పదానికి ఎన్నివిధాలా పోలమేమో అసదగ్గ అన్నమాచార్యుల సంకీర్తన ఉండడం విశేషం—

ఎప్పుడునెరుగనంటా యేంకొంటేవు
నప్పుడు ఓమ్మజూచి నరినా చెల్లను ||పల్లవి||

చెలియ నుదుటమీది పన్నీరు కస్తూరిబొట్టు
చెలువుటరిగ నీ చెక్కులనంటె
నలుపునామము నీదె నంతి నుమిటనంటె
తలపోన్నగురుతులు పరిహాసలాయను ||ఎప్పు||

కొంతకన్నుల పెట్టిన కాటుకెల్లా నీమోవి
వింతబాగుపై నేడు వెలుగున్నది
రింతుల పీబాహంపురి రమణి నందిటజిక్కె
యింతలోనే మీచేత యిప్పులప్పులాయను ||ఎప్పు||

సరి సంపేల్మంగ చరణములలత్తుక
సొరిది నీపురమున జూపట్టెను
గరిమ శ్రీవేంకటేశకౌస్తుభ మింతికిబొప్పె
వొరసె మీవలపులు తోడుతోడలాయను ||ఎప్పు||

(24-477)

అన్నమాచార్య పద మెదుట పెట్టుకొని క్షేత్రయ్య రచించిన చేశాడా అన్నంత సన్నిహితంగా ఉంచిరచన భావం, భాషను, ప్రతిభ, ప్రయోగం అన్నివిధాలా కుదిరి సమానస్థాయి పంపుకొని ఆ మహావాగ్గేయకారుడు ఏరదేనా అన్న

ట్లుండడం మన కాశ్చర్యాన్ని కలిగించే అంశం అన్నమయ్యకంటే క్షేత్రయ్య ఒక అడుగు ముందుకు వెళ్ళినట్లు తెలుస్తుంది కారణం అన్నమయ్యలో వాచ్యం పాలెక్కువ క్షేత్రయ్యలో వ్యంగ్యం, ధ్వనీ ఉన్నాయి అయితే అన్నమయ్య మూడు చరణాల్లో విషయవివరణ చేస్తూ చెప్పేతీరులో సమతను సాధించిన మహాకవి భాషలో బరువుంది అన్నమయ్య పదంలో క్షేత్రయ్యలో లాలిత్యముంది. సారళ్యముంది ఈనాడు పుస్తకాలు లభ్యమైనంత సులువుగా ఆనాడు వారికేవి కాదనడంలో సందేహం లేదు. పైగా ఇద్దరిమధ్య కాలవ్యవధానముంది ఇలాంటి క్షేత్రయ్య అన్నమయ్య పదసాహిత్యాన్ని చూసి ఆంవాదనడానికి అవకాశం చాలా తక్కువ అందుకే ప్రతిభాసంపన్నులైన మహాకవుల ఆలోచనల్లో సామ్యముంటుంది (Gieat men think alike) అనడమే సముచితమని నా భావన

ఇలాంటిదే అన్నమాచార్యుల మరో పదం పై పదంలోలాగా వ్యంగ్యస్ఫూర్తి లేదు. కాని స్పష్టంగా నాయిక చెబుతుంది

"మగరూపు నాడరూపు మారుమకొని రిద్దరు
నొగిసెద్దము చూపరే చూచుకొనేరిద్దరు దామే ॥ఎల్లవి॥

కలిక కస్తూరిబొట్టు కాంతుని నొసలనంటె
నిలుపునామము పైపై నెలతకంటె
అలివేణి కొప్పువిరి ఆతనికొప్పుపై వాలె
అలరె నీతన్వీసిక ఆతని పాంటపైని ॥మగ॥

కుంకుమగుబ్బల పూత గురుతు విభునికంటె
అంకెబతిరొమ్ము బొచ్చు అంటెకంటెను
కింకణాల గాజులచేయి ఘనునిసందిట చిక్కె
అంకపుసాములచేయి ఆటెసంది చిక్కెను ॥మగ॥

మట్టెలపాదములవె మగిడె నాతనిమీద
నిట్ట పెద్దపాదాలు నిలిచెనందు
యిట్టె శ్రీవేంకటేశు డింతిగూడి పానుపుపై
పట్టపగలందరిని భ్రమయించిరిదివో ॥మగ॥

(శృం. సం. 26-309)

ఇలాంటి భావోపన్నమైన పదాలు మరి రెండున్నాయి

"లంజకాడ వోదుపురా
లంజకాడ వోదుపు నీలాగులెల్ల గానవచ్చె
ముందేత బెట్టిన సొమ్ముల కద్దమేలరా" (శృం సం. 12-84)
"అనవెట్టుదువు నీవప్పటి నా నోరణచి వోరి
నీ నిజానకు నాతో నేదైనా మానరా" (శృం.సం. 12-222)

వీటితో సామ్యమున్న క్షేత్రయ్య పదం—

"చల్లనాయె నామనసు చల్లనాయె నా ॥పల్లవి॥
చల్లనాయె ప్రాణేశ ! స్వామి ! మువ్వగోపాల ॥అ ప॥"
(సీ గి.వేం.స్వా 3)

కుపిత అయిన నాయిక చెలులతో నాయకునిగూర్చి చెప్పడం

క్షే త్ర య్య

"అడుగరమ్మా యతనిపై నూరక అలిగినా నటరే ॥ప॥
ఎడమతనము మాని మువ్వగోపాల రాయుని అనవెట్టి మీ ॥రడుగ॥"
(సీ గి వేం స్వా 4)

అ న్న మా చా ర్యు లు

"ఏదినిజమని మీరు యెట్టు వొడబరచేరే
ఆదినుండి యీ కతలు అడుగరే యాతని" (26-430)

చెరిగుమాసినదని సంకోచించవద్దని క్షేత్రయ్య నాయిక నాయకుని వేడుకోగా, చెరగుమాసినదనీ, సరసాలు పనికిరావనీ నాయకుని మొరవెట్టుకొంటూంది అన్నమాచార్యుల నాయిక.

క్షే త్ర య్య

"చెరగు మాసియున్నాననని యోచన సేయవద్దుర సామి ॥పల్లవి॥
దొరయౌనా మువ్వగోపాల పరసతులకు దోసమెన్నడులేదురా ॥అ.ప॥

సరసకురమ్మని చాలా నేవేడితే శంకపడేవేలరా
అరసికుల తప్పుశాస్త్రము నిజమనుచు నమ్మవద్దురా
దురుసుగ నే నీవద్దికి వచ్చితే యీరమరిగే వేమిరా
పలుపుమీర అవారనుండి నన్నంటక ఏకముద్దైన నిమ్మురా సామి ॥చెరగు

సదయా నాపయ్యెద తొలగించి నీమెద చనుమొనలను గ్రుమ్మెద
ఒదిగి మేనంటక నీదుతీయనిమోవి ఒనరగ నానెదను
మదనజనక అందుండి నీమొనపంట మడుపులందీయుదునా
మది నే పగనైనా ముందువెనుక మరి జూతురా నాసామి ॥చెరగు

తన్ను దానెరుగక కొలగుట యీపట్టి తప్పునీమము లేలరా
వన్నెలాడుల కిది సహజగుణంబని వార్తయు వినవేమిరా
నిన్నమొన్న ఓ మువ్వగోపాలా నీవింక నిది వినరా
ఇన్నాళ్ళవలెగాదురా నేటి సుఖ మెరిగితె మరిపవురా నాసామి ॥చెరగు
(సీ గి. వేం. ప - 93

అన్నమాచార్యులు

"చేయిముట్టి సరసాలు చెల్లవు నేడు
ఆయనాయ నికనేల అటువంటి పనులు ॥పల్లవి॥

చేరినన్ను నంటకురా చెలగుచూసినదాన
అరసి మాట చెప్పరా అల్లంతనుండి
కోరి నీవేమన్న మాకును నప్పురాదురా
ఔరా నీమేము సేయుమన్నా జేసేను ॥చేయి॥

మట్టుమీరి రాకురా మంచముపై నున్నదాన
యిట్టె నీపంపిన విడిమిడె హాలును
దిట్ట నీ జాణతనాలు తెలియపురా మాకు
వెట్టికి నావీనుల వినేగాని ॥చేయి॥

ఇలిమి సేయకురా పవళించి వున్నదాన
అలరి నీవు నాకు లోనౌటే చాలు
చెలగి కూడితి విట్టె శ్రీవేంకటేశుడ నన్ను
అలుకలిన్నియు దీరెనట్టె కానీరా ॥చేయి॥

(శృం సం. 26-9)

"బుద్ధిచెప్పరే వతికి బోలాతులాల
అద్దుక యిట్టే జలకమాడుతానుందాననే ॥పల్లవి॥

చెఱగుమాసి నేను సిగ్గుతో నుండగాను
ఆఱలేక నన్నిత దేలంట వచ్చీ నే
నెఱయ మోనముతోడ నిలుచక నేనుండగా
మఱియు నన్నితదేల మాటలాడించీనే ॥బుద్ధి॥

పాసివున్నతమకాన పరాకై నేనుండగాను
వేసరక విరులవేసీ నిదేలే
రాసి విరహాన గప్పురము మేనజల్లుకోగా
దోసమెరగక యేల దోసిలొగ్గీనే ॥బుద్ధి॥

చెలరేగి నే మఱుగుచీర గట్టుకొనగాను
కలసి యిప్పుడే యెట్టు కాగిలించీనే
చెలమి శ్రీవేంకటేశు డిటు నేగాచుకుండగా
బలిమిసేసి యెంత పచ్చిగా గూడీనే ॥బుద్ధి॥"

(శృం సం. 31—126)

నాయకుని చక్కదనాన్ని నాయికలు మెచ్చుకొనే తీరులో వాగ్గేయకారు లిద్దరు మనోజ్ఞవర్ణన చేశారు.

క్షే త్ర య్య

"ఎంత చక్కనివాడే నాసామి వీడెంత చక్కనివాడే" (సీ గి. వేం.స్వీ-161)

"చేత కాసులేదె ? కాని చేసైగలే" (సీ గి.వేం.సా - 52)

అన్నమాచార్యులు

"వలచివచ్చితి నేను వానికిగాసు" (శృం సం. 24-14)

మార్మికత ఈ వాగ్గేయకారులిద్దరిలోనూ చూడగలం.

క్షేత్రయ్య

"లలనామణిరో యీ భావము దెలుపరే లలితముగా నిపుడు"

(సీ గి. వేం. సా - 82)

అన్నమాచార్యులు

"చెప్పితే నారచితకత చెప్పకుండితే చెత" (శృం సం. 25-421)

రత్యనంతర నాయికావర్ణన ఇద్దరు వాగ్గేయకారులు మనోహరంగా చేశారు. అయితే క్షేత్రయ్య నాయిక కేళికామందిరం వెడలినట్లు వర్ణిస్తే అన్నమాచార్యులు నాయిక పవళించినట్లు చిత్రించాడు అన్నమాచార్యుల పదమే క్షేత్రయ్యకు మూలమూ అన్నట్లుంది

క్షేత్రయ్య

"మగువ తన కేళికామందిరము వెడలెన్ ॥పల్లవి॥

వగకాడ మాకంచివరద తెల్లవారెననుచు ॥అ ప॥

విడజారుగొజ్జంగి విరిదండజడతోను
కడు చిక్కువడిపెనగు కంటసరిలోను
నిడుదకన్నులదేరు నిదురమబ్బుతోను
తొడరి పదయుగమున తడబడెడు నడతోను ॥మగువ॥

సొగసిసొగయని వలపుసొంపు జూపులలోను
వగపగల ఘనసార వాసనలతోను
జిగిమించుకెమ్మోవి చిగురుకెంపులతోను
నగముకుచముల విదియ చందురులతోను ॥మగువ॥

తరితీపు సే... ... రమసురత బడలికతోను
... ...రగు జార్చైన ...తోను

ఇరుగడల కైదండలిమ్చు తరుణులతోను
పరమాత్మ మువ్వగోపాల తెల్లవారెననుచు ॥మగువ॥"
(సి గి వేం ప - 19)

ఇది క్షేత్రయ్య అత్యుత్తమ మనోజ్ఞపదాల్లో ఒకటి. దీనికి మూలమన్నట్లున్న అన్నమాచార్యుల పదం

అన్నమాచార్యులు

"పలుకుదేనెలతల్లి పవళించెను
కలికితనముల విభుని గలిసినదిగాన ॥పల్లవి॥

నిగనిగనిమోముపై నెరులు గెలకులజెదర
పగలైనదాక జెలి పవళించెను
తెగనిపరిణతులతో తెల్లవారినదాక
జగదేకపతి మనసు జట్టిగొనెగాక ॥పలుకు॥

కొంగుజారిన మెరుగుగుబ్బలొలయగ దరుణి
బంగారుమేడపై బవళించెను
చెంగలువ కనుగొనల సింగారములు దొలక
నంగజు గురునితోడ నలసినదిగాన ॥పలుకు॥

మురిపెంపునటనతో ముత్యాల మలుగుపై
పరవశంబున దరుణి పవళించెను
తిరువేంకటాచలాధిపుని కౌగిటగలసి
అరవిరైన నునుజెమట నంటినదిగాన ॥పలుకు॥
(శృం.సం. 4 - 74)

కానీ క్షేత్రయ్య పదానికి చక్కటి మూలమనదగ్గ సురతానంద పరవశ అయిన నాయికావర్ణన అన్నమాచార్యుల పదంలో గమనించగలము .

"ఎవ్వరికి గలదమ్మ యింతభాగ్యము
ఇవ్వల నీతో సరిపెంచరానే వారుల ॥పల్లవి॥

పీడినతురముతోడ విరులు పైపైరాల
వాడినకన్నులతోడ వచ్చేవేమే
యేడనుంటివిందాకా చెప్పవడు నిన్ను దోగించె
చేదె నీ సొబగులిడే చెప్పరాదె నేడు ॥ఎవ్వ॥

. ...

నిద్దురకన్నులతోడ నిండు బులకలతోడ
ముద్దుగారేమోముతోడ మురిసేవేమే
నొద్దనె శ్రీవేంకటేశుదొగి గూడుబెరగమె
ముచ్చరాల నేడు నీ మోహమెంచరాదె ॥ఎవ్వ॥

(శృం సం 13 - 42)

అరమరికలేని అత్యంతానురాగం నాయకునిపై నాయిక కున్నట్లు ఇద్దరు వాగ్గేయకారులు వర్ణించారు.

క్షేత్రయ్య.

"ఇంత తెలిసియుండి యీ గుణమేలరా ॥పల్లవి॥
పంతమా మువ్వగోపాల నాసామి ॥అ ప॥"

(సీ.గి వేం.స్వా 47)

అన్నమాచార్యులు

"కటకటా అయ్యో కాంత నింత యేపుదురా
అటమటగాదు నీయాన సుమ్మీ నిజమయ్యా ॥పల్లవి॥

(స్వరకుసుమాంజలి - 29)

పరిపూర్ణానురాగం పొందలేని అనురాగం పనికిరాదంటారు ఇద్దరూను

క్షేత్రయ్య

"మానినిరో చేరరమ్మని పిలుపని మాలిమేటిమాలిమే ॥పల్లవి॥
మాని దానిప్రాయ మనుభవింపగలేని
పురుషుడేటి పురుషుడే ఓ చెలియా ॥అ.ప॥"

(సీ గి వేం.స్వా 135)

అన్నమాచార్యులు

"ఏటి పొందు యేటి గుణము యేటి నవరందినము మనిసు
నాటుకొలపంజేయ లేని నటనవేటికే ॥పల్లవి॥

నాయకుడు నాయికా చిత్రాన్ని చిత్రించబోయి భ్రమతో పైమరచిపోయే మనోజ్ఞమైన నిర్మలానురాగం పదాలలో చిత్రించిన చిత్రకారు లీ వాగ్గేయకారు లిద్దరూ!

క్షే త్ర య్య

"ఏమిచేయుదు మోహ మెటువలె దీరును ॥పల్లవి॥
భామినీమణిని దెప్పరు తోడితెచ్చేరు ॥అ ప॥

వెలది నీదు ముఖారవిందంబు లిఖియించి
అలరువాసనలు వ్రాయగ నేరనైతి
కళలొల్కు నీ మోవిగదసి వ్రాసితిగాని
నెలత తేనియలుంచనేరనైతి ॥ఏమి॥

కలికి సొగసైన కసులు వ్రాసితిగాని
వెలకుచూపులు వ్రాయు విత మెరుగనైతి
గళము రేఖలు దెలియగాను వ్రాసితిగాని
చెలగు కోకిలవంటి పలుకు వ్రాయగనైతి ॥ఏమి॥

(పీ గి వేం.స్వీ - 168)

అన్నమాచార్యులు

"ఒకటికొకటి యాననుండ జెలిభావమిది
మొకమెదుటనె నన్ను మోవ వ్రాసెనే ॥పల్లవి॥

పొలతి కురులు వ్రాయబోతే దుమ్మిదలాయ
తలగకుండ మోముదమ్మి వ్రాసి నే
కలికి కన్నులువ్రాయగ గండుమీలై పొడచూపె
చెలపచెమట నీటిచెక్కులు వ్రాసి నే ॥ఒక॥"

(శృం.సం.15-70)

ఇలాగా సమాన భావాల వ్యక్తీకరణతో చక్కటి పదరచన సమానంగా చేసిన మహనీయు లీ వాగ్గేయకారులు

ఇంకా వీరిద్దరి పదప్రయోగాలు సమానంగా ఉండడం విదితమవుతుంది

మందిమేళము, తీరితీపు, మోవనాడివద్దు, దక్కగొను, అసురుసురు, చెరిగు మాసిన, బొంచులేలవినేవే, వదరక, మోరతోపు, మెమ్మెలు, ఎటువంటివలపో, ముయికిముయి, మంకు, వెసవెల్లతనము, ఇన్నాళ్ళవలెగాదమ్మా, ఆయనాయ, సేనా సేనా— మొదలైన పదాలు పలుచోట్ల ప్రయోగించి ఈ పదాలకు ఎంతో విశిష్టతను సాధించా రీ వాగ్గేయకారులు

ఈ విధంగా అన్నమాచార్యులను క్షేత్రయ్య అనుసరించాడనుకొన్నా, తన విశిష్టతను నిలబెట్టుకొన్న క్షేత్రయ్య అన్నమాచార్యులంతటి వాగ్గేయకారుడు లేదా ఒక మెట్టు అధిగమించినవాడన్నా తప్పులేదు సాహిత్యంలోనేగాక, సంగీతంలో అంతకంటే అభినయంలో సాటిలేని మేటి అంటేను వాస్తవమే ఎన్నో అపూర్వ రాగాల్ని క్షేత్రయ్య వాడుకచేసి సంగీతానికి పుష్టిని తుష్టినీ చేకూర్చాడు అన్నమాచా ర్యుల సంకీర్తనల్లో అణగి మణగి తారాడుతూ, అలరిస్తూ వచ్చిన అభినయం క్షేత్రయ్య పదాలంటే శృంగారపదాలని, పదాభినయపదాలనీ పేరెన్నికగ న్నేట్టు చేసిన అభినయాచార్యుడు క్షేత్రయ్య. అసీగూనా తేనెలూరు తేట తెనుగుమాటలలో పదాలు రచించి, అత్యంత మనోహర పదకవితా చక్రవర్తిగా పేరెన్నికగన్నవాడు క్షేత్రయ్య.

6.4 భద్రాచల రామదాసు :

రామదాసు భజన సంప్రదాయానికి చక్కటి రాజమార్గం ఏర్పరచిన వాగ్గేయ కారుడు ఆయన భక్తితత్వం భక్తులందరిదీ కనుకనే రామదాసు ఆనాటినుంచీ ఈనాటికీ, ఏనాటికీ తెలుగుప్రజల హృదయకుహరాల్లో గూడుకొట్టుకొని నిలిచి ఉన్నాడు. ఉంటాడు

అన్నమాచార్యులు రాజాజ్ఞను ధిక్కరించి భగవంతునే నమ్మిన మహనీయుడు. భక్తిరక్తులతో అధ్యాత్మ శృంగార సంకీర్తనలు రచించిన వాగ్గేయకారుడు రామదాసు సర్కారువారి కొలువులో ఉంటూ జీవితమంతా రామభక్తికే అంకితం చేసిన భక్తాగ్రే

సరుడు. కేవలం భక్తితత్పరతతో, ఆర్తితో భక్తిప్రపత్తులను ప్రకటిస్తూ కీర్తనలు రచించినవాడు. రాజధిక్కారానికి గురిఅయి కారాగార శిక్ష ననుభవించినవాడు అన్నమాచార్యుడు ప్రభుత్వధనం దైవకార్యాలకు వినియోగించి రాజదండనకు లోనై కారాగారంలో పండ్రెండేండ్లు ఘోర దుఃఖాలు, కష్టాలు అనుభవించి శ్రీరాముని అనుగ్రహానికి పాత్రుడైన రామభక్తుడు రామదాసు అన్నమాచార్యునితో ప్రారంభమైన సంకీర్తన పదమై, రామదాసు నాటికి భజనగోష్ఠులలో గుంపులు గుంపులుగా పాడుకోడానికి ఉపకరించే కీర్తనగా రూపుదిద్దుకొంది తెలుగు వాగ్గేయకారుల్లో ఒకడుగా రామదాసుకు పేరు ప్రఖ్యాతులున్నాయి.

రామదాసు కీర్తనల్లో ఆర్తితోకూడిన భక్తి ప్రాముఖ్యం వహిస్తుంది భక్తి ప్రపత్తులతో రచించిన రామదాసు కీర్తనల్లో సాహిత్యపు విలువలు - అన్నమాచార్య క్షేత్రయ్యల పదాల్లోలాగా లేకపోవచ్చుగాక - అయినా లలితమనోహరంగా, సామాన్య జనైకవేద్యంగా వుండి సర్వులను సమ్మోహపరిచేవిగా వుండటం గమనించగలము భాషలో సారళ్యముంది

చక్కటి పదరచన రామదాసు కీర్తనల్లోను వుంది ఒక మంచి ఉదాహరణ

"ఏలాగు తాళుదు నేమిసేతురా రామా
ఈ జాలిచేతను తాళజాలనురా రామా ||ఏలాగు||

. ... . .

రాతికైన చెమట రంజిల్లునే రామా
ఆ తీరు నీమనసు నొంచదే రామా ||ఏలాగు||
(భ. రా కీ 87)

అని ఇలా రచించిన కీర్తనల్లో - పొద్దిగానే గావచ్చుగాక - కవితాస్ఫూర్తి లేక పోలేదు. అయితే అన్నమాచార్యుల సంకీర్తనల్లో కవితామయమే అంటే ఉపమలో దుఃఖంలేదు. కేవల భక్తిమాత్రమే నిండివుండేది నిలువెల్లా రామదాసు కారాగారశిక్ష అనుభవించినప్పుడు అత్యంత దుఃఖ సముద్రంలో మునిగిపోయాడు. మొరపెట్టుకొన్నాడు తన్ను రక్షించుమని అన్నమాచార్యుడు కారాగారశిక్ష పొందినా ఎక్కడా వేప

లేదు తానే తన భక్తి మహిమన్ని ప్రదర్శించి సాళ్వనరసింగరాయలను భక్తిః మార్చిన మహాభక్తాగ్రేసరుడు. రామదాసుకు కలిగిన దుఃఖాన్ని పోగొట్టడానికి, భక్తికి మెచ్చి రాముడు సలక్ష్మణుడై వచ్చి తానిషాకు పైకంచెల్లించి కారాగా నుంచి తొలగించి, మహమ్మదీయుడైన తానీషాను రామభక్తునిగా మార్చివేశాః ఆనందంతో కీర్తనలు రచించాడు రామదాసు శిక్షకు పూర్వమూ, శిక్ష సమయ శిక్షానంతరం రామదాసు క్రమంగా భక్తితో, ఆర్తితో, ఆనందంతో కీర్తన చేశాడు. అన్నమాచార్యుడు సర్వవేళల్లో, సర్వావస్థల్లో శ్రీవేంకటేశ్వరుని ః లుగా ఆడి పాడి తరించాడు.

రామదాసు మంచి కీర్తన రచనారీతికి చక్కటి ఉదాహరణలు

"రామజోగి మందుకొనరే ఓ జనులారా ॥పల్లవి॥

రామజోగి మందు కొని ప్రేమలో భుజియించుడిన్ని
కామక్రోధమోహ ఘనమైన రోగాలకు మందు ॥అ ప॥

కాటుకకొండలవంటి కర్మములెడబాపే మందు
సాటిలేనిజగమునందు స్వామి రామజోగి మందు ॥రామ॥

వాదుకు చెప్పినగాని వారి పాపములు గొట్టి
ముదముతోనే మోక్షమిచ్చే ముద్దు రామజోగి మందు ॥రామ॥

ముదముతో భద్రాద్రియందు ముక్తిని పొందించే మందు
సదయుడై రామదాసు ముదముతో సేవించే మందు ॥రామ॥
(భ రా. కీ 64

వర్ణనలు సైతం రామదాసు మనోజ్ఞంగా చేశాడు భద్రాద్రి వర్ణన

కలియుగవైకుంఠము భద్రాచల నిలయము
సేవింతము సేవింతము ॥పల్ల॥

అలివేణులార మీరానందముగ వేగ
విలసితమైనట్టి వేడుక చూడరె ॥అ.ప॥

కాంచనసౌధములు మానికములు మించిన దూలములు
వజ్రములు చెక్కించిన స్తంభములు
పగడములని భ్రమియించు ద్వారములు
అంచయాన మరి వెంచ లేరుగదె
మంచి నచ్చులుకూర్చిన వాకిళ్ల ॥కలి॥

బంగారు గోపురములు దేవళముల వెలుగు మాణిక్యములు
భేరిమృదంగాదినాదములు
భాగవతులసంకీర్తనలు
రంగైన కల్యాణమంటపములు
శృంగారమేమని చెలియ విన్నవింతు ॥కలి॥

. . ..

వాహాళిలాడగను సీతతో సోమశిరమున సంపూర్ణకళలు
మోమున వెలుగగ పరివారములు
ప్రేమతో గొలుపగను భద్రాద్రి
రామదాసునేలు స్వామియైన శ్రీ
కోదండరాము నివాసము ॥కలి॥" (భ రా.కీ 39)

ఇలాగే భద్రాద్రి, గౌతమి, శ్రీరాముని గూర్చిన వర్ణన.

"అదిగో భద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి" (భ రా కీ 102)

శ్రీరామచంద్రుని అతిలోక మంగళస్వరూపాన్ని అత్యంత మనోహరంగా వర్ణించాడు రామదాసు

"పదియారువన్నె బంగరుశాలువ దట్టి
గట్టి విదియ చంద్రుని గేరు
నుదుట కస్తురి నామమునుదిద్ది
తామరలవంటి మృదుపదములందు
కదిసి పుష్పలు పాదరసములందెలు ఘల్లు
ఘల్లుమన ఝాంకముగా నుంచియు,
కదిసి వడ్డాణములు మొలనూలు ఘంటలు
హరికి అలరించువేళ ॥సక॥ (భ. రా. కీ. 86)

రామదాసు రచన సరళమూ, నిరలంకారమూ అన్నప్పటికి అక్కడక్కడా ఆలంకారిక రచన లేకపోలేదు రూపకం

"సోహంబనియెడి కత్తిచేగొని అట్టే
మోహపాశము లన్నెల్ల మొదటనే త్రుంచి ||తరలి||

ఈషణత్రయములెల్ల ఇలలోనే డించి సం
తోష సాగరమునందే సంచరింపుచును ||తరలి||

తారకమంత్రౌషధధారలు గ్రోలి ఇప్పు
మీరగాను మోక్షపదవి కెక్కినిపుడు గాంచి ||తరలి||"

(భ. రా. కీ 38)

అంత్యప్రాసతో గూడిన శబ్దాలంకారాలున్నాయి
"శరణాగతరక్షణ బిరుదని నే శరణంటిగదయ్యా
వెరపకుమని యభయం బొసగవె వినుగన్న తండ్రివయ్యా (భ. రా. కీ 113)

ఇంతకంటే ముఖ్యంగా రామదాసు భక్తి వేయివెల్లుగా విలసిల్లుతూంది అన్నమాచార్యుల భక్తికి తీసిపోనిరీతిలో రామదాసుభక్తి ఆర్తితోగూడి నవవిధ భక్తులు విదితమవుతాయి. అన్నమాచార్యులతో సరిపోల్చదగ్గ కీర్తన

"కంటి మా రాములను కనుగొంటి నేను ||కంటి||

కంటినేడు భక్తి గుణముల బ్రోచు మా
యింటి వేలుపు భద్రగిరి నున్న వాని ||కంటి||

చెలువొప్పుచున్నట్టి సీతాసమేతుడై
కొలువు తీరిన మా కోదండరాముని ||కంటి||

తరణికులతిలకుని ఘననీలగాత్రుని
కరుణారసము కురియు కందోయి గలవాని ||కంటి||

హారమణి ముత్యాల సరములు మెరయగా
మురిపెంపు చిరునవ్వు మోము గలిగినవాని ||కంటి||

ఘల్లుఘల్లుమను పైడిగజ్జెలందెలు మ్రోయగ
భక్త రక్షక పాదతలము గలిగినవాని ||కంటి||

కరకు బంగరు చేల కాంతి జగములు గప్ప
శరచాపములు కేలధరియించు స్వామిని ॥కంటి॥

ధరణిపై శ్రీరామదాసునేలెడు వాని
పరమ పురుషుండైన భద్రగిరి స్వామిని ॥కంటి॥"

(భ. రా. కీ 15)

అన్నమాచార్యుని సంకీర్తన

"ఇప్పుడిటు కలగంటి నెల్లలోకములకు
నప్పడగు తిరువేంకటాద్రీశు గంటి ॥పల్లవి॥

అతిశయంబైన శేషాద్రి శిఖరము గంటి
ప్రతిలేని గోపుర ప్రభలు గంటి
శతకోటి సూర్యతేజములు వెలుగగ గంటి
చతురాస్యు బొడగంటి చయ్యన మేలుకంటి ॥ఇప్పు॥

కనకరత్న కవాటకాంతు లిరుగడ గంటి
ఘనమైన దీప సంఘములు గంటి
అనుపమ మణిమయమగు కిరీటముగంటి
కనకాంబరము గంటి గక్కన మేలు కంటి ॥ఇప్పు॥

అరుదైన శంఖచక్రాదు లిరుగడ గంటి
సరిలేని అభయహస్తము గంటిని
తిరువేంకటాచలాధిపుని జూడగగంటి
హరిగంటిగురుగంటి నంతట మేలుకంటి ॥ఇప్పు॥"

(అ సం 1-38)

ఇలాగా అన్నమాచార్యులు కలలో శ్రీ వేంకటేశ్వరునిగాంచి రచించిన పదమది. రామదాసు స్వప్నంగా భద్రాద్రిరాముని చూచి పాడుకొన్న కీర్తన అది ఇంతేతేడా కానీ ఇద్దరు తమతమ దైవతా స్వరూప నిరూపణంలో అత్యంతాత్మ సంతృప్తిని అభివ్యక్తీకరించారు

కాగా ఇందాకే తెలిపినట్లు రామదాసు, భక్తి తత్పరతా నివేదనంలో అన్నమాచార్యులకు తీసిపోనివాడు. పైగా అన్నమాచార్యునికి కలగని ఆపద రామదాసుకు

సంభవించడంతో ఆర్తి, మొర, ఆవేదన, వేడికోలు మొదలైన వాటి భావసాంద్రత భక్తిలో మిళితమై ఆయన కీర్తనల్లో ప్రస్ఫుటమవుతాయి

రామదాసు మహాభక్తాగ్రేసరుడు ఆయనకు సమస్తమూ రామమయంగానే తోస్తుంది 'అంతా రామమయం బీజగమంతా రామమయం "(భ రా కీ 101) అని కీర్తిస్తూ పైమరచిపోతాడు

రామదాసు ఒకే కీర్తనలో నవవిధ భక్తితత్వాన్ని ప్రతిపాదించడం గమనించగలం.

"రామరామ శ్రీరామ రామ
రామ యనరాదా మనసా
కామిత ఫలదుండగు శ్రీసీతా
కాంతుని గనరాదా మనసా" (భ. రా కీ 63) కీర్తనలో శ్రీరాముని హృదయ పీఠంపై అధిష్ఠింపజేసుకొని ధ్యాన ఆవాహనాదులను గావించి, అర్చించి వస్త్ర మాల్యగంధాదుల నొసగి, నృత్యగీత వాద్యాదులతో ఆనందింపజేసి ఆ దయామయుని త్రికరణ శుద్ధిగా శరణు వేడుకొంటున్నాడు రామదాసు

నవవిధ భక్తికి రామదాసు కీర్తనలు కొన్ని ఉదాహరణలు .

స్మరణం

"ఓరామ నీ నామమేమి రుచిరా
శ్రీరామ నీ నామమేమి రుచిరా" (భ రా కీ 108)

కీర్తనం

"అంతా రామమయం బీజగమంతా రామయం" (భ రా కీ. 101)

వందనం

"వందనము రఘునాయకా ఆనందము శ్రీ రఘునాయకా
పొందుగ పాదారవిందమును కనుగొందునా రఘునాయకా' (భ రా. కీ 65)

పాదసేవనం

"భాషు నీదయరాదుగా పతితపావన" (భ రా కీ 69)

దాస్యం

పాపన రామనామి సుధారిస
పానము చేసేదెన్నటికో
సేవించియు శ్రీహరి పాదంబులు
చిత్తముసుంచే దెన్నటికో" (భ రా. కీ 52)

వాత్సల్యభక్తి

రామదాసు తానే యశోద అయి బాలకృష్ణుని బుజ్జగించయత్నించడంలో వాత్సల్య భక్తిపూరితమైఉంది

'బూచివాని పిలుపబోదునా ఓ గోపాలక్రిష్ణా ॥పల్లవి॥
బూచివాని పిలుపబోతే వద్దు వద్దు వద్దనేవు
ఆ చిచ్చిజోలపాడి ఆయి బూచిన నిదురబోపు ॥అ ప॥
(భ. రా. కీ 105)

అన్నమాచార్యుల కంటే రామదాసులో ఆర్తి, మొర, వేడికోలు, నిందాస్తుతి గోచరిస్తాయి

భక్తితోపాటు రామదాసులో నీతి వైరాగ్యాలు ఉన్నాయి.

నీతి

సామాన్య ప్రజలకు నీత్యుపదేశం చేయడం రామదాసులోని ఒక అత్యుత్తమ గుణం

"పరవారి నమ్మక నరులను నమ్మితే
నరజన్మ మీదేరునా ఓ మనసా ॥పల్లవి॥
చెఱకు లుండగ వెట్టి చెరకులు నమిలితె
జిహ్వకు రుచి పుట్టునా ఓ మనసా ॥అ ప॥
కాళ్లుండగ మోకాళ్ళతో నడచితె
కాశికి పోవచ్చునా ఓ మనసా
నీళ్ళుండగ నుమ్మనీళ్ళను మ్రింగితే
నిండుదాహము తీరునా ఓమనసా ॥పర॥

కొమ్మయుండగ కొయ్యబొమ్మను కలసితె
కోరిక కొనసాగునా ఓ మనసా
అమ్మ యుండగ పెద్దమ్మను యడిగితె
నర్థము చేకూరునా ఓమనసా ॥నర॥

అన్నముండగ గుల్ల సున్నము తింటె
యాకలి వెతతీరునా ఓమనసా
కన్నెలుండగ చిత్ర కన్నెల గలిసిన
కామవ్యథ తీరున ఓ మనసా ॥నర॥

క్షుద్ర బాధలచే సుంతతిండిలేక
నిద్ర కంటికి వచ్చునా ఓ మనసా
భద్రగిరీంద్రుపై భక్తిలేని పరుడు
పదమును గననేర్చునా ఓమనసా ॥నర॥

(భ రా కీ 78)

ఇట్లే అన్నమాచార్యులు తన సంకీర్తనలో నా బాపహారుల బార్చి నిందించినా, ప్రజా సముదాయానికి నీతుల్యనవేశం చేసినట్లున్న సంకీర్తన రామదాసు కీర్తనభావాన్ని గుర్తుకుతెస్తుంది

"వెట్టులాల మీకువేడుక గలితేను
అట్టువంచి ఆడుకల్లంగ రాదా ॥పల్లవి॥

పుడిచివేసిన పువ్వు ముడువ యోగ్యముగాదు
కుడిచివేసినపుల్లె కుడువగా గాదు
ఇడి నొకరుచెప్పిన బ్రతి చెప్పబోతేను
అదరి శ్రీహరికది అరుహము గాదు ॥వెట్టు॥

. . .

(అన్నమాచార్య చరిత్ర పీఠిక పు. 102-104)

వైరాగ్యం

'గోవింద సుంద మోహన దీనమందార
గరుడవాహన భవబంధహారిదుష్కర్మ
దహన భక్తవత్సల త్రిలోకపావన ॥పల్లవి॥

సతి సుతులపై ప్రేమరోసితి సం
తతము మీపై భారము వేసితి
మదిలోన మిముకనుల జూడనెంచి
మీ దయ కెపు డెదురు జూచితి ॥గోవింద॥

.. .. " (భ.రా.కీ 121)

"తరలి పోదాము వాలా దయ యుంచండి యిక" (భ.రా.కీ. 38)

ఆర్తి, ఆవేదన, మొర, వేడికోలులో శృంగారం చొప్పించాడు రామదాసు. శ్రీరాముని మొరపెట్టుకొని విసిగిపోయిన రామదాసు సీతమ్మను వేడుకొంటున్నాడు. ప్రార్థిస్తున్నాడు. శృంగార సంబంధమైన కీర్తన ఇచొక్కటే అన్నమాచార్యులు అధ్యాత్మ శృంగార కీర్తనలు రచించిన సంగతి మనకు తెలిసిందే.

"నను బ్రోవమని చెప్పవే సితమ్మ తల్లి ॥పల్లవి॥

నను బ్రోవమని చెప్పవే నారీశిరోమణి
జనకుని కూతుర జనని జానకమ్మ ॥నను॥

ప్రక్కన చేరక చెక్కిలి నొక్కుచు
చక్కగ మరుకేళి సొక్కుచుండెడి వేళ ॥నను॥

ఏకాంతరంగుడు శ్రీకాంత నినుఁ గూడి
ఏకాంతమున నేక శయ్యనున్నవేళ ॥నను॥

అద్రిజ వినుతుడు భద్ర గిరీశుడు
నిద్ర మేల్కొనువేళ నెలతరో బోధించి ॥నను॥

(భ రా.కీ. 112)

రామదాసు సంస్కృతంలోను కీర్తన రచనచేసి తన ఉభయ భాషా పాండిత్యాన్ని నిరూపించుకొన్నాడు అన్నమాచార్యులు పంద దాకా సంస్కృత సంకీర్తనలు రచించిన విషయం విదితమే.

రామదాసు కీర్తనలకు అన్నమాచార్యుల సంకీర్తనలకున్నంత సాహిత్య గౌరవంగాని, త్యాగరాజు కృతుల కున్నంత సంగీత ప్రతిపత్తిగాని లేకపోవచ్చు గాక సామాన్య ప్రజలలో, భజన కూటములలో సర్వత్రాస్మరింపబడి కీర్తించబడే కీర్తనలు రామదాసు కీర్తనలే అనే విషయం సర్వ జనైకవేద్యం రామదాసు కీర్తనల కున్న ప్రజాదరణ (Popularity) అటువంటిదని స్పష్టమవుతుంది. బాగా ప్రచారంలో ఉన్న రామదాసు కీర్తనలు కొన్ని తారకమంత్రము, ఏ తీరుగనను, తక్కువేమి మనకు, పలుకే బంగారమాయెనా, పాహి రామప్రభో, రామ జోగిమందు, ఇక్ష్వాకు కుల తిలక, పాహిరాం శ్రీరామ, ఏడనున్నాడో, అంతారామ మయం, అదిగో భద్రాద్రి, ఎన్నగాను, ఓరామ నీరామ, నను బ్రోవమని గరుడగమన, రామ చంద్రాయ - ఈ కీర్తనలన్నీ బహుళ ప్రచారం పొందిన రామదాసు, కీర్తనలు.

ఆధ్యాత్మిక, భక్తి, నీతి, వైరాగ్యాలలో అన్నమాచార్యులకు సరితూగ గల భక్తాగ్రేసరుడు, ఆర్తి, మొర మొదలైన గుణాల్లో అత్యున్నతుడు రామదాసు

6.5 సారంగపాణి :

చిత్తూరుజిల్లా కార్వేటి నగరం సంస్థానంలో ఆస్థానకవిగా ఉండేవాడు సారంగపాణి తిరుమలలో వెలసిన వేంకటేశ్వర స్వామి ఆస్థానకవిగా ఆమరణమూ ఉండేవాడు అన్నమాచార్యులు. సారంగపాణి జీవిత చరమావస్థలో పదచ్యుతుడైనట్లు తెలుస్తుంది సారంగపాణి శృంగార, దేశీయ, జాతీయ పదాలు, కీర్తనలు కార్వేటి నగరంలో వెలసిన వేణుగోపాలునిపై రెండు పందలకు పైగా రచించాడు అన్నమాచార్యులు అధ్యాత్మ శృంగార సంకీర్తనలు వేలకొలదిగా రచించిన అంశం పూర్వోక్తం అన్నమాచార్యుల సంకీర్తనల్లో శృంగారసంకీర్తనలు క్షేత్రయ్యలో, సారంగపాణిలో పదాలుగా ప్రసిద్ధమయ్యాయి. అధ్యాత్మ సంకీర్తనలే రామదాసులో, సారంగపాణిలో కీర్తనలుగా రూపుదిద్దుకొన్నాయి కాగా భాషలో, భావనలో, భక్తి, రక్తి, నీతి, వైరాగ్యాలలో అన్నమాచార్యులతో సర్వవిధాలా సరిపోయే వాగ్గేయకారుడు సారంగపాణి క్షేత్రయ్యతో పద రచనలో, భాషలోను సరిపోల్చ దగ్గవాడు సారంగపాణి సంగీతంలోనే గాక సాహిత్యంలోను తన పూర్వులను సారంగపాణి అనుసరించినట్లు తెలుస్తుంది అనుసరించినా, అను సరించకపోయినా, అన్నమాచార్యులతో సరిపోలే వాగ్గేయకారుడు సారంగపాణి.

సారంగపాణి కార్వేటి నగరం సంస్థానంలో రాజాశ్రమంలో ఉంటూనే భక్తి, నీతి, వైరాగ్యాలు, శృంగారంతో పాటు పదాలలో చెప్పుకొన్నాడు. తన పాండిత్య

ప్రకర్షను, ప్రతిభను ప్రకటించుకొన్నాడు రాజాశ్రయం పోయాక నరుల సేవను గర్వించినట్లు విదితమవుతుంది కానీ అన్నమాచార్యులు మొదటినుంచి నరుల ఆశ్రయాన్ని కోరలేదు పైగా ధిక్కరించాడు. నరుల సేవను సారంగపాణి ఈ రీతిని గర్హించాడు. కరుణతో చూడుమని భగవంతుని వేడుకొంటున్నాడు

"నరుల సేవ సేయలేనయ్య పద్మ
నాభ దండాలు పెట్టేనయ్యా
కరుణ యించుక చూడవయ్యా - యింత
కఠిన చిత్తము కారాదయ్య" (సా ప. 178)

అందుకే భక్తి ప్రధానమనీ, భక్తి లేని పూజవ్యర్థమని అనేకోపమలతో ఉదాహరించాడు సారంగపాణి .

"భక్తి లేనీ పూజలేమిటికి ప్రతి దొరకగానే
భక్తి లేని పూజలేమిటికి ॥పల్లవి॥

భక్తి లేని పూజలేమిటికి
భాషించని మగడేమిటికి ॥అ ప॥
రక్తి పాడని పదమేమిటికి
రహిని వేణుగోపాలుని పాద ॥భక్తి॥

జీతము ముట్టని కొలువేమిటికి
చిలుక లేని పంజర మేమిటికి
దాతలు దొరకని యూరేమిటికి
దైవము చేరని గుడి యేమిటికి ॥భక్తి॥ (సా.ప 180)

కనుకనే ప్రగాఢమైన, త్రికరణశుద్ధిగల హరిస్మరణమే తప్ప ఇతర దేవతా స్మరణ పనికి రాదని గట్టిగా నమ్మి పాడుకొన్నాడు సారంగపాణి

"వేణుగోపాలుని విడువము - మరి
వేరే వక్కరిపేరు నుడువము ॥పల్లవి॥

నీలుగ కాశికి నడుపము ఖలుల
విత్తము కొంగున గట్టము మా ॥అ.ప ॥" (సా ప. 158)

"కొలిచితే వేణుగోపాల దేవుని కొలువు కొలువవలెను ॥పల్లవి॥

తలచితే విష్ణు చారిత్రంబులు తలచుచుండవలెను - ఓ జనులార
॥అ ప.॥ (సా.ప. 160)

"హరి నామ స్మరణే సేయకుంటే
అవతల గతియేమి" (సా ప 168)

ఇలాగే అన్నమాచార్యులు సైతం హరినే స్మరించాలని స్పష్టం చేశాడు. ఆయన అధ్యాత్మ సంకీర్తన లన్నిటా మనం గమనించగలము

"గరిమల నెరగరుగాక మానవులు
సిరుల దియ్యని నోర జేదు మేసేదా ॥పల్లవి॥

హరి నారాయణ యనియెడి నోరను
ధర నితరుల పేష్ల దడవుబెట్టు
సరవిలో వేదములు చదివేటి నోరను
పరులమీది పదాలు పాడేదా ॥హరి॥" (అధ్యా నం 8-167)

హరినేగాదు హరి స్వరూపులైన హరిదాసులను సైతం గౌరవించాలని సారంగ

మదిలో సర ॥పల్లవి॥

లుదైన నర ॥అ ప ॥

గతాళి జేసేది
గాయ పగిది ॥హరి॥

బురదమట్టి
పురుగు చందాన ॥హరి॥

సాక్షిగ
ముంచి యెత్తినట్లు ॥హరి॥
(సా. ప. 187)

ఇలాగే అనేక రీతుల హరిదాసుల మహిమలను గూర్చి అన్నమాచార్యులు వర్ణించి తరించాడు.

"ఉమ్మడి కర్మములాల వుండ చోటు మీకు లేదు
యిమ్ముల నెందైనా పోరో యివిలేని చోటికి ॥పల్లవి॥

పెట్టినది నుదుటను పెరుమాళ్ళ లాంఛనము
దట్టమై భుజమునందు దైవ శిఖామణి ముద్ర
నెట్టన నాలుకమీద నీలవర్ణు నామమిదె
అట్టె హరిదాసుల కంటునా పాపములు ॥ఉమ్మ॥

మనసున దలచే మాధవుని పాదములు
దీనము గడుపునించేది హరిప్రసాదము
తనువుపై దులసి పద్మాల మాలికలు
చెనకి హరిదాసుల చేరునా బంధములు ॥ఉమ్మ॥

సంతతము జేసేది సదాచార్య సేవ
అంతరంగమున శరణాగతుల సంగమిదే
యింతటాను శ్రీవేంకటేశుడు మమ్మేలినాడు
అంతటా హరిదాసుల నందునా అజ్ఞానము ॥ఉమ్మ॥

(అధ్యా సం. 132)

కవితా కామనీయకంలోను ఒకరినొకరు సరిపోలు నట్లుండడం విశేషం వర్ణనలో, చమత్కార నైపుణ్యంలో, నాయికాది శృంగార వర్ణనలో సామ్యం గోచరిస్తుంది

రథోత్సవ వర్ణన మనోజ్ఞంగా ఉంది ఇద్దరిలోను. సారంగపాణి వేణుగోపాల స్వామి రథోత్సవ వర్ణనచేస్తే, అన్నమాచార్యులు శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవ వర్ణన అత్యంత మనోహరంగాచేశాడు.

"కదలివచ్చెనుజూడరే వేణు
గోపాలుడు కనులపండుగ గాను ॥పల్లవి॥

పదిలుడై గరుడునిపై నెక్కి భక్తుల
ముదమంద జేయుమ ఇదిగో రాజమార్గమున ॥అ.ప॥

సురలు నుతింపగ వేదము లవనీసురులు పఠింపగను
ధరణీశు లతి భక్తితను సేవింపగాను
సరసీజాక్షులు నాట్యసరణి నభినయింపగాను ॥కద॥

పగలు పత్తులు వెలుగగా ఛత్ర చామరలు
బాణ విద్యలు మెరయగా
మృగమద తిలకము మోము కళలూరగ
వగగా కీర్తన భాగవతులు పాడుచురాగా ॥కద॥

భేరిదుందుభులు మ్రోయ వంది మాగధులు
చేరి హెచ్చరిక సేయా
వారణ హయములు వరుస గుంపులై డాయ
మీరి సంతోషమున మింట చందురుడుగాయ ॥కద॥"

(సా ప. 170)

అన్నమాచార్యులు సైతం అతిమనోహరంగా వర్ణించాడు

"దిక్కులెల్లా సాధించి దేవదుందుభులుమ్రోయ
నెక్కడ చూచిన దానె యేగీ సేవించ రో ॥పల్లవి॥

అదివో శ్రీహరితేరు అదె గరుడధ్వజము
కదలేటి ఘన తురంగములవిగో
పొదలు బూదండలవే పూచి వాగే ఘంటలవే
ఎదుట దిరువీధుల నేగీ సేవించరో ॥దిక్కు॥

వారే అచ్చరలేములు వారే మునులు బుషులు
వారక కొలిచే దేవతలు వారే
వీరే యనంత గరుడ విష్వక్సేనాదులు
యీ రీతి బ్రహ్మపాన నేగీ సేవించరో ॥దిక్కు॥

వీడె శ్రీవేంకటేశుడు వీడలమేల్మంగపతి
వీడె శంఖచక్రాదుల వెలసినాడు
వోడిమి వరములిచ్చి బొసగ దాసులకెల్లా
యేడేడు దప్పకుండాను యేగి సేవించరో ॥దిక్కు॥
(అధ్యా సం 9-212)

"దేవ దుందుభులతోడ దివ్యులతోడ
యీవేళ శ్రీహరితేరు యేగి వీధులను" (అధ్యా. సం 9.221)

సారంగపాణి కార్వేటి నగరంలో తాను స్వయంగా పాల్గొని వేణుగోపాల స్వామి తేరులాగిన రీతిని అభివర్ణించాడు అలాగే అన్నమాచార్యులు శ్రీ వేంకటేశ్వరుని రథోత్సవాన్ని వర్ణించాడు మొదటిది లౌకికంగాఉంది రెండోది అలౌకికంగా ఉంది ఇక్కడ దేవతలే రథోత్సవంలో పాల్గొన్నట్లు రచించాడు అన్నమాచార్యులు సారంగపాణి ప్రజలలో ఒకడై రచించాడు

ఈ వాగ్గేయకారుల్లో పాండిత్య ప్రకర్షతోపాటు ప్రతిభానంపద సమున్నతంగా ఉందని స్పష్టమవుతుంది కవితా కామనీయకం మనోజ్ఞమై సహృదయ హృదయైక వేద్యమై ఉంటుంది చమత్కారయుత పదరచన లిద్దరిలోను చూడగలము

సారంగపాణి పదాలను చమత్కార పూర్వకంగా రచించిన తీరు గమనిస్తాము

"ఏమిటికే నీ పేరేమని యడిగితివి ॥పల్లవి॥
కోమలి ననువేణుగోపాలుడని తెలిసి ॥అ ప॥

పడతీ నీమోము ముద్దిడు కొన్నప్పటినుంచి
పద్మాక్షుడని నను బలుకుదురే
జడియక నీచుకిల్ జడ యల్లినదే మొదలు
తొడరి శేషశయను డనుచు బిలుతురే ॥ఏమిటి॥

అలివేణి నీమోవి యానిననెపమున
తలకొని మధుసూదను డందురె
బలిమి నీ గుబ్బలుబట్టి జూమటజేసి
తనియబోడి మందరధరుడని తలతురే ॥ఏమిటి॥

మరుకేళి నినుగూడి మరిగినదే గురిజేసి
మదన జనకుడని ప్రేమను గొలుతురే
పరిమళవతి నీమై పసుపు దుప్పటైనది
అరసి పీతాంబరధరు డనుకొందురే ॥ఏమిటి॥

(సా వ. 9)

ఇదేరీతిలో శృంగార వర్ణనతో సార్థక పదప్రయోగంతో అన్నమాచార్యులు చమత్కారంగా ధ్వని పూర్ణంగా పదరచనచేసి ప్రతిభను ప్రకటించుకొన్నాడు.

"నిన్ను గూడిన విభుని నిలువెల్ల నొంపాయ
నిన్నియును నొనగూడె నింత లోపలనె ॥పల్లవి॥

నొలపు నీ కడగంటి చూపు హృదయము గాడి
లలినితడు శ్రీ వత్స లాంఛనుండాయ
వెలది నిను బెడబాసి విరహంపు మెయిగాక
వలన నీతడు నీల వర్ణుడైనాడు ॥నిన్ను॥

అదన నీచనుగుబ్బలను చక్రములచేత
బదిల పరపుచు చక్రపాణియైనాడు
సుదతి నీ దేహమున నొబగు కుంకుమ పూత
లెదిగి పీతాంబరం బీతనికి నాయ ॥నిన్ను॥

ఆలింగ నాపేక్ష ననయంబు నినుగూడ
లోలుడటు గాన నాలుగు చేతులాయ
శ్రీ లలితమూర్తి యగు శ్రీవేంకటేశ్వరుడు
పాలించె నిను నీకు బరితోషమాయ ॥నిన్ను॥

(శృ సం. 12-376)

శృంగారం వివిధ రీతుల వర్ణితం కావడం ఇద్దరు వాగ్గేయాకారుల్లోను చూడ గలము. స్వీయ, సామాన్య నాయికా శృంగార వర్ణన అన్నమాచార్యుల సంకీర్తనల్లో అత్యధికం, అత్యున్నతం. సారంగపాణి, స్వీయ, పరకీయ, సామాన్యా నాయికల శృంగారాన్ని అభివర్ణించాడు తన పదాల్లో.

నాయిక నాయకునితోడి తెమ్మని చెలి సుద్బోధించడం ఇద్దరు వాగ్గేయకారులు చక్కగా వర్ణించారు సారంగపాణి పదం

"రమ్మనే సామిని రమ్మనే ॥పల్లవి॥

కొమ్మ నీవే నా మనవి గై
కొమ్మని వేణు గోపాలుని ॥అ ప॥

మచ్చు మీదనే యుండగ మచ్చిమీద జల్లినవాని ॥రమ్మ॥
ఇందుకాక కోర్కెపించె యిందుకా కసరిం దీ వేళ ,,
అలసీమాటితో రేయెల్ల అలసి మాటాడకున్నాడు ,,
కూడిన సామిని నీతో కూడిన నాపై దయయుంచి ॥రమ్మ॥
(సా. ప. 23)

శబ్దాలంకార సహితంగా పదరచన చేయడం సారంగపాణి భాషాభిజ్ఞతకు నిదర్శనం.

ఇలాగే అన్నమాచార్యుల పదరచనా ప్రతిభా పాండిత్యాలలో శృంగార నాయికా వర్ణన మత్యంత మనోహారం.

"రమ్మనవే వాని రమ్మనవే యీ
తమ్మి కనుగొనల తళుకుల వాని ॥పల్లవి॥

మెలుపున నేను మేడమీద యీ
చిలుక చేరుకొని పిలువగను
అలపున వీధి దాసరుగుచును తను
బిలిచితి నంటా బలికిన వాని ॥రమ్మ॥

కేరడమైన కిన్నెరలో యీ
నారణి మిట్టుచు నలుగడను
చేరువల తా పెలగుచును యిటు
పేరుకొనుచు నను బిలిచిన వాని ॥రమ్మ॥

పరవశమై నే బాసుపున యీ
గిరికుచముల నొడ్డ గిలగాను
తిరువేంకట ఘనగిరిపతి ననుచు యీ
సిరులుగ ననునిటు చెనకిన వాని ॥రమ్మ॥ (శృం సం. 12-283)

అన్నమాచార్యుల లాగానే సారంగపాణి జానపద బాణీలేగాదు. జాన పద రీతిలో జాతీయ, దేశీయ పదాలను రచించాడు ఎచ్చరిక, లాలి, మంగళం వీరిద్దరిలోను సమంగా ఉన్నాయి పైపెచ్చు ఇవి అన్నమాచార్యుల పదాలకు సమీ పంగా ఉండడం గమనించ దగ్గ అంశం సారంగపాణి హెచ్చరికె పదం

"హెచ్చరికె పరాకిందిరా రమణా ।పల్లవి॥
హెచ్చరికె జతనంపు హేమాబ్జచరణా
పచ్చ విల్తుని గన్న భవపాశ హరణా ॥అ ప॥ (సా ప 197)

అన్నమాచార్యుల్లో మనోజ్ఞంగా ఈ ఎచ్చరిక పదం ఉంది

"శరణు శరణు సురేంద్ర సన్నుత శరణు శ్రీసతి వల్లభా
శరణు రాక్షస గర్వ సంహార శరణు వేంకటనాయకా ॥పల్లవి॥
(శృం సం. 12-17)

ఇద్దరు వాగ్గేయకారులు పరమాత్ముని లాలించారు సారంగపాణి లాలిపదం

"లాలెనుచు వూచేరు లలన లింపునను
శ్రీల చెన్నలరు సుయ్యాల పాన్పునను
గోల రుక్మిణీదేవి కోరి పెంపునను
బాళితో వచ్చె నీపై తలంపు ననూ ॥లాలీ॥ (సా ప 199)

శ్రీకృష్ణలీలా విశేషాలను వర్ణిస్తూ లాలి పాడాడు సారంగపాణి.

ఇలాగే తెలుగు వారందరికీ లాలి పాటనందించిన మహనీయుడు అన్నమా చార్యులు.

"లాలనుచు నూచేరు లలన లిరుగడల
బాల గండవర గోపాల నిను జాల ॥పల్లవి॥
(అన్నమాచార్య చరిత్ర - పీఠిక - పు. 63, 64).

మంగళం సైతం ఇద్దరు వాగ్గేయకారుల్లో చక్కగా రచితమై ఉండడం చూడ గలము. సారంగపాణి మంగళం సముచితంగా సాగింది.

"జయ మంగళము నిత్య శుభమంగళం ॥పల్లవి॥

ఇందిరా రమణునకు నిభరాజ వరదునకు
మందరోద్ధారునకు మాధవునకూ
నందనందనుడైన నవనీత చోరునకు
కందర్ప శతకోటి సుందరునకూ ॥జయ॥" (సా.ప. 200)

ఇలాంటివి మంగళహారతులు అన్నమాచార్యుల సంకీర్తనల్లో అనేకం. ఒక్క-చక్కటి ఉదాహరణ

"మరల మరలి జయమంగళము
సొరిది నిచ్చలును శుభ మంగళము ॥పల్లవి॥

కమలారమణికి గమలాక్షునకు
మమతల జయ జయ మంగళము
అమర జననికిని అమర వంద్యునకు
సుముహూర్తముతో శుభమంగళము ॥మర॥"
(అధ్యా సం 1-448)

ఇలా మనోజ్ఞంగా మంగళం రచితమై తరువాతి పదకవులకు మార్గదర్శక మైంది.

ఇలాగా పదకవుల పదాల్లో జానపద రీతులుండడమేకాదు. జానపదులభాషలోనే ఈ పదరచన సాగింది దీనికి మూలకర్త అన్నమాచార్యులే సారంగపాణి పదాల్లోని భాష సహజమూ, సామాన్యమూను. నిత్యం ప్రజల్లో వాడుకలో ఉన్నభాష అంతే గాదు చిత్తూరు జిల్లా మాండలికాన్ని ప్రయోగించాడు అతి సామాన్య ప్రజలు వాడే భాషనే యథాతథంగా ప్రయోగించాడు. ప్రత్యేకంగా సారంగపాణి ఈ సామాన్య ప్రజల వాడుకలకోసం దేశీయ, జాతీయ పదాలు రచించాడు. ఒకతె మగొక్కతెను నిందిస్తున్న సారంగపాణి దేశీయ పదం ,

'నీ వన్నేమి చిమిడిం దిపుడు
కోపగించేవు ఓసి ॥పల్లవి॥

పాపాత్మురాలా వేణు
గోపాలుడు నమ్మించినందుకు ॥అ ప॥

కోళ్ళు గుడిశంతా బోయి చుట్టు
కొల్లారింప్లాయ సులక
శాళ్ళు నల్లుల కుక్కి పదవి
కీళ్ళు మంచమాయె ॥నీ ప॥

తుందుగుడ్డ కట్టే మొద్దుకు
కంచె పీరాయె పురిటి
కుండలు తిరిపెమెత్తే లొత్తుకు
వెండి పాత్రలాయె ॥నీప॥

. .." (సా.ప. 93)

ఇలాగే మరో జాతీయపదం మృచ్ఛకటికంలో శకారుని అప్రస్తుత ప్రసంగాన్ని తలపించే పదం సారంగపాణి ఎంతగానో సామన్యుల నుడికారంతో రచించాడు

"అగ్గి తిరుణాలంట అడ్డాని కతలంట
అవురా యెంత సోద్దెమే
వారతకత బారా యెన్నెన్నింతలే ॥పల్లవి॥

సుగ్గీజయము దీని సుట్టు బలాదూరు
అగ్గరోరపు ఆయోధ్యార్పెడిగే నీ సాచ్చిగ ॥అ ప॥

యిగనేసు పయినెక్కి యీ దీననూరొచ్చి
బిగుపెగ్గె లెన్నెన్నో బలికి దుశ్శాసుని
మొగము చూడగానె మొర్చనాయాలస్టె
గుగురుగుగురనకుండ గుడ్డెల్లగక్కెనె ॥అగ్గి॥
(సా.ప. 153)

ఈ పదకర్తలందరికీ మూల పురుషుడు అన్నమాచార్యులు అతని పదాల్లో నానారీతులున్నాయి జానపదుల వాడుక భాష నత్యంతమనోహరంగా తన పదాల్లో వాడుకొన్నాడు శ్రీ కృష్ణలీలల వర్ణన అతి సామాన్యమైన వాడుక భాషలో చేయబడింది

"సిన్నవాడవని నమ్మ సెల్లదు నిన్ను
సిన్నైన యాటదెల్ల సిక్కుసీరై పోయను ॥పల్లవి॥

అపుర బాలకినునదాయడ సీపు సంటి పాలు
నవులింటా నెత్తురెల్ల నప్పరించగా
కపకప నవ్వినవ్వి కన్నులు దేలగిలగ
నవరన్ని(ని)యాటదెల్ల నప్పుసారై పోయెను ॥సిన్న॥
(శృ సం 12-15)

ఇలాంటిదే మరొక్కటి :

"నల్లుసూపుల నలమారి యిక
సెల్లదో నన్ను సెనకడుగా ॥పల్లవి॥

నంకు నక్రముల నక్క నయ్యేకు దన
వుంకువవో నావొళ్ళెల్లా
నంకనున్న తన నదురాలి మొరగైన
సింకసూపు నాపై సిమ్మడుగా ॥నల్లు॥"
(శృం సం 12-370)

ఇలాగా ఎన్నైనైనా ఉదాహరించ వీలవుతుంది. వాగ్గేయకారులందరు జానపదులకు దగ్గరగా ఉండేభాషనే ప్రయోగించారు

వాగ్గేయకారుల రచనల్లో భక్తితోపాటు నీతి వైరాగ్యాలు ఉంటాయి. అన్నమాచార్యులు సారంగపాణి రచనల్లోని భక్తి నిత఼పూర్వమే చవిమాశాము. నీతి వైరాగ్యాలను గూడ ఇక్కడ తడవడం అవసరం

భక్తి ప్రధానంగాని పైపై ఆడంబరులు పనికిరావని ఖండించాడు,

సారంగపాణి

"భక్తిలేని వ్రతము లెన్ని జేసిన ఫలములేదు సుమ్మీవి ॥పల్లవి॥

రక్తులమని వేసాలు ధరించక రహిని వేణుగోపాలునిపాద ॥అ.ప॥

జడలు వెనక జీరాడిననేమి
జాహ్నవి లోపల మునిగిననేమి
కడుపుగట్టిన టియించిననేమి
కాళ్ళ పాదుకలు మెట్టిననేమి ॥భక్తి॥

కావివస్త్రములు గట్టిననేమి
కండ్లు మూసుకొని గొణిగిననేమి
లావుగ తిరుమణి మెత్తిననేమి
లక్షతులసి నర్చించిననేమి ॥భక్తి॥

మేనినిండ భస్మమలదిన నేమి
యొడల రుద్రాక్షలు పూనిననేమి
నానా భూముల తిరిగిననేమి
నదులు నిధులు గనుగొంటేనేమి ॥భక్తి॥
(సా. ప 184)

ఇలాగే ఇంకా "చన్నీళ్ళలో మునుగుటకంటే, మిగుల జన్మములు సలుపుట కంటే, వేదశాస్త్రములు చదువుట కంటే, తీర్థయాత్రలు పోవుటకంటే, తాపసియై గుహలు చేరుటకంటే" అన్నిటికీ సులభమార్గం హరినామ స్మరణమేనని (సా.ప.183) గట్టిగానొక్కి చెప్పాడు సారంగపాణి సూటిగా నీతిని ప్రబోధించాడు

"పగవానింట కుడువగరాదు
బలవంతుల కెదమియ్యగరాదు
మగువల యాలోచన వినరాదు
మానఘనుల పోనాడగరాదు
అప్పులు మెండుగ సేయగరాదు
అవల పండ్లగిలించగరాదు" (సా. ప. 181)

ఇంతకుముందే అన్నమాచార్యుల నీతి ప్రబోధాన్ని గూర్చి సవిస్తరంగా వివరించడం జరిగింది సారంగపాణికేగాక ఈ వాగ్గేయకారులందరికీ అన్నమాచార్యులు అన్ని విధాలా మార్గదర్శకుడనడంలో తప్పులేదు

"ఎంత చదివిననేమి వినినతన
చింతయేల మాను సిరులేల కలుగు ॥పల్లవి॥

ఇతర దూషణములు ఎడసినగాక
అతికాముకుడుగాని యిప్పుడుగాక
మతిచంచల గొంతమానినగాక
గతియేల కలుగు దుర్గతులేలమాను ॥ఎంత॥"
(అధ్యా సం 1-62)

"ఎక్కువ కులజుడైన హీనకులజుడైన
నిక్క మెరిగిన మహానిత్యుడే ఘనుడు" (అధ్యా సం 1-318)

ఇలాంటివెన్నో చెప్పాడు అన్నమాచార్యులు

ఈ వాగ్గేయకారు లిద్దరూ వైరాగ్య స్వరూపనిరూపణమెంతో చక్కగా చేశారు తమ పదాల్లో

సారంగపాణి దేహాన్ని అద్దె కొంపవంటి దంటాడు.

"అద్దెకొంప వంటిది యీదేహ
మనిత్యమే మనసా ॥పల్లవి॥

మిద్దెమీది పరుగులు రెణ్ణాళ్ళు సు
మీ వేణుగోపాలుని సాక్షిగ ॥అ ప॥

బందెగొడ్ల వంటిది సంసారము
భ్రమయకే మనసా
ఎవరున్న నదమంత్రమె జీవుని
కెవరు వేరు మనసా ముమ్మాటికి ॥అద్దె॥

పుష్పు పంటిది యౌవనమినగా
పొంగికే మనసా
నవ్వుగారు సిరులు మెరుపు పంటివి
నమ్మకే మనసా మున్మాటికి ॥అద్దె॥

పతితపావనుని పదపంకజములు
పట్టవే మనసా
మదిని వేణుగోపాలుని మంత్రము
మరువకే మనసా మున్మాటికి ॥అద్దె॥

(సా ఎ. 190)

ఇలాగే మానస సంబోధనతో అన్నమాచార్యులు వైరాగ్యాన్ని ప్రకటించాడు

"పారకుమీ వో మనసా పంతము విడువకుమీ వో మనసా
పారిన నీవేబడగమ్మెదవు చేరుపనాడే చెప్పనె మనసా ॥పల్లవి॥

. . .. .

కంతు వారకము వయసు బాయములు కాపటిరుండలు వోమనసా
. .. " (అధ్యా సం 188)

ఇలాంటివెన్నైనా ఉదాహరించవచ్చు

సారంగపాణి

"పాపాత్ముని ధర్మాధికారిగా
బంపేవొక రోత ॥పల్లవి॥

కోపము జేసే నరనాథు కొలువు
గొలిచే దొక రోతా - ఛీఛీ ॥అ ప॥"

(సా ప. 174)

అన్నమాచార్యులు

"ఏటికి నెవ్వరిపొందు యిస్సిరో ఛఛ
నాటకములాల నే నమ్మితిగా మిమ్మును ॥పల్లవి॥ (అధ్యా సం 195)

ఇలాగా అన్నమాచార్యులను సారంగపాణి భక్తిలో నీతిలో, వైరాగ్యంలో, శృంగారంలో, కవితా మాధుర్య ప్రకటనలో చక్కగా అనుసరించినట్లు విదితమవుతుంది తనకంటే ముందే ప్రసిద్ధిపొంది ప్రచారంలో ఉన్న అన్నమాచార్యుల సంకీర్తనలను సారంగపాణి విని ఉంటాడు వినివిని తన మనసుకెక్కించుకొని ఉంటాడు. అదే ఇది అనడంకంటే అలా రచించాడనడమే సముచితం తద్వారా సారంగపాణి ప్రతిభా పాండిత్యాలు సైతం సువిదితమవుతాయి

6 6 మునిపల్లె సుబ్రహ్మణ్యకవి

అధ్యాత్మరామాయణ కీర్తనలను రచించిన వాగ్గేయకారుడు మునిపల్లెసుబ్రహ్మణ్య కవి. ఈయన కొన్ని శృంగారపదాలు సైతం రచించినట్లు తెలుస్తోంది పైగా ఈ పదాలు క్షేత్రయ్య పదరచనకు సన్నిహితంగా ఉన్నట్లు శ్రీరజనిగారి పక్కన అయినా క్షేత్రయ్య తరువాత వెలసిన వాగ్గేయకారు డీ సుబ్రహ్మణ్యకవి అన్నమాచార్యుడు ఆధ్యాత్మ శృంగార సంకీర్తనన్ని రచించి పదకవితా పితామహుడనీ, సంకీర్తనాచార్యుడనీ పేరుగాంచాడు శ్రీ వేంకటేశ్వరునిపై వేలలో పదాలు రచించి తరించాడు పురాణకథలనేకం వస్తువుగా స్వీకరించి సంకీర్తనలు రచించాడు. సుబ్రహ్మణ్యకవి కేవలం అధ్యాత్మరామాయణాన్ని గ్రహించి 104 కీర్తనలుగా తీర్చి దిద్దాడు శ్రీవేంకటేశ్వరుని ఆశ్రయించినవాడు అన్నమాచార్యులుకాగా, సుబ్రహ్మణ్యకవి శివస్తుతిలో, శివుడు పార్వతికి రామకథను చెప్పినట్లు కీర్తనరచనచేసిన అద్వైతి అన్నమాచార్యులు శ్రీవైష్ణవ మతావలంబి ద్రావిడవేదాన్ని తనపదాల ద్వారా అందించినవాడు అన్నమాచార్యులు. వేదాంతసారాన్ని అధ్యాత్మకీర్తనలద్వారా అందించినవాడు సుబ్రహ్మణ్యకవి భక్తి వైరాగ్య వేదాంత వివరణ ఈ కీర్తనల్లో విదితమవుతుంది రామాయణాన్ని 104 కీర్తనల్లో గానంచేసి 58 రాగాలు ప్రయోగించిన వాగ్గేయకారుడీకవి సుబ్రహ్మణ్యకవిలో సంగీత సాహిత్యాలకు సమాన స్థానముంది. అలాగే సంకీర్తన విధానానికి అన్నమాచార్యులు ఆచార్యులు కీర్తన విధానానికి సుబ్రహ్మణ్యకవి ఆద్యుడనవచ్చు అందుకే వీరిద్దరిని పోల్చే అవకాశం కలిగింది

భక్తి సంకీర్తన భక్తి అన్నమాచార్యులదైతే కీర్తన భక్తి సుబ్రహ్మణ్య కవిది అనేక సంకీర్తనకర్త అన్నమాచార్యులు 104 అధ్యాత్మరామాయణ కీర్తనకర్త

సుబ్రహ్మణ్యకవి భక్తి రీతులన్నీ అన్నమయ్యలో ఉన్నాయి ఆధ్యాత్మరామాయణ కీర్తనల్లోను ఈభక్తి సమస్తమూ విదితమవుతుంది భక్తి ప్రధానంగాని, ఇతరమైనవి గావనీ నవవిధ భక్తులను శ్రీరాముడు శబరికి వినిపించడం గమనించవచ్చు

"కుల నామాశ్రమాదులు హేతువులుగా వ
లల ననుదెల్పియగ భక్తి యొకటివినా యజనదానతపోమంత్ర
ములు భక్తిహీనములైనవి ఫలములుగనుక చెలిపెద భక్తిమార్గము
సులభమగు నపవర్గము తొలుత సత్సంగతి యీ
వల మత్కథాలాపగుణరతు లెను ॥హిత॥

నను గొనియాడుటయు ఘనగురుసేవ య
మనియమాదులను ననుధ్యానించుట
ననుభవింపు వారలను గని సంభావించుట సంలభ్యాలముల
నను రా గని శమదమముల నెనయుట విమలచిత్తముల
నను వివరించుటయు నివి నవవిధభక్తులని తిరుగా హరిబలికె" (అరణ్య-11)

ముక్తికోసం భక్తి అవసరమనీ, శ్రీరాముడే పరమాత్ముడనీ, ఆతని తెలుసుకొమ్మని హనుమంతుడు రావణునికి హితోపదేశం చేస్తాడు

'దశముఖ సావధానమతిపై యొకటివినరా ముక్తి
పెనరప్పు హరిభక్తిగనరా దాన నిశితజ్ఞానముగల్గి మనరా జ్ఞానా
భ్యసనమునను సోహమనరా దాన నసమానభావము చేకొనరా యోరీ
దశరథాత్మజుడు ప్రకృతికంటెను పరుడు వినరుపమాడు విష్ణుడు
శ్రీదేవి - వసుధాపుత్రి . "

(సుందర - 8)

సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మరామాయణ కీర్తనల్లో శృంగారానికి మిక్కిలి తక్కువస్థానముంది అయినా ఆయన కీర్తనలకు కూర్చిన పల్లవులను గమనిస్తే శృంగార రసాత్మకరచనలు చేయ సమర్థుడని, ఆయన పదాలను బట్టి గూడ ఈ విషయం స్పష్టమేనని మనకు తెలుస్తుంది సుబ్రహ్మణ్యకవి తొమ్మిది పదాలు ప్రకటింపబడ్డాయి వేంకటేంద్రునిపై రచితమైన ముఖారిరాగంలోని శృంగార పదం

"మనసువచ్చితే రమ్మనవే దామరల కుమార వేంకటేంద్రుని ॥పల్లవి॥

వనితరో చెలగుచు రతిరతిగతులను బహుబంధంబుల పెనగుచును నాసామిని ॥అ.ప॥

సదయుడవని మ్రొక్కి సాకెకు వానిపై పదములు వినిపింతును
మదిరాక్షి నాసామి మది, దా, నచచి, దక్కి, మనవి అంతయు తెల్పుదు
మృదుపాదములు తమకమునను వాని తొడలమీద నుంచుకొందును
కుదురుగ బాగా లొనగి అకు మడుపును నే కోరికి సగమందింతును ॥నా సామిని॥

. . . . "

సుబ్రహ్మణ్యకవి పురుష విరహ వర్ణన మనోజ్ఞంగా చేశాడు

"చెలియ యీ విరహ వగ్గలమాగె నెట్లోర్తు - చెలిని తోడితేవే ॥పల్లవి॥

చెలగి చంద్రుడు కాయగ నెలమి మరుడేయగ
చిలకలు గూయగ అళులు రొద సేయగ. . "

ఈ పదరచనకు క్షేత్రయ్య పదరచన సన్నిహితమని రజనిగారి తీర్మానమైనా, సాహిత్యపు బరువును గమనిస్తే ఇవి అన్నమాచార్యులకే దగ్గరగా ఉన్నట్లు విదితమవుతుంది.

ఆధ్యాత్మిక చింతనా పరుడైన సుబ్రహ్మణ్య కవి వాసుదేవతత్వాన్ని వివరించి (1-2), వేదాంతం (1-5)లోని జీవాత్మ పరమాత్మలను (1-5) విద్యా విద్యలను (2-4, 3-3) శరీరం, మాయ (4-4), దైవం (3-10, 6-4)మొదలైన సర్వాంశాల్ని సవివరంగా చర్చించాడు ఏదీ నిత్యంగాదని నిరూపించాడు (2-4).

"జరమునశ్వరము యీ, జగము రక్షమా నిపుణత్వమా యిది సత్యమా అసిపదభోగ ఫల మౌన్నత్యమా కలిమి పదతిచంచల సుజన స్తుత్యమా భ్రాంతి యుడుగ కుందుగ సత్కృత్యమా . . .... " (అయో-4)

వైరాగ్యం

వైరాగ్య ప్రబోధమూ ఉంది సుబ్రహ్మణ్యకవి కీర్తనల్లో.

"జల బుద్బుదముపగిది జంచలము సంసారము క్షణ భంగురము
రోగము, పంచభూతముల
వలనై పంచవింశతి తత్వాత్మకమై జడమై పొలుపొందు బట్టి
తెలియ మాయము
ఇల నెవడు దీనియందు మమత సేయు మల మూత్రాదుల గంప
రోత కొంప హంకృతి తెంప
సలుపు శేమిటికి కలుషము సుఖాదుల పొందు చేది యది దేహము
దలుగ కప్పింసుగు జీవునకు .. " (యుద్ధ-7)

అన్నమాచార్యులే యశోదగా శ్రీకృష్ణునిపై వాసితో సంకీర్తనలు రచించాడు అలాగే సుబ్రహ్మణ్యకవి సైతం బాల శ్రీరాముని కౌసల్య బుజ్జగించిన తీరు విదితమవుతుంది.

"చిన్నారి దొడ్డకో నన్ను గన్నవాడా నా పాపటి
పెన్నిధానమ రారా యోరి నా విన్ని
యన్న బూచి వచ్చేరారా పటిగెత్తవల
దన్న నాతో నలుగమేలా పాటపాడుప
నిన్ను లాలియూచేరాదా లాలబోసేసు
నున్ను చేతనంటపద్దు
వెన్న పెట్టేననుమ వాలా
మన్నించి పలుకు కౌసల్యకు మరులు రెట్టింప చేయు శ్రీ రాముని"
(బాల-10)

వర్ణనా వైదగ్ధ్యంలోను, అలంకారిక శైలీ విన్యాసంలోను అన్నమాచార్యులకు ఏ మాత్రం తీసిపోడు సుబ్రహ్మణ్య కవి కొన్ని ఉదాహరణలు

వర్ణనలు

బాల శ్రీరాముడు

"అల నల్లకలువ రేకుల ఛాయమేనితో
వెలగు వాని పసిడి చేల గట్టిన వాని
వెలయు నాల్గు భుజముల వాని కను గొ
ల్కొలల సిరుణ రేఖలు కలవాని స్వర్ణకుం

డలలసిత గండ మండలముల వాని య
స్ఖలిత రవికోటి ప్రకాశుని రత్నో
జ్జ్వల కిరీటము వాని నళినీల కుటిల కుం
తలములచే ముద్దు గులుకు చుండెడి వాని ॥శ్రీరా॥ (బాల-9)

సీతను పెళ్ళికూతురు చేసిన తీరు

"పట్టు చీరె గటిగట్టి రవికె చను
కట్టుదిట్టముగ గట్టి మృగమదము
బొట్టు నుదుట నుంచి కనుల కాటుక
బెట్టి కురులు దువ్వి,
దట్టముగ కీల్జడి పై చి మణిన్
మట్టు మీర వేడుకచే సరములు
జుట్టి సర్వ భూషణములు మేనను
దట్టముగా బూని మొక్క చెలికేల్
బట్టి జనకుని పట్టి వారికి - పట్టంపురాణి నౌదునేనని" (బాల-14)

బంగారు జింక

"పదియారు వన్నియ బంగారు వలె దనువు
పొదల మేనిపై వెండి పువ్వుల వలె చుక్కలు
గుదిగొన మణిరుచుల గొమరారు కొమ్ములు
కొదమ రత్నములనగా గొరిసెలు దనరగ
నుదుట నీలముల వలె గన్గొన యొప్ప మారీచుండు లేడియై
కదలి శేష గిరీశుడగు రాఘవుడున్న పంచవటి జేరెను" (అర-6)

ఇలాగే సందర్భోచితంగా వర్ణనలు చేసి సుబ్రహ్మణ్యకవి ప్రతిభా పాండిత్యా లను ప్రకటించుకొన్నాడు

అలంకారాలు

ఉపమ

"రావణా యిటురమ్మని హుమ్మని యావాయుజుడు పిడికిట దొడువ సోలి వ్రాలి
వావుదప్పె వాలికేల నాలపునుబాళి లేదిటో నెత్తురుల్ పదినోళ్ళ
బావి నీళ్ళెద్చు కపిలెలో యనగా వెడలె.. . " (యుద్ధ-24)

"శ్రీమీర జనకుడు శృంగారవతియై సౌదామినీలత మాడ్కి-దనరెడు
సీతా కోమలి" (దాల-16)

ఇంకా శబ్దాలంకారాలకు కొదవలేదు. పల్లవులన్నీ ప్రాసాను ప్రాణిత, యమకాములలో కూడి.న్నాయి అంత్య ప్రాసలతో కీర్తనలన్నీ నడిచాయి.

భాష

రచన మనోజ్ఞంగా ఉంటుంది భాష చక్కటి తెలుగులో సందర్భోచితంగా సమాసయుత రచనతో, కీర్తనలు రచించబడ్డాయి. కేవలం సంస్కృతం లోను కీర్తన రచన ఉంది సంస్కృతాంధ్ర భాషా పాండిత్య ప్రకర్షనిది విశరిస్తుంది.

అన్నమాచార్యులు సంకీర్తన రీతిని ప్రవేశపెట్టిన ప్రథమాంధ్ర వాగ్గేయకారుడు సుబ్రహ్మణ్య కవి ఆధ్యాత్మకంగా కీర్తన రచనచేసి, 104 కీర్తనలకు 58 రాగాలను ప్రయోగించిన ప్రముఖ వాగ్గేయకారుడు సంగీత సాహిత్య రచనల్లో తన ప్రత్యేకతను నిరూపించుకొన్న ఉత్తమ వాగ్గేయకారుడు.

6.7 త్యాగరాజు :

ఇంతవరకు అన్నమాచార్యులకు, త్యాగరాజ పూర్వులైన వాగ్గేయకారులకు గల భేద సాదృశ్యాలను సముచితంగా పోల్చిచూడడం జరిగింది ప్రముఖ వాగ్గేయకారులలో త్యాగరాజు ప్రాతస్మరణీయుడు. ఆ మహానుభావుని అన్నమాచార్యులతో సరిపోల్చి చూస్తే నాయీ పర్యాప్త పరిశీలనకు సమగ్రత సంపూర్ణతలు సిద్ధిస్తాయి. నాయీ తులనాత్మకాధ్యయన భవన నిర్మాణానికి పునాది అన్నమాచార్యులు కాగా, అత్యున్నత శిఖరమే త్యాగరాజు అత్యంత ప్రకాశమానమై ఆహ్లాదకర కాంతులను వెదజల్లుతూ దేదీప్యమానంగా వెలుగొందుతున్నాడు త్యాగయ్య. ఆ మహానీయుని స్మరణచేతనే, ఆదివ్య వాగ్గేయకారుని కృతుల మననం చేతనే మనం తరించగలమని నా భావన.

అన్నమాచార్యులు సన్యాసికాదు. పెద్ద సంసారి, అయినా గృహస్థాశ్రమాన్ని స్వీకరించినా త్రికరణ శుద్ధిగా దైవాంకితుడైన వాగ్గేయకారుడు, అధ్యాత్మ శృంగార సంకీర్తనకారుడు. త్యాగరాజు ఆముష్మికాన్నేగాని, ఐహిక సుఖాలను కోరలేదు. "నిధి చాల సుఖమో రాముని సన్నిధిసేవ సుఖమో" అని పాడి, రాముని సన్నిధినే

కాంక్షించిన మహాభక్తాగ్రేసరుడు లోకసంప్రదాయాన్ని, పెద్దలమాటను కాదనలేక కాబోలు రెండు వివాహాలు చేసుకొన్నా ఉంఛవృత్తితో నిరాడంబరంగా, నిర్లిప్తతతో జీవితం గడపిన మహాభక్తిపరాయణుడు అన్నమాచార్యుడు ఇద్దరు భార్యల ముద్దుల మొగుడు అద్దమా నరులనుగాక నారాయణుని నమ్మిన భక్తి సంపన్నులు అన్నమాచార్యుడు రాజును ధిక్కరించి, కారాగార శిక్షకు గురికాగా, త్యాగరాజు రాజసత్కారాలను తిరస్కరించి అష్టకష్టాలను కొని తెచ్చుకొన్నాడు అన్నమాచార్యుడు వేలలో అధ్యాత్మ శృంగార సంకీర్తనలు రచించగా, ఎడనెడ శృంగారం సందర్భానుసారంగా వినిపించినా భక్తి ప్రధానంగా నాదోపాసన గావించిన మహనీయుడు త్యాగరాజు పద కవితా పితామహుడనీ, సంకీర్తనాచార్యుడనీ బిరుదులు అన్నమాచార్యునికున్నాయి ఆయన సంకీర్తనలకు ఆంధ్రవేదమని ప్రసిద్ధి ఉంది త్యాగరాజు కీర్తనలకు 'త్యాగ బ్రహ్మోపనిషత్త'ని ప్రఖ్యాతి ఉంది ధాతుమాతువుల్లో అంటే సంగీత సాహిత్యాల్లో తన సంకీర్తనల్లో సాహిత్యానికి ప్రాధాన్యమిచ్చినవాడు అన్నమాచార్యుడు త్యాగరాజు ధాతుమాతువుల్లో ధాతువు అంటే సంగీత రచనకె అత్యధిక ప్రాధాన్యమిచ్చి యావద్భారతంలోనే అజరామరంగా కర్ణాటక సంగీతానికి అనన్య సామాన్యమూ, అనితర సాధ్యమూ అయిన గౌరవ ప్రాభవాలను సంపాదించి పెట్టిన మహావాగ్గేయకారుడు అన్నమాచార్యులతో ఆరంభమైన సంకీర్తన త్యాగరాజుతో కృతిగా సంపూర్ణాకృతిని సంపాదించుకొంది ఈ మహావాగ్గేయకార ద్వయం మూలాన్నే సంగీత ప్రతిపత్తి ఎనలేని గౌరవాన్ని సంపాదించుకొన్నదంటే అతిశయోక్తికాదు. అత్యుక్తి అంతకంటేకాదు. స్వభావోక్తి అనడమే సహజం !

ముక్తికి భక్తి ప్రధానమని పరిపూర్ణంగా నమ్మిన భక్తాగ్రేసరుడు త్యాగరాజు. ఎంతమంది దేవతల్ని స్మరించినా శ్రీరాముడే తన నిజమైన దేవుడు పైగా తన తండ్రి రాముడు, మాతసీత.

"ఎవరని నిర్ణయించిరిరా ని
న్నెట్లారాధించిరిరా నరవరు ॥ఎవ॥

శివుడనో మాధవుడనో కమల
భవుడనో పరబ్రహ్మమనో ॥ఎవ॥

శివమంత్రమునకు 'మా' జీవము మా
ధవ మంత్రమునకు 'రా' జీవము ఈ
వివరము తెలిసిన ఘనులకు మ్రొక్కెను
వితరణ గుణ త్యాగరాజ వినుత ని ॥స్నేహ॥ (త్యా కీ-65)

'ఇతర దైవముల వలన ఇలను సౌఖ్యమా రామ ॥ఇత॥
మత భేదము లేక సదా మదిని మరులుకొన్న తన ॥కిత॥
మనసు దెలిసి బ్రోచినను మరచనను నీవే
తనవాడన తరుణమిది త్యాగరాజ సన్నుత ॥ఇత॥ (త్యా కీ-33)

శ్రీరాముని తన నోము ఫలంగా, జీవనాధారంగా చెప్పుకోవడంలో కాదు త్యాగరాజు భక్తి పరినిష్ఠిత భావనకు నిదర్శనం. తన చూపు ప్రకాశంగా నాసికా, పరిమళంగా, జపవర్ణ రూపంగా, ప్రాణసుమంగా భావించడంలో ఇది విస్పష్టమవుతుంది

"నా జీవాధార నా నోము ఫలమా
రాజీవలోచన రాజ రాజ శిరోమణి ॥నాజీ॥
నా చూపు ప్రకాశమా నా నాసికా పరిమళమా
నాజప వర్ణ రూపమా నాదు ప్రాణా సుమమా
త్యాగరాజ నుత ॥నాజీ॥ (త్యా కీ-266)

రామభక్తియే ముఖ్యం-రామభక్తి అనే భిక్ష నిమ్మని ప్రార్థిస్తాడు త్యాగరాజు.

"భక్తి బిచ్చమీయవే - భావుకమగు సాత్విక ॥భక్తి॥
ముక్తి కఖిల శక్తికి త్రిమూర్తుల కతి మేల్మి రామ ॥భక్తి॥
ప్రాణము లేని వానికి బంగారు పాగకట్టి
అణివజ్ర భూషణ మురమందు బెట్టురీతి
జాణలకు పురాణాగమ శాస్త్రవేదజప ప్రసంగ
త్రాణగల్గి యేమి భక్త త్యాగరాజ నుత రామ ॥భక్తి॥
(త్యా కీ. - 371)

భావంలో, భక్తిలో, బహిరంతరాల అన్నమాచార్యులు శ్రీ వేంకటేశ్వరుని విశ్వసించి స్మరించినట్లు, త్యాగరాజు శ్రీరాముని స్మరించి, స్మరించి తరించాడు.

అన్నమాచార్యులు సంకీర్తన రచనలో సాహిత్యానికే ప్రాధాన్యమిచ్చినట్లు సర్వ పండిత లోకానికి తెలిసిన అంశం త్యాగరాజు నాదోపాసకుడు, నాదోపాసనతో తన్మయుడై సిద్ధి పొందిన మహనీయుడు

'నాద తను మనిశం శంకరం
నమామి మే మనసా శిరసా" (త్యా కీ - 271)

సదలోలుడై బ్రహ్మానంద మందవే మనసా ॥నాద॥
స్వామి ఫలప్రద సప్త స్వరరాగ నిచయ సహిత ॥నాద॥
హరిహరాత్మ భూ సురపతి శర జన్మ గణేశాది
వరమౌను లుపాసించరే ధర త్యాగరాజు తెలియ ॥నాద॥
(త్యా కీ. - 270)

"నీ దయచే రామ నిత్యా నందుడైతి
నాద బ్రహ్మానంద రసాకృతి గల ॥నీ ద॥ (త్యా కీ.-305)

'నాద సుధారసంబిలను నరాకృతాయె మనసా
వేద పురాణాగమ శాస్త్రాదుల కాధారమౌ ॥నాద॥ (త్యా.కీ.-272)

"నాదోపాసన చేసె శంకర నారాయణ
విధులు వెలసిరి ఓ మనసా ॥నాదో॥
వేదోద్ధరులు వేదాతీతులు
విశ్వమెల్ల నిండి యుండెడి వారలు ॥నాదో॥
మంత్రాత్ములు యంత్ర తంత్రాత్ములు మరి
మంత్రములన్నియు కిలవారలు
తంత్రీ లయ స్వరరాగ విలోలురు
త్యాగరాజ వంద్యులు స్వతంత్రులు ॥నాదో॥ (త్యా.కీ. - 274)

నవవిధ భక్తితత్వం గుర్తించి, లయబద్ధంగా భక్తి ప్రపత్తిని నిరూపించుకొన్న మహానీయుడీ భక్తుడు తదువిశంగా యదునందనుని అర్చించడం గమనించవచ్చు.

"గంధము పుయ్యరుగా పన్నీరు ॥గంధ॥
అందమైన యదునందనుపై
కుందరదన విరవొందగ పరిమళ ॥గంధ॥

తిలకము దిద్దరుగా కస్తూరి తిలకము దిద్దరుగా
కలకలమను ముఖకళ గని సొక్కుచు
బలుకుల నమృతము లొలికెడు స్వామికి ॥గంధ॥

చేలము గట్టరుగా బంగరు చేలము గట్టరుగా
మాలిమితో గోపాల బాలులతో
నాలమేపిన విశాల నయనునికి ॥గంధ॥

హారతు లెత్తరుగా ముత్యాల హారతు లెత్తరుగా
నారీమణులకు వారము యౌవన
వారిక మొసగెడు వారిజాక్షునికి ॥గంధ॥

పూజలు సేయరుగా మనసార బూజలు సేయరుగా
జాజులు మరి విరజాజులు దవనము
రాజిత త్యాగరాజ నుతునికి ॥గంధ॥" (త్యా కీ - 173)

త్యాగరాజు తన కృతులన్నిటా స్మరణం, కీర్తనం, వందనం పాదసేవనం మొదలైన నవవిధ భక్తి రీతుల్ని వెలయించి ధన్యుడయ్యాడు.

"పరిపాలయ మాం కోదండ పాణే
పావనాశ్రిత చింతామణే" (త్యా కీ - 473)

"రా రామా ఇంటిదాక రఘు
వీర సుకుమార మ్రొక్కేరా" (త్యా కీ. - 473)

"వందనము రఘునందన సేతు
బంధన భక్తచందన రామ ॥వంద॥ (త్యా కీ. - 496)

ఇంకా ద్వైతాద్వైతాలలో ఏది ముఖ్యమో గూడా ఆ భక్తుడు ఆనాడున్న వివాదాన్ని గూర్చి వివరించాడు

"ద్వైతము సుఖమా అద్వైతము సుఖమా ॥ద్వైత॥
చైతన్యమా విను సర్వసాక్షి వి
స్తారముగాను దెల్పుము నాతో ॥ద్వైత॥

గగన పవన తపన భువనాద్యవనిలో
నగధరాజ శివేంద్రాది సురలలో
భగవద్భక్తి వరాగ్రేసరులలో
బాగ రమించే త్యాగరాజార్చిత ॥ద్వైత॥ (త్యా.కీ. - 246)

ఈ సిద్ధాంతాలు వాదానికి పనికివచ్చేవే గాని సర్వప్రాణి కోటిలో సాక్షి భూత మైన చైతన్య మొక్కటే అని గమనిస్తే వాదోపవాదాల కవకాశంలేదని త్యాగరాజు నిశ్చితాభిప్రాయం

పూర్వోక్తమైనట్లు 'సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మాదు తండ్రి"(త్యా కీ. 596) అని త్రికరణ శుద్ధిగా నమ్మిన భక్తవరేణ్యుడు త్యాగరాజు. ఏవేవో కర్మాను ష్ఠానాలలో నిమగ్నులై రామభక్తిని తెలుసుకోలేకపోతున్నా రీ జనులని త్యాగరాజు వాపోతున్నాడు.

"తెలియలేరు రామభక్తి మార్గమును ॥తె॥
ఇలనంతట తిరుగుచు కలవరించేరే గాని ॥తె॥

వేగలేచి నీటమునిగి భూతి పూసి
వేళ్ళ నెంచి వెలికి శ్లాఘనీయులై
బాగ పైక మార్జనలోలులై
రే గాని త్యాగరాజ వినుత ॥తె॥ (త్యా కీ - 222)

ఈ భక్తవరాగ్రగణ్యుడు తన పూర్వుడైన రామభక్తుడు రామదాసునుగూర్చి—

"కలియుగమున వరభద్రా
చలమున నెలకొన్న రామచంద్రుని పదభ
క్తులకెల్ల వరుడ నందగి
వెలసిన శ్రీరామదాసు వినుతింతు మదిన్" (I - పు 2, 3)

ప్రహ్లాద భక్తి విజయం అని ప్రశంసించి, అంతటితో ఆగక, పురాణప్రసిద్ధ భక్తులలో శ్రీరామదాసును సైతం చేర్చి కీర్తించడం ఎంతైనా ప్రశంసించ దగ్గ అంశం అంతేగాదు ఈ భక్తునికా భక్తునిపై ఎంతగౌరవముంటే తప్ప ఇలా తనకద్యతనపూర్వుడైన రామదాస భక్తుని ఇలా కీర్తిస్తాడు?

"క్షీర సాగర శయన నన్ను చింతల బెట్టవలెనా రామ ॥క్షీర॥
వారణరాజును బ్రోవను వేగమె
వచ్చినది విన్నానురా రామ ॥క్షీర॥

నారీమణికి జీరలిచ్చినది నాడే నే విన్నానురా
ధీరుడౌ రామదాసుని బంధము దీర్చినది విన్నానురా
నీరజాక్షికై నీరధి దాటిన నీ కీర్తిని విన్నానురా
తారకనామ త్యాగరాజ నుత దయతో నేలుకోరా రామా ॥క్షీర॥"

(త్యా కీ - 629)

భద్రాచలం దర్శించి రామదాసు సర్వం భగవదర్పిత మొనర్చి కారాగారశిక్షకు గురియైన మహనీయుని సంస్మరించడం అంటటి మహాభక్తాగ్రేసరునికే తగును

అన్నమాచార్యులు శృంగారాధ్యాత్మ సంకీర్తనలు రచించి భగవత్పరక శృంగార విలాసాదులను వివిధ రీతుల వర్ణించి, వర్ణించి తరించాడు మధురభక్తి యుతంగా అపరనాయిక అయి ఎంతో మనోహరంగా ఆ విరహాత్మనిపై బాగా విరహవేదనలను అనుభవించిన మహాభక్తుడు ఇలాగే అంతగా కాకపోయినా మధురభక్తి ప్రధానంగా నౌకాచరిత్రములో గోపికా ప్రణయమభివర్ణించాడు త్యాగరాజు అక్కడక్కడ క్వచిత్తుగా ఆయన కృతులలోను ఈ విధ శృంగారం అవగత మవుతుంది.

"ఎన్నగ మనసుకురాని ఎన్నగ కాయి సొగసు
పన్నగ గనుగొనని కన్ను లేలే కన్నె మిన్నె లేలే ॥ఎన్న॥

మోహముతో నీలవారివాహకాంతిని గేరిన
శ్రీహరిని గట్టుకొనని దేహమేలే ఈ గేహమేలే ॥ఎన్న॥

సరసిజ మల్లె తులసీ విరవాజి పారిజాత
విరులచే బూజించని కరము లేలే ఈ వావురము లేలే ॥ఎన్న॥

మాలిమితో త్యాగరాజు నేలిన రామమూర్తిని
లాలించి పొగడని నాలికేలే సూత్ర మాలికేలే ॥ఎన్న॥
(I 66 త్రివేణి)

"నగుమోము గలవాని నా మనోహరుని
జగమేలు శూరుని జానకీవరుని" (II. 51 త్రివేణి)

పరమాత్మునిపై విరహంతో అతని బొందని తనువు తనువే కాదని నాయిక తన విరహ వ్యథను వివరిస్తుంది

"ఇందుకా యీ తనువును పెంచిన ॥దిందు॥

ఇందుముఖుడు రాక హృదయము పగులగ
సుందరిలో జాలి చెందనీయని యంద ॥మిందు॥

పాములకే మేను బలుగట్టిగా నుండ
నేనెూ కారణమని నెంచు మంటినే ॥నిందు॥

మనకేల నెపమని మన్నించిరో లేక
తనువు వెల్లముగాదు తాళము దైవ ॥మిందు॥

నా జయము జూచి నమ్మకె దేవుని
రానిల్లు శ్రీ త్యాగరాజ వరదుడు తా ॥నిందు॥
(అపూర్వ త్యాగరాజ కీర్తనలు - 11 పు 69)

ఇలాగా మధురభక్తి పూరిత శృంగారం త్యాగరాజులో కొద్దిగా ఉన్నట్లు స్పష్టం.

లాలదంద్రుల నుంచి తనకు సంక్రమించిన వేదాంతోపనిషత్సారమంతా త్యాగరాజులో ఫలవంతమైంది అందువల్లనే ఆయన కృతులు త్యాగబ్రహ్మోపనిషత్తుగా ప్రసిద్ధికెక్కాయి

తత్వమెరుగుట సులభంకాదని త్యాగరాజు వివరిస్తాడు

తత్త్వమెరుగ తరమా పర ॥తత్త్వ॥
తత్వమసియనే వాక్యార్థము రామనీవను పర ॥తత్త్వ॥

తామస రాజసగుణముల తన్నుకోళ్ళ బోదయా
రామ భక్తుడైన త్యాగరాజ వినుత వేదశాస్త్ర ॥తత్త్వ॥
(త్యా కీ 207)

'నిన్నాడనేల నీరజాక్ష ॥నిన్నా॥
కన్నవారిపైని కాక సేయనేల ॥నిన్నా॥

కర్మానికి తగినట్టు కార్యములునడిచేని
ధర్మానికి తగినట్టు దైవముబ్రోచేని ॥నిన్నా॥

చిత్తానికి తగినట్టు సిద్ధియుగలిగేని
విత్తానికి తగినట్టు వేడుక నడిచేని ॥నిన్నా॥

సత్యరూప నిన్ను సన్నుతిజేసి
తత్త్వము తెలిసిన త్యాగరాజునికి ॥నిన్నా॥
(త్యా కీ 287)

మానసబోధతో భక్తి నీతి ప్రబోధించేశాడు త్యాగరాజు.

"వాడేరా దైవము మనసా ॥వా॥
ఆడినమాటలు తప్పడనుమను
ఆచంద్రార్కముగ కీర్తి గలిగిన ॥వా॥" (త్యా. కీ - 508)

'శోభిల్లు సప్తస్వర సుందరుల భజింపవే మనసా" (త్యా కీ. - 567)

"స్వరరాగ సుధారసయుత భక్తి
స్వర్గాపవర్గమురా ఓ మనసా ॥స్వ॥
పరమానందమనే కమలముపై
బక భేకము చెలగేమి మనసా ॥స్వ॥ (త్యా కీ - 590)

అని తెలిపి భక్తిముఖ్యం, అది ముక్తికి సోపానమని వివరించాడు

అంతకంటే ప్రధానంగా మానసబోధతో సర్వమానవ మానసబోధచేసి నీత్యుపదేశం గావించాడు.

"చక్కని రాజమార్గములుండగ
సందులు దూరగనేలే ఓమనసా ॥చ॥

చిక్కని పాలు మీగడ యుండగ
చీయను గంగాసాగర మేలే ॥చ॥

కంటికి సుందరతరమగు రూపమే ము
క్కంటి నోట చెలగేనామమే త్యాగ రా
జింటనే బాగ నెలకొన్నాది దైవమే యిటు
వంటి శ్రీసాకేత రాముని భక్తియనే ॥చ॥ (త్యా. కీ. - 181)

'శాంతము లేక సౌఖ్యము లేదు సారసదళ నయన ॥శాం॥
దాంతునికైన వేదాంతునికైన ॥శాం॥

దారసుతులు ధనధాన్యము లుండిన
సారెకు జపతప సంపద గల్గిన ॥శాం॥

యాగాది కర్మములన్నియు జేసిన
భాగవతులనుచు బాగుగ పేరైన ॥శాం॥

ఆగమ శాస్త్రము లన్నియు జదివిన
బాగుగ సకల హృద్భావము దెలిసిన ॥శాం॥

రాజాధిరాజ శ్రీరాఘవ త్యాగ
రాజ వినుత సాధురక్షక తనకుప ॥శాం॥

(త్యా. కీ. - 537)

ఇలాగే నీతిబోధ ననన్య సామాన్యంగా చేసిన మహాత్ముడీ త్యాగరాజు. ఆనాటి సమాజంలోని కుళ్ళను సైతం దుయ్యబట్టిన మహనీయుడు. సోమయాజి కావడం విశేషమే, కాని సోమిదమ్మ మనసు పరులపై నుంచే నషుచింతగాదని నిష్కర్షగా నిర్ద్వంద్వంగా నిరూపించాడు మనోనిగ్రహం అత్యంతావశ్యక గుణం. దుర్మ దాంధుడై మునిగే పుణ్యనదులేమి చేయగలవు ?

''మనసునిల్ప శక్తిలేకపోతే
మధురఘంట విరుల పూజేమిజేయును ॥మ॥

ఘనదుర్మదుడై తామునిగితే
కావేరి మందాకిని యెటు బ్రోచును ॥మ॥

సోమిదమ్మ సొగసుగాండ్రగోరితే
సోమయాజి స్వర్గార్హుడౌనో
కామక్రోధుడు తపంబొనర్చితే
గాచి రక్షించునో త్యాగరాజనుత ॥మ॥ (త్యా కీ - 388)

కామక్రోధాది అరిషడ్వర్గాన్ని త్యజించి, సత్వగుణ సంపన్నుడై తేనే చేసే కర్మ కాండకు ఫలితం లేకపోతే చేసే పనులవల్ల ప్రయోజనం లేదని స్పష్టం చేశాడు

కలియుగంలో నరులకు భగవన్మహిమలు తెలిపినా ప్రయోజనంలేదని ఒక దృష్టాంతం చూపాడు త్యాగరాజు చెరకుల రుచి ఎద్దులకేమి తెలుస్తుందంటాడు

"కలి నరులకు మహిమలు దెలిపేమి ఫలమనలేదా ॥క॥

ఇలను వెలయు పర పృషరాజుల కటు
కులరుచి తెలియు చందముగా నీ ॥క॥

దారసుతులకై ధనములకై యూరు
పేరులకై బహుపెద్దతనముకై
సారెకు భక్తివేసము కొనువారికి
తారకనామ శ్రీ త్యాగరాజార్చిత ॥క॥ (త్యా కీ 146)

ఇందులో దొంగ సన్యాసులను గూర్చి, భక్తుల వేషంలో ధనధాన్యాలు, పేరు ప్రఖ్యాతులు, అందరిలో గౌరవాన్ని పొందాలన్న ఆకాంక్షతో చేసే పెద్దమనుషుల ఎత్తులన్నిటినీ ఖండించాడు ఇలాగా ఎన్నో విధాలుగా నీత్యుపదేశం చేశాడు

పరమాత్ముడు సర్వాంతర్యామి, సర్వజీవాత్మకుడని నిరూపించాడు త్యాగరాజు అత్యంత సులభంగా. పరతత్వ స్వరూప నిరూపణం చేశాడు.

"పరమాత్ముడు వెలిగే ముచ్చట బాగతెలుసుకోరె ॥ప॥

హరియట హరుడట సురలట నరులట
అఖిలాండ కోటులట యందరిలో ॥ప॥

గగనానిల తేజోజల భూమయమగు
మృగఖగ నగతరుకోటులలో
సగుణములలో విగుణములలో
సతతము సాధు త్యాగరాజార్చితు డిలలో ॥ప॥(త్యా కీ 329)

పరమాత్ముని సగుణ నిర్గుణత్వాన్నిగూర్చి, షణ్మతాలు, అష్టసిద్ధుల మర్మాన్ని, వగలనుగూర్చి, వినిపించే చరి(?)ంచే వారున్నారేగానీ భగవంతుని - రాముని - భజన గాన రసికులను మాత్రం చూడలేదనీ వివరించాడు త్యాగరాజు.

"నీభజనగాన రసికుల నేనెందుగానరా రామ
శ్రీధిప సరోజాసనాది శచీ మనోరమణ వంద్య ఇలలో ॥నీ॥

సగుణనిర్గుణపు నిజ దబ్బరలను
షణ్మతముల మర్మ మష్టసిద్ధుల
వగలుమూవ సంతసిల్లి గంటిని
వరానన త్యాగరాజ వినుత ॥నీ॥ (త్యా కీ. 307)

ఇంతకుమించి విషయాన్ని గూర్చి త్యాగరాజు అత్యంత మనోహరంగా ప్రబోధించాడు అతి సామాన్య జననికి నీత్యుపదేశం చేశారు. కరుణ అంటే భగవంతుని విధమే అన్నాడు

"కరుణ ఏలాగంటే నీ విధమే కల్యాణ సుందరరామ ॥క॥

పరమాత్ముడు జీవాత్ముడు యొకడై
బరగుచుండు భక్తవరాధీనుని ॥క॥

అనృతం బాడడు అల్పుల వేడడు
సునృపుల గొలువడు సూర్యుని మరవడు ॥క॥

మాంసము ముట్టడు మధువును త్రాగడు
పరహింసల సేయడు యెరుకను మరవడు ॥క॥

మూడీషణముల వాడడు జీవ
న్ముక్తుడై తిరుగు మదమును జూపడు ॥క॥

వంచన సేయడు పరులతో బొంకడు
చంచల చిత్తుడై సౌఖ్యము విడువడు ॥క॥

సాక్షియని దెలిసి యందు లక్ష్యము విడువడు కం
జాక్షుని త్యాగరాజ రక్షకుడైన వాని ॥క॥ (త్యా.కీ. 155)

ఈ సుగుణాలను సంపాదించిన మహనీయుడు-భక్తుడు అంటే జీవాత్మ పరమాత్మగా ప్రకాశిస్తాడని త్యాగరాజు సత్య నిరూపణం పూర్వోక్తమైనట్లు ఆంధ్ర

ఉపాస్య సంకీర్తనల ద్వారా అన్నమాచార్యుడందించగా, త్యాగరాజు తన కృతుల ద్వారా త్యాగ బ్రహ్మోపనిషత్తుగా నిరూపించాడు

మానస బోధలో అన్నమాచార్య త్యాగరాజులలో సామ్యం గోచరిస్తుంది

అన్నమాచార్యులు

"భావములోనా బాహ్యము నందును
గోవింద గోవింద యని కొలువరో మనసా" (అధ్యా సం. 9-272)
"మాయల బొదలగ నేటికి మనసా" (అధ్యా సం. 9-115)
"పారకుమీ వో మనసా
ఎంతము విడువకుమీ మనసా" (అధ్యా సం. 2-177)

త్యాగరాజు

"చక్కని రాజ మార్గములుండగ
సందుల దూరనేల ఓ మనసా" (త్యా కీ 235)
"మనసా ఎటు లోర్తునే నా మనవి చే కొనవే" (త్యా కీ. 385)
"మనసా శ్రీరామచంద్రుని మరవకే ఏమరకే" (త్యా.కీ 387)
"మనసు నిల్ప శక్తి లేకపోతే
మధుర ఘంట విరుల పూజేమి చేయును" (త్యా.కీ. 388)
"వినవే ఓ మనసా వివరంబుగ నేదెల్పెద
మనసెరిగి కుమార్గమున మరి పొరలుచు చెడవలదె" (త్యా.కీ. 520)

ఇలాగా ఎన్నో సామ్యాల్ని నిరూపించ వీలవుతుంది.

అన్నమాచార్యులు తన సంకీర్తన రచనలో ఒక శిల్పాన్ని సాధించాడు. అది అచ్చ తెలుగు పలుకుబడి, నుడికారంతో సాధించాడు తేటతెలుగు దనంతో సాధించాడు. కానీ త్యాగరాజు అలాంటి శిల్పరామణీయకాసక్తై తన కృతుల్లో యత్నించ లేదు. ధాతు కల్పనా దక్షుడైన ఈ మహనీయుడు తదుచితంగా తన భాషను ప్రయోగించాడు. చిక్కటి పదరచన అన్నమాచార్యులలో విస్పష్టరీతిలో ఉన్నంతగా, త్యాగరాజులో కనపడకపోవడం న్యాయమే. అయినా చక్కటికృతుల రచన గమనించగలం. త్యాగరాజు శ్రీరాముని ప్రార్థించడంలో, వేడుకోవడంలో ఆయన మోహన రూపాన్ని వర్ణించడంలో చక్కని కృతి రచనను గమనిస్తాము.

"రాకాశశివదన ఇంత పరాకా
నీకా గుణము కారా దపనీకాంతకరుణాస్వాంత ॥రా॥
నమ్మియున్న నిజదాసులకు నమ్మికల నొసగి మరతురా
తమ్మికనుల నొకపారి నను దయజూడరాదా మరియాదా ॥రా॥
పారిపారి నిన్ననుదినము కోరికోరిన వారిని యీ
దారి బ్రోచితివా మాయాధార ! రారా ఏలుకోరా ॥రా॥
నీవే తెలిసి కొందువనుచు భావించుచును నేను నీ పద
సేవ జేసితి మహానుభావ త్యాగరాజునిపై ॥రా॥ (త్యా కీ 437)

శ్రీరామచంద్రుని సురూపాన్ని, సొగసుని చూసి, చూసి తనివి చెందని త్యాగరాజు ఇలా వర్ణించాడు

"సొగసు జూడ తరమా నీ
నిగనిగమనుచు గపోల యుగముచే మెరయు మోము ॥సొ॥
అమరార్చిత పదయుగమో అభయ ప్రదకరయుగమో
కమనీయతనుపందితకామ కామరిపునుత నీ ॥సొ॥
వరబింబ సమాధరమో వకుళ సుమంబుల యురమో
కరధృత శరకోదండ మరకతాంగవరమైన ॥సొ॥
చిరునవ్వో ముంగురులో మరి కన్నుల తేటో
వర త్యాగరాజార్చిత వందనీయ ఇటువంటి ॥సొ॥ (త్యా.కీ 623)

ఇది శ్రీరామచంద్రుని వర్ణనకు చక్కటి ఉదాహరణ ఇలాగే

"నను బాలింప నడచి వచ్చితివో నా ప్రాణనాథ
వనజనయన మోమును జూచుట జీ
వనమని నెనరున మనసు మర్మము దెలిసి ॥న॥
సురపతి నీలమణినిభ తనువుతో
ఉరమున ముత్యపు సరుల చయముతో
కరమున శర కోదండ కాంతితో
ధరణి తనయతో త్యాగరాజార్చిత ॥న॥ (త్యా.కీ. 256)

వేదాన్ని సంకీర్తనల ద్వారా అన్నమాచార్యులందించగా, త్యాగరాజు తన కృతుల ద్వారా త్యాగ బ్రహ్మోపనిషత్తుగా నిరూపించాడు

మానస బోధలో అన్నమాచార్య త్యాగరాజులలో సామ్యం గోచరిస్తుంది

అన్నమాచార్యులు

"భావములోనా బాహ్యము నందును
గోవింద గోవింద యని కొలువరో మనసా" (అధ్యా సం. 9-272)
"మాయల దొదలగ నేటికి మనసా" (అధ్యా సం. 9-115)
పొరకుమీ వో మనసా
పంతము విడువకుమీ మనసా" (అధ్యా.సం 2-177)

త్యాగరాజు

"చక్కని రాజ మార్గములుండగ
సందుల దూరనేల ఓ మనసా" (త్యా కీ 235)
'మనసా ఎటు లోర్తునే నా మనవి చే కొనవే" (త్యా కీ 385)
'మనసా శ్రీరామచంద్రుని మరువకే ఏమరకే" (త్యా కీ 387)
'మనసు నిల్ప శక్తి లేకపోతే
మధుర ఘంట విరుల పూజేమి చేయును" (త్యా.కీ 388)
"వినవే ఓ మనసా వివరంబుగ నేదెల్పెద
మనసెరిగి కుమార్గమున మరి పోరలుమ చెడవలదె" (త్యా కీ. 520)

ఇలాగా ఎన్నైనా సాదృశ్యాన్ని నిరూపించ వీలవుతుంది

అన్నమాచార్యులు తన సంకీర్తన రచనలో ఒక శిల్పాన్ని సాధించాడు. అది ఆయన తెలుగు పలుకుబడి, నుడికారంతో సాధించాడు తేటతెలుగు దనంతో సాధించాడు. కానీ త్యాగరాజు అలాంటి శిల్పరామణీయకానికై తన కృతుల్లో యత్నించలేదు. ధాతు కల్పనా దక్షుడైన ఈ మహనీయుడు తదుచితంగా తన భాషను ప్రయోగించాడు చక్కటి పదరచన అన్నమాచార్యులలో విస్పష్టరీతిలో ఉన్నంతగా, త్యాగరాజులో ఉండకపోవడం న్యాయమే. అయినా చక్కటికృతుల రచన గమనించగలం త్యాగరాజు శ్రీరాముని ప్రార్థించడంలో, వేడుకోవడంలో ఆయన మోహన రూపాన్ని వర్ణించడంలో చక్కటి కృతి రచనను గమనిస్తాము .

"రాకాశశివదన ఇంత పరాకా
నీకా గుణము కారా దపనీకాంతకరుణాస్వాంత ॥రా॥
నమ్మియున్న నిజదాసులకు నమ్మికల నొసగి మరతురా
తమ్మికనుల నొకపారి నను దయజూడరాదా మరియాదా ॥రా॥
పారిపారి నిన్నునుదినము కోరికోరిన వారిని యీ
దారి బ్రోచితివా మాయాధార ! రారా ఏలుకోరా ॥రా॥
నీవే తెలిసి కొందువనుచు భావించుచును నేను నీ పద
సేవ జేసితి మహానుభావ త్యాగరాజునిపై ॥రా॥ (త్యా.కీ 437)

శ్రీరామచంద్రుని సురూపాన్ని, సొగసుని చూసి, చూసి తనవి చెందని త్యాగరాజు ఇలా వర్ణించాడు

"సొగసు జూడ తరమా నీ
నిగనిగమనుచు గపోల యుగముచే మెరయు మోము ॥సొ॥
అమరార్చిత పదయుగమో అభయ ప్రదకరయుగమో
కమనీయతనుపందితకామ కామరిపునుత నీ ॥సొ॥
వరబింబ సమాధరమో వకుళ సుమంబుల యురమో
కరధృత శరకోదండ మరకతాంగవరమైన ॥సొ॥
చిరునవ్వో ముంగురులో మరి కన్నుల తేటో
వర త్యాగరాజార్చిత వందనీయ ఇటువంటి ॥సొ॥ (త్యా.కీ 623)

ఇది శ్రీరామచంద్రుని వర్ణనకు చక్కటి ఉదాహరణ ఇలాగే

"నను బాలింప నడచి వచ్చితివో నా ప్రాణనాధ
వనజనయన మోమును జూచుట జీ
వనమని నెనరున మనసు మర్మము దెలిసి ॥న॥
సురపతి నీలమణినిభ తనువుతో
ఉరమున ముత్యపు సరుల చయముతో
కరమున శర కోదండ కాంతితో
ధరణి తనయతో త్యాగరాజార్చిత ॥న॥ (త్యా.కీ. 256)

వీటిలో చక్కటి వర్ణనతో పాటు శబ్ద భావచిత్రాలనేకం ఉన్నాయి. తరచి పరిశీలించినకొలకీ త్యాగరాజు మనసు శ్రీరాముని తనివితీరా భావించి వర్ణించి తరించింది.

అలంకారికశైలిమీద అంతగా ఆసక్తిగాని, తత్ప్రయత్నంగాని త్యాగరాజులో కనిపించదు అన్నమాచార్యుల సంకీర్తనల్లో అత్యుత్తమ కవిని దర్శించగలము త్యాగరాజులో ధాతుకల్పనా దక్షుడైన సంగీత వేత్తను చూడగలము. అయినా అక్కడక్కడా అప్రయత్నంగా శబ్దార్థాలంకారాలు త్యాగరాజు కృతులలో కనిపిస్తాయి

అన్నమాచార్యుల వేలకొలది సంకీర్తనల్లో సుమారు పందదాకా సంస్కృతంలో సంకీర్తనలున్నాయి. అలాగే చక్కటి సంస్కృత కృతులు త్యాగరాజులోను ఉన్నాయి ఈ మహావాగ్గేయకారుల ఈ సంస్కృతరచనలవల్ల వీరి సంస్కృతాంధ్రోభయ భాషా పాండిత్య ప్రకర్ష అభిగమ్యమానమవుతుంది

"రామ ఏవ దైవతం రఘు కులతిలకో మే ॥రా॥
విగత కామమోహామదో విమల హృదయ శుభఫలదో ॥రా॥"
(II - 88 త్రివేణి)

అని అంత్య ప్రాసలతో కృతి రచితమైంది తెలుగు కృతులలో లేని ఈ అంత్య ప్రాస సంస్కృత కృతిలో ఉండడం విశేషం

ఇలాగా సంస్కృత కృతుల రచనలోను త్యాగరాజు తన పాండిత్యాన్ని ప్రకటించాడు

అన్నమాచార్యుల సంకీర్తనల్లో జానపద గేయరీతులున్నట్లే త్యాగరాజు కృతులలోను ఉన్నాయి స్వామి మేలుకొలుపుతో ప్రారంభమై పవ్వళింపు సేవ వరకు ఈ రీతి కొనసాగుతుంది. త్యాగరాజు ఉత్సవసంప్రదాయ కీర్తనల్లో ఇవి విదితమవుతాయి. మచ్చుకు ఒకటి రెండు మాత్రం .

ఇతని లాలిపాట అంత్య ప్రాసలతో లలిత మనోహరంగా సాగింది

"లాలి లాలీయని యూచేరా వన
మాలి మాలిమితో జూచేరా ॥లా॥

దేవదేవయని పిలిచేరా మహాను
భావ భావముల దలచేరా ॥లా॥

రామరామ యని పలికేరా ని
ష్కామ కామరిపునుత రారా ॥లా॥

కోరికోరి నిను గొలిచేరా మాయా
దూర దారి సద్భజనేరా ॥లా॥

రాజరాజ యని పొగడేరా త్యాగ
రాజరాజ యని మ్రొక్కే రా" ॥లా॥

(త్యా కీ ఉ. సం కీ - 13)

మంగళంతో ముగించడం ముదావహ విషయం

'మా రామచంద్రునికి మంగళం ॥మా॥
ఘోరభవనీరనిధి తారకునికి మంగళం ॥మా॥

మారుని గన్న రాజకుమారునికి మంగళం
మారులేని హరికి ముమ్మారు జయమంగళం ॥మా॥

(త్యా కీ ఉ సం. కీ 28)

ఇలాగా త్యాగరాజు మహావాగ్గేయకారసత్తముడై ధాతుకల్పనాదక్షుడై అత్యంత మనోహరమైన కృతి రచనచేసి, సంగీతవేత్తలలో 'నభూతో నభవిష్యతి' అన్నట్లు నిరూపించుకొన్నాడు అన్నమాచార్యులతో కొన్ని పోలికలతో పాటు, స్వతంత్ర మైన లక్షణాలు కలిగి ఉన్నట్లు పై పరిశీలనవల్ల విదితమవుతుంది ఆయినా ఎంత చెప్పినా ఇంకా చెప్పవలసిందే ఉంటుంది అందుకు త్యాగరాజే ప్రమాణం!

"సొగసుగా మృదంగతాళము జతగూర్చి నిను
జొక్కజేయు ధీరుడెవ్వడో ॥సొ॥

నిగమశిరోర్థము గల్గిన నిజవాక్కులతో స్వరశుద్ధముతో ॥సొ॥

యతివిశ్రమ సద్భక్తి విరతి ద్రాక్షారస నవరస
యుతకృతిచే భజియించే
యుక్తి త్యాగరాజుని తరమా శ్రీరామ ॥సొ॥" (త్యా కీ - 622)

తెలుగులో వెలసిన ప్రముఖ వాగ్గేయకారుల, అన్నమాచార్యుల తులనాత్మక అధ్యయనమిది ఆయా వాగ్గేయకారుల జీవితాల్లోని అంశాలు వారి వారి రచనల్లో

ఎలా ప్రతిబింబించాయో విదితమవుతుంది ఈ తులనాత్మక అధ్యయనంవల్ల. అన్నమాచార్యులు నిష్కామకర్మతో శ్రీ వేంకటేశ్వరునికే జీవితం అంకితంచేసి దినానికి ఒక సంకీర్తనం పాడ్పున రచిస్తూ భక్తుడై, ప్రథమవాగ్గేయకారుడై, నీతి వైరాగ్య ప్రబోధకుడై, శ్రీ వైష్ణవ మతానికి పట్టుగొమ్మై ప్రకాశించిన వాగ్గేయకార ధురంధర వాగ్గేయకారునిగా మనం గుర్తించకపోయినా ప్రార్థనాపూర్వక వచన రచనా ప్రారంభకుడు శ్రీ వైష్ణవ భక్తుడు కృష్ణమాచార్యులు. అన్నమాచార్యుల తరువాత తండ్రి, తాతల మార్గములో ఆతని కుమారుడు పెద తిరుమలాచార్యుడు, మనుమడు చిన తిరుమలాచార్యుడు జీవితాలను శ్రీ వేంకటేశ్వరస్వామికే అంకితం చేసుకొన్నా పదకర్తలు క్షేత్రయ్య మువ్వగోపాలాంకితంగా శృంగార పదరచన చేసి సంగీత సాహిత్యాలకు సమాన గౌరవమిచ్చి, అభినయం జోడించిన మహా వాగ్గేయకార సత్తముడు రామదాసు భజనసంకీర్తన రీతికి తుష్టిని పుష్టిని ఇచ్చిన భక్తవాగ్గేయకారుడు. సారంగపాణి రాజాశ్రయంలో ఉన్నా భక్తి ప్రపత్తుల్ని, నీతి వైరాగ్యాలను - కొంత లౌకికమే అయినా - ప్రజలకు మరీ దగ్గరగా వెళ్ళి రచించిన వాగ్గేయకారుడు. మునిపల్లె సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మ రామాయణాన్ని కీర్తనలుగా రచించినా, వాగ్గేయకారుడుగా తన ప్రత్యేకతను నిలబెట్టుకొన్నాడు. త్యాగరాజు నాదో పాసకుడైన ధాతుకల్పనాదక్షుడు ఇతని కృతులలో సంగీతానికి ప్రాధాన్యం హెచ్చి సాహిత్యపు బరువు తగ్గింది సంగీత శాస్త్రవేత్తలు తమకు ఓపినంతగా సంగీత ప్రపంచంలో సంగతుల విషయంగా విహరించడానికి అత్యంతామూల్య సేవచేసిన మహా వాగ్గేయకార చక్రవర్తి త్యాగరాజు

వీరందరిలోను 'భక్తి, నీతి, వైరాగ్యాలు, జీవితపువిలువలు సమస్తమూ' సామాన్య జనప్రయోజనార్థమేనన్న విషయం స్పష్టమవుతుంది. వీరందరిలోను సామాన్య జనసముద్ధరణమే ధ్యేయమని తెలుస్తుంది పద్యకవులలో లేని సరళత, అందరికీ అందుబాటులో ఉండేరీతి విదితమవుతుంది పదకవుల రచనల్లో. పైపెచ్చు గేయరీతి ప్రజలందరికి సన్నిహితంగా ఉండే అవకాశం లభించింది. ఇదే మనం ప్రముఖంగా ప్రశంసించదగ్గ అంశం

7.0 భావసామ్యం :

ఒకే భాషలోని కవుల గూర్చిన తులనాత్మక అధ్యయన మొకరీతి వేర్వేరు భాషల్లో కవులను, రచనలనుగూర్చిన తులనాత్మక అధ్యయనం మరొక పద్ధతి మొదటి దానికి ఒక భాషా జ్ఞానముంటేచాలు. కానీ రెండో దానిలో వివిధ భాషలలో పరి పూర్ణ జ్ఞానముంటే మంచిదె కానీ, కనీసం ఒక భాషా వేత్తకు తదితర భాషల్లో ప్రవేశ మున్నాచాలు. ఈ తులనాత్మక అధ్యయనం సుందరతమవుతుంది. దాని వల్ల సత్ఫలి తాలు లందుతాయి. ఆ భాషల్లోని సామ్యవైషమ్యాలు విదితమవుతాయి భారతీయ భాషల్లో భక్తి సాహిత్యం అనంతమైంది భక్తికి, భక్తితత్వానికి భారతదేశం పుట్టిల్లు అనాది నుంచి దక్షిణదేశంలోను, ఉత్తరభారతంలోను భక్తిభావ వీచాలు మొలకెత్తి, మొక్కలై, వృక్షాలయ్యాయి దక్షిణ భారతంలోని తమిళనాడులో ఆళ్వారులు, కన్నడదేశం పురందరదాసాదులు, తెలుగునేలలో అన్నమాచార్యులు తదితర ప్రముఖ వాగ్గేయకారులు ఎందరో వెలసి భక్తి ప్రపత్తుల్ని ప్రకటించారు పైగా వీరందరూ పద్యాన్నిగాక పదాన్ని - గీతి ప్రాధాన్యం గల గేయాన్ని - స్వీకరించి తమ పాటల ద్వారా సామాన్య జనసముదాయానికి భక్తి మార్గం చూపించారు. భక్తితోపాటు, నీతి, వైరాగ్య జ్ఞానం మొదలైన అంశాల్ని ప్రబోధించారు ముక్తికి మార్గోపదేశం చేశారు ముక్తిలభించినా, లభించకపోయినా, ప్రజలందరికి తెలిసేభాషలో అవసర మైన ఆయా భావాల్ని ప్రకటించారు

7.1 మనదేశంలో ఏ అంశాన్ని గురించి వివరించాలన్నా సంస్కృతానికే ప్రథమ గౌరవం ఆదేరీతిలో ఈ భక్త కవులలో అందునా - పదకర్తలు, వాగ్గేయ కారులు అయిన వారిసాహిత్య చర్చా సమయంలోను తప్పకుండ సంస్కృత సాహి త్యాన్ని స్మరించకుండా ఉండలేము. సంస్కృత సాహిత్యంలోని ప్రప్రథమ గీతి కావ్యకర్త జయదేవుడు. అభినయానికనుగుణంగా రాగతాళాలతో ఈ కావ్యరచన చేసి తరించిన మహనీయుడు అలాగే లీలాశుకుడు శ్రీ కృష్ణకర్ణామృత కర్త ఇది గీతి కావ్యంకాదు శ్లోకాలే అయినా సంగీత సభలలో ఈ మహనీయుని శ్లోకాలాల పించని సంగీత వేత్తలుండరు ఇందులోను బాలకృష్ణ భక్తి పరిపూర్ణంగా ఉంది సంస్కృతంలోని మహావాగ్గేయకారుడు ఆంధ్రుడైన నారాయణ తీర్థులు. ఇతని శ్రీకృష్ణ లీలా తరంగిణి భక్తి రసతరంగిణి.

ఆధునిక భారతీయ భాషల్లో, మరాఠీ, బెంగాలీ హిందీ భాషలు ప్రముఖమైనవి అందలి మహాభక్తకవులు నామదేవ, జ్ఞానదేవ, వల్లభ, చైతన్య, సూర, మీరా ప్రభృతి మహాభక్త బృందం అత్యంత వందనీయులు

దక్షిణదేశంలో వన్నిద్దరాళ్వారులు, పురందర, కనకదాసాదులు భక్తి సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలనధిరోహించిన మహాభాగులు. భక్తవరేణ్యులు

ఈ భక్త కవులందరూ భారతీయభాషలలో రచనలు చేసిన పదకర్తలు తెలుగులో వెలసిన వాగ్గేయకారులు అన్నమాచార్యాదులు

7.2 అన్నమాచార్యులు పదకవితా పితామహుడు. సంకీర్తనాచార్యుడు అతనికి ముందటి మహా భక్తవరేణ్యుడు కృష్ణమాచార్యులు అన్నమాచార్యుల తదనంతరం అతని పుత్రుడు పెద తిరుమలాచార్యుడు, పౌత్రుడు చిన తిరుమలాచార్యుడు ఆ మార్గం లోనే పయనించి పదకర్తలై భక్తి ప్రపత్తులను వెలయించిన మహనీయులు. తన పూర్వ వాగ్గేయకారులు కంటే విశిష్టమైన శృంగార పదరచనా ధురీణుడు క్షేత్రయ్య తన మువ్వగోపాల పదాల్లో సంగీత సాహిత్యాలకు సమ ప్రాధాన్యమిచ్చి అభినయం జోడించిన పదకవితా చక్రవర్తి అన్నమాచార్యుల శృంగార పదాలకు ఎంతో వైశిష్ట్యం కొనితెచ్చిన మధురభక్తి పరతంత్రుడు క్షేత్రయ్య. అదే రీతిని అన్నమాచార్యుని అధ్యాత్మ సంకీర్తనలలోని భక్తి, నీతి, వైరాగ్యాలను, భజన సంకీర్తన రీతిని తన కీర్తనల్లో మార్గ్రోగించిన భక్తశ్రేష్ఠుడు రామదాసు. పదాలు, కీర్తనలతోపాటు, దేశియ. జాతీయ పదరచనచేసి తన విశిష్టతను నిలబెట్టుకొన్న పదకర్త సారంగపాణి ప్రజలకు సన్నిహితంగా రచనచేసిన ప్రజాకవి. అధ్యాత్మ రామాయణ కథను స్వీకరించి ఆఖ్యానరీతిలో 104 కీర్తనలు రచించి ఆధ్యాత్మికతను, వేదాంతాన్ని, భక్తితత్వాన్ని ప్రకటించిన మహాభక్తుడు మునిపల్లె సుబ్రహ్మణ్యకవి. ఈ వాగ్గేయ కారులందరిలో విశిష్ట నాదోపాసనాపరతంత్రుడు, మహాభక్తుడు, ధాతుకల్పనాదక్షుడు త్యాగరాజు పూర్వోక్తమైనట్లు భక్తకవులు అన్నమాచార్య, ప్రముఖ వాగ్గేయ కారుల తులనాత్మక అధ్యయన భవనానికి మూలవిరాట్టు మహావాగ్గేయకార సత్తముడు అన్నమాచార్యులు. వీరందరి తులనాత్మక అధ్యయనమే ఇంతవరకు చేసిన ప్రయత్నం

భారతదేశం భక్తికి పుట్టిల్లన్న అంశం పూర్వోక్తం. అందునా మనమీ తులనాత్మక అధ్యయనం సమీక్షిస్తే మనదేశమందలి భక్తితత్వమెలా ప్రారంభమై వికాసం పొందిందో విదితమై అవగాహనకు వస్తుంది. క్రీస్తుశకారంభంలోనే భక్తిభావ బీజాలు ఉన్నా, అవి మొలకెత్తి క్రమంగా వికసిస్తూ వచ్చినా 11, 12 శ లలో భక్తి బీజాలు పునః పత్రించి, 13 శ లో మొలకెత్తి 14, 15 శ లలో మహావృక్షాలై ఫలవంతమైనట్లు మనం గ్రహించగలిగాము. అందునా భారతదేశమంతటా కృష్ణ భక్తి వేయి వేణువులా ఒకసారి మధురమంజుల మనోజ్ఞభావ భరితమై శ్రవణపేయమై గీతికావ్యరీతిలో ప్రజల హృదయకుహరాలలోకి చొచ్చుకొనిపోయి, ఆనంద సందోహంతో సాగి భక్తి భావం వెల్లివిరిసి సమస్త ప్రజలను సమైక్యపరచగలిగిందని చెప్పడంలో ఎంతైనా వాస్తవముంది. ఆ భక్తి ముక్తికి సోపానమైంది.

ఆళ్వారుల భక్తి ప్రపత్తి దక్షిణ దేశంలో ప్రారంభమై శంకరుల అద్వైత మతంతో వికాసం పొందింది. 12వ శ లో రామానుజాచార్యుల విశిష్టాద్వైతం అత్యున్నత శిఖరాల నధిరోహించింది. ఇదే సందర్భంలో కర్ణాటక దేశంలో మధ్వాచార్యుల ద్వైతం ప్రాముఖ్యానికి వచ్చింది. అలాగే బెంగాల్‌లో జయదేవుని రాధాకృష్ణ భక్తి ప్రాముఖ్యం వహించింది.

రామానుజ మతానుసారంగా వచనాలు రచించిన మహావిష్ణు భక్తుడు కృష్ణమాచార్యులు. కానీ ఈ సందర్భంలో అత్యున్నత ప్రాముఖ్యానికి వచ్చిన మహాభక్తాగ్రేసరుడు, వాగ్గేయకారుడు అన్నమాచార్యులు. వాస్తవానికి అన్నమాచార్యులు పద్య రచనా ప్రాముఖ్యమున్న కాలంలో అందే పద్యం రాజ్యం చేస్తున్నరోజులలో జన్మించినా, సామాన్య ప్రజాసముదాయాన్ని జాగృతం చేయడానికి, భక్తి ప్రాధాన్యాన్ని చాటి ప్రజలకు తరణోపాయం చూపించడానికి సంకీర్తన రచనచేసి ప్రజాకవిగా నిరూపించుకొన్నవాడు. ఒకప్రక్క పోతన భాగవత భక్తి సైతం వ్యాపిస్తున్న సమయమది. అన్నమాచార్యులకు కాస్తంత పూర్వులైన జ్ఞానదేవ నామదేవాదులు, అంతకంటే ముందటి వారైన జయదేవ లీలాశుకులు ఉత్తర భారతంలోను, సమకాలికులైన

కర్ణాటక దాససాహిత్యకారులైన పురందర దాసాదులు, కొస్త తదనంతర కాలికులైన వల్లభ, చైతన్య, సూర, మీరా మొదలైన మహాభక్తాగ్రేసరులు అత్యంతము కృష్ణ భక్తిని ప్రచారం చేశారు

ఆంధ్రలో అన్నమాచార్యులను పోలిన వాగ్గేయకారులు పెద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు, క్షేత్రయ్య, రామదాసు, సారంగపాణి, సుబ్రహ్మణ్య కవి, రామదాసు, త్యాగరాజు మొదలైన మహానుభావులన్న అంశం సువిదితమే

వీరందరిలో భక్తి, మధురభక్తి, శృంగారం, ఆధ్యాత్మికత, నీతి, వైరాగ్యాల ప్రబోధం సమానమై ఒప్పుతున్న అంశం వ్యక్తమైంది అందరు భక్త కవుల లక్ష్య మొక్కటే సమస్త మానవాళిని పామరుడు మొదలు పండితుని వరకు ఒక త్రాటిపైని నడిపించడమే ధ్యేయం. అందరిని సమైక్యపరచి విశాలభారతావనిని ఏకంచేయడమే వారందరి పదాల రచనా సారాంశం అదే మన మీ తులనాత్మక అధ్యయనంలో చవిచూశాము ఆయా వాగ్గేయకారుల, పదకర్తల మతాలలో కించిద్భేదముండవచ్చు గాక. కానీ ధ్యేయమొక్కటే సమైక్యం, సమభావం, చివరికి ముక్తి ఇందు భిన్నత్వంలోని ఏకత్వాన్ని గుర్తించాము

7.3 సంస్కృతంలో రచించబడినా, ఆధునిక భారతీయ భాషల్లో రచితమైనా, దాక్షిణాత్య భాషలైన తమిళ, కన్నడ, తెలుగు భాషల్లో రచితమైనా ఆ మహనీయు లందరిలోని భావమొక్కటే. భావన ఒక్కటే. భక్తి ఒక్కటే

ఆవులెన్నిరకాలైనా పాల వర్ణమొక్కటే. పూవులెన్ని విధాలైనా పూజ ఒక్కటే. భాషలువేరైనా భావమొక్కటే. భావనఒక్కటే. అందలి భక్తి ఒక్కటే ఆ మహాభక్తకవులందరూ ప్రబోధించిన భక్తి ఒక్కటే ఆమహనీయులందరూ వందనీయులు

"పని తొడవులు వేరు బంగార మొక్కటి
పరగ ఘటలువేరు ప్రాణమొకటి
అరయ తిండ్లువేరు యాకటి యొక్కటి
విశ్వదాభిరామ వినురవేమ"

"పసుల వన్నె వేఱు పాలేకవర్ణమౌ
పుష్పజాతివేరు పూజ యొకటి
దర్శనంబువేరు దైవంబు యొక్కటి
విశ్వదాభిరామ వినురవేమ"

"ఆరు రుచులు వేరు సారంబు యొక్కటి
సత్యనిష్ఠ వేరు సత్యమొకటి
పరమ ఋషులు వేరు భావ్యుండు యొక్కడు
విశ్వదాభిరామ వినురవేమ"

(వేమన పద్యాలు 190. 189, 122)

వివిధ విషయ వివరణాత్మకమై, పర్యాప్తమైన ఈ తులనాత్మక అధ్యయనానికి కేంద్ర బిందువు, మూలవిరాట్టు అయిన పదకవితా పితామహుడు, సంకీర్తనాచార్యుడు అయిన అన్నమాచార్యులు పిపీలికాది బ్రహ్మపర్యంతమూ అంతా ఒకటేనని ముక్తసరిగా ప్రబోధించిన ఆధ్యాత్మ సంకీర్తనమే సమస్తమందలి సమానత్వాన్ని నిరూపిస్తుంది

"తందనాన అహి తందనాన పురె
తందనాన భళా తందనాన ॥పల్లవి॥

బ్రహ్మ మొకటె పరబ్రహ్మ మొకటె పర
బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటే ॥తంద॥

కందువగు హీనాధికములిందు లేవు
అందరికి శ్రీహరే అంతరాత్మ
ఇందులో జంతుకుల మింతా నొకటే
అందరికి శ్రీహరె అంతరాత్మ ॥తంద॥

నిండారరాజు నిద్రించు నిద్రయునొకటే
అండనే బంటు నిద్రదియు నొకటే
మెండైన బ్రాహ్మణుడు మెట్టుభూమి యొకటే
చండాలుడుండేటి సరిభూమి యొకటే ॥తంద॥

అనుగు దేవతలకును అల కామ సుఖమొకటే
ఘనకీటపశువులకు కామ సుఖమొకటే
దిన మహోరాత్రములు తెగి ధనాఢ్యున కొకటే
వొనర నిరుపేదకును వొక్కటే అవియు ॥తంద॥

కొరలి శిష్టాన్నములు గొను నాకలొకటే
తిరుగు దుష్టాన్నములు దిను నాకలొకటే
పరగ దుర్గంధములపై వాయు వొకటే
వరుస(బరిమళముపై వాయు వొకటే ॥తంద॥

కడగి యేనుగుమీద గాయు నెండొకటే
పుడమి శునకము మీద(బొలయు నెండొకటే
కడు పుణ్యులను పాపకర్ములను సరి గావ
జడియు శ్రీవేంకటేశ్వరు నామమొకటే ॥తంద॥"

(అధ్యా. సం. 2 - 388)

ఉపయుక్త గ్రంథాలు :

అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి	సారస్వతాలోకము 1978
,, ,,	క్షేత్రయ్య పద సాహిత్యము, సాహిత్యోపన్యాసములు-3 1963
అన్నమాచార్యులు, తాళ్ళపాక	అధ్యాత్మ సంకీర్తనలు, సం 5. 1950 (సం) వేటూరి ప్రభాకరశాస్త్రి
,, ,,	అధ్యాత్మ సంకీర్తనలు, సం 6. 1951 (సం) ము శ్రీనివాసాచార్యులు
,, ,,	అధ్యాత్మ సంకీర్తనలు, సం 7. 1951 సం) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ. ఏ వి శ్రీనివాసాచార్యులు
,, ,,	అధ్యాత్మ సంకీర్తనలు, సం 8. 1952 (సం) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.
,, ,,	అధ్యాత్మ సంకీర్తనలు, సం. 9 1952 (సం) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
,, ,,	అధ్యాత్మ సంకీర్తనలు, సం 10. 1952 (సం) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
,, ,,	అధ్యాత్మ సంకీర్తనలు, సం 11. 1952 (సం) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
,, ,,	అధ్యాత్మ సంకీర్తనలు, సం 1. 1980 (సం) గౌరిపెద్ది రామసుబ్బశర్మ
,, ,,	అధ్యాత్మ సంకీర్తనలు, సం 2. 1981 (సం) గౌరిపెద్ది రామసుబ్బశర్మ
,, ,,	అధ్యాత్మ సంకీర్తనలు, సం. 3. 1986
,, ,,	అన్నమాచార్యుల సంకీర్తనలు, 1977
(సంపా) .	కామిశెట్టి శ్రీనివాసులుశెట్టి

అన్నమాచార్యులు, తాళ్ళపాక ద్వి ము (కూర్పు) .	అన్నమాచార్యుల సంకీర్తనలు, 1982, కామిశెట్టి శ్రీనివాసులుశెట్టి
,, ,,	అన్నమాచార్య సంకీర్తనలు, 1951 (సం) యు శ్రీనివాసాచార్యులు
,, ,,	శృంగార సంకీర్తనలు, సం 3.
,, ,,	శృంగార సంకీర్తనలు, సం. 4. 1947 (సం). వేటూరి ప్రభాకరశాస్త్రి
,, ,,	శృంగార సంకీర్తనలు, సం 12. 1976 (సం) గౌరిపెద్ది రామసుబ్బశర్మ
,, ,,	శృంగార సంకీర్తనలు, సం 13. 1960 (సం) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
,, ,,	శృంగార సంకీర్తనలు, సం 18. 1964 (సం) సి టి. జగన్నాధరావు
,, ,,	శృంగార సంకీర్తనలు, సం 20. 1970 (సం) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
, ,,	శృంగార సంకీర్తనలు, సం 22. 1975 (సం) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, గౌరిపెద్ది రామసుబ్బశర్మ
,, ,,	శృంగార సంకీర్తనలు (సం) గౌరిపెద్ది రామసుబ్బశర్మ సం 24 . 1977. సం 25 1977, సం. 26 1979. సం. 27 1979, సం 28 1980. సం 29 1980, సం 30 1983. సం 31 . 1984

అప్పణాచార్య, కె. సుదర్శన్ భట్టాచార్య, వేదవ్యాస శ్రీరంగరాజు	శ్రీవ్యాసరాయలు, 1980
,, ,,	భక్త పురందరదాసు, 1980
అప్పారావు, గంధం	వేమన సర్వజ్ఞులు
అప్పారావు, పి ఎస్. ఆర్	నాట్యశాస్త్రము 1959
అప్పారావు, విస్సా	వ్యాసావళి, 1956
అశ్వత్థ నారాయణ, షట్టమరాజు సుందరం, ఆర్వీయస్. (సం)	రాళ్ళపల్లి పీఠికలు, 1979
ఆనందమూర్తి, వేటూరి	తాళ్ళపాక కవులకృతులు వివిధ సాహితీ ప్రక్రియలు. 1974
,, ,,	తాళ్ళపాక కవుల పదకవితలు - భాషాప్రయోగ విశేషములు. 1976
,, ,,	వైష్ణవాంధ్ర వాఙ్మయము. 1986
ఆరుద్ర	సమగ్రాంధ్ర సాహిత్యం సం॥ 1967
కృష్ణమాచార్య	సింహగిరి వచనములు 1980 (సం) డా॥ ఎమ్ కులశేఖరరావు
కృష్ణారావు, వైద్యుల	శ్రీజయదేవుని గీతగోవిందము 1985
క్షేత్రయ్య	క్షేత్రయ్య పదములు 1951 వావిళ్ళ ప్రచురణ
,,	క్షేత్రయ్య పదములు 1963 (సం) విస్సా అప్పారావు
,,	క్షేత్రయ్య పదములు 1952 (సం) గిడుగు సీతాపతి
,,	క్షేత్రయ్య పదములు 1966 (సం) శ్రీనివాస చక్రవర్తి

గంగప్ప, ఎస్	క్షేత్రయ్య పదసాహిత్యం 1974
,, ,,	సారంగపాణి పదసాహిత్యం 1980
,, ,,	జాతికి ప్రతిబింబం జానపద సాహిత్యం 1984
,, ,,	తెలుగులో పదకవిత 1983
, ,,	తెలుగు వాగ్గేయకారులు 1980
,, ,,	పదకవితా పితామహుడు 1986
గోపాలకృష్ణయ్య, వడ్లమూడి	(సం) శృంగార పదములు 1972
చిన తిరుమలాచార్యుడు, తాళ్ళపాక	అధ్యాత్మ శృంగార సంకీర్తనలు సం 16 1962 (సం) ఏ వి శ్రీనివాసాచార్యులు
చిన తిరువెంగళనాథుడు, తాళ్ళపాక	శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జీవితచరిత్రము
పరిష్కర్త	వేటూరి ప్రభాకరశాస్త్రి (సం) గౌరిపెద్ది రామసుబ్బశర్మ తృతీయముద్రణ - 1978
జగన్నాథరావు, మంచాళ	(సం) రామదాసు కీర్తనలు 1975
,, ,,	అధ్యాత్మ రామాయణ కీర్తనలు 1962
జగన్నాథస్వామి, పారనంది	విమర్శక వ్యాసాలు 1954
జోగారావు, యస్వీ.	ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర 1961
తూము నరసింహదాసు కీర్తనలు	కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్స్, 1954
తెలుగులో పదకవిత	ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రచురణ 1973
త్యాగరాజ కీర్తనలు	(సం). టి. వి సుబ్బారావు 1964
నరసింహాచార్యులు. ఎ టి యస్	గంధాళ్ 1983

తెలుగు విజ్ఞాన సర్వస్వము-తెలుగు సంస్కృతి. సం 4.	తెలుగు భాషాసమితి
నాగయ్య, ఎస్	శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యోత్సవము 1958
పురందరోపనిషత్తు (తెలుగు అనువాదం)	సూర్యనారాయణ, పక్కలంక 1984
పెద తిరుమలాచార్యులు, తాళ్ళపాక	శృంగార సంకీర్తనలు, సం 23. 1976 (పరిష్కర్త) పి. టి. జగన్నాధరావు
ప్రభాకరశాస్త్రి, వేటూరి	సింహావలోకనము
ప్రమీలాదేవి, మంగళగిరి	అన్నమాచార్య సంకీర్తనల్లోని జానపదగేయ సంగీత ఛందోరీతులు-(థీసిస్-అముద్రితం)
,, ,,	భారతీయకళాతరంగిణి 1982
బాలకృష్ణారెడ్డి, ఎడ్ల	జానపద పారమార్థిక గేయసాహిత్యం 1986
,, ,,	విష్ణుభక్తి తత్పరుడు-విప్రనారాయణ 1985
భద్రాచల రామదాసు చరిత్ర	సి వి కృష్ణాబుక్ డిపో
,, ,,	ఎన్ వి గోపాల్ అండ్ కంపెనీ 1979
భీమ్‌సేన్ నిర్మల్	తెలుగు - ఉత్తర భారత సాహిత్యాలు 1975
రంగనాథాచార్యులు కె కె (సం.)	తెలుగులో తొలి సమాజకవులు 1983
రజనీకాంతరావు, బాలాంత్రపు	ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము 1975
రమణయ్య, సి	తాళ్ళపాక చిన్నన్నకృతులు - సవిమర్శక పరిశీలనము 1984
రాజశేషగిరిరావు, కర్ణ	వ్యాసమంజరి 1983
రాధాకృష్ణశర్మ, చల్లా	తెలుగు దాక్షిణాత్య సాహిత్యాలు 1975
,, ,,	(అను)తరతరాల తమిళకవిత 1976
రామకృష్ణ, నటరాజ	క్షేత్రయ్య పదములు - అభినయము 1974
రామకృష్ణశర్మ, గడియారం	దక్షిణ భారతసాహిత్య చరిత్ర
రామకృష్ణయ్య, కోరాడ	దక్షిణదేశ భాషా సారస్వతములు-దేశి 1949
లక్ష్మీకాంతం, పింగళి	ఆంధ్ర సాహిత్యచరిత్ర
వరదాచార్యులు, ధనకుధరం	ఆళ్వారులు - దివ్య ప్రబంధములు 1970
,, ,,	శ్రీ రామానుజ కీర్తి కౌముది 1981

ఎయుచరిత్ర - సంగీత సాహిత్యము   ఆం ప్ర.సా అకాడమీ 1974
వీరభద్రశాస్త్రి, కల్లూరి   (వ్యాఖ్యాత) త్యాగరాజకీర్తనలు 1948
,, ,,   త్యాగరాజ కీర్తనలు, విశేష వివరణము ప్ర సం. 1975
,, ,,   త్యాగరాజకీర్తనలు, ద్వి సం 1978
వెంకటేశ్వర్లు, బుల్లాపొల్లి   భక్తకవి పుంగవులు 1981
వెంకట నారాయణాచార్యులు   గాంధర్వ వేదామృతం 1957
శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి జీవితచరిత్ర 1975
శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు (సం)   వేటూరి ప్రభాకరశాస్త్రి 1981
సంగమేశం, మున్నూరి   అన్నమాచార్య సాహితీ కౌముది 1981
శమంతకమణి, ఎస్   త్యాగరాజు కవిత్వము, 1988
సర్వోత్తమరావు, కె   అన్నమయ్య హనుమత్సంకీర్తనలు 1982
,, ,,   అన్నమయ్య - శ్రీపాదరాయలు
అన్నమయ్య - పురందరదాసు 1982
,, ,,   అన్నమయ్య - త్యాగయ్య 1983
సాంబశివరావు, గుమ్మా   అన్నమాచార్య సంకీర్తనములలోని వర్ణనలు1990
సారంగపాణి పదములు   రాజమండ్రి 1963
సాహిత్యోపన్యాసములు - 13 .   ఆం ప్ర సా. అకాడమీ 1977
సాహిత్యోపన్యాసములు - 16   ,, 1980
సుందరం, ఆర్వీయస్   తెలుగు సాహిత్యంలో దేశికగీత 1970
,, ,,   కన్నడ సాహిత్యచరిత్ర 1977
,, ,, (సం).   అనంతరాగం 1977
సుబ్బరామ దీక్షితులు   సంగీత సంప్రదాయ ప్రదర్శిని 1975
సుబ్రహ్మణ్యకవి, మునిపల్లె   అధ్యాత్మ రామాయణ కీర్తనలు 1969
హనుమచ్ఛాస్త్రి, ఐనాపికుల   హిందీసాహిత్యం, 1956
హనుమచ్ఛాస్త్రి, జానమద్ది   కస్తూరి (కన్నడసాహిత్య సౌరభం) 1983
హరిహరప్రియ   కన్నడతెలుగు సాహిత్య వినిమయ, 1980

పత్రికలు
అన్వేషణ, 1984   తెలుగుశాఖ, నా. వి. వి.
ఆంధ్రపత్రిక - 1942-43, (స్వర్ణోత్సవ సంచిక). 1965
కన్నెర-1953, తెలుగు-1987.   భారతి - ఆగష్టు 1971

కన్నడం

కేశవదాసరు, బేలూరు — హరిదాససాహిత్య - ఒందు అధ్యయన 1980

కనకదాసర పదగళు చరిత్ర — (సం) కలమదాని గురురాయరు 1979

కనకదాసర హాడుగళు — (సం) కృష్ణశర్మ, బెటగేరి, 1972

పురందరదాసర పదగళు — (సం) ఎస్ ఎస్. కారంత, 1958

పురందరదాసర పదగళు — (సం) ఎస్ టి మహంతేశశాస్త్రిగళు 1979

భక్త కనకదాసర పదగళు (చరిత్ర సహిత) — (సం) ఎం టి. ప్రశాంత 1976

మరిమప్పభట్ట, ఎం — సంక్షిప్త కన్నడ సాహిత్యచరిత్రె 1960

వ్యాసరాయర హాడుగళు — (సం) కావ్యప్రేమి 1077

సీతారామయ్య, వి. — శ్రీ పురందరదాసరు, 1971

పత్రిక

ప్రబుద్ధ కర్ణాటక — సం 46. క్రోధన సం చైత్రసంచికె మైసూరు విశ్వవిద్యాలయ, మైసూరు-1964-65

ఆంగ్లం

Aurobindo — The Foundations of Indian Culture

Archana — Prof Vissa Appa Rao, Birth Centenary Celebrations, Hyd 1984

Barbara Stolen Miller — The Gitagovinda of Jayadev Love songs of the Dark Lord 1976

Chalapathi Rao, G V — Ramadasa of Bhadrachalam 1980

Deshpande P Y — Jnanadeva 1973

Edward C. Dimock Jr, and Demise Levertov — In Praise of Krishna, Songs from the Bengali 1968

Golden Jubilee Souvineer: — T T D Tirupathi 1984

Hanuman Prasad Poddar — Gopis Love for Srikrishna 1965

Keith, A B — A classical Sanskrit Literature, 1958

Krishna Rao, M V — Purandara and Haridasa Movement 1966

Kusumavathi Deshpande — Marathi Sahitya 1966

Leelavathi Bhagwat — Sant Tukaram 1976

The Minor Works of Tallapakam Poets Vol I — (Ed) V Vijaya Raghavacharya and Audinarayana Naidu 1935

Moulton, R G — Methods and Materials of Literary Criticism, 1913

" " — The Modern Study of literature 1915

Narasimha Rao V V L — Swamy Veerabramhendra 1989

Raghavan, V — The Great Integraters - Saint Singers of India 1966

Rajani Kantha Rao, B • Kshetrayya, 1981

Rama Krishna Rao, Adapa — Annamacharya, 1989

Ramanath Jha, — Vidyapathi 1983

Ram Avatar — Theory of Indian Ragas

Samba Moorthy — Greet composers Book-I 1962

" " — South Indian Music Book–IV 1963

" " — " " Book V 1963

Seshadri Ayyar, P — Sri Chaitanya and his Sikshashtaka - Prof K V Ranga swamy commemoration Volume 1940

Sitharamayya, V — Purandara dasa 1971

Sukumar Sen : History of Bengali literature 1979

Varadachari K C — Sri Ramanuja s Theory of Knowledge 1980

Venkata Krishna Rao, U — A hand BooK of classical Sanskrit Literature 1967

సంస్కృతం

జయదేవుడు. గీతగోవిందకావ్యమ్ — (హిందీ వ్యాఖ్యాత), కేదారనాథశర్మ, 1973

జయదేవుడు — గీతగోవిందము 1967 వావిళ్ళ ప్రచురణ.

" " — గీతగోవిందకావ్యము. అష్టపదులు 1985 బాలసరస్వతీ బుక్‌డిపో, మద్రాసు.

నారాయణతీర్థులు — శ్రీకృష్ణలీలా తరంగిణి, 1967 వావిళ్ళ ప్రచురణ

భరతముని — నాట్యశాస్త్రము

లీలాశుకుడు — శ్రీకృష్ణకర్ణామృతము, 1958 వావిళ్ళ ప్రచురణ.

హిందీ

ప్రమీలాదేవి, శారదగిరి (అను) — సారంగపాణికా పదసాహిత్య

రామస్వరూపచతుర్వేది . మధురరస్ - స్వరూప్ ఔర్ వికాస్

విద్యాపతి పదావళీ-ఏక్ అధ్యయన్

—ooOoo—